01-08Pg1exHMNWJQEf:Layout 1 1/1/02 6:06 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
1-8-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 182, పేజీలు : 10+6 వెల : 6.50

టిడిపిలోకి మంచు మనోజ్? 2లో

నేటి తెల్లవారుజామున జాబిలి కక్ష్యకు చంద్రయాన్ 5లో

## పోలీసులకు ఇంత నిర్లక్ష్యమా?



మణిపూర్‌లో మహిళలను వివస్త్రలుగా చేసిన ఘటనపై సుప్రీం సీరియస్

### ఎఫ్ఐఆర్ దాఖలుకు 14 రోజులెందుకని చీవాట్లు

### సమగ్ర విచారణకు ప్రత్యేక కమిటీ

**న్యూఢిల్లీ, జులై 31:** మణిపుర్‌లో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసిన పాశవిక ఘటనను భారత సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. మహిళలపై జరిగిన ఈ దారుణం అత్యంత భయంకరమైందని పేర్కొంది. ఈ ఘటనలో రాష్ట్ర పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆగ్రహించిన సుప్రీంకోర్టు ఎఫ్ఐఆర్ దాఖలుకు 14 రోజుల సమయం ఎందుకు పట్టిందో చెప్పాలని ప్రశ్నించింది. ఎఫ్ఐఆర్ నమోదుకు అన్ని రోజులు పట్టిందా? అంటూ అసహనం వ్యక్తం చేసింది. ఇప్పటివరకు నమోదైన ఎఫ్ఐఆర్‌లపై తీసుకున్న చర్యలేంటో చెప్పాలని ఆదేశించింది. సాయుధ మూకలకు మహిళల్ని అప్పగించిన పోలీసులే ఈ కేసు దర్యాప్తు చేయడాన్ని తాము కోరుకోవడంలేదని ధర్మాసనం తెలిపింది. సమగ్ర విచారణ కోసం ప్రత్యేకంగా కమిటీని లేదా ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేస్తామని అందులో మహిళా జడ్జిలతో పాటు పలువురు నిపుణులు సభ్యులుగా ఉంటారని పేర్కొంటూ తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది. మణిపుర్‌లో మహిళపై చోటుచేసుకున్న దారుణాలపై దాఖలైన పలుపిటిషన్లను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా పోలీసుల ≫2

## గ్రామీణ రోడ్లకు తక్షణ మరమ్మతు

### ● రహదారులు పూర్తిగా దెబ్బతింటే వాటి స్థానంలో కొత్తవి నిర్మాణం ● అర్బన్ ప్రాంతాల్లో డిజిటల్ లైబ్రరీలు ● గ్రామీణ ఉత్పత్తుల విక్రయానికి జిల్లాకు రెండు సూపర్ బజార్లు: సిఎం జగన్



**విజయవాడ,జులై 31,ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామీణాభివృద్ధి సుస్థిర ఆర్థిక ప్రగతి లక్ష్యంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పలు కార్యక్రమాలరు కార్యచరణలోకి తీసుకువచ్చిందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా గ్రామీణులకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చినట్లు తెలిపారు. గ్రామాల్లో సమగ్ర సర్వేపై దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంలో ఎక్కడిక్కడ వివాదాలుంటే వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. గ్రామాల్లో సాంకేతిక రంగాభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో డిజిటల్ లైబ్రరీల నిర్మాణంపై దృష్టి పెట్టాలని సిఎం వైఎస్ జగన్ అన్నారు, అర్బన్ ప్రాంతాల్లో కుడా డిజిటల్ లైబ్రరీలను తీసుకుని రావాలన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ కింద చేపట్టే ఉపాధి కార్యక్రమాలపై నిరంతరం సమీక్ష జరగాలన్నారు. ఆ కార్యక్రమాల పనితీరుపై మదింపు చేసేందుకు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. తదనుగుణంగా వచ్చే నివేదికల ఆధారంగా ఆ యూనిట్లు విజయవంతంగా నడిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఇటీవల భారీ వరదలు, వర్షాలకు దెబ్బతిన్న గ్రామీణ రహదారులన్నింటి మరమ్మత్తులు యుద్ధప్రతిపాదిక పూర్తి చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన మజిలీ కార్యాలయంలో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఆర్ధికంగా పరిపుష్టం కావాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రతి కుటుంబం ఆర్ధికంగా స్థిరపడాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఇందులో భాగంగానే గ్రామాల్లో రైతాంగ సంక్షేమ కార్యక్రమాలతో పాటుగా మహిళల స్వయం సాధికారత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు ఆర్ధికంగా మంచి లాభాలను సాధించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. వారిని ఉపాధి రంగంలో ప్రోత్సహించడంతో పాటుగా మార్కెటింగ్ స్కిల్స్ అభివృద్ధికి అండగా నిలుస్తామన్నారు. ఇందులో భాగంగానే చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఇబిసి నేస్తం వంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింత విస్తృతం చేస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణం కార్యచరణ అమలుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు, చేయూతకింద అర్హత సాధించిన లబ్దిదారులకు వరుసగా నాలుగేళ్ళపాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందిస్తోందని సిఎం జగన్ అన్నారు. వైఎస్సార్ ఆసరా, కాపు నేస్తం, ఇబిసి నేస్తం పథకాలు కింద నిర్ణయించిన వ్యవధి మేరకు క్రమం తప్ప ≫2



## ఎపిలో అప్పులు అదుపులోనే..

### కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

**విజయవాడ,జులై31,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అప్పులు ఫైనాన్స్ కమీషన్ సిఫార్సులకు లోబడే ఉన్నాయని కేంద్ర ఆర్ధికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ స్పష్టం చేసారు. ఎఇ ప్రభుత్వం తన పరిధికి మించి అప్పులు చేస్తుందని విపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి. గత నాలుగేళ్లలో ఎపి ప్రభుత్వం నిర్దేశిత పరిధిని దాటి అప్పులు చేస్తుందనేది ప్రతిపక్షాల అభియోగం. ఈ క్రమంలో సోమవారం లోక్‌సభలో ఎపి ప్రభుత్వం అప్పుల అంశంపై వైఎస్సార్సీ (రెబల్) పార్లమెంటు సభ్యుడు కనుమూరు రామకృష్ణంరాజు ప్రశ్నించారు. ఎపి పరిధికిమించి అప్పులు చేస్తుందా? అనే విషయాన్ని తన ప్రశ్నలో కీలకంగా పార్లమెంటు సభ్యుడు కనుమూరు రామకృష్ణంరాజు ప్రభుత్వాన్ని కోరారు. ≫2

## 'పోలవరం'లో సాగు, తాగునీటి ఖర్చు భరిస్తాం

### ఎంపి విజయసాయి ప్రశ్నకు కేంద్ర మంత్రి విశ్వేశ్వర్ జవాబు



**విశాఖపట్నం, జులై 31, ప్రభాతవార్త :** పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి శుభవార్త తెలిపింది. ప్రాజెక్ట్‌లో కేవలం సాగు నీటి విభాగం పనులకు మాత్రమే నిధులు ఇస్తామని తాగునీటి విభాగం కోసం చేసే ఖర్చును భరించే ప్రసక్తే లేదంటూ ఇన్నాళ్ళు మొండికేసిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని తాగు నీటి విభాగానికి ప్రతిపాదించిన వ్యయాన్ని కూడా తిరిగి చెల్లించడానికి సముఖత వ్యక్తం చేసింది రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీ సభ్యులు విజయసాయిరెడ్డి పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనా వ్యయంకు సంబంధించిన 55,548 కోట్ల రూపాయల నిధుల గురించి అడిగిన ప్రశ్నకు జల శక్తి మంత్రి బిశ్వేశ్వర్‌తుడు జవాబిస్తూ పోలవరం ప్రాజెక్టులో ఇరిగేషన్ విభాగానికి సంబంధించి మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి 10,911, 15 కోట్లు వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాజెక్టు నిర్మానంలో మరమ్మత్తు పనుల నిమిత్తం అదనంగా మరో 2వేల కోట్ల రూపాయలు విడుదల చేయడానికి ఆర్ధిక మంత్రిత్వ శాఖకుచెందిన వ్యయ విభాగం నిరభ్యంతరం తెలిపిందని పేర్కొన్నారు. అలాగే తాగునీటి విభాగానికి సంబంధించిన ప్రతిపాదిత రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించేందుకు ఆ విభాగం ఎలాంటి అభ్యంతరం లేదని తమకు సమాచారం ఇచ్చిందని మంత్రి చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇప్పటివరకు కాంపోనెంట్ వారీగా జరిగిన పనులకు కేంద్ర నిధులు చెల్లిస్తూ వస్తోంది. కాంపోనెంట్ వారీగా నిధులు చెల్లింపు వలన ప్రాజెక్ట నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం నెలకొంటోందని రాష్ట్ర ప్రభుత్వం అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనల్లో ఇదే విషయాన్ని పలుమార్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ దృష్టికి తీసుకువచ్చి కాంపోనెంట్ వారీ చెల్లింపులపై సీలింగ్‌ను ఎత్తివేయాలని విజ్ఞాప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టులో కాంపోనెంట్ వారి సీలింగ్‌ను ఎత్తివేస్తున్నట్లుగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తమకు రాసిన లేఖలో స్పష్టం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

**విశాఖలో 234 కోట్లతో అమృత్ మిషన్ ప్రాజెక్టులు**

విశాఖలో కేంద్ర ప్రభుత్వం అమృత్ మిషన్ కింద 234 కోట్లతో మంజూరు చేసిన 8 ప్రాజెక్టులలో కొన్ని పూర్తికాగా మిగిలిన ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్‌కిషోర్ పేర్కొన్నారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాత పూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమృత్ మిషన్ కింద ఎంపిక చేసిన నగరాల్లో విశాఖ ఒకటని అన్నారు. అందులో భాగంగా గ్రౌండింగ్ అయిన మొత్తం ప్రాజెక్టులకు గాను రూ. 73.31 కోట్లతో చేపట్టిన 4 ప్రాజెక్టులు పూర్తియ్యాయి మిగిలిన ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. విశాఖ నగరంలో తాగునీటి సరఫరాకు సంబంధించి 70.44 కోట్లతో చేపట్టిన రెండు ప్రాజెక్టులు 2.87 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన రెండు పార్కుల నిర్మాణం పూర్తయినట్టు మంత్రి తెలిపారు. అమృత్ మిషన్ ప్రాధమికంగా 2015-16 ఆర్థిక సంవత్సరం నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం వరకు ఐదేళ్ల కాలవ్యధితో పూర్తి చేయాలన్నలక్ష్యంతో ప్రాణా ళికను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చేపట్టిన కొన్ని ప్రాజెక్టులు భూ ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాలుచేపట్టిన కొన్నిప్రాజెక్టులు భూ వివాదాల్లో చిక్కుకున్నాయి. దీనికితోడు ప్రకృతి వైపరీత్యాలు ఇతరశాఖల నుంచి అనుమతులు పొందడంలో జరిగిన జాప్యం కోవిడ్ 19 లాక్‌డౌన్ వంటి పలు కారణాల వలన ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమైనట్టు మంత్రి తెలిపారు. 2024 మార్చి నాటికి విశాఖపట్నంలో చేపట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయని భావిస్తున్నట్లు చెప్పారు.

## పెట్టుబడిదారులకోసమే పనిచేస్తున్న సర్కార్

### రైతులకు కనీస మద్దతుధర లేకున్నా అదానీ, అంబానీలకు మాత్రం 5 వేల కోట్ల ఆదాయం: విజయవాడలో మేధాపాట్కర్

**విజయవాడ, జులై31. ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పెట్టుబడిదారి వ్యవస్థలను బలపర్చే దిశలో పాలన సాగుతుందని సామాజిక ఉద్యమ కార్యకర్త మేధా పాట్కర్ ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తోందన్నారు. రైతాంగ వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలను ముమ్మరం చేసిందన్నారు. విజయవాడ నగరంలో ఆమె సంయుక్త కిసాన్ మోర్చా. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి ఆధ్వర్యంలో కర్షక, కార్మిక సదస్సు జరిగింది. ఈ సదస్సు మేధా పాట్కర్ కీలక ప్రసంగం చేసారు. పేదలకు నిత్యావసర వస్తువులను అందించడంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతుల పంటకు కనీస మద్దతు ధర రావడంలేదని, అదాని, అంబానీలకు మాత్రం రూ.వేల కోట్లు ఆదాయం వస్తోందన్నారు.

ఎపిలో సాగుదారుల చట్టం 2019ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. రైతాంగ అంశాలను పరిష్కరించే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. ఏ ప్రభుత్వమైనా శ్రామికుల, కీలకంగా మహిళా కార్మికుల సమస్యలను చిత్తశుద్ధి పరిష్కరించాలన్నారు.



వ్యవసాయ మహిళా కూలీలకు ప్రత్యేక హక్కులు అమలు కావాలన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన చట్టాలను అతిక్రమిస్తూ ప్రభుత్వాలు పాలనా విధానాలను అనుసరించడ సరికాదన్నారు. వ్యవసాయరంగంపై ఆధారపడి పనిచేయడం రైతులు, వ్యవసాయకార్మికుల హక్కు అన్నారు. ఈ హక్కులకు భంగం కలిగిస్తూ పెట్టుబడి దారి శక్తులకు అనుకూలరీతిలో పాలకవర్గాలు వ్యవహరించడం సరికాదన్నారు. సామాజికంశాలపై స్పందించేబాధ్యత ప్రతి పౌరునికి ఉంద ≫2

## మరో 2 రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ, జులై 31,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే 48 గంటల్లో భారీ వర్ష కురిసే అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు..బంగాళా ఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడనుందని వారంటున్నారు. ఈ అల్పపీడనం వేగంగా కదులుతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఒడిశా, విశాఖ దగ్గరల్లో ఈ అల్పపీడనం ఉంది. దీని ప్రభావం కారణంగా తెలుగు రాష్ట్రాలకు మళ్ళీ రెండు నుంచి మూడు రోజులు వర్షాలు ఉన్నాయని అధికారులు అంటున్నారు. మంగళ, బుధవారాల్లో వర్షాలు ఉండవచ్చునంటున్నారు. ఐఎండి సూచనను అనుసరించి పశ్చిమ బెంగాల్, దానిని అనుకుని ఉన్న ఉత్తర ఒడిశా మీద ఆవర్తనం ప్రభావంతో అల్పపీడనం ఏర్పడిందని ఎపి విపత్తుల నిర్వహణ శాఖ తెలిపింది. ఈ అల్పపీడనం ప్రభావంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలపై ఉంటుందని అంచనా వేస్తున్నారు. పలు ప్రాంతాల్లో చిరు జల్లులు పడే అవకాశాలున్నాయి. రాయలసీమలో కొన్ని ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై ఉండే అవకాశం ఉందంటున్నారు. ఈ అల్పపీడనం మయన్మార్ వైపునుంచి ఎపి వైపుకు కదులుతోందంటున్నారు. ఎపి వైపు వస్తే భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉంటాయని అధికారులు అంటున్నారు. సోమవారం ఏపీలో సోమవారం పలు ప్రాంతాల్లో ఆకాశం మేఘావృతమై చిరుజల్లులు కురిసాయి. ఇదే సందర్భంలో ఏపీలో గోదావరి, కృష్ణా నదుల్లో వరద ఉధృతి తగ్గుతుంది. మొన్నటి వరకు ఉప్పొంగి ప్రవహించిన ఉపనది మున్నేరు శాంతించిదనే చెప్పాలి.



హెచ్ఆర్సీ 2022-23 వార్షిక నివేదికను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

## ప్రజలకు అండగా హక్కుల కమిషన్

### సిఎం జగన్‌తో కమిషన్ చైర్మన్ మాంధాత భేటీ

### వార్షిక నివేదిక ఆవిష్కరించిన సిఎం

**విజయవాడ,జులై31,ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ హక్కుల కమీషన్(హెచ్ఆర్సీ) చైర్మన్ జస్టిస్ మంధాత సిఎం జగన్‌ను ఆయన వ్యక్తిగత కార్యాలయంలో కలుసు కున్నారు. ఆయనతో కొద్ది సేపు రాష్ట్రంలో హెచ్ఆర్సీ ఆయా సామాజికంశాలపై స్పందిస్తున్న తీరు, వివిధ కేసుల పరిష్కారం, మానవహక్కుల చట్ట పరిధిలో చేస్తున్న న్యాయం గురించి తదితరంశాలను ఈ సందర్భంగా జస్టిస్ మంధాత సిఎం జగన్‌కు వివరించారు. మానవ హక్కుల సంఘం పరిధిలో సామాజికంగా అణచివేతకు గురవుతున్న వారికి, ఇతరత్రా ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారి అండగా ఉంటుందని జస్టిస్ మంధాత వివరించారు. కేసులను కమిషన్ నిష్పాక్షికంగా విచారిస్తుందని తెలిపారు. పర్యావరణం, కాలుష్యం తదితరంశాలపై హెచ్ఆర్సీ స్పందిస్తుందని వివరించారు. అనంతరం 2022-23 సంవత్సరానికి సంబంధించి మానవహక్కుల కమీషన్ వార్షిక నివేదికను సిఎం జగన్ ఆవిష్కరించారు. హెచ్ఆర్సీ మంచి విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. హెచ్ఆర్సీ జ్యూడిషియల్ సభ్యులు దండే సుబ్రహ్మణ్యం, నాన్ జ్యూడిషియల్ సభ్యులు డాక్టర్ శ్రీనివాసరావు గోచిపాత తదితరులు సీఎం జగన్‌ను కలుసుకున్నారు. వీరంతా సిఎం జగన్‌కు మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్ఛాలను సమరించారు. సముచిత రీతిన దుశ్శాలువాతో సత్కరించారు.

## ప్రతి కార్యకర్తను గుండెల్లో పెట్టుకుంటా



సోమవారం దర్శి బహిరంగసభలో ప్రసంగిస్తున్న లోకేష్

### అద్దంకి అదరింది.. దర్శి దద్దరిల్లింది

### కార్యకర్తలే టిడిపికి ఇన్‌ఛార్జిలు

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**దర్శి, జులై 31, ప్రభాతవార్త :** రాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి చేసేందేమి లేదని దోచుకొని, దాచుకోవడమే పనిగా పెట్టుకున్నారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం ముండ్లమూరులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు సంవత్సరాల మూడునెలల్లో వేలకోట్లు దోచుకున్నారని, బెంగళూరులో హైదరాబాద్‌లో, తాడేపల్లిలో, విశాఖపట్నంలో ప్యాలెస్‌లు నిర్మించుకున్నారని అన్నారు. అదే విధంగా సొంత పేపరు, సిమెంటు ఫ్యాక్టరీ, విద్యుత్ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. జగన్ రాష్ట్రానికి 31 మంది ఎంపీలను ఇస్తే చివరికి చిప్ప ఇచ్చారని అన్నారు.

లోకేష్ పాదయాత్ర దర్శి నియోజకవర్గంలోకి రాగానే దద్దరిల్లిందని అన్నారు. అదే విధంగా తాను అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తానని చెప్పి మద్యాన్నిఏరులై పారిస్తున్నారని అన్నారు. అదే విధంగా పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే దానిలో నీరు పారుతున్నాయని స్విమ్మింగ్‌ఫుల్‌లాగా ఉన్నాయని ఆరోపించారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ ఏర్పాటు చేస్తామని, దాదాపు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. అదేవిధంగా విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు. పేదలకు ఒక బటన్‌ద్వారా పది రూపాయలుఇచ్చి ఎర్ర బటన్ ద్వారా వంద రూపాయలు దోచుకుంటున్నారని ≫2

## నాలుగువేల డాలర్లకు భారత్ తలసరి ఆదాయం వృద్ధి 5లో

01-08Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:08 AM Page 1




వారణాసిలోని గంగాఘాట్‌లో సోమవారం పెద్దసంఖ్యలో భక్తులు పుణ్యస్నానాలాచరిస్తున్న దృశ్యం

# నిధుల మళ్లింపుపై సర్పంచ్‌ల ఆగ్రహం

## త్వరలో సిఎం జగన్ ఇంటిని ముట్టడిస్తాం

## ఆగస్టు 2వ తేదీన ఛలో ఢిల్లీ

## మహా ధర్నాలో సర్పంచ్‌ల వెల్లడి

**కార్పొరేషన్, జులై 31 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సర్పంచుల నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తున్నదని ఎపి పంచాయతీరాజ్ వ్యవస్థాపక చాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికంగా వస్తున్న ఇంటి పన్నులు, నీటి పన్నులను జగన్ సర్కార్‌వాడు కుంటుందని ధ్వజమెత్తారు. సోమవారం కడప జిల్లా కలెక్టరేట్ ఎదుట సర్పంచులు మహాధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. టిడిపి, కాంగ్రెస్, బిజెపి, జనసేన, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘ నాయకులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్పంచులు ధర్నాలో నిరసనలు చేపట్టినప్పటికి రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుకూడా లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాక సర్పంచుల వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోగా, కేంద్రం ఇచ్చే నిధులను పక్కదారి పట్టిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సర్పంచులను పట్టించుకోకుండా ఉంటే సరిపడ నిధులను విడుదల చేయకుంటే. తాడేపల్లెలోని సి.యం. జగన్ ఇంటిని ముట్టడిస్తామన్నారు. ఆగస్టు 2వ తేదీన ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని చేపడతామన్నారు. జగన్ సర్కార్ వైఖరికి వ్యతిరేకంగా ఢిల్లీలో పోరాడతామన్నారు. ఈ విషయంపై అవసరమైతే కేంద్ర ప్రభుత్వాని కూడా కలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి పంచాయతీరాజ్ చాంబర్ ఉపాధ్యక్షులు మునిరెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసుల రెడ్డి, ప్రొద్దుటూరు టిడిపి ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, అమీర్‌బాబు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తులసిరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు ఎల్లారెడ్డి, జనసేన, వామపక్ష పార్టీలు, ప్రజా సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణ మరమ్మతు

>>కుండా వారికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఈ డబ్బు వారి జీవనోపాధికి ఉపయోగపడేలా ఇప్పటికే ప్రభుత్వం బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలన అమలు చేస్తోందన్నారు. దీన్ని మరింత విస్తృతం చేయాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు పథకాన్ని అందుకునే మొదటి ఏడాది నుంచే వారిని స్వయం ఉపాధి మార్గాలపై మళ్ళించే కార్యక్రమాలను మరింత పెంచాలన్నారు. దీని వల్ల గ్రామ స్థాయిలో సుస్థిర ఆర్థిక ప్రగతి దిశగా వేగంగా అడుగులు పడతాయన్నారు. అర్హులైన మహిళల్లో మరింత అవగాహన కల్పించి బ్యాంకుల నుంచి కూడా రుణాలు ఇప్పించి ఉపాధి కల్పించే మార్గాలను సమర్థవంతంగా కొనసాగించాలన్నారు. మహిళలు తయారు చేస్తున్న వస్తువులు, ఉత్పాదనలకు సంబంధించి మంచి మార్కెట్ వ్యవస్థ ఉండాలన్నారు. దీని కోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం కావాలన్నారు. 45-60 స ంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు చేయూత పథకం ద్వారా 9లక్షల మంది స్వయం ఉపాధి పొందుతున్నారని అధికారులు సమావేశంలో సిఎం జగన్‌కు వివరించారు. హిందుస్తాన్ యూనీలీవరు, ఐటిసి లిమిటెడ్, రిలయెన్స్, అజియో, జీవీకే, మహేంద్ర, కాలాగుడి, ఇర్కా, నైనా పీఅండ్‌జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఇప్పటికే ఒప్పందాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చేయూత మహిళా మార్టు, వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్‌పార్కు, ఇ-కామర్స్, ఇ-మిర్చి, బ్యాక్ యార్డు పౌల్ట్రీ, సోలార్ డ్రయ్యర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు అధికారుల సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ తెలిపారు. ఈ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి) బూడి ముత్యాలనాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సిఎస్ బుడితి రాజశేఖర్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమీషనర్ సూర్యకుమారి, సర్వేఆఫ్ విలేజెస్ ఆబాదీ అండ్ మ్యాపింగ్ విత్ ఇంప్రూవైజ్డ్ టెక్నాలాజీ ఏరియా(స్వామిత్వ), స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఏ.సిరి, సెర్ప్ సీఈఓపి ఎండి ఇంతియాజ్, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ ఎండీ జె.వెంకట మురళీ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గుండెల్లో పెట్టుకుంటా

>> అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే బీసీలకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం 18ఏళ్ల నుండి 59 ఏళ్లలోపు వారికి నెలకు రూ.1500ల చొప్పున సంవత్సరానికి రూ.18వేలు ఇస్తామన్నారు. తల్లికివందనం పేరుతో ఎంత మంది పిల్లలు ఉన్నా సంవత్సరానికి రూ.15వేలు చొప్పున అందరికి ఇస్తామన్నారు. సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామన్నారు. అదే విధంగా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో రైతులకు జగన్ చేసిందేమి లేదని, రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ మూడో స్థానంలో ఉందన్నారు. అన్నదాతల కోసం రూ.20వేలు ప్రతి సంవత్సరం ఇస్తామన్నారు. ఉద్యోగస్తులను సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పి మోసం చేస్తున్నారని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పి నేటికి పూర్తి చేయలేదని అన్నారు. దొనకొండను పారిశ్రామికంగా ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పుడు అటకెక్కించారని ఆరోపించారు. అదే విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే దొనకొండ పారిశ్రామిక కారిడార్, ఇంటర్నేషనల్ డ్రైవింగ్ చేపడతామని హామీ ఇచ్చారు. గుండ్లకమ్మ నదిపై బ్రిడ్జి వంతెన నిర్మాణాన్ని చేపడతామని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అధిక మెజార్టీతో గెలిచినప్పటికీ దర్శి నియోజకవర్గ ప్రజలకు చేసిందేమి లేదని, అంతా దోచుకోడమే పనిగా పెట్టుకుని ఆస్తులను సంపాదించుకున్నారని అన్నారు. ఇద్దరు పెద్దాయనలు మా పార్టీలో గెలిచి వెళ్లిపోయారని.. వారికి థాంక్యూ థాంక్యూ అని, పార్టీకి డోకా లేదని, దర్శి నియోజకవర్గానికి ఇన్‌ఛార్జి లేనప్పటికి అయిదు మండలాల్లో ఉండే కార్యకర్తలే పార్టీకి బలమని అన్నారు.

# పనిచేస్తున్న సర్కార్

>>న్నారు. ప్రశ్నించే హక్కులను అణచివేయాలనుకోవడం సరికాదన్నారు.
గిరిజనులపై అణచివేత చర్యలను ప్రతిఘటించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ అవసరతను గుర్తించాలన్నారు.
ఆదివాసీ హక్కులను దెబ్బతీసే అటవీ పర్యావరణ పరిరక్షణ చట్టంలో మార్పులు చేస్తున్నారన్నారు. సంయుక్త కిసాన్‌మోర్చా ఉపాధ్యక్షుడు హన్నన్ ముల్లా మాట్లాడుతూ మూడు రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని 13 నెలల పాటు రైతులు చేసి ఉద్యమం సందర్భంగా ప్రధాని ఇచ్చిన హామీలు అమలు కోసం ఆగస్టులో ఆందోళలను నిర్వహి స్తామన్నారు.
రైతు సంఘాల సమన్వయ సమితి రాష్ట్ర కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఆల్ ఇండియా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజన్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ విభాగం జాతీయ అధ్యక్షుడు సుఖ్‌పాల్ సింగ్ ఖైరా, రైతుసంఘాల నేతలు పాల్గొన్నారు.


సోమవారం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగాకలిసిన ప్రముఖ సినీనటుడు మంచు మనోజ్, మౌనిక దంపతులు

# టిడిపిలోకి మంచు మనోజ్?

## చంద్రబాబును కలుసుకున్న మనోజ్, మౌనిక

**విజయవాడ, జులై 31, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రముఖ చలనచిత్ర నటుడు మోహన్‌బాబు మంచు చిన్న కుమారుడు మనోజ్ ఆయన సతీమణి మౌనిక టిడిపి నేత చంద్రబాబును కలుసుకున్నారు. వీరు ఎప్పటి నుంచో చంద్రబాబును కలిసే అవకాశం ఉందనే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. మంచు మనోజ్, భూమా నాగిరెడ్డి, శోభానాగిరెడ్డి దంపతుల కుమార్తె మౌనిక భూమాను వివాహం చేసుకున్నారు. ఇద్దరికి ఇది రెండవ వివాహమే!, మోహన్ బాబు కటుంబ సిఎం జగన్‌కు సన్నిహితంగా ఉంటుంది. ఈక్రమంలో టిడిపికి చెందిన మౌనికను వివాహం చేసుకున్నందున మనోజ్‌మంచు భార్య పార్టీలోనే స్థిరపడతారని కథనాలు వచ్చాయి, అయితే వీటిని మనోజ్ ఖండించారు. తాను రాజకీయాల్లోకి వచ్చేది లేదని స్పష్టం చేసారు. ఈ క్రమంలో సోమవారం రాత్రికి చంద్రబాబును మనోజ్ సతీమేతంగా కలుసుకున్నారు. ఆయన టిడిపిలో చేరే విషయాన్ని చంద్రబాబు దగ్గర ప్రస్తావించారంటున్నారు. మనోజ్ రాజకీయాల్లోకి రావడమే కాకుండా చిత్తూరు జిల్లా నుంచి ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు మనోజ్ ఆసక్తి చూపిస్తున్నారంటున్నారు. మౌనిక అక్క భూమా అఖిలప్రియ ఇప్పటికే కర్నూలు జిల్లా టిడిపి రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారు. ఇక మనోజ్ మౌనికలు రాజకీయరంశంపై కాకుండా కేవలం మర్యాదపూర్వకంగా చంద్రబాబును కలుస్తున్నట్లు చెబుతున్నారు. వివాహమైన తరువాత మౌనిక, మనోజ్‌లను కలుసుకున్నది లేదంటున్నారు. అందుకే వారు చంద్రబాబును కలుసుకునే ఆలోచన చేసారంటున్నారు. అయితే మనోజ్ టిడిపిలో చేరడం దాదాపు ఖాయమైనట్లేనని టిడిపి వర్గాలు, కీలకంగా ఆ పార్టీ సామాజిక మాధ్యమాలు సోమవారం ఉదయం నుంచి విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. మరో పక్క మనోజ్‌కి తండ్రి మోహన్‌బాబు, అన్నమా అధ్యక్షుడు విష్ణు మంచుతో సత్సంబంధాలు లేవని తెలుస్తోంది.
చంద్రబాబు మనోజ్‌ను కలవాల నుకోవడాన్ని వాళ్లు వ్యతిరేకిస్తున్నారంటున్నారు. ఈ పరిణామాల నడుమ చంద్రబాబును కలుసుకున్న అనంతరం మనోజ్, మౌనికలు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబును తమ వివాహం తరువాత తొలిసారి కలుసుకున్నామని తెలిపారు. తాము ఆయనను కలవడంలో రాజకీయంశాలు లేవని, మంగళవారం తమ కుమారుని పుట్టిన రోజుఅని, బాబుకు ఆయన ఆశీస్సులు కోసం వచ్చామని తెలిపారు. క్రియాశీలక రాజకీయాలపై ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకోలేదని, అటువంటి ఉంటే ముందుగానే తెలియజేస్తామని తెలిపారు.

# అదుపులోనే..

>>ఇందుకు స్పందించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ ఎపి ప్రభుత్వం ఎఫ్‌ఆర్‌బిఎం పరిధిలో ఉందని స్పష్టం చేసారు. ఈ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితి ఎఫ్‌ఆర్‌బిఎంకు అనుగుణంగానే ఉందని స్పష్టీకరించారు. ఎపి అసెంబ్లీ ఎఫ్‌ఆర్‌బిఎంను పర్యవేక్షిస్తుందన్నారు. ఫైనాన్స్ కమీషన్‌ను సిఫార్సులను పరిగణనలోకి తీసుకునే ఆంధ్రప్రదేశ్‌లో అప్పులున్నాయన్నారు. 2019 మార్చినాటికి ఎపిఅప్పులురూ.2,64,451 కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి ఎపి అప్పులు రూ.4,42,442 కోట్లు చేరాయి. ఈ నాలుగేళ్లలో ఎపి ప్రభుత్వం చేసిన అప్పులు రూ.1,77,991 కోట్లు అని నిర్మలా సీతారామన్ వివరించారు. ఎపి ప్రభుత్వం ఫైనాన్స్ కమీషన్ సిఫార్సులకు పరిధి దాటి అప్పులు చేస్తుందనే విపక్షాల విమర్శల నేపథ్యంలో కేంద్రమంత్రి సీతారామన్ ఇచ్చిన వివరణ అందుకు భిన్నంగాను, ఎపి ప్రభుత్వం చెబుతున్న గణాంకాలకు అనుగుణంగా ఉంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:31/07/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 454331
2nd Prize Rs.7000/- 14404
3rd Prize Rs.3500/-
04391 04888 14087 15444 34759
40478 57440 76998 92363 94459
4th Prize Rs.200/-
0203 0417 2086 2307 2962 5237 7271
8733 9286 9765
5th Prize Rs.100/-
0588 0712 0963 1541 3128 5255 5670
7649 8601 9295
6th Prize Rs.50/-
0087 1685 3185 4407 5933 7586 8929
0116 1883 3189 4471 6082 7633 9066
0131 1896 3308 4600 6100 7645 9219
0369 1935 3326 4610 6318 7724 9397
0517 2131 3378 4735 6419 7727 9590
0577 2199 3386 4751 6426 7810 9715
0610 2200 3438 4779 6669 7866 9750
0613 2275 3861 4866 6680 7902 9856
0707 2328 3870 4918 6766 8141 9934
0889 2355 3884 5092 6835 8142 9971
0979 2656 4077 5387 6892 8277
1226 2687 4200 5431 7096 8318
1264 3041 4211 5748 7487 8586
1434 3043 4321 5776 7537 8686
1613 3182 4325 5825 7561 8875

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 191472
2nd Prize Rs.7000/- 83008
3rd Prize Rs.3500/-
06427 27461 32834 43946 53931
54976 65350 81610 87108 87707
4th Prize Rs.200/-
0284 1620 3944 5449 6287 7169 7931
8582 9698 9920
5th Prize Rs.100/-
1565 2985 3056 3138 3384 3405 5237
5309 8142 8765
6th Prize Rs.50/-
0102 0954 2365 4034 5075 6455 8503
0258 1014 2455 4212 5430 6698 8577
0319 1032 2521 4313 5580 6835 8637
0353 1114 2554 4367 5659 6942 8809
0392 1175 2709 4372 5700 7016 8880
0486 1182 2739 4373 5928 7018 9015
0519 1200 2925 4384 5995 7105 9272
0659 1367 3036 4505 6078 7280 9429
0667 1720 3052 4510 6110 7534 9746
0704 1723 3341 4558 6169 7870 9784
0746 1898 3349 4743 6193 7921
0772 1971 3484 4800 6229 8148
0807 2111 3526 4880 6263 8336
0817 2237 3569 4934 6303 8396
0913 2317 3718 5046 6340 8493

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:31/07/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 475938
2nd Prize Rs.7000/- 91855
3rd Prize Rs.3500/-
07844 29176 33258 35384 45513
46343 58412 68357 88063 94945
4th Prize Rs.200/-
0077 2024 4645 4877 4932 5560 6682
6738 6865 9098
5th Prize Rs.100/-
0352 1810 2361 2824 3675 8223 8957
9665 9869 9958
6th Prize Rs.50/-
0026 2169 3144 5416 6671 8198 9395
0110 2226 3249 5424 6897 8213 9401
0327 2229 3254 5601 6908 8266 9431
0407 2254 3394 5624 6926 8337 9457
0648 2271 3460 5724 7351 8436 9632
0738 2306 3607 5736 7384 8516 9699
1338 2370 3680 5832 7459 8779 9733
1500 2405 3705 5861 7564 8787 9844
1599 2486 4237 5932 7573 8796 9858
1634 2497 4709 6178 7757 8815 9889
1705 2537 4720 6282 7813 8943
1734 2656 4901 6549 7820 9084
1825 2725 5007 6615 7970 9255
1915 2830 5201 6627 8112 9286
2167 3037 5362 6637 8149 9305

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 371649
2nd Prize Rs.7000/- 21554
3rd Prize Rs.3500/-
10077 21613 40937 49471 61947
78605 80342 85552 87888 89227
4th Prize Rs.200/-
0205 2519 3201 3394 3952 4931 5601
6121 7172 8660
5th Prize Rs.100/-
0545 0823 0920 1490 1803 2112 3007
3109 4512 7249
6th Prize Rs.50/-
0023 1898 3008 4479 6235 7419 9253
0128 1919 3076 4545 6321 7560 9365
0130 1951 3111 4555 6385 7679 9489
0179 1993 3227 4643 6440 7691 9527
0327 2074 3256 4841 6484 7699 9580
0418 2092 3279 4960 6508 7913 9586
0668 2093 3367 5382 6550 8141 9687
0757 2095 3823 5395 6566 8200 9748
0886 2113 3882 5498 6759 8221 9800
1121 2154 3977 5692 6840 8720 9957
1183 2442 4011 5697 6958 8781
1240 2805 4023 5768 7062 9044
1243 2864 4103 5819 7127 9106
1707 2988 4269 6105 7257 9146
1765 3004 4285 6162 7287 9203

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:31/07/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 157598
2nd Prize Rs.7000/- 48219
3rd Prize Rs.3500/-
25058 30763 38656 51316 52743
72013 80273 82895 90561 99661
4th Prize Rs.200/-
0469 0691 2133 3427 4066 5325 6318
7075 7735 9463
5th Prize Rs.100/-
0575 0718 3226 4942 5015 5173 5417
5494 6078 9794
6th Prize Rs.50/-
0022 1291 3343 4687 6240 7647 9364
0057 1450 3349 4699 6265 7673 9372
0186 1720 3434 4735 6270 7787 9622
0240 1821 3444 4855 6509 7933 9641
0263 1877 3834 4858 6797 8077 9655
0309 1994 3961 5026 6826 8249 9704
0533 2057 4119 5062 7071 8317 9765
0592 2061 4130 5277 7104 8530 9771
0659 2311 4216 5390 7164 8723 9890
0727 2463 4351 5438 7212 8928 9994
0781 2587 4398 5614 7357 9051
0811 2694 4547 5632 7423 9062
0905 2782 4599 5789 7439 9183
1039 2872 4613 5909 7478 9253
1053 3320 4674 5957 7589 9313

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 178500
2nd Prize Rs.7000/- 62186
3rd Prize Rs.3500/-
09619 34663 37740 40956 53723
74169 84550 88732 89952 99925
4th Prize Rs.200/-
1526 2405 4115 4362 4463 6071 7726
7863 8834 9133
5th Prize Rs.100/-
2087 5046 5516 6078 7670 7949 8771
8935 9030 9791
6th Prize Rs.50/-
0001 1686 2652 4181 6142 7313 8474
0209 1749 2653 4618 6173 7332 8635
0338 1859 2804 4632 6180 7404 8724
0409 1978 2930 4704 6300 7596 8809
0412 1983 2943 4787 6331 7648 9179
0659 2156 3132 5148 6477 7713 9230
0750 2174 3328 5240 6587 7748 9326
0924 2237 3331 5329 6710 7939 9394
0941 2305 3392 5428 6716 8021 9605
0972 2325 3575 5496 6784 8079 9617
1018 2335 3630 5500 6787 8082
1145 2443 3776 5599 6813 8094
1483 2444 3829 5813 6947 8165
1513 2445 3986 6004 6967 8286
1599 2451 4079 6014 7280 8470

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:31/07/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 716284
2nd Prize Rs.7000/- 47703
3rd Prize Rs.3500/-
16553 30881 31408 47805 56808
78192 80978 88713 91015 93415
4th Prize Rs.200/-
1415 1497 3031 4478 4605 5091 5793
6353 7272 8533
5th Prize Rs.100/-
0193 0247 0585 1858 3082 3496 3657
7522 9455 9721
6th Prize Rs.50/-
0095 1433 2502 3407 5604 7653 9167
0104 1527 2571 3512 5639 7666 9534
0146 1622 2662 3560 5926 7719 9538
0293 1634 2679 3662 6096 7745 9550
0309 1663 2706 3746 6134 7865 9555
0329 1733 2729 4052 6384 7884 9608
0344 1783 2829 4721 6391 7977 9788
0495 2042 2835 4938 6509 8232 9802
0598 2053 2881 5191 6561 8234 9829
0626 2140 3040 5329 6646 8572 9938
0922 2191 3095 5330 6705 8617
1086 2246 3257 5426 6789 8670
1109 2247 3311 5436 6844 8676
1192 2291 3362 5437 6893 8708
1248 2447 3373 5569 7443 8747

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 134446
2nd Prize Rs.7000/- 76948
3rd Prize Rs.3500/-
12636 25796 29288 30254 51375
55642 57980 61161 71486 88093
4th Prize Rs.200/-
0375 2020 2152 2397 3800 3963 5407
8552 8720 9572
5th Prize Rs.100/-
2740 5396 6049 7196 8688 9189 9482
9636 9889 9965
6th Prize Rs.50/-
0209 1343 3054 4841 6027 7127 9118
0212 1390 3090 4891 6108 7153 9121
0291 1399 3204 5046 6130 7167 9131
0315 1421 3284 5088 6336 7366 9465
0349 1554 3360 5125 6482 7445 9531
0410 1877 3380 5165 6526 7499 9605
0441 2150 3726 5236 6656 7814 9671
0566 2310 3916 5273 6694 8147 9690
0569 2438 3983 5442 6703 8238 9924
0667 2554 4035 5630 6763 8264 9969
0763 2852 4058 5633 6847 8330
0764 2937 4268 5703 6857 8367
0897 2956 4596 5779 6915 8395
1059 2977 4776 5820 6926 8829
1198 2991 4787 5920 7053 8917

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:31/07/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 446682
2nd Prize Rs.7000/- 25649
3rd Prize Rs.3500/-
04178 12953 29320 47305 55995
61931 81016 87970 88469 90619
4th Prize Rs.200/-
2160 3717 4377 4457 6912 7921 8031
8149 9564 9680
5th Prize Rs.100/-
0112 0626 3615 3825 4722 5837 7422
8615 8620 9812
6th Prize Rs.50/-
0150 1784 2836 4419 5827 7623 9022
0453 2079 2843 4436 6095 7764 9044
0490 2248 3000 4498 6194 7766 9123
0554 2284 3006 4519 6227 7964 9342
0573 2318 3015 4532 6318 8078 9549
0926 2354 3142 4670 6338 8107 9565
1158 2409 3163 4837 6629 8122 9585
1220 2553 3375 4987 6874 8180 9867
1291 2564 3474 5178 7000 8393 9880
1293 2597 3511 5253 7019 8499 9906
1344 2637 3647 5511 7057 8505
1405 2696 3847 5536 7121 8573
1503 2750 3947 5574 7457 8600
1564 2782 4149 5697 7563 8660
1567 2786 4242 5800 7600 8867

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 625801
2nd Prize Rs.7000/- 34026
3rd Prize Rs.3500/-
08011 10913 12365 15195 39086
40592 57534 88181 91185 94844
4th Prize Rs.200/-
0416 1196 2433 3218 4473 6447 7538
8333 9584 9667
5th Prize Rs.100/-
0223 0411 1036 3809 6871 8351 8668
8867 9805 9969
6th Prize Rs.50/-
0005 1334 3060 4583 5556 7019 9006
0039 1373 3062 4630 5641 7085 9024
0130 1380 3481 4642 5664 7096 9152
0170 1423 3542 4705 5784 7115 9233
0177 1536 3594 4930 5875 7630 9434
0216 1555 3699 4933 6000 7702 9439
0322 1622 3921 4988 6182 7802 9679
0400 1695 4050 5063 6240 7830 9869
0537 1873 4265 5085 6611 7875 9946
0688 2159 4269 5099 6647 8122 9984
0799 2438 4346 5227 6741 8138
0971 2859 4386 5242 6744 8629
1046 2873 4466 5300 6782 8637
1231 2972 4549 5369 6910 8670
1240 3028 4568 5531 6968 8848

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:31/07/23

DAY - SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 315500
2nd Prize Rs.7000/- 72925
3rd Prize Rs.3500/-
15609 26891 37436 37603 48177
59283 61623 72411 83945 94842
4th Prize Rs.200/-
0353 1630 2070 2620 3478 4888 5781
6815 9299 9878
5th Prize Rs.100/-
0474 0831 2011 2470 3349 4745 4834
7117 7354 8501
6th Prize Rs.50/-
0112 1033 2017 3766 5376 6766 8598
0118 1069 2089 3824 5401 6960 8731
0129 1300 2127 3845 5506 7012 9231
0379 1336 2139 3960 5508 7199 9310
0395 1341 2216 3997 5538 7308 9502
0400 1381 2248 4046 5800 7336 9636
0509 1395 2281 4167 5883 7404 9802
0587 1455 2398 4406 6303 7622 9830
0615 1501 2606 4452 6364 7777 9900
0625 1514 2640 4692 6505 8022 9941
0629 1534 2754 4884 6518 8188
0654 1610 2846 5036 6592 8208
0756 1866 3179 5048 6658 8344
0995 1893 3600 5104 6730 8433
1000 1976 3616 5366 6754 8446

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 558448
2nd Prize Rs.7000/- 71706
3rd Prize Rs.3500/-
14603 25898 36702 47619 47887
58956 69261 71351 82475 93533
4th Prize Rs.200/-
1100 2395 2682 3230 4471 6738 7441
8409 8672 9413
5th Prize Rs.100/-
0309 1464 2890 4344 4498 5589 6620
7213 7309 8870
6th Prize Rs.50/-
0094 0970 2243 3725 5195 7281 9026
0273 1046 2612 3858 5664 7376 9176
0281 1047 2616 3958 5675 7425 9278
0406 1269 2618 4036 5739 7442 9283
0511 1353 2867 4047 6218 7616 9322
0540 1406 2876 4145 6267 7649 9345
0618 1409 2909 4365 6316 7690 9371
0660 1571 3062 4495 6330 8168 9450
0698 1638 3144 4552 6457 8263 9538
0785 1654 3193 4558 6528 8269 9757
0840 1859 3399 4735 6587 8424
0866 1908 3486 4769 6643 8740
0891 1999 3518 4869 6856 8893
0918 2018 3607 4916 7212 8918
0919 2154 3641 5123 7221 8929


విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఒక్కసారిగా గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్న దృశ్యం

## గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు

# ఉక్కు కార్మికుల యత్నం

**విశాఖపట్నం, జులై 31, ప్రభాతవార్త :** గంగవరం పోర్టు గేట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఒక్కసారిగా గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. బొగ్గు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ పోర్టు యాజమాన్యంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలోనే గాజువాక బాలచెరువు వైపు ఉన్న స్టీల్‌ప్లాంట్ గేట్ నుంచి కార్మికులు గంగవరం పోర్టులోకి ప్రవేశించేందుకు యత్నించారు. కార్మికులను అడ్డుకునేందుకు పోలీసులు యత్నించారు అయినప్పటికీ పోలీసులను తోసుకుంటూ కార్మికులు పోర్టు గేట్ వద్దకు పరుగులు తీసారు. దీంతో పోర్టు గేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు పోర్టు గేట్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. గేట్ వద్ద ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. పోలీసులతో పాటు గంగవరం పోర్టు ఫైర్ ఇతర రక్షణ సిబ్బంది పెద్దఎత్తున మోహరించారు. అయినప్పటికీ వెనక్కి వెళ్లేది లేదంటూ పోర్టు గేటుకు 50 అడుగుల దూరంలో 1500 మంది స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు 1800 మంది కాంట్రాక్టు కార్మికులు బైఠాయించి ఆందోళన చేస్తున్నారు.

# పోలీసులకు ఇంత నిర్లక్ష్యమా?

>>తీరును తప్పుపట్టిన ధర్మాసనం వారిపై ప్రశ్నల వర్షం కురిపించింది. అసలు పోలీసులు ఏం చేస్తున్నట్లు? ఈ ఘోరం మే 4న జరిగితే ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు 14 రోజులు ఎందుకు పట్టింది. అంతవరకు పోలీసులు ఏం చేశారు? నెల తర్వాత దాన్ని మెజిస్ట్రేట్ కోర్టుకు ఎందుకు ట్రాన్స్‌ఫర్ చేశారు. ఈ ఘటన ఈ వ్యవహారాన్ని రాష్ట్రపోలీసులు దర్యాప్తు చేయడాన్ని మేం కోరుకోవడం లేదు అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. అయితే న్యాయస్థానం సంధించిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పేందుకు తమకు కొంత సమయం కావాలని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి అభ్యర్థించారు. దీనిపై స్పందించిన ధర్మాసనం ఇప్పటికే సమయం మించిపోతోందని సర్వం కోల్పోయిన బాధితులకు తక్షణమే న్యాయం అందాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడింది. రాష్ట్రంలో ఇప్పటివరకు నమోదైన జీరో ఎఫ్ఐఆర్‌ల వివరాలను అందించాలని, మణిపూర్ బాధిత కుటుంబాలకు ఏ విధమైన సాయం అందుతుందో తాముకూడా తెలుసుకోవాలనుకుంటున్నట్లు ధర్మాసనం పేర్కొంది. ఇదే అంశంపై సోమవారం ఉదయం కూడా సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆ సందర్భంగా బాధిత మహిళల తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదించారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమీ దాచిపెట్టడం లేదని విచారణను సుప్రీంకోర్టు పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ప్రభుత్వం స్పందించే తీరును బట్టే తమ జోక్యం ఆధారపడి ఉంటుందని పేర్కొన్న సర్వోన్నత న్యాయస్థానం తదుపరి విచారణను మంగళవారం మధ్యాహ్నానికి వాయిదా వేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాదనలు విన్న అనంతరం రాష్ట్రంలో పరిస్థితిని పర్యవేక్షించడానికి ప్రత్యేక దర్యాప్తు బృందం లేదా మాజీ న్యాయమూర్తి నేతృత్వంలో కమిటీని వెల్లడించనున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది.

## వారం - వర్జ్యం

**1-8-2023 మంగళవారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
పూర్ణిమ రా.12-35; ఉత్తరాషాఢ సా.04-54
వర్జ్యం రా.08-37 ల 10-06
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. దూర ప్రాంత ప్రయాణం చేయాల్సి వస్తుంది.
**వృషభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన లాభం.
**మిథునం:** రుణాలు చేయాల్సి వస్తుంది. ఆలోచనలు స్థిరంగా వుంటాయి.
**కర్కాటకం:** ముఖ్యమైన పనులు పూర్తవుతాయి. ఉత్సాహంగా గడుస్తుంది.
**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.
**కన్య:** క్రయ-విక్రయాలు లాభసాటిగా ఉంటాయి. శుభ వార్తలు వింటారు.
**తుల:** విదేశీ వస్తువులు కొనుగోలు. కుటుంబంలో మనస్పర్ధలకు అవకాశం.
**వృశ్చికం:** అధిక ధనం ఖర్చు చేస్తారు. అనుకున్న పనులు పూర్తి కాకపోవచ్చు.
**ధనుస్సు:** క్రయ-విక్రయాలు యథాతథం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.
**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సామాన్య ధన లాభం.
**కుంభం:** ఊహించని వార్తలు వింటారు. అకారణంగా ఆందోళన చెందుతారు.
**మీనం:** ధన లాభం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మణిపూర్‌లో శాంతిభద్రతలు పరిరక్షించాలి
## తిరుపతిలో ఐఎఎల్ నిరసన

**తిరుపతి,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** మణిపూర్‌లో శాంతిభద్రతలు పరిరక్షించాలని, ముగ్గురు మహిళలను వీధుల్లో ఊరేగించి వివస్త్రాలను చేసి వేధించి మానభంగం చేయడం దారుణమైన ఘటన అని తిరుపతిలో ఇండియన్ అసోసియేషన్స్ ఆఫ్ లాయర్స్(ఐఎఎల్)చిత్తూరుజిల్లా ఆధ్వర్యంలో కోర్టుభవనాల ముందు నిరసన తెలిపారు. కోర్టుసముదాయాల ముందు ప్లకార్డులు చేతబట్టి మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని, మహిళలకు తగిన రక్షణ కల్పించాలని,ఇలాంటివి పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ అసోసియేషన్స్ ఆఫ్ లాయర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శిషణ్ముగంయాదవ్ మాట్లాడుతూ



మణిపూర్ ప్రభుత్వం అసమర్థత కారణంగా కొందరు దుండగులు ముగ్గురు మణిపూర్ మహిళలను వీధుల్లో ఊరేగించి ,వివస్త్రలను చేయడం దారుణమైన ఘటనఅన్నారు. ఈ ఘటనతో దేశం మొత్తం దిగ్భ్రాంతికి గురైందని, అంతర్జాతీయంగా దేశం మొత్తం సిగ్గుతో తలదించుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు సుమారు 120మందిని అతిక్రూరంగా హతమార్చడం మణిపూర్ రాష్ట్రంలో కొనసాగుతున్న హింస,ప్రాణనష్టం, పెద్దఎత్తున ప్రైవేట్ ఆస్తుల విధ్వంసం,మతపరమైన విధ్వంసంపై ప్రధానమంత్రి మౌనం వీడాలని డిమాండ్ చేశారు. ఐఎఎల్ జిల్లా అధ్యక్షుడు రాజమాణిక్యం మాట్లాడుతూ మణిపూర్ కొండలలోని గిరిజన ప్రజలు, ఇతర లోయలలోని ఇతర వర్గాలు సామరస్యంగా జీవించే శాంతిని నెలకొల్పాలని అన్నారు. మణిపూర్‌లో శాంతిని నెలకొల్పడానికి, నిజాయితీగా,అర్థవంతమైన ప్రయత్నాలు చేయాలని ఐఎఎల్ డిమాండ్ చేసింది. ఈ నిరసన కార్యక్రమంలో ఐఎఎల్ ,తిరుపతి బార్ అసోసియేషన్ నాయకులు జి.వెంకటకుమార్, మాసరపు మురళి, గోపీచంద్, వై.భాస్కరుడు, నీలిమారెడ్డి, విజయభాస్కర్,నరసింహ,బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# సమష్టిగా శ్రీవారి రెండు బ్రహ్మోత్సవాలు
### సెప్టెంబర్ 18నుండి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు
### అక్టోబర్ 15నుండి నవరాత్రి బ్రహ్మోత్సవాలు
### సెప్టెంబర్ 18నుండి పెరటాసిమాసం
### 18వతేదీ తొలిరోజు సిఎం జగన్ పట్టువస్త్రాలు



**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది అధికమాసం రావడంతో కలియుగవైకుంఠవాసుడు ఏడు కొండల వేంకటేశ్వరునికి రెండు బ్రహ్మోత్సవాలు నిర్వహించ కోనున్నామని, ఈ బ్రహ్మోత్సవాలను టిటిడి, జిల్లా యంత్రాంగం సమిష్టిగా కృషి చేసి విజయవంతం చేద్దామని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం అన్ని విభాగాల ,శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబర్ 18వ తేదీ నుండి మొదలుకానున్న శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు 23వతేదీతో ముగుస్తాయి. బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా ధ్వజారోహణం జరిగే సెప్టెంబర్ 18వతేదీనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. ఈ తొమ్మిదిరోజుల ఉత్సవాల్లో 22వ తేదీ గరుడసేవ, 23న బంగారురథం, 25న రథోత్సవం, 26న చక్రస్నానమహోత్సవం, ధ్వజావరోహణం ప్రధాన ఘట్టాలు. కాగా నవరాత్రి బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 15వతేదీ నుండి మొదలుకానున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 19వతేదీ గరుడవాహనం, 20న పుష్పపల్లకి, 22న స్వర్ణ రథోత్సవం, 23న చక్రస్నానమహోత్సవంతో ముగియనున్నాయి. రెండు బ్రహ్మోత్స వాల నిర్వహణ, ఏర్పాట్లు, తీసు కోవాల్సిన చర్యలపై సోమవారం సాయంత్రం తిరుమల అన్న మయ్య భవన్‌లో టిటిడి ఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, న్యాయాధికారి జస్టిస్ వీరాజు, ఎస్‌ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, టిటిడి డిప్యూటీ ఇఒలు పి.హరీంద్రనాథ్, లోకనాథమ్, పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితర విభాగాల అధికారులతో కలిసి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. **-సెప్టెంబర్ 18నుండి పెరటాసి శనివారాలు:** ఏడుకొండలవాడికి అత్యంత పవిత్రమైన పెరటాసి మాసం కూడా సాలకట్లబ్రహ్మోత్సవాలు జరిగే సెప్టెంబర్‌నెలలోనే రావడంతో తమిళభక్తులతోబాటు తెలుగురాష్ట్రాలు, కర్నాటక, ఉత్తరభారతదేశం నుండి భక్తులు భారీగా తిరుమలకు చేరుకునే అవకాశం ఉంది.సెప్టెంబర్ 18వతేదీ పెరటాసి మాసం ఆరంభమైతే 23వతేదీ తొలి శనివారం, 30వతేదీ రెండవ శనివారం, అక్టోబర్ 7వతేదీ మూడవవారం, 14వతేదీ నాల్గవవారంతో ముగుస్తుందన్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కల్పించాల్సిన సౌకర్యాలు, క్యూలైన్ల నిర్వహణ, మాఢవీధుల్లో జర్మనీ షెడ్లు తదితర వాటిపై దృష్టి పెట్టాలని ఇఒ ధర్మారెడ్డి సూచించారు. త్వరలోనే మరో పదిహేనురోజుల తరువాత జిల్లా యంత్రాంగంతో కలిసి మరో సమావేశం నిర్వహించుకునే సమయానికి ఏర్పాట్లు మొదలుకావాలన్నారు. **-యధావిధిగా వాహనసేవలు:** ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరునికి రెండు బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో యధావిధిగా ఉదయం,రాత్రి వాహనసేవలు సమయంలోనే జరుగుతాయన్నారు. తొమ్మిదిరోజులు రోజుకు రెండు వాహనాలపై ఎంతో ముగ్ధమనోహరంగా, సర్వాలంకారభూషితుడై శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తులు శ్రీదేవిభూదేవిసమేత శ్రీమలయప్పస్వామివారు ఒక్కో వాహనంపై ఒక్కో విశిష్టతతో ఊరేగి భక్తులను కటాక్షించడం ప్రత్యేకత. ఉదయం వాహనసేవలు 8గంటలకు, రాత్రి వేళ వాహనసేవలు 7గంటలకు ఆరంభవుతాయి. వార్షిక బ్రహ్మోత్సవాలకు సెప్టెంబర్ 17వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణం, 18న సాయంత్రం ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవ ఘట్టానికి శ్రీకారంపడుతుంది. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, ధ్వజావరోహణం ఉండవన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రత్యేక దర్శనాలు వృద్ధులు, దివ్యాంగులు,చంటిపిల్లల తల్లిదండ్రులకు దర్శనాలు రద్దుచేస్తారు.

# మృత్యుంజయునికి అభిషేకాలు
## స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణం

**శ్రీకాళహస్తి, జూలై 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది.భోళాశంకరుని దర్శనంతో భక్తులు సంబరపడ్డారు.ఆలయంలో భాళాశంకరుని దర్శనానికి భక్తులు తహ తహ లాడారు. ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.ఆలయంలో వెలసిన శ్రీ మృత్యుంజయునికి షోడషాభిషేకాలు నిర్వహించగా స్వామి అమ్మవార్లకు నిర్వహించే నిత్యకళ్యాణంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు.

**నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు. **మృత్యుంజయునికి అభిషేకాలు:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృ తం, చందనం, విభూది,



పచ్చకర్పూరంతో అభిషేకాలు నిర్వ హించారు. ఈ అభిషే కాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనం తరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమా లలు, వెండి నాగా భరణ లతో శోభాయ మానంగా అలం కరించి ధూప, దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. **నేటి నుంచి పెరిగిన నిత్యకళ్యాణం సేవ టిక్కెట్టు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సేవల టిక్కెట్ల ధరల పెంపు ప్రారంభమైంది.ఈ నేపథ్యంలో శనివారం ఉత్తర్వులు జారి చేసారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలో గతంలో దేవస్థానం ఏకాంతంగా నిర్వహించే కళ్యాణోత్సవాన్ని ప్రస్తుత ధర్మకర్తల మండలి బాధ్యతలు చేపట్టిన తరువాత భక్తుల సేవగా తీర్చి దిద్దారు. దీనికి టిక్కెట్టును రూ.501లుగా నిర్ధారించారు. ప్రస్తుతం దేవాదాయశాఖ కమిషనర్ కార్యాలయం నుంచి ప్రతి దేవాలయంలో సేవా టిక్కెట్లు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న 'నిత్యకళ్యాణం సేవా' టిక్కెట్టును రూ.1116లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ఈ నిర్ణయం ఆగస్టు 1 నుంచి అమలు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని ఆలయ ఇఒ సాగర్‌బాబు ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# కొత్త కమిషనర్‌గా రమేష్ బాధ్యతలు స్వీకరణ

**శ్రీకాళహస్తి,జూలై 31 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మున్సిపల్ రెగ్యూలర్ కమిషనర్‌గా బుధవారం రమేష్‌బాబు బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం అందింది. రెండేళ్ళ పాటు ఇక్కడ మండల పరిషత్‌కు చెందిన బాలాజి నాయక్ కమిషనర్‌గా డెప్యూటేషన్‌మీద పని చేసారు.ఆయన డెప్యూటేషన్ కాలం ఈ నెల 4తో ముగుస్తుంది.ఈ నేపథ్యంలో ఆయన స్థానంలో రెగ్యూలర్ కమిషనర్‌ను నియ మించాలని స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ మేరకు ఆయన రాతమూలకంగా ప్రభుత్వానికి కోరారు. దాంతో గతంలో ఇక్కడ పని చేసిన అనుభవం ఉన్న కమిషనర్ రమేష్‌బాబును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. ఆయన బుధవారం



కమిషనర్‌గా రెండవ సారి బాధ్యతలు స్వీకరించనున్నారు. 2017 నుంచి 2019 వరకు రమేష్‌బాబు ఇక్కడ కమిషనర్‌గా పని చేసారు.జనరల్ బదిలీల్లో ఆయన్ను ఇక్కడ నుంచి బదిలి చేసారు. తెలుగుదేశం హయాంలో పని చేసిన ఆయనను ఇక్కడ కొనసాగించుకొనుటకు స్థానిక నాయకులు అంగీకరించలేదు.దాంతో బదిలి తప్పని సరి అయ్యింది. నాలుగేళ్ళలో నలుగురు రెగ్యూలర్ కమిషనర్లు బదిలి అయ్యారు.పరిపాలనా సౌలభ్యం కోసం పాలకులు శ్రీకాళహస్తి ఎంపిడిఓగా సమర్థ వంతంగా పని చేసిన బాలాజి నాయక్‌ను డెప్యూటేషన్ మీద నియమించుకున్నారు. రెండేళ్లలో బాలాజి నాయక్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు.

# అభివృద్ధి నిరోధకంగా వ్యవహరిస్తోన్న వైఎస్సార్సీ
## బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి



**విజయవాడ,జూలై31, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అభివృద్ధి నిరోధకంగా వ్యవహరిస్తోందని భారతీయ జనతా పార్టీ నేత విష్ణువర్ధన్‌రెడ్డి ఆరోపించారు.సీఎం జగన్ ప్రజలకు చేసింది చాల తక్కువ, ప్రచారం చేసుకున్నది చాలా ఎక్కువ అన్నారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను తన పథకాలుగా సీఎం జగన్ ప్రజలను నమ్మిస్తున్నారన్నారు.కేంద్రం రాష్ట్రానికి పంపిన నిధులను దారి మళ్ళిస్తున్నారన్నారు.విజయవాడలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురంధ్రేశ్వరిపై వైకాంగ్రెస్ పార్టీ మంత్రులు వ్యక్తిగత విమర్శల చేస్తున్నారని ఆరోపించారు.ఆమెను విమర్శించే మంత్రులు ముందుగా ఆయా శాఖలకు ఏం పనులు చేసారో? ఎంత వరకు అభివృద్ధి చేసారో చెప్పాలన్నారు.బాలల అక్రమ రవాణాలో దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీ మూడో స్థానంలో ఉందనా న్నరు.ఈ వైఫల్యానికి మీ సమాధానం ఎంటంటూ ప్రశ్నించారు.తలసరి ఆదాయంలో ఏపీ మిగిలిన దక్షిణాది రాష్ట్రాతో పోలిస్తే ఏపీ ఎందుకు వెనుకబడిందన్నారు.జలజీవన్ మిషన్ పథకానికి అయ్యే ఖర్చులో కేంద్రం ఇచ్చే ఆర్థిక సహాయాన్ని ఎందుకు ఉపయోగించుకోలేదని ప్రశ్నించారు,. ఎందుకు ప్రజలకు మంచినీటిని అందించలేకపోయారన్నారు. కేంద్రం పేదల కోసం కేటాయించిన 25లక్షల ఇళ్ళను ఎందుకు నిర్మించి ఇవ్వలేక పోయారన్నారు.పట్టణ ,గ్రామీణ వైద్య ఆరోగ్యకేంద్రాలు,జిల్లా ఆసుపత్రులు, జనరల్ ఆసుపత్రుల్లో ఎందుకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవని ప్రశ్నించారు. మందులు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.వైద్యులు, వైద్య సిబ్బంది ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదని ప్రశ్నించారు.80శాతం కార్పోరేట్ ఆసుపత్రులు ఎందుకు ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్యం అందించడం లేదు? వారికి ప్రభుత్వం ఎందుకు బకాయిలు చెల్లించడం లేదన్నారు.ఉన్నత విద్యను ఎందుకు నిర్లక్ష్యం చేసారు?,పీజీ విద్యార్థులకు ఎందుకు ఉపకార వేతనాలు దూరం చేసారు?, డిగ్రీలో తెలుగును ఎందుకు రద్దు చేసారని ప్రశ్నించారు.ఆంగ్లభాషకే ప్రాధాన్యత ఎందుకన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను ఎందుకు భర్తీ చేయడం లేదన్నారు.ఖాళీగా ఉన్న 2.50లక్షల బ్యాక్‌లాగ్ పోస్టులను ఎందుకు భర్తీ చేయలేదనా న్నరు.రాష్ట్రంలో దెబ్బతిన్న రహదారులను ఎందుకు పునర్నిర్మించడం లేదు?అని ప్రశ్నించారు.వైకాంగ్రెస్ మంత్రులు గ్రామీణదారుల్లో కార్లు యాత్రలు చేస్తే వాస్తవాలు తెలుసుకుంటారన్నారు.భారతీయ జనతా పార్టీ ప్రజల్లో బలీయంగా ఉందన్నారు.ప్రజల మధ్యకు వెళ్ళి వారి సమస్యలు తెలుసుకుని ప్రభుత్వాన్ని నిలదీస్తోందన్నారు.

# గుంతకల్లు-మంత్రాలయం పాసింజర్ రైళ్లు ఆగస్టు వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూలై 31 ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు రైల్వే డివిజన్ గుంతకల్లు-మంత్రాలయం-గుంతకల్లు మధ్య నడుపుతున్న ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను ఆగస్టు 31 వరకు కొనసాగిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గుంతకల్లు నుంచి మంత్రాలయం రోడ్ వెళ్లే నంబర్ 07411 ప్రత్యేక పాసింజర్ రైలును జూలై 31 సోమవారం, ఆగస్టు 30 బుధవారం వరకు పొడ గించారు. మంత్రాలయం రోడ్ నుండి గుంతకల్లుకు వెళ్ళే నంబర్ 07412 ప్రత్యేక పాసింజర్‌ను ఆగస్టు1 మంగళవారం, 31 గురువారం వరకు పొడగించామన్నారు.

# విజయవాడ రైల్వే డివిజనల్‌లో 11 రైల్వే స్టేషన్‌ల అప్‌గ్రేడేషన్

**విజయవాడ,జూలై 31,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ రైల్వే డివిజన్‌లో 11 రైలు స్టేషన్లను అప్‌గ్రేడేషన్ చేసేందుకు ఎంపిక చేసారు. విజయ వాడ రైలే వ్డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఆనంద పాటిల్ ఇందుకు సంబంధించి ఒక ప్రకటనను విడుదల చేసారు. భారతీయ రైల్వే ఈ ఏడాది ఆరంభంలో అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఇది రైల్వే స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌కు నిర్దేశించింది,ఈ పథకంలో విజయవాడ రైల్వే డివిజన్‌లోని అనకాపల్లి, భీమవరంటౌన్, ఏలూరు,. కాకినాడ, నర్సాపూర్, నిడదవోలు, తాడేపల్లి గూడెం, తుని,తెనాలి,. ఒంగోలు,సింగరాయకొండ లను ఎంపికచేసినట్లు రైలే వ్డివిజనల్ మేనేజర్ నరేంద్ర ఆనంద పాటిల్ పేర్కొన్నారు.ఈ స్టేషన్‌ల లోని ప్రయాణికులు,రైల్వే వినియోగ దారులు సేష్టన్ అభివృద్ధికి తమ సూచనలు, సలహాలను ఆగస్టు3వ తేదిలోగా ఆయా స్టేషన్ల అధికారులు ఈ మెయిల్, ట్వీటరు ద్వారా, వ్యక్తిగతంగా విజ్ఞాప నరూపంలో తెలపవచ్చునని రైల్వేడివిజనల్ మేనేజర్ నరేంద్ర ఆనంద పాటిల్ వివరించారు.



# ప్రజలకు సంక్షేమపథకాలు అమలుచేస్తున్నాం
## తెలంగాణా ప్రభుత్వ విప్ భానుప్రసాద్‌రావు

**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణారాష్ట్రంలో గత పదేళ్ళుగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమపథకాలు అమలుచేస్తూ, ముఖ్యమంత్రి కెసిఆర్ మంచిపాలన అందిస్తున్నారని తెలంగాణారాష్ట్ర ప్రభుత్వ విఫ్ భానుప్రసాద్‌రావు తెలిపారు. వర్షాలు భారీగా కురుస్తున్నా పంటనష్టపోయిన రైతులకు అన్ని విధాలా ఆదుకుంటామని, ప్రజలకు అన్ని రకాలుగా సహాయక చర్యలు చేపడుతున్నామన్నారు. వర్షాలతో అన్ని ప్రాజెక్టులు జలకళ సంతరించుకుని రైతులు పంటలు పండించుకునే సదుపాయం ఉందన్నారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలిసి తిరుమలకు వచ్చిన ఆయన ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# అధ్యాపకులకు ఉద్యోగ విరమణ 65 యేళ్లకు పెంచిన ప్రభుత్వం
## సిఎం జగన్ చిత్రపటానికి ఎఎన్‌యు వద్ద పాలాభిషేకం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూలై31, ప్రభాతవార్త:** యూనివర్సిటీలలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు ఉద్యోగ విరమణ వయస్సును 62ఏళ్ళ నుంచి 65ఏళ్ళకు పెంచడం పట్ల ఏఎన్‌యు అధ్యాపకులు హర్షం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా సోమవారం వర్సిటీ ముఖద్వారం వద్ద ఏఎన్‌యు అధ్యాపక సంఘం ఆధ్వర్యంలో సీఎం వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం నాగార్జున యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (నూటా) అధ్యక్షుడు ఆచార్య బట్టు నాగరాజు మాట్లాడారు. అధ్యాపకుల వయస్సును పెంచడం వల్ల యూనివర్సిటీలలో సీనియర్ అధ్యాపకుల కొరత కొంతమేర తగ్గుతుందన్నారు. అలాగే మెరుగైన సమాజానికి అవసరమైన పరిశోధనలు చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. 2006, 2009 సంవత్సరాలలో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ .రజాశేఖర్ రెడ్డి యూనివర్సిటీలలో అధ్యాపకుల పోస్టుల భర్తీ చేపట్టారని గుర్తు చేశారు. ఆయన చొరవతోనే ప్రస్తుతం నాగార్జున యూనివర్సిటీలో అధ్యాపకులుగా కొనసాగుతున్నామన్నారు. అలాగే ప్రస్తుత ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అధ్యాపకుల ఉద్యోగ విరమణ వయస్సును 62ఏళ్ళ నుంచి 65 ఏళ్ళకు పెంచుతూ జీ.ఓ యం.ఎస్ .నెంబరు 39 తీసుకువచ్చారని హర్షం వ్యక్తంచేశారు. యూనివర్సిటీల ఉన్నతికి సీఎం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. అలాగే జీ.ఓ. యం.ఎస్ నెంబరు 20 ద్వారా ఎరన్‌లీవ్



ఎన్‌క్యాష్‌మెంట్‌కు అవకాశం ఇచ్చిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. కేవలం సెంట్రల్ యూనివర్సిటీలలో ఉన్న 65ఏళ్ళ సర్వీస్ సీఎం నిర్ణయంతో ఇప్పుడు ఏపిలోని యూనివర్సిటీలలో కూడాఅమలు జరుగుతుందని అన్నారు.

తమకు వచ్చిన ఈ అవకాశంతో ఉన్నత విద్యాను మరింత ముందుకుతీసుకెళ్ళి నాగార్జున యూనివర్సిటీ అభ్యున్నతికి మరింత తోడ్పాటునందిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా థ్యాంక్యూ సీఎం సర్ అంటూ నినాదాలు చేశారు. ముందుగా వర్సిటీలోని దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణలు పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం అక్కడి నుంచి అధ్యాపకులు ర్యాలీగా వర్సిటీ మెయిన్‌గేట్ వరకు వెళ్ళి జగన్‌మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, పీజి పరీక్షల కోఆర్డినేటర్ ఉదయకుమార్, ఆచార్యులు వెంకటరత్నమ్మ, చెన్నారెడ్డి, సత్యన్నారాయణ, రవికుమార్, నాగరాజు, డాక్టర్ సోమశేకర్, రమేష్‌రాజు, పూర్ణచంద్రరావు, బ్రహ్మజీరావు, స్వామి, లింగరాజు, అబ్రహం లింకన్, కాంట్రాక్ట్ అధ్యాపకులు, అతిధి అధ్యాపకులు పాల్గొన్నారు.



# నేడు గోవిందుని గరుడసేవ

**తిరుమల,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** పౌర్ణమి ఘడియల వేళ కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి (నేడు)మంగళవారం రాత్రికి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆగస్టునెలకు సంబంధించి రెండు గరుడసేవలు తిరుమలలో టిటిడి అధికారులు నిర్వహించ నున్నారు. ఆగస్టు 1వతేదీ మంగళవారం పౌర్ణమి ఘడియరోజు ఏడుకొండలవాడికి గరుడసేవ జరుగుతుంది. అలాగే 21వతేదీ సోమవారం గరుడ పంచమి పురస్కరించుకుని ఆ రోజు కూడా తిరుమలలో గరుడవాహన సేవ నిర్వహిస్తారు. నిత్యకైంకర్యాలు పూర్తయిన తరువాత రాత్రి 7గంటలకు వాహనమండపంవద్ద గరుడునిపై మలయప్పఉత్సవమూర్తి విశేష అలంకారభూషితుడై మాఢవీధుల్లో విహరించనున్నారు.

# 'పంచాయతీలను కాపాడుకుందాం' -5న జనసేన కేంద్ర కార్యాలయంలో చర్చాగోష్టి

**అమరావతి, జూలై 31, ప్రభాతవార్త ప్రతినిధి:** పరిపాలనలో క్షేత్రస్థాయి అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనలో పంచాయతీరాజ్ పాత్ర వస్మిరరించలేనిదని, గ్రామ పంచాతీయలను బలోపేతం చేయకుండా, ఆ వ్యవస్థను నిర్వీర్యంచేసేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందని పేర్కొంటూ ఈనెల 5వతేదీన మంగళగిరిలోని జనసేన కేంద్రకార్యాలయంలో 'పంచాయతీలను కాపాడుకుందాం' అనే అంశంపై చర్చాగోష్టి నిర్వహించేందుకు అధ్యక్షుడుపవన్‌కళ్యాణ్ నిర్ణయించారు.. పంచాయతీలకు పునర్వైభవం తీసుకొచ్చి, గ్రామ స్వరాజ్యం దిశగా చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించనునానరు. పవన్ కళ్యాణ్ వారాహి విజయయాత్రలో కలిసిన పలువురుగ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ వ్యవస్థపై సాధికారత కల్గిన విద్యావేత్తలు, పంచాయతీ సమస్యలను తెలిపారు. ప్రభుత్వం ఈ వ్యవస్థను ఏ విధగా నిర్వీర్యంచేస్తుందో పవన్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రభుత్వం పంచాయతీలను ఆర్థికంగా బలహీన పరచయటం వంటి తీరును వారు పార్టీ అధినేతకు వివరించారు.

# బంగారం కోసం వృద్ధురాలిని హత్య చేసిన వలంటీర్

**(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త) విశాఖలో** మరో ఘాతుకం జరిగింది. బంగారం కోసం ఓ వృద్ధురాలిని వాలంటీర్ కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘటన పెందుర్తి నియోజకవర్గంలోని సుజాతనగర్‌లో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే సుజాతనగర్ 80 ఫీట్ల రోడ్‌లో వరలక్ష్మి అనే వృద్ధురాలు నివాసం ఉంటుంది. 95వ వార్డు పురుషోత్తపురంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న రాయవరపు వెంకటేష్ నెలరోజుల క్రితం వృద్ధురాలు వరలక్ష్మి కుమారుడు వద్ద ఫుడ్‌కోర్టులో పార్ట్‌టైమ్ పనికి చేరాడు. వాలంటీర్ వెంకటేష్ వృద్ధురాలి బంగారంపై కన్నేశాడు. అదును చూసి ఆదివారం రాత్రి 10.30 గంటలకు ఆమెను హత్య చేశాడు. వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారంతో పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. వృద్ధురాలిని ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్లు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. క్లూస్ టీమ్‌ను పిలిపించి ఆధారాలు సేకరించారు. దిండుతో ముఖంపై అదిమినట్లు గుర్తించారు.



వృద్ధురాలు నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ సీసీ పుటేజీని పోలీసులు పరిశీలించారు. నిందితుడు వెంకటేష్ ఆదివారం రాత్రి అపార్ట్‌మెంట్ లోపలకు వచ్చినట్టు సీసీ పుటేజీలో రికార్డు అయింది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ పుటేజ్ ఆధారంగా నిందితుడిని ఆచూకీ కనిపెట్టేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. వాలంటీర్ చోరీ చేసే యత్నంలో వృద్ధురాలిని హత్య చేసినట్టు పోలీసులు వెల్లడించారు. వెంకటేష్‌ను వాలంటీర్ ఉద్యోగం నుంచి తొలగించాం : జోన్ 8 కమిషనర్ వాలంటీర్ రాయవరపు వెంకటేష్ అనేక ఆరోపణల నేపథ్యంలో అతన్ని వాలంటీర్ ఉద్యోగం నుంచి తొలగించినట్టు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, జోన్ 8 కమిషనర్ సోమవారం వెల్లడించారు. వాలంటీర్ వెంకటేష్ తన విధులకు సక్రమంగా హాజరుకాకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో పాలుపంచుకోవడం లేదని, కావున అతన్ని తొలగించాలని అధికారులకు ఫిర్యాదులు అందాయి.

ఈమేరకు జోన్ 8, యూసీడీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాయవరపు వెంకటేష్‌ను వాలంటీర్‌గా తొలగించాలని సిఫార్సు చేశారు. దీంతో వెంకటేష్‌ను ఈనెల 24న వార్డు వాలంటీర్ విధుల నుంచి తొలగించారు.

# అధికారంలోకి రాగానే నీటిప్రాజెక్టులు పూర్తిచేస్తాం
## బాలాజీ రిజర్వాయర్‌ను సందర్శించిన టిడిపి నేతలు

**తిరుపతి,జులై 31ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతికి, పుణ్యక్షేత్రం తిరుమల దాహార్తిని తీర్చేందుకు గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతిపాదించి పనులు చేపట్టిన బాలాజీరిజర్వాయర్‌ను



ఎక్కడపనులు అక్కడే ఆపివేశారని టిడిపి నాయకులు మండిపడ్డారు. గత నాలుగేళ్ళ వైసిపి ప్రభుత్వంలో ఒక్క సాగు,తాగునీరు ప్రాజెక్టు పూర్తిచేసిన దాఖలాలు లేవన్నారు. ప్రాజెక్టులు, జలాశయాల సందర్శనకు విచ్చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పర్యట ఆగస్టు 5న తిరుపతి,శ్రీకాళహస్తిలో ఉండటంతో దానికి ముందుగానే సోమవారం తిరుపతికి సమీపంలోని బాలాజీరిజర్వాయర్ ,మల్లెమడుడు ప్రాజెక్టులను టిడిపి బృందం తిరుపతి ఇన్‌ఛార్జి ఎం.సుగుణమ్మ, పార్లమెంట్ ఇన్‌ఛార్జి నరసింహయాదవ్, శ్రీకాళహస్తి నేతలు ఎస్‌సివి నాయుడు, బొజ్జల సుధీర్, మునిరామయ్య తదితర నాయకులతో కలసి ప్రాజెక్టుల పరిస్థితిని పరిశీలించారు. రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ళ అధికారంలో ఇంతవరకు బాలాజీరిజర్వాయర్‌ను పూర్తిచేయాలేదన్నారు. ముఖ్యంగా తిరుమల,తిరుపతి ప్రజల,భక్తుల తాగునీటికోసం ఈ రిజర్వాయర్‌ను గత తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పాటుకు శ్రీకారం చుట్టిందన్నారు. అప్పట్లోనే రిజర్వాయర్ పనులు మొదలుపెట్టినా ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు.

వార్త

రాజకీయాలను మరొక రూపంలో కొనసాగించడమే యుద్ధం. - డి.

-కార్ల్‌వాన్ క్లాస్‌లిట్జ్

# భద్రత కంటే రాబడే ముఖ్యమా?

మానవుడి సుఖానికి, సంతోషానికి అభివృద్ధి దోహదం కావాలి. సుఖం కోసం అభివృద్ధి మార్గాలను అన్వేషిస్తాం. రోడ్లు అభివృద్ధికి సోపానాలు అనేది అందరికి తెలిసిందే. మరి ఆ సోపానాలే మృత్యువుకు మార్గాలైతే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? దేశంలో రోడ్డు ప్రమాదాల్లో మరణించేవారి, క్షతగాత్రులయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. ఇలాంటి సందర్భాల్లో మృతులకు సంబంధించిన బంధువులు, స్నేహితులు గుండెలు బాదుకొని ఏడ్చేవారిని చూసి కన్నీరు సైతం ఘనీభవించే స్థితికి చేరుకున్నదేమోననిపిస్తున్నది. రహదారి భద్రత విషయంలో ఎన్నోసార్లు న్యాయస్థానాలు అటు కేంద్రాన్ని, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించాయి. పెద్ద పెద్ద ప్రమాదాలు జరిగినప్పుడు లేక ప్రముఖులు ఎవరైనా ప్రమాదాల్లో చనిపోయినప్పుడు అన్నిస్థాయిల్లో చర్చలు జరుగుతుంటాయి. నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించడం,ఆ తర్వాత మరిచిపోవడం లేక మరిచిపోయినట్లుగా నటించడమో ఆనవాయితీగా మారిపోయింది. మొన్న ఆదివారం ఒక్కరోజే తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో వేర్వేరు ప్రమాదాల్లో ఏడుగురు మృతిచెందారు. వాహనాలు నడిపేవారు, వాహనాల్లో ఉన్నవారే కాదు రోడ్డుపక్క నడిచిపోతున్న వారిపై కూడా వాహనాలు దూసుకుపోయి ప్రాణాలు హరిస్తున్నాయి. బొల్లారం కంటోన్మెంట్ పార్క్‌లో వాకింగ్ ముగించుకొని రోడ్డు దాటుతున్న సమయంలో అత్యంత వేగంగా వచ్చిన స్పోర్ట్స్ బైక్ ఢీకొనడంతో రాధిక, బాలమణి అనే ఇద్దరు అక్కడికక్కడే మరణించారు. ఇక శామీర్‌పేట్ దగ్గర తమ్ముడిని హాస్టల్‌లో చేర్చేందుకు బైక్‌పైతీసుకువెళ్తుండగా జరిగిన ప్రమాదంలో అన్నదమ్ములు ఇద్దరూ మరణించారు. ఇక రాజేంద్రనగర్ పరిధిలో జరిగిన ఒకరోడ్డు ప్రమాదంలో వెనుక నుంచి వచ్చి కారు ఢీకొనడంతో మోటార్‌సైకిల్‌పై ఉన్న యువకుడు ఇరవై మీటర్ల దూరం ఎగిరిపడి అక్కడిక్కడే మృతిచెందాడు. కారులో ఉన్న మద్యం సీసాలను పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. దేశంలోనే ప్రమాదాల్లో తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. రక్తసిక్తం కాని రోజులే లేవని చెప్పొచ్చు. అధిక ప్రమాదాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయనేది పోలీసుల దర్యాప్తుల్లో వెలుగు చూస్తున్నది. రహదారి భద్రతలో వేగం కన్నా ప్రాణం మిన్న అనే ప్రధాన సూత్రాన్ని పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్నాయి. మరొకపక్క గంటకు రెండువందల కిలోమీటర్లకుపైగా వేగంతో దూసుకువెళ్లే వాహనాలు తయారు చేస్తున్నారు. వాటిలో భద్రతకు సంబంధించి అనేక జాగ్రత్తలతో రూపొందిస్తున్నారు. మరొకపక్క ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ఎప్పటికప్పుడు ప్రకటిస్తున్నారు. నిబంధనల మీద నిబంధనలు పెడుతున్నారు. అతిక్రమించిన వారినిముక్కుపిండి జరిమానా వసూలు చేస్తున్నారు. ఇంకొకపక్క కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అయినా ప్రమాదాల సంఖ్య మాత్రం అంతకంతకు పెరిగిపోతున్నది. దేశవ్యాప్తంగా రోజుకు సరాసరి పదకొండువందల ముప్పై రోడ్డు ప్రమాదాలు జరుగుతుండగా నాలుగువందల ఇరవై మందికిపైగా మరణిస్తున్నారు. ఈ రహదారుల ప్రమాదాలపై దృష్టిపెట్టిన కేంద్రం 2024 కల్లా ప్రమాదాల్లో సంభవిస్తున్న మరణాల్లో యాభైశాతం తగ్గించాలని లక్ష్యంగా నిర్ణయించింది. కానీ తగ్గడం అటుంచి యేడాదియేడాదికి పెరిగిపోతున్నాయి. 2016లో నాలుగు లక్షల ఎనభైవేల రోడ్డు ప్రమాదాలు జరగ్గా, లక్షన్నర మంది ప్రాణాలు కోల్పోయారు. 2021 నాటికి ప్రమాదాల సంఖ్య నాలుగు లక్షల పన్నెండువేలకు తగ్గినా మరణించేవారి సంఖ్య లక్షా యాభైమూడువేలకు దాటింది. అన్నింటికంటే ఈ ప్రమాదాల్లో మరణించేవారిలో దాదాపు డెబ్భైశాతం పద్దెనిమిది నుంచి నలభైఐదు యేళ్లలోపువారే. అంతేకాదు పేద, దిగువ తరగతి వర్గాల వారే రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఇక క్షతగాత్రులైన వారి పరిస్థితి అగమ్యగోచరంగా ఉంటుంది. వైద్యఖర్చుల కోసం అప్పుల సుడిగుండంలో చిక్కుకుపోతున్నారు. ప్రపంచంలోని మోటారువాహనాల్లో భారత్‌లో ఉన్నది కేవలం రెండుశాతం మాత్రమే.అయినా మొత్తం రహదారి ప్రమాదాల్లో పదకొండుశాతం భారత్‌లోనే జరగడం ఆందోళన కలిగిస్తున్నది. ఆస్తినష్టం కూడా భారీగానే జరుగుతున్నది. ఆస్ట్రేలియా, బ్రిటన్, తదితర దేశాల్లో ఆయా ప్రభుత్వాలు సమర్థవంతమైన చట్టాలు తీసుకురావడమే కాదు అమలు చేయడంలో తీసుకున్న చర్యల కారణంగా కొంతవరకు ప్రమాదాలను నియంత్రించగలుగుతున్నారు. ఈ ప్రమాదాల్లో మరణించినవారి మృతదేహాలను కడసారి చూపులకైనా ఇంటికి తీసుకువెళ్లాలని మనసులో ఉన్నా ఆర్థికపరిమితుల దృష్ట్యా ఎందరో ప్రమాదం జరిగిన ప్రదేశంలోనే ఖననం చేసివెళ్లిపోతున్నారు. ఇక ఒంటరిగా ప్రయాణంచేస్తూ ప్రమాదాలకు గురై ఏ ఆధారం లేక, గుర్తింపునకు నోచుకోలేక మరణించినవారు అనాథశవాలుగా మిగిలిపోతున్నారు. ఈ ప్రమాదాలకు కారణాలు ఎన్నో ఉన్నా మద్యమే కీలకపాత్ర పోషిస్తుందనేది అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. అయినా ఆదాయం ఆశలో మద్యాన్ని వదలిపెట్టలేకపోతున్నారు. రహదారుల పక్కనో, లేక అందుబాటులో ఉండే విధంగా మద్యంషాపులు పెట్టించి ప్రభుత్వాలే ప్రోత్సహించడం దురదృష్టకరం. దీనివల్ల ఆదాయం పెరుగుతుండవచ్చు. కానీ జరుగుతున్న అనర్థాలు పట్టించుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ప్రమాదాల నివారణకు నడుం కట్టాలి.

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.




జార్జి ఆర్వెల్

అందరూ తరచుగా అనుకునే దానిని పెద్దగా గొంతెత్తి చెప్పేవారే విజయవంతమైన రాజకీయ నాయకులు.



థియోడర్ రూజ్‌వెల్ట్

## ప్రజావాక్కు



### బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు తగదు!

కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ సిఎంసభకు విద్యార్థులను తరలించడంపై సంబంధిత అధికారులకు రాష్ట్ర హైకోర్టు నోటీసులు జారీచేస్తే మంత్రి బొత్స సత్యనారాయణ పిల్లలు, తల్లిదండ్రులు కాకుండా నటులు వస్తారా అని ప్రశ్నించడం కోర్టు తీర్పుని అపహాస్యం చేయడమే. ఎవరైనా స్వచ్ఛందంగా వస్తే అది వేరే విషయం. సిఎం సభలకు ప్రతి ఒక్కరినీ బలవంతంగా తరలిస్తున్నారు. అలా వచ్చిన వారు ఎండలో, వానలో గంటల తరబడి నిరీక్షించడం మంత్రిగారికి సబబుగా అనిపిస్తుందా? ఎండలకు తాళలేక విద్యార్థులు సొమ్మసిల్లి పడిపోయిన వార్తలు వింటున్నాం! మంత్రుల కుటుంబ సభ్యులను ఆ విధంగా సభలకు తీసుకువస్తారా?న్యాయస్థానం సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషించే తీర్పు ఇస్తే తీర్పు స్ఫూర్తిని అర్థం చేసుకోకుండా అగౌరవపరచడం, ఆపై వ్యంగ్యవాఖ్యలు చేయడం అధికార దురహంకారానికి పరాకాష్ఠ అని చెప్పాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### బెట్టింగ్‌లకు బానిసలవుతున్న యువత

నేడు యువత సామాజిక మాధ్యమాలబారిన పడి విలువైన భవిష్యత్‌ను సర్వనాశనం చేసుకుంటున్నారు. కొంత మందికి క్రికెట్ అంటే పిచ్చి. స్నేహితులతో కలిసి ఐపిఎల్‌లో ప్రతి క్రికెట్ మ్యాచ్ తిలకించిన తర్వాత సెల్‌ఫోన్లో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లోకి ప్రవేశించి పందేలు కట్టడం ప్రారంభించడం జరుగుతుందని ఆరోపణలు వినవస్తున్నాయి. ఆరంభంలో నగదు రావడంతో మరింతఉత్సాహం చూపిస్తారు.తరువాత పందేల్లో వేల నగదు పోగొట్టుకున్న సందర్భాలున్నాయి. దీనివల్ల జీవితాలను నాశనం చేసుకున్నవారు ఉన్నారు. కనుక యువత సెల్‌ఫోన్‌కి దూరంగా ఉండి మితంగా వాడాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ఇక లావాదేవీలు పారదర్శకం

గ్రామ పంచాయతీల్లో ఆగస్టు 15నుంచి నగదురహిత చెల్లింపులు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.గ్రామ పంచాయతీల్లో ఇంటిపన్ను,కొళాయి పన్ను, భవనాల అద్దెలు, భవన నిర్మాణ అనుమతి ఫీజులు తదితర చెల్లింపులన్నీ తప్పనిసరిగా డిజిటల్ పద్ధతుల్లోనే చెల్లించాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ పేరుపై ప్రత్యేకంగా తెరిచిన బ్యాంకు ఖాతాను ఫోన్‌పే, గూగుల్‌పేకు అనుసంధానం చేసి లావాదేవీలకుఅవకాశం కల్పిస్తారు.క్యూఆర్ కోడ్ ద్వారా కూడా పన్నులు చెల్లించవచ్చు. దీంతో నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్టపడి లావాదేవీలు పారదర్శకంగా జరుగుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

### ప్రగల్భాల మాటేమిటి?

గతంలో నాణ్యత లేని రేషన్‌బియ్యం ఇచ్చేవారిని, తాము సన్న బియ్యంఇస్తామనిచెప్పి,మరలమాట మార్చినాణ్యతగల బియ్యం ఇస్తామని చట్టసభలో ముఖ్యమంత్రిగారు సెలవిచ్చారు. ఇప్పుడు ఇస్తున్న బియ్యం కూడా గతంలో ఇచ్చిన నాణ్యతా ప్రమాణాలతో ఉండటం, అవి పక్కదారి పడుతున్న వార్తలు నిత్యం వస్తున్నాయి.అయితే రాష్ట్ర పౌరసరఫరాలసంస్థ వారు పక్కదారిపట్టే అవకాశమే లేదని అంటుంటే సదరు మంత్రి గతంలోనూ రేషన్ మాఫియా ఉందని పరోక్షంగా పక్కదారి పడుతున్నవైనాన్నిఒప్పుకుంటున్నారు.ఇంకా వాస్తవాలు రాసిన పత్రికలపై అక్కసు వెళ్లగక్కడం దేనికి? పక్కదారి పట్టడం లేదన్న అధికారులపైనా, పక్కదారి పడుతున్నందుకు బాధ్యులైన అధికారులపైచర్యలుతీసుకొనిమంత్రితననిజాయితీని నిరూపించుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### విస్తరిస్తున్న వ్యాధులు

సికిల్‌సెల్ వ్యాధి దేశవ్యాప్తంగా చాపకింద నీరులా వ్యాపిస్తున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరం. సదరు వ్యాధిని ప్రజారోగ్య సమస్యగా గుర్తించాలని 2008 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి ప్రత్యేకంగా తీర్మానించింది. సికిల్‌సెల్ డిసిజ్‌పై ప్రపంచ దేశాలన్నీ ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన చర్యలుతీసుకోవాలని ఐక్యరాజ్య సమితి సభ్య దేశాలను ఆదేశించింది. అయినా మన దేశంలో నియంత్రణా చర్యలుశూన్యం.సికిల్‌సెల్ అనీమియా అనే జన్యుపరమైన వ్యాధిని కలిగినవారిలో ఉన్న రక్తహీనత నిర్మూలించడానికి 2018లో కేంద్ర ప్రభుత్వం అనీమియా ముక్త్‌భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని 2023 నాటికి కూడా చేరుకోలేదు.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### లీడర్లు.. క్యాడర్లు

ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. ఓటు హక్కుద్వారా ప్రతి ఐదుసంవత్సరాలకు ఒకసారి కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ పంచాయతీ నుండి పార్లమెంటు స్థాయి వరకు ఎన్నికలు జరుగుతాయి.కొంతమంది లీడర్లు తనను నమ్ముకున్న కార్యకర్తలను ఎలాంటి కష్టంఆర్థిక,సామాజిక, రాజకీయ కుటుంబపరమైన ఎలాంటి అవసరం వచ్చినా ఆపదలో ఉన్నా అందుబాటులో ఉండి పిలిస్తే పలికే విధంగాకార్యకర్తలైన క్యాడర్లను కాపాడుకోవడం జరుగుతుంది.కొందరు లీడర్లు ఆపద మొక్కుల వలె అవసరం వచ్చినప్పుడు మాత్రమే కార్యకర్తలను కలవడం, పలకరించడం జరుగుతుంది.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన దేశంలో మహిళలకు గౌరవం ఇదేనా?

**మణిపూర్ రాష్ట్రంలోని ఇద్దరు అమ్మాయిలను నగ్నంగా నడిపించిన వికృత చేష్టలు పునరావృతం కారాదు. దీనికి పాల్పడినవారిని చట్టాల కొరడా ఝులిపిస్తూ కఠినదండన విధించాలి. మృగాల్లా వ్యవహరించరాదని భయం పుట్టేలా ఆ దండన ఉండాలి. టెక్నాలజీ పెరిగిపోయి ఆధునికంగా ఎంతో అభివృద్ధి సాధించి వేరే గ్రహాలకువెళ్లి నివాసం కొరకు అన్వేషిస్తున్నారు. ఈ భూమిపై శాటిలైట్ ద్వారా ఏమూలన ఏం జరుగు తుందో! అణువణువు జల్లెడ పట్టి తెలుసుకునే వేళ ఆడపిల్లలపై జరిగే ఈ క్రూర సంఘటనలను గుర్తించలేమా? చిత్తశుద్ధి ప్రదర్శించి ఈ విష సంస్కృతికి చరమగీతం పాడాలి.**



మేకిరి దామోదర్

మనదేశంలో మణిపూర్ రాష్ట్రంలో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి, అత్యాచారం చేసిన అమానవీయ సంఘటన భారతదేశాన్ని తీవ్రంగా కలిచివేసింది. దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ ఘటనపై చర్చ జరగాలని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నారు. అంతేకాకుండా గత మూడు నెలలుగా మణిపూర్ రాష్ట్రం మంటల మారణహోమంలో అట్టుడికిపోతుంది. అక్కడ శాంతి భద్రతలకు స్థానం లేకుండాపోయింది. పాలనా యంత్రాంగం దాడులను అడ్డుకోకపోగా, వాటికి ఆజ్యం పోసేలా వ్యవహరిస్తుందని వార్తలు వస్తున్నాయి. ఈ సందర్భంగా పాలక, ప్రతిపక్షాలు పట్టువిడుపులతో సమన్వయం పాటించి విలువైన కాలాన్ని వృథాచేయకుండా పై సంఘటనపై చర్చకు పట్టుబడుతూనే ప్రజాధనం, ప్రజాచట్టాల కోసం చర్చను చేపట్టాలి. చట్టాలు కావలసిన ఎన్నో బిల్లులపై చర్చలు జరపాల్సి ఉంది. లేదంటే మెజార్టీ బలంతో చివరి సమయంలో ఆ బిల్లులను చట్టాలుగా ఆమోదించుకునే అవకాశం అధికార పక్షానికి ఉంది. ప్రస్తుతం మణిపూర్ సంఘటనపై సానుకూల దృక్పథంతో ముగింపు పలికి, అతి ప్రధానమైన బిల్లులు, చట్టాలు కాబోతున్న వాటిపై చర్చ జరగాలి. భారత ప్రజానీకం వినాలి. చూడాలి. పార్లమెంట్ కాలాన్ని పెంచైనా చర్చలు జరగాలి. ముఖ్యంగా ఈ మణిపూర్ సంఘటన తీవ్రత దృష్ట్యా మహిళారిజర్వేషన్ బిల్లుఅయినా చట్టంగా రూపొందించి రాబోయే ఎన్నికల్లో వారు అధికార పగ్గాలు చేపట్టే విధంగా ఈ పార్లమెంటు ముందుకు పోవాల్సి ఉంది. లేదంటే అన్ని పార్టీలు కూడబలుక్కోని ఎర్రగురివింద నీతితో పురుషాధిక్యత అవలంబిస్తున్నట్లే. మనదేశంలో మహిళలపై వివక్ష ఒక్క మణిపూర్‌లోనే కాకుండా అనేక చోట్ల ఇలాంటి సంఘటనలు ఆలస్యంగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ అమానుష సంఘటనలను కట్టడి చేయవలసిన అవసరంఎంతైనా ఉంది. ఈ మధ్య ఒక చోట 'మనిషిపై అమానుషంగా మూత్రవిసర్జన చేసిన సంఘటన' చూశాం.ఇంకొన్ని చోట్ల మనుషులు ఒకరినొకరు హత్యలు, అమానవీయ సంఘటనలు దుర్మార్గాలు చూస్తుంటే విచక్షణ గల మనిషిలో ఇంతదురాశ, స్వార్థం, లింగ వివక్ష, విశృంఖలత్వం చూస్తుంటే ఆధునికకాలంలో ఆటవిక ఘటనలను తలపిస్తున్నాయి. ఈ సృష్టిలోని చెట్టు,పుట్ట, ప్రతిప్రాణి క్రూర జంతువు సైతం వారి జాతులను చంపుకోవు.ఒకదానికి ఇంకొకటి సహకరించుకుంటూ మనిషి మనుగడకు తోడ్పడుతాయి. ఎందుకోఏమోకానీ చట్టం, న్యాయం దృష్టిలో మనిషి జంతువు కాకపోయినా అన్నిజంతువుల కన్నా క్రూరమైన వాడుగా 'మనిషి'ని నిత్యం జరిగే దుర్ఘటనలు, దుర్మార్గాలు రూఢీ చేస్తున్నాయి. సృష్టిలో ఎంతో విజ్ఞానవంతుడై మురిసిపోయేంత అద్భుతమైన విచక్షణగల మనిషి ఇంత దారుణంగా ఈ దుర్మార్గాలకు, అరాచక చర్యలకు ఒడిగట్టడం ఎంతైనా క్షమించరాని చర్యలే. మనదేశంలో ప్రజాస్వామ్యవ్యవస్థలో ప్రజలు వారి పరిరక్షణార్థం ప్రజా పాలకులను ఎన్నుకొని పాలన సాగిస్తారు. చట్టసభలు, కార్యనిర్వాహక వర్గం, న్యాయశాఖ, నాలుగవ స్తంభమైన పత్రిక స్వేచ్ఛల ఉమ్మడి కృషితో సంక్షేమంబాటలో, ప్రజలను అభివృద్ధి పరుస్తూ, శ్రేయోరాజ్యంగా పాలించుకోవాల్సి ఉంది. కానీ నేడు మనదేశంలో వివిధరాష్ట్రాల్లో ఎక్కడ చూసినా బలహీనులు, అభాగ్యులపై, మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దోపిడీ, దుర్మార్గాలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మానవ సృష్టికి



మూలమైన మహిళలపై దేశవ్యాప్తంగా గంటకు 49 దాష్టికాలు, రోజుకు 86 అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయి. పసిపిల్లల నుండి పండు ముదుసలివరకు బలవుతున్నారు. పాలకులు, అధికారులు ఎవరైనాసరే బాధ్యత వహించాల్సింది, రక్షణగా నివ్వాల్సింది ఆ ప్రజలకు మాత్రమే. అలాగే విధేయత చూపాల్సింది రాజ్యాంగానికి, చట్టాలకే కానీ నాయకులకు కాదు. అందుకు భిన్నంగా అధికార పక్షాలతో అంటకాగుతున్న పాలనా యంత్రాంగం సంకుచిత రాజకీయ ప్రయోజనాల సాధనలో నేతల చెప్పు చేతల్లో పనిముట్లుగా మారడంతోనే నేడీ దుస్థితి దాపురిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నేటి దేశ కాలమాన పరిస్థితుల దృష్ట్యా నిజాయితీ, విశ్వసనీయత, చిత్తశుద్ధి కలిగిన ఉన్నతాధికారులు, న్యాయవ్యవస్థ, ప్రజలకోసం స్వేచ్ఛనుపొందిన నాలుగో స్తంభమైన మీడియా రాజ్యాంగం కలిపించిన స్వయం ప్రతిపత్తితో సామాన్యులకు వెన్నుదన్నుగా నిలిస్తేనే సామాజికఅభ్యున్నతి, స్వేచ్ఛ, సమానత్వం, పౌరహక్కులు రక్షించబడతాయి. అప్పుడే సమాజం శాంతి సౌభాగ్యాలతో ముందుకు సాగుతుంది. దీనిని సాధించాల్సిన పాలకులు ఉదాసీనంగా వ్యవహరిస్తూ ద్వంద్వనీతిని అవలంబిస్తే ప్రజాస్వామ్య పాలనకు గడ్డుకాలం రాబోతున్నదనిపిస్తుంది. ప్రపంచ దేశాలలో మనదేశానికి ఉన్న ప్రతిష్ట ప్రత్యేకమైనది. మణిపూర్ మహిళలను నగ్నంగా ఊరేగించడాన్ని మానవ జాతికే అవమానంగా భావించాలి. గత సంవత్సరం లింగపరమైన అసమానతల సూచీలో ప్రపంచంలోనే146 దేశాలకుగాను ఇండియాకు 135వస్థానం దక్కింది. ఆర్థిక కార్యకలాపాలు, ఉద్యోగ,జీవనోపాధి కల్పన అంశాల్లో ఇంకా దిగజారి అధ్వాన్నంగా 143వస్థానంలో ఉంది. మహిళను శారీరకంగా, మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్న నరరూప రాక్షసులను కఠినంగా శిక్షించాలి.ఇంట్లో విద్యాభ్యాసంలో నైతిక విలువలను విత్తనాలుగా నాటినప్పుడే ఆడ,మగ అనే తేడా లేకుండా వ్యక్తిత్వ నిర్మాణానికి పునాదులుపడతాయి. పూర్వం రాజారామ్‌మోహన్ రాయ్, సావిత్రిబాయి ఫూలే, కందుకూరి వీరేశలింగం లాంటి సంఘసంస్కర్తల త్యాగాల మూలంగా మహిళా దురాచారాలు నిర్మూలించబడినాయి. ఆ తర్వాత స్వాతంత్య్ర అనంతరం భారత రాజ్యాంగ నిర్మాతలు స్త్రీ, పురుష సమానత్వ భావనకు ప్రాధాన్యమిచ్చారు. స్త్రీల జీవన ప్రమాణాలే భారత జాతి అభ్యున్నతికి గీటురాళ్లని తొలి ప్రధాని నెహ్రూ ఉద్బోధించారు. సావిత్రిబాయి ఫూలే స్త్రీ స్వేచ్ఛే మానవ హక్కులని పోరాడారు. అంబేద్కర్ మహిళా హక్కుల కోసం తన పదవినే త్యాగం చేశారు. మహాత్మాగాంధీ అర్ధరాత్రి మగువ నడిస్తే అదే స్వాతంత్య్రం అన్నారు. నేడు నవ భారతంలో పట్టపగలే మగువను నగ్నంగా నడిపిస్తున్న ఉదంతాలు చూస్తుంటే మీరు చెప్పిన 'కోతి నీతి కథ' వీరి వికృత చేష్టల ముందు చిన్నబోతుంది.ఎంతో ముందుచూపుతో ఆ ప్రముఖులు మహిళల పట్ల గౌరవాన్ని ప్రదర్శించారేమో అనిపిస్తుంది. స్త్రీ లేనిది సృష్టి లేదు' అంటూనే లింగ దుర్విచక్షణ విద్యావంతుల్లో సైతం కొనసాగుతోంది. ఇంకా ఈ సమాజం ఆడపిల్లని తెలియగానే గర్భస్థ శిశువును పిండ దశలోనే చిదిమివేసి భ్రూణహ్యతలకు పాల్పడుతున్నారు. అలా మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఛండీఘడ్ లాంటి చోట్ల ఎడాపెడా జరుగుతున్నాయి. లింగ వివక్ష వేధింపులు తాళలేక చనిపోతున్న చివరి అమ్మాయిని నేనే కావాలని, కారణం చెప్పమంటే భయంగా ఉందనే ఆర్తనాదాలు మళ్లీ మళ్లీ పునరావృతం కారాదు. దేశాన్ని మాతగా భావించే భారతీయుల్లారా మహిళలను శృంగార దృష్టితో చూస్తూ హింసించాలని ఉన్న చీడపీడను మనసుల్లోంచి కడిగేయండి. మణిపూర్ రాష్ట్రంలోని ఇద్దరు అమ్మాయిలను నగ్నంగా నడిపించిన వికృత చేష్టలు పునరావృతం కారాదు. దీనికి పాల్పడిన వారిని చట్టాల కొరడా ఝులిపిస్తూ కఠిన దండన విధించాలి. మృగాల్లా వ్యవహరించరాదని భయం పుట్టేలా ఆ దండన ఉండాలి. టెక్నాలజీ పెరిగిపోయి ఆధునికంగా ఎంతో అభివృద్ధి సాధించి వేరే గ్రహాలకు వెళ్లి నివాసం కొరకు అన్వేషిస్తున్నారు. ఈ భూమిపై శాటిలైట్ ద్వారా ఏమూలన ఏం జరుగుతుందో! అణువణువు జల్లెడ పట్టి తెలుసుకునే వేళ ఆడపిల్లలపై జరిగే ఈ క్రూర సంఘటనలను గుర్తించలేమా? చిత్తశుద్ధి ప్రదర్శించి ఈ విష సంస్కృతికి చరమగీతం పాడాలి. ●

# ప్రజాస్వామ్య విలువలు బతికి ఉన్నాయా?

విదురవాణి

ఈ దేశం ఎటుపోతున్నది? అని ఎవరో వాపోతున్నప్పుడు 'దేశం ఎటూ పోవట్లేదు. మనుషులే దారి తప్పి అటూయిటూ వెళ్తూ ఆగమాగమవుతున్నారు అని మరొకరు తెలివిగా జవాబిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఏకాభిప్రాయం అవసరం లేదుకానీ అందరి అభిప్రాయాలకూ గౌరవంతో పాటు ఆదరణ ఉండాలి. ఆ సూత్రాన్ని ఆమోదించలేకపోతే పాలకులు నిరంకుశులుగా మారుతున్నట్లే లెక్క. రాజ్యాధికారం దక్కినవారు ప్రజాస్వామ్యంలో ప్రజలకు విలువను ఇవ్వటమేలకాకుండా, ఎక్కు వ మంది వల్ల అది దక్కింది కాబట్టి వారితోపాటు మిగతా వారికి కూడా ప్రాముఖ్యతను సమస్యల విలువలను బట్టి ఇవ్వక తప్పదు! దురదృష్టవశాత్తు ఈ అభిప్రాయానికి కాలం చెల్లినట్లు కనపడుతున్నది. లేకపోతే ఎన్నికలు కాగానే గెలిచిన వారూ, గెలవనివారూ మరో ఎన్నికల్లో గెలవటానికి తాపత్రయపడే క్రమంలో ప్రజల సమస్యలను గాలికివదిలేసి నేనూ– నా ఎన్నికే– అన్నరీతిలో ప్రవర్తించడం, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన కొంత మందికి అత్యంత జుగుప్సాకరంగా ఉండటంలో వింతేమీలేదు. ప్రధానమంత్రి అత్యంత ప్రాధాన్యత కలిగిన మణిపూర్ అంశంపై పార్లమెంటులో సమాధానం ఇవ్వడానికి సిద్ధపడకపోవడం ప్రజాస్వామ్యాన్ని కాలరాసినట్లే! అదే విధంగా గెలవలేని అవిశ్వాస తీర్మానంపై జరిగే చర్చలో ప్రధాన మంత్రిని ఆ విషయంపై మాట్లాడించడానికి విపక్షాలు ఒత్తిడి తేవాలనుకోవడమూ అర్థరహితమే! ప్రజాస్వామ్య పద్ధతులనూ, మార్గాలనూ అందరూ మర్చిపోయారు.అయోమయం అస్తవ్యస్తం అన్నట్లుగా ఉంది దేశంలోని అందరి పరిస్థితి! అడిగినా, అడగకపోయినా ప్రజలకు ఉచితంగా ఏదో రూపంలో డబ్బులు పంచి పెట్టి సంక్షేమం అనే పేరు పాలకులు పెట్టడం రివాజు అయిపోయింది. ప్రభుత్వాలు, సామాన్యులకంటే ఎక్కువ అప్పులు చేస్తూ (సగటుమనిషి అప్పుల కంటే) సంక్షోభం దిశగా అడుగులేస్తున్నాయి.ఎలక్షన్ల ముందు పాతికో పరకో ఓటు కోసం ఓటర్లు ఒకప్పుడు ఆశపడేవారు. ఇప్పుడు ఎలక్షన్లు కాగానే వచ్చే ఎలక్షన్ల వరకు డబ్బులు తమ ఖాతాలలో (కొన్నయినా) జమ అవుతాయా లేదా అని చూసుకోవడానికి అలవాటుపడ్డున్నారు. కూర్చున్న చెట్టుకొమ్మ నరుక్కుంటున్న పరిస్థితి ఏర్పడుతున్నది. రోజూ వాద,ప్రతివాదాలతో పాలకులూ, విపక్షాలూ కాలం గడుపుతూ భాషలను తీర్చిదిద్దుతున్నారు. రాబోయే తరాలవారు 'ఓహో ఇదా మన భాషా సోయగం– సోగసూ' అనుకునే ప్రమాదం ఉందని పాతతరం వారు భావిస్తున్నారు. కానీ జనం కొత్త రకం వినోదాన్ని సంతోషంగా స్వీకరిస్తున్నారు. మాటవరుసకు కొన్ని సమస్యలు.పెట్రోల్– డీజిల్ ధరల పెరుగుదలనూ, నిత్యావసర వస్తువుల ధరలనూ దేనినీ సగటు మనిషి పట్టించుకోవడం కానీ ప్రొటెస్టు చేయడం కానీ, రోడ్ల మీదికి రావడం గానీ పెద్దగా చేయడం లేదు. క్రమశిక్షణను ఆ విధంగా వారు సాధిస్తున్నారు.ఆశ్చర్యకరంగా మేధావులు కుశాగ్ర బుద్ధిజీవులూ, రెబెల్స్ ఎవరూ కనీసం జనం కోసమైనా కోపతాపాలను ప్రదర్శించడం లేదు. ప్రభుత్వం మూడ్‌నూ, హెచ్చరికలనూ భయంతో గమనించి ఊరుకుంటున్నారా? లేక కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకన్నట్లుగా ప్రజల ప్రవర్తనను పరిగణనలోకి తీసుకొని ఆ విధంగా ఉంటున్నారా? తేల్చుకోలేని విషయం! వరదలూ, వర్షాలూ, ప్రాణనష్టాలూ, పంటల నష్టాలూ ఏవీ ప్రజలను గానీ ప్రభుత్వాలను గాని ఇబ్బంది పెడుతున్న సూచనలు ఎక్కడా కనపడటం లేదు. విపరీత పరిస్థితులు సాధారణం అన్న రీతిలో సంయమనంతో ఉంటున్నారో నటిస్తున్నారో తెలియని పరిస్థితి. కురుక్షేత్ర యుద్ధం జరుగకమునుపు ధృతరాష్ట్ర దుర్యోధనాదులకు విదురుడు నెత్తీనోరూ బాదుకొని యుద్ధం వద్దు అని అనేక కష్టనష్టాలను ఏకరువు పెట్టినా పట్టించుకోకుండా యుద్ధం అనివార్యం అన్న దిశగా పరిస్థితులను మళ్లించారు. లౌక్యంగా కృష్ణుడు రాయబారం నడిపి కాగల కార్యం గంధర్వులు తీర్చినట్లుగా చేశాడు. ఏతావాతా రాబోయే తరాలకు భగవద్గీత గ్రంథాన్ని ప్రసాదించి అన్ని జబ్బులకూ, సుకబేది హల్వాలా సకల సమస్యలకు పరిష్కారమార్గాలను చూపించాడు. ఇప్పుడు లోక్‌సభ, రాజ్యసభ నడవని పరిస్థితి కానీ అందులోని ప్రతినిధులకు ఎన్నికలు అనివార్యం అన్నట్లుగా ప్రభుత్వ పక్షాలూ, పాలకపక్షాలూ వ్యవహరిస్తున్నాయి. ప్రజల సభలు ప్రజల బాగోగుల చూడటానికి, వారి జీవితాలు బాగు చేయడానికి అని మాట వరుసకు అంటున్నాయి. కానీ చేతల్లో చూపించడం లేదు. విద్య, వైద్యం వంటివి ప్రభుత్వాలు, ప్రైవేట్ వ్యక్తుల నేపథ్యంగా సమర్పించి మెరుగైన జీవితాన్ని అందిస్తున్నామని దండోరా వేసుకుంటున్నాయి. ప్రజలు నిజమే కాబోలు అని వాటికే అలవాటుపడుతూ ఖరీదైన జీవితాలను అనుభవిస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాలు చేసేది ప్రతిదీ తప్పే! ప్రభుత్వంలోకి వచ్చిన తరువాత ప్రతిపక్షాలు వేసిన బాటలోనే నడుస్తూ ఎప్పటికి ఏది లాభమో అదే చేయడం ప్రజలకు, వింతగా అన్పించినా, బయటకు ఆ భావజాలాన్ని ప్రదర్శించడం లేదు. మా చేతిలోని బ్రహ్మాస్త్రాన్ని ఎన్నికల్లో ఉపయోగిస్తాం. చూస్కోండి మా తడాఖా అంటున్నారు. కానీ ఉప్పు ఉప్పదనం కోల్పోయిన తరువాత ఎవరు మాత్రం ఏం చేయగలరు? యథారాజా తథా ప్రజా!. ●

# 'జమిలి' భ్రమలు తొలగినట్లేనా?



డాక్టర్ సంగని మల్లేశ్వర్


భారతదేశం, విభిన్న సంస్కృతులు, ఆచారాలు, కట్టుబాట్లు విభిన్న జాతులు, కులాలు ఉన్న అతిపెద్ద ప్రజాస్వామ్యదేశం. భిన్నత్వంలో ఏకత్వం అనే అంశం ప్రపంచ దేశాలలో ప్రాచుర్యం పొందింది.75 సంవత్సరాల కాలంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే ప్రచారం ఊపందుకుంది. 2016 నుండి ఒకేజాతి ఒకే ఎన్నిక అంటూ ప్రతిపాదించిన సంగతి విదితమే. ఆలోచన ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అనుభవజ్ఞులు మొత్తుకున్నా ఊదరగొట్టడం మానలేదు. పైగా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల సత్వర ఆర్థిక పురోగతి, సుస్థిర పాలన సుసాధ్యమవుతుందని నవంబర్ 2020లో జరిగిన అఖిల భారత సభాధ్యక్షుల సమావేశంలోనూ ప్రధాని గట్టిగా నొక్కి వక్కాణించారు. విధాన సభకు, స్థానిక పంచాయతీలకు కూడా ఒకేసారి జరిగితే సత్ఫలితాలు ఉంటాయని హితబోధ చేశారు. పార్లమెంటులోనూ, ప్రజల్లోనూ ఎన్నికల సంస్కరణల విషయమై విలువైన, వివేకవంతమైన చర్చ జరగకుండా రాజ్యాంగ సంస్థలు ఆ ప్రతిపాదన పట్ల సానుకూలత చూపితే అది తప్పుడు సంకేతం పోయేది. ఎన్డీయేలో ఉన్న చిన్న,చితక 38 పార్టీలు కూడా అంగీకరిస్తాయని భావించలేదు. లోక్‌సభ, శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కలలుకన్న ప్రధాని మోడీకి ఆయన ప్రభుత్వమే మొండిచెయ్యి చూపింది. పార్లమెంట్‌లో సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ సాధ్యం కాదని తేల్చిచెప్పారు. జమిలి ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే ప్రభుత్వాలు ఐదు సంవత్సరాలుగా కొనసాగుతాయని గ్యారెంటీ ఇవ్వగలరా? దాని కోసం సవరణ చేస్తారా? ఇందిరా గాంధీ నుంచి నరేంద్రమోడీ వరకు ప్రభుత్వాలను అస్థిరపర్చిన చరిత్రే కదా? అందుకే జమిలి ఎన్నికల విషయంలో జబ్బలు జారేసింది. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఆర్థిక భారం కంటే కూడా భవిష్యత్ గెలుపు, ఓటములపై అపనమ్మకం కారణమైంది. వాస్తవానికి ఎన్నికలు కొన్ని రాష్ట్రాల్లో జరిగే పరిణామంలో ముందుగా వచ్చిన ఎన్నికల ఫలితాల ప్రభావం,రాష్ట్రాలలోని ప్రభుత్వాల పనితీరు, అప్పుడు జరిగే ఎన్నికల్లో కొంత ప్రభావం చూపుతాయనేది యధార్థం. భారతదేశంలో 1970 నుంచి సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడుతున్నాయి. ఇందిరా హత్యానంతరం మినహా, రాజీవ్ గాంధీ మరణానంతరం వరకు కొనసాగింది సంకీర్ణ సంగమమే. అలాంటిది 1984లో రెండు సీట్లు ఉన్న బిజెపి మోడీ నాయకత్వంలో 2014లో జరిగిన




సార్వత్రిక ఎన్నికల్లో అధికారం దక్కించుకుంటామనే నమ్మకం లేదు. ఓటర్ల మనోభావాలను పసికట్టలేదు. ఫలితాల తర్వాత బిత్తరపోయింది. అప్పటికే యుపిఏ హయాంలో దశాబ్దం కాలం పాటు అనేక ఆర్థిక కుంభకోణాలు కుప్పలు, కుప్పలుగా బయటకు వచ్చాయి. ప్రధాని మన్మోహన్‌సింగ్ నాయకత్వంపట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిగా రబ్బర్‌స్టాంప్ అనే విమర్శ ఉంది. మొత్తంగా సోనియా గాంధీ చెప్పుచేతుల్లో వ్యవస్థ నిర్దిష్టమైఉండేది. దీని వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురైనారు. వేలాది కోట్ల 2జి స్కాం, బొగ్గు కుంభకోణాలను దేశ సర్వోన్నత న్యాయస్థానం బహిర్గతం చేయడంతో ముక్త కాంగ్రెస్, ముక్త భారత్ నినాదం బిజెపికి కలిసివచ్చింది. జమిలి ఎన్నికలతో లబ్ధి పొందాలనే కోరిక నెరవేరలేదు కానీ 2019 సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లకు ఏమి కావాలి?ఏమిచెప్పితే జనం నమ్ముతారనేది బాగా తెలుసు సుస్పష్టమైన ఆలోచనను ఒంటబట్టించుకొని, మత విద్వేషాలను రెచ్చగొట్టి 303 సీట్లు సొంతంగా విజయదుందుభి మ్రోగించడానికి సర్జికల్ స్ట్రైక్ బాగా కల్సివచ్చింది. బిజెపి 2024లో గెలిచేందుకు ఎలాంటి వ్యూహాన్ని అనుసరిస్తుందోనని విపక్షాలు తర్జన,భర్జన పడుతున్నారు. ప్రస్తుత (17వ) లోక్‌సభ కాలపరిమితి 2023 మేలో ముగుస్తున్నందున కాలపరిమితి ముగుస్తున్న రాష్ట్రాలకు ఎన్నికలు నిర్వహించుతారా? లేదా అనే మీమాంసకు తెరపడింది. రాజ్యసభలో సభ్యులు అన్నా దొరై,బిజెపి కిరోడి లాల్ అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ఐదు రాజ్యాంగ సవరణలు అవసరం ఉంటుందని పార్లమెంట్ ఉభయసభల పదవీకాలానికి సంబంధించి ఆర్టికల్ 83, రాష్ట్రపతి ద్వారా లోక్‌సభ రద్దుకు సంబంధించి ఆర్టికల్ 174, రాష్ట్రాల్లో రాష్ట్రపతి పాలన విధించడానికి సంబంధించి ఆర్టికల్ 356ను సవరించాల్సి ఉంటుందని, దానితో రాష్ట్రాల ఏకాభిప్రాయం తప్పనిసరి అని పేర్కొనడంజమిలి ఎన్నికల నిర్వహణకు ఆచరణీయ రోడ్‌మ్యాప్ రూపొందించే విషయం 'లా' కమిషన్ పరిశీలనలో ఉందని చెప్పడంతో జమిలి భ్రమలు తొలిగినట్లేనని ఊపిరిపీల్చుకున్నారు.నిజంగానే బిజెపిప్రభుత్వం జమిలి ఎన్నికలు నిర్వహించాలనుకుంటే పార్లమెంట్ ఉభయ సభలను పిలిపించి, వాటిని ప్రోరోగ్ చేయాలి. అనంతరం ఆర్టికల్ 85(2)(బి) ప్రకారం లోక్‌సభను రద్దు చేసి ఆదర్శంగా నిలిచినా లోక్‌సభకు, శాసనసభలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగపరంగా సాధ్యంకాదు. మనదేశ రాజకీయం ఎప్పుడూ ఎత్తులకు పైఎత్తులతో ప్రభుత్వాలను పడగొట్టే సంస్కృతికి అలవాటుపడి అధికారం చెలాయిస్తున్న పార్టీలు జమిలి ఏకాభిప్రాయం కష్టమే. చట్టసభలన్నిటికి ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనను ఇప్పటికైనా ప్రధానిమోడీ ఎంత త్వరగా త్యజిస్తేఅంత మంచిది. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రాంతీయ పార్టీలకు వ్యతిరేకంగా జాతీయ పార్టీలకు న్యాయవిరుద్ధమైన ప్రయోజనాలు సమకూరుతాయనేది నిర్వివాదాంశం. ●

## ప్రేమవివాహాలకు తల్లిదండ్రుల ఆమోదం తప్పనిసరి

### కొత్త చట్టం తెచ్చేందుకు గుజరాత్‌ప్రభుత్వం అధ్యయనం



**మెహసానా, జులై 31:** రాజ్యాంగబద్ధంగా వెసులుబాటు ఉంటే ప్రేమ వివాహాలకు తల్లితండ్రుల ఆమోదం తప్పనిసరి చేయాలన్న చట్టం తీసుకువచ్చే ఆలోచన కూడా ఉన్నట్లు గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రపటేల్ వెల్లడించారు. ఈ వ్యవస్థపై ప్రస్తుతం అధ్యయనం జరుగుతున్నట్లు వివరించారు. పటిదార్ కులానికి చెందిన కొందరి నుంచి వ్యక్తం అయిన డిమాండ్ మేరకు ప్రేమ వివాహాల్లో తల్లితండ్రుల అనుమతిని తప్పనిసరి చేయాలన్న వ్యవస్థపై అధ్యయనం జరుగుతున్నట్లు తెలిపారు. మెహసానాలో సర్దార్‌పటేల్ గ్రూప్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యమంత్రి రిషికేష్ పటేల్ తన దృష్టికి తెచ్చారని, రాష్ట్రంలో ఇటీవలే ప్రేమ పేరుతో బాలికలను, యుక్తవయసు వచ్చిన మహిళలను లేవదీసుకుపోతున్న సంఘ టనలు జరిగాయని, ఇలాంటి సందర్భాల్లో ఈ ప్రేమవివాహాలకు తల్లిదండ్రుల అనుమతులు తప్పనిసరి చేయాలన్న అభిప్రాయం వ్యక్తం అయిందన్నారు. రాజ్యాంగపరంగా మద్దతు ఉన్నట్లయితే ప్రేమ వివాహాలకు తల్లితండ్రుల ఆమోదం తప్పనిసరిచేసే ఆలోచన ఉందని అన్నారు. ప్రభుత్వం ఇలాంటి చట్టం అసెంబ్లీలో ప్రవేశపెడితే తాము మద్దతిస్తామని ఒక కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా చెప్పారు. ఇలాంటి వివాహాల్లో తల్లితండ్రులను నిర్లక్ష్యంచేస్తే ప్రభుత్వం పరిరక్షించాలని, అందుకోసమే ఈ వ్యవస్థను ప్రవేశపెట్టాలన్న ఆలోచన ఉందని, అయితే రాజ్యాంగపరంగా వెసులుబాటు ఉంటే మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే ఇమ్రాన్ ఖేడావాలా పేర్కొన్నారు. అధ్యయన నివేదిక అందగానే ఇందుకు సంబంధించి నిర్ణయిస్తామని సిఎం చెపుతున్నారని, ఇలాంటి చట్టం తీసుకువస్తే తాము సంపూర్ణమద్దతిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 4021నాటి గుజరాత్ ఆధ్యాత్మిక స్వేచ్ఛ చట్టాన్ని సవరించింది. నిర్బంధ మతమార్పిడి రుజువైతే శిక్షార్హం అవుతుందని ఈచట్టం సవరించింది. సవరించిన చట్టం ప్రకారం నేరం రుజువయితే 10ఏళ్ల కారాగార శిక్ష ఉంటుంది. అయితే గుజరాత్ హైకోర్టు ఈ చట్టంపై స్టే ఉత్తర్వులు విధించింది. ఆతర్వాత ప్రభు త్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ప్రస్తుతం ఈ పిటిషన్ పెండింగ్‌లో ఉంది.

## జ్ఞానవాపి వివాదంపై ముస్లిం పెద్దలు పరిష్కరించుకోవడమే మేలు

### తీర్పు వెలువడనున్న క్రమంలో యుపి సిఎం వ్యాఖ్యల సంచలనం

**న్యూఢిల్లీ, జులై 31:** జ్ఞానవాపి మసీదు వివాదంపై ముస్లిం సొసైటీ ఒక పరిష్కారానికి రావడం మేలని, చారిత్రక తప్పిదాన్ని అంగీకరించి మసీదుకు జ్ఞానవాపి పేరు ఎందుకు వచ్చిందో అర్థంచేసుకోవాలని యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. మసీదులోని గోడలు ఇప్పటికీ నినదిస్తున్నాయని, జ్ఞానవాపి పేరు మనం నిర్ణయించింది కాదని, భగవంతుడి నిర్ణయానుసారమే జరిగిందన్నారు. మసీదు లోపల త్రిశూలం ఎందుకు ఉందని, మేమేమీ అక్కడ త్రిశూలం ఉంచలేదే అంతేకాకుండా అక్కడ జ్యోతిర్లింగం ఉంది, దైవ ప్రతిమలు కూడా ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు. మసీదు వివాదంపై దిగువ కోర్టు ఇచ్చిన సర్వే అనుమతి ఉత్తర్వులపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో అప్పీలుచేసిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై వచ్చేనెల 3వ తేదీ ఒక రూలింగ్ రానున్న తరుణంలో యుపి ముఖ్యమంత్రి మీడియా ఏజెన్సీతో మాట్లాడుతూ ముస్లిం పెద్దలు చరిత్రలో జరిగిన తప్పిదాన్ని తెలుసుకుని ఒక పరిష్కారానికి రావాలని కోరారు. ముఖ్యమంత్రి ఆయన అన్నారు. ముఖ్యమంత్రి ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం వల్ల ముస్లింలకు న్యాయం జరుగుతుందనే భావిస్తున్నారా అని ప్రశ్నిం చారు. జ్ఞానవాపి మసీదు 2021నుంచి వార్తల్లో నిలుస్తోంది. 2021లో ఒక మహిళల బృందం వారణాసి కోర్టును ఆశ్రయించి మసీదు కాంప్లెక్స్‌లో ఉన్న విగ్రహాలను ఆరాధించేందుకు అనుమతించాలని కోరారు. కాశీవిశ్వనాథుని మందిరానికి సమీపంలోనే ఉన్న జ్ఞానవాపి మసీదు కాంప్లెక్‌లో ఈ విగ్రహాలున్నట్లు హిందూ సంస్థలు వాదిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై వారణాసి కోర్టు మసీదులో ఎఎస్‌ఐ సర్వేకు అను మతించింది. ప్రార్థనలకోసం ఈ మసీదులో కాళ్లు చేతులు శుభ్రం చేసుకునే కొలనులోనే శివలింగం ఉందని హిందూ సంస్థలు వాదనలు లేవనెత్తాయి. వారణాసి జిల్లాకోర్టు ఎఎస్‌ఐ సర్వేను అనుమ తించింది. ఐదుగురు మహిళలు దాఖలుచేసిన పిటిషన్‌ను విచారించిన కోర్టు హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేసిన స్థలంలో మసీదు నిర్మించారన్న వాదనలపైనా విచారణ చేపట్టనుంది.



యోగి వ్యాఖ్యలపై హైదరాబాద్ మజ్లిస్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీతీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసారు. న్యాయవ్యవస్థనుసైతం అతిక్రమించి ముఖ్యమంత్రి వ్యాఖ్యలుచేసారని, అలహాబాద్ హైకోర్టు తీర్పులు వెలువడనున్న క్రమంలో ఈవ్యాఖ్యలు ముస్లిం సెంటిమెట్లను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని



## లాలూ కుటుంబసభ్యుల రూ.7 కోట్ల ఆస్తులు సీజ్!

**న్యూఢిల్లీ,జులై 31:** బీహార్‌మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్‌యాదవ్ ఆయన కుటుంబానికి చెందిన ఆరుకోట్ల రూపాయల విలువైన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ స్వాధీనం చేసుకుంది. లాలూ యాదవ్, రబ్రీదేవిలు ఇద్దరూ కూడా మాజీ ముఖ్యమంత్రులుగానే వ్యవహరించారు. ఉద్యోగానికి భూమి కుంభకోణంలో లాలూ కుటుంబసభ్యులపైనా సిబిఐ, ఇడిలు కేసులు విచారిస్తున్న సంగతి తెలిసిందే. ఆర్థికనేరాలను విచారణచేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈ కొత్త కార్యాచరణను చేపట్టింది. అయితే సుమారు ఏడు కోట్లు అని చెపుతున్నా ఎంతమేర విలువలు ఉన్నాయన్నది ఇదమిద్ధంగా తెలియడంలేదు. యాదవ్ ఆతని కుటుంబసభ్యులు ఉద్యోగాలిచ్చేందుకు అత్యంత కారుచౌక ధరలకు భూములు కొనుగోలుచేసారని అభియోగాలు నమోదయ్యాయి. కేంద్ర రైల్వేశాఖ మంత్రిగా 2004 నుంచి 2009 మధ్యకాలంలో లాలూ యాదవ్ ఈ అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని సిబిఐ, ఇడిలు కేసులు నమోదు చేసాయి. ఈకేసులో సిబిఐ తన మొదటి అభియోగపత్రాన్ని గత ఏడాది అక్టోబరులోనే దాఖలు చేసింది. జులై 3వ తేదీ మరోఛార్జిషీటును దాఖలుచేసింది. రెండో ఛార్జిషీటులో ప్రస్తుత డిప్యూటిముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పేరును కూడా చేర్చింది. గత ఏడాది మే నెల 18వ తేదీ లాలూప్రసాద్‌మరో 15మందిపై ఏజెన్సీ కేసు నమోదుచేసింది. ఐపిసిలోని వివిధ సెక్షన్లప్రకారం నేరపూరిత కుట్రలు చేసారని, అవినీతినిరోధకచట్టంపరిధిలో కేసులు నమోదుచేసి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని అభియోగాలునమోదుచేసిన సంగతి తెలిసిందే.

## ఆమె అందంచూసే ఎంపి పదవి ఇచ్చారు!

### ప్రియాంకచతుర్వేదిపై షిండే వర్గం ఎమ్మెల్యే వ్యాఖ్యల వివాదం



**న్యూఢిల్లీ, జులై 31:** శివసేన థాకరే వర్గం రాజ్యసభ సభ్యురాలు ప్రియాంకచతుర్వేదిపై ఎమ్మెల్యే సంజయ్ సిర్సత్‌చేసిన వ్యాఖ్యలపై తీవ్రధుమారం రేగింది. ఆమె అందంచూసే ఆదిత్యథాకరే ఆమెకు రాజ్యసభ సభ్యత్వం కట్టబెట్టారని చేసిన వ్యాఖ్యలపై ప్రియాంక ఘాటుంగా స్పందించింది. తాను ఎలా ఉన్నానో, ఎక్కవ ఉన్నానో ఎవరో చెప్పాల్సిన అవసరం లేదని, మహిళలను కించపరిచే వ్యాఖ్యలు మానుకోవాలని, ఈ వ్యాఖ్యలు మహిళల హుందాతనాన్ని కించపరిచేవిగా ఉన్నాయని మండిపడ్డారు. అదేవిషయమై థాకరే శివసేన మాజీ మంత్రి ఆదిత్యథాకరే కూడా ఆగ్రమం వ్యక్తంచేసారు. సంజయ్‌సిర్సత్ వక్రబుద్ధితో ఆలోచిస్తున్నారని దుయ్యబట్టారు. నీచమైన మనస్తత్వం ఉన్నవారు ఎలా రాజకీయాల్లో ఉన్నారో తనకు అర్థం కావడంలేదని ఆదిత్యఠాక్రే తీవ్రస్థాయిలో విమర్శించారు. తన వ్యాఖ్యలను సిర్సన్ సమర్థించుకునే ప్రయత్నం చేసారు. అయితే థాక్రే వర్గానికి చెందిన మాజీ ఎంపి చంద్రకాంత్‌ఖైరే గతంలో ప్రియాంక చతుర్వేది గురించి తనతో ఈ వ్యాఖ్యలు చేసారని వాటినే ప్రస్తుతం తాను చెప్పినట్లు వివరణ ఇచ్చారు. 2019 వరకూ కాంగ్రెస్‌లో ఉన్న ప్రియాంక చతుర్వేది ఆ తర్వాత హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పి మహారాష్ట్రమాజీ సీఎం ఉద్ధవ్‌ఠాక్రే శివసేనలో చేరారు. 2019లో మహారాష్ట్రఎన్నికలు జరిగిన తర్వాత మరాఠా రాజకీయాల్లో రాజకీయ తుపాన్లు చెలరేగుతు న్నాయి. ఎన్సీపీలో చీలిక తెచ్చిన అజిత్‌పవార్ బిజెపికి మద్దతుపలికి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. ఆ తర్వాత కాంగ్రెస్ ఎన్సీపీ, శివసేన ఎంవిఎ కప్రభుత్వం ఏర్పాటుచేసాయి. తర్వాత శివసేనలో చీలిక తెచ్చిన ఏక్‌నాథ్‌షిండే తనవర్గం ఎమ్మెల్యేలు ఎంపిలతోకలిసి బిజెపి మద్దతుతో ముఖ్యమంత్రి అయ్యారు. ఇపుడు ఎన్సీపీలో చీలక తీసుకురావడంతో మరోసారి అజిత్‌పవార్ డిప్యూటి సిఎం కావడంతోపాటు తమన వర్గానికి మంత్రిపదవులు దక్కించుకోగలిగారు. ఇపుడు తాజాగా శివసేన వైరి వర్గాలు తరచూ ఒకరిపై ఒకరు విమర్శలుచేసుకోవడంతో వివాదాలు తారా స్థాయికిచేరుతున్నాయి. ఇందులోభాగంగానే ప్రియాంక చతుర్వేదిపై ఎమ్మెల్యే ఈ వ్యాఖ్యలు చేయడంతో ఇపుడు మరో వివాదం చెలరేగుతోంది.

## సుప్రీంకోర్టులో డికె శివకుమార్‌కు ఊరట



**న్యూఢిల్లీ,జులై 31:** సుప్రీంకోర్టులో కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్‌కు ఊరట లభించింది. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులపై జోక్యానికి సుప్రీం నిరాకరించింది. అవినీతి కేసులో డికె శివకుమార్ సిబిఐ దర్యాప్తుపై గతంలో కర్ణాటక హైకోర్టు స్టే ఇవ్వగా, హైకోర్టు ఉత్తర్వులపై సిబిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సిటి రవికుమార్, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. సిబిఐ తరపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. సిబిఐకి అనుకూలంగా ఉత్తర్వులు ఉన్నప్పటికీ విచారణపై హైకోర్టు డివిజన్ బెంచ్ మధ్యంతర స్టే ఇచ్చిందని సుప్రీంకోర్టుకు ఆయన తెలిపారు. డికె శివకుమార్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ మాట్లాడుతూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై సిబిఐ అప్పీల్ దాఖలు చేసిందని, అయితే హైకోర్టు డివిజన్ బెంచ్ జారీ చేసిన తదుపరి మధ్యంతర ఉత్తర్వులను సవాలు చేసేందుకు నిరాకరించిందని కోర్టుకు పేర్కొన్నారు. ఇరువురి వాదనలు విన్న సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశం హైకోర్టు డివిజన్ బెంచ్ వద్ద పెండింగ్‌లో ఉన్నందున తాము జోక్యం చేసుకోబోమని పేర్కొంది. అదేవిధంగా తమ ముందున్న కేసును త్వరగా పరిష్కరించాలని హైకోర్టును కోరేందుకు సిబిఐకి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు వెల్లడించింది. అనంతరం సిబిఐ పిటిషన్ కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది.

## లోక్‌సభలో ఆమోదం పొందిన సినిమాటోగ్రఫీ సవరణబిల్లు



**న్యూఢిల్లీ, జులై 31:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో కీలకమైన సినిమాటోగ్రఫీ చట్టసవరణ బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఇప్పటికే రాజ్యసభలో ముసాయిదా బిల్లును ఆమోగించిన తర్వాత లోక్‌సభలో సోమ వారం ఈ బిల్లును ఆమోదించారు. వయోపరిమితి రేటింగ్స్ కూడా కొంతమేర పెంచింది. కేంద్ర చలనచిత్ర ధృవీకరణ పత్రం సిబిఎఫ్‌సి ప్రకారంచూస్తే చలనచిత్రాలు ప్రదర్శనకు సంబంధించి స్పష్టత వచ్చేవిధంగా అనుమతులు జారీచేస్తున్న సంగతి తెలిసిందే. అయితే సెన్సార్‌షిప్ అధికారాలు మాత్రం సిబిఎఫ్‌సికే కేటాయించింది. సిబిఎఫ్‌సి విధినిర్వహణ గడచిన కొన్ని దశాబ్దాలుగా అపవాదులు వస్తున్న సందర్భంలో చట్టాన్ని మరింత కట్టుదిట్టంచేసారు. ప్రభుత్వానికి మరోసారి సమీక్షచేసే అధికారాలను సుప్రీంకోర్టు ఉత్తర్వులతో రద్దు అయ్యాయి. 1952 సినిమాటోగ్రఫీ చట్టం నుంచి ఆఅధికరణాన్ని రద్దుచేసారు. 2019నాటి బిల్లుకు సవరణలపై ఆనాటిచలనచిత్రరంగం తీవ్రంగా వ్యతిరేకించింది. అవసరమైతే ప్రభుత్వం అంటే కేంద్ర సమాచార ప్రసారమంత్రిత్వశాఖ సిబిఎఫ్‌సి జారీచేసిన పత్రాన్ని రద్దుచేయడం, లేదా సవరించి అనుమతించడం వంటివంఆటిని తిరిగి పొందుపరచడంపై తీవ్ర వ్యతిరేకతను వ్యక్తంచేసాయి. ప్రతిపక్ష అధికారపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో జరిగిన వాగ్యుద్ధం తర్వాత వీటిని ఆమోదించారు. సమాచార ప్రసారశాఖల మంత్రి అనురాగ్‌ఠాకూర్ ఈ బిల్లుపై చర్చను ప్రవేశపెట్టి బిల్లు వివరాలను సుదీర్ఘంగా వివరించారు.

## సురక్షిత మంచినీరులేని 44% గ్రామీణ గిరిజన కుటుంబాలు



**న్యూఢిల్లీ, జులై 31:** గ్రామీణ భారతావనిలోని44 శాతం జనాభా ఇప్పటికీ కుళాయిలద్వారా సురక్షిత మంచినీటిని అందుకోలేకపోతున్నారు. ప్రత్యేకించి గిరిజన ప్రాంతాల జనాభాలో అత్యధికశాతం కుళాయి మంచినీటిని అందుకోలేకపోతున్నట్లు ప్రభుత్వ గణాంకాలే చెపుతున్నాయి. రాజ్యసభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు జలశక్తి మంత్రి ప్రహ్లాద్ సింగ్‌పటేల్ మాట్లాడుతూ 2.17 కోట్లమంది గ్రామీణ గిరిజన కుటుంబాల్లో 1.2కోట్ల మందికి మాత్రమే కుళాయి కనెక్షన్లు ఉన్నట్లు వెల్లడించారు. రాష్ట్రాల్లో అనేక మంది గిరిజన ఆవాసాలకు మంచినీటి వసతిని కల్పించలేకపోతున్నాయి. జార్ఖండ్, మధ్యప్రదేశ్; రాజస్థాన్, పశ్చిమబెంగాల్, వంటి రాష్ట్రాల్లో గిరిజన కుటుంబాలకు ఎక్కువ మంచినీటిని అందించలేకపోతున్నట్లు మంత్రి వివరించారు. 2024 నాటికి దేశంలోని ప్రతి గిరిజన ప్రాంతానికి కుళాయిలద్వారానే మంచినీటినిఅందించే లక్ష్యంతో ఉన్నామని, హర్‌ఘర్‌జల్ పథకాన్ని రాష్ట్రాల భాగసామ్మ్యంతో పూర్తిచేస్తామని చెప్పారు. రాష్ట్రజలశక్తి సహాయ మంత్రి భిశ్వేశ్వర్ తుడు మాట్లాడుతూ కేంద్ర జలవనరుల సంఘం ఇందుకు సంబంధించిన డేటాను పర్యవేక్షిస్తున్నదని చెప్పారు. మొత్తం 146 సాగునీటి రిజర్వాయరల్లలో పరిస్థితిని ఎప్పటికప్పుడూ పర్యవేక్షిస్తోందన్నారు. వారంవారంఇందుకు సంబంధించిన బులిటెన్ వెలు వరిస్తుందన్నారు. తాజా సమాచారం ప్రకారం దేశంలోని 86 రిజర్వాయర్లలో 40శాతం వరకూ వాటి సామర్థ్యానికి 40శాతం తక్కువగానే ఉన్నట్లు కేంద్ర మంత్రి వివరించారు.

## నిర్మాణంలోని కల్వర్టు కూలి ఐదుగురు మృతి

### మృతుల్లో నలుగురు చిన్నారులే

**బెర్హంపూర్(ఒడిశా), జులై 31:** నిర్మాణంలో ఉన్న కల్వర్టు కూలిపోవడంతో నలుగురు చిన్నారులతో సహా ఐదుగురు వ్యక్తులుచనిపోయిన సంఘటన ఒడిశాలో చోటుచేసుకుంది. రాయగడ జిల్లాలోని కల్యానసింగ్‌పూర్ బ్లాక్‌లోని ఉపరసజా గ్రామంలో ఈసంఘటన జరిగింది. కల్వర్టు కింద బాధితులు స్నానాలు చేస్తుండగా కల్వర్టు కూలినట్లు తేలింది. ఐదుగురు వ్యక్తుల్లో 50 ఏళ్ల లక్ష్మీదార్ మినియాక, ఆతని కుమారుడు ప్రిన్స్, చరన్ మినియాక, సుమన్, మనోజ్ కులేసికాలు ఉన్నారు. మరో ఆరేళ్ల బాలుడు అనేష్ మినియాకాకకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆతడిని ఆసుపత్రికి తరలించారు. రాయ్‌గడ ఎస్పీ వివేకానంద్ శర్మ ఈ సంఘటనను ధృవీకరించారు. సమగ్ర విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన కింద రెండుకోట్లతో రోడ్డు నిర్మించేందుకుగాను ఈశ్వర్‌చెట్టి అనే వ్యక్తి కాంట్రాక్టు సంపాదించాడని, అందులోభాగంగానే ఒక కల్వర్టు నిర్మాణ ంకూడా ఉందని తెలిపారు. 17 లక్షలతో ఈ కల్వర్టు నిర్మాణంజరుగుతోంది. రెండునెలలక్రితమే ఈ కల్వర్టు నిర్మాణం ప్రారంభం అయింది. షట్టరింగ్ పనులు పూర్తి చేసాకా కల్వర్టు నిర్మాణపనులు నిలిపివేసారు. వర్షాల కారణంగానే పని నిలిపివేసినట్లు కాంట్రాక్టరు తెలిపినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఇక్కడే గ్రామస్తులు స్నానాలు ఇతర అవసరాలకు వస్తుంటారు. వారి వంట పాత్రలను కూడా ఇక్కడే తోముకుంటుంటారని స్థానికులు తెలిపారు.



## రూ.20లక్షల విలువైన టమాటా లోడ్‌తో వెళుతున్న ట్రక్కు మాయం!



**బెంగుళూరు, జులై 31:** కర్ణాటకలోని కోలార్ ఎపిఎంసి యార్డ్ నుండి రాజస్థాన్‌లోని జైపూర్‌కు రూ.20 లక్షల విలువైన టమాట లోడ్‌తో వెళుతోన్న ట్రక్ కనిపించకుండా పోయింది. ఈ మేరకు ట్రక్కు యజమానులు కోలార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ట్రక్కు కనిపించకుండా పోయింది. ఈ మేరకు ట్రక్కు యజమానులు కోలార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ట్రక్కు శనివారం రాత్రి జైపూర్ చేరుకోవాల్సినప్పటికీ అక్కడకు వెళ్లలేదు. డ్రైవర్ సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యాన్ని సంప్రదించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. పోలీసు వర్గాల సమాచారం ప్రకారం కోలార్‌లో ఉన్న ఎస్వీటి ట్రేడర్స్ యజమాని మునిరెడ్డి దుకాణం నుండి 11టన్నుల టమాటా లోడుతో ట్రక్కు జైపూర్‌కు బయలుదేరింది. శనివారంరాత్రి లారీ మధ్యప్రదేశ్‌లోని భోపాల్ టోల్‌గేట్ దాటినట్లు మునిరెడ్డికి డ్రైవర్ సమాచారం ఇచ్చాడు. ఆదివారం ఉదయం ట్రక్కు ఎక్కడ ఉందో తెలుసుకునేందుకు ఫోన్‌చేయగా, నెంబర్ అందుబాటులో లేదని వచ్చింది. ట్రక్కు క్లీనర్ వద్ద మొబైల్ ఫోన్ లేదు. లారీకి అమర్చిన జిపిఎస్ ట్రాకర్ లొకేషన్ నుండి కూడా ఎలాంటి సమాచారం లేదు. దీంతో మునిరెడ్డి పోలీసులను ఆశ్రయించాడు. ట్రక్కు కోలార్ నుండి సుమారు 1,600 కి.మీ. దూరం ప్రయాణించిన తర్వాత జాడ లేకుండా పోయింది. వాహనం ప్రమా దానికి గురైందా? ట్రక్కును హైజాక్ చేసి, దొంగిలించారా? మొబైల్ నెట్ వర్క్ సరిగ్గా లేకపోవడం వల్ల ఫోన్ కలవడం లేదా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తు న్నారు. ట్రక్కు కనిపించకుండా పోవడంపై వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు. టమాటా ధరలు అత్యధికంగా పలుకుతున్న ఈ సమయంలో ఆ ట్రక్కులో రూ.20 లక్షలకు పైగా టమాటా ఉంది.

## కిలో టమాటా రూ.250


**న్యూఢిల్లీ, జులై 31:** దక్షిణాదిరాష్ట్రాల్లోని భారీ వర్షాలకు విస్తారంగా సాగుచేసిన టమోటా పంట దెబ్బతినడంతో టమోటాలకు ఎక్కడలేని ధరలు పలికాయి. దేశవ్యాప్తంగా రాష్ట్రాల మండీల్లో ఎక్కువధరలు కొనసాగుతున్నాయి. హర్యానాలోని కొన్ని మండీల్లో కిలో టమోటా 250 రూపాయలకు సైతం చేరిందని చెపుతున్నారు. గతవారంలో కిలో 140 రూపాయలు ఉన్న టమాటాలు 200కు చేరింది. వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్రలనుంచి భారీగా టమోటాలు ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంటాయి. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు దెబ్బతిని టమాటా దిగుబడి పడిపోయింది. దిగుబడి లేకపోవడం డిమాండ్ పెరగడంతో ధరలు చుక్కలనంటుతున్నాయి. టమోటాలతోపాటు పచ్చిమిర్చి ధరలు కూడా పెరుగుతున్నాయి.కిలో 160 వరకూ కొన్ని మండిల్లో విక్రయాలు చేస్తున్నారు.

## నేటి తెల్లవారుజామున జాబిలి కక్ష్యకు చంద్రయాన్-3

### అత్యంత క్లిష్టమైన ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్


**శ్రీహరికోట (తడ), జులై 31 ప్రభాతవార్త:** భారత ప్రతిష్టాత్మక ప్రయోగం చంద్రయాన్-3 మరో కీలక ఘట్టానికి చేరుకునే సమయం దగ్గరైంది. ప్రస్తుతం భూబదిలీ కక్ష్యలో తిరుగుతున్న ఈ ఉపగ్రహం సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత మంగళవారం తెల్లవారుజామున జాబిలి కక్ష్యలోకి ప్రవేశించనుంది. జూలై 14న శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఎల్‌విఎం3-ఎం4 రాకెట్ ద్వారా ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని భూకేంద్రాల నుంచి ఇస్రో శాస్త్రవేత్తలు నియంత్రిస్తున్నారు. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రంనుంచి శాస్త్రవేత్తలు చంద్రయాన్-3 ప్రయాణాన్ని ఇప్పటికే ఐదుసార్లు నియంత్రించారు. ఉపగ్రహంలోని ఇంధనాన్ని మండిస్తూ దాని కక్ష్యను పెంచుకుంటూ పోతున్నారు. ఇదిలావుంటే, కీలకమైన ప్రస్తుత పరీక్షలో 28 నుంచి 31 నిమిషాల పాటు శాటిలైట్‌లోని ఇంధనాన్ని మండించనున్నట్లు తెలుస్తోంది. అర్ధరాత్రి 12 గంటల పైన 1.30 గంటలలోపు ఈ ఘట్టం పూర్తి చేయనున్నారు. దీనిని టిఎల్‌ఐ మాన్యువర్ ఫైరింగ్‌గా చెప్తున్నారు.

**ఇది క్లిష్టమైన ఆపరేషన్:** ఇస్రో శాస్త్రవేత్తలకు చంద్రుని కక్ష్యలో చంద్రయాన్‌ను చేర్చడం అత్యం త క్లిష్టమైన ఆపరేషన్‌గా ఉంది. ప్రస్తుతానికి భూకక్ష్యలో ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని ఒక్కసారిగా చంద్రుని కక్ష్యకు మళ్లించడం అంత తేలికైన పనికాదు. సెకనుకు ఒక కిలోమీటరు దూరం తిరుగుతున్న ఉపగ్రహాన్ని మూడు కిలో మీటర్ల వేగం నుంచి ఏకంగా 10.9 కిలోమీటర్ల వేగం పెంచితే భూకక్ష్య నుంచి చంద్ర కక్ష్యకు ఉన్న 3 లక్షలా 83 వేల కిలోమీటర్ల దూరం చేరుకోవాల్సి ఉంది. అయితే ఈ ప్రక్రియ జరిగేట ప్పుడు సెకనుకు 10.9 కిలోమీటర్ల కన్నా కొంచెం ఎక్కువ వేగం అయినప్పటికీ అది అంతరిక్షంలోకి వెళ్లిపోతుందని తెలుస్తోంది. అప్పటికి చంద్రుని గురుత్వాకర్షణ తగ్గిపోయే ప్రమాదం ఉన్నందున ఇది అత్యంత క్లిష్టంగా మారనుంది. ప్రస్తుత కక్ష్య నుంచి అత్యంత అసా ధారణ కక్ష్యకు చంద్ర యాన్-3 ని చేర్చే క్రమంలో శాస్త్రవేత్తలు అమిత జాగ్రత్తలు తీసు కుంటున్నారు. ప్రస్తుతం చంద్ర యాన్-3 భూమికి దగ్గర దూరం పెరిజిలోకి వచ్చినప్పుడే దాన్ని వేగంగా చంద్ర కక్ష్యలోకి మళ్లించాల్సి ఉంటుంది. శాస్త్రవేత్తలు ఈ ప్రయోగంలో విజయవంతమైతే చంద్ర యాన్-3 ప్రయోగంలో కీలక ఘట్టాన్ని అధిగ మించిన వారవుతారు.



## నాలుగువేల డాలర్లకు భారత్ తలసరి ఆదాయం వృద్ధి

**న్యూఢిల్లీ,జులై 31:** భారత్‌లో తలసరి ఆదాయం 2030 నాటికి 70శాతం వృద్ధి నమోదుచేస్తుందని ఒక అధ్యయన నివేదిక వెల్లడించింది.ప్రస్తుతం దేశంలో తలసరి ఆదాయం 2450 డాలరుగా ఉందని, 2030 నాటికి నాలుగువేల డాలర్లకు పెరుగుతుందని ఒకనివేదిక వెల్లడించింది. ఆరు లక్షలకోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రూపొందేక్రమంలో భారత్‌లో తలసరి ఆదాయం కూడా క్రమేపీ పెరుగుతోందని సర్వేనివేదికప్రకటించింది. ఇందుకు సంబంధించి విదేశీ వాణిజ్యం ద్వారానే 2030 నాటికి 2.1 లక్షలకోట్ల డాలర్ల ఆదాయం సమకూరగలదని అంచనా ప్రస్తుతం 1.2 లక్షలకోట్ల డారల్లుగా ఉంది. జిడిపి అంటే స్థూల ఆర్థికవృద్ధి 3.5 లక్షలకోట్ల వ్యవస్థగా ఉన్న కాలంలోనే 1.2 లక్షలకోట్ల డాలర్ల వాణిజ్యం జరిగిందని తేల్చింది. ఇక గృహవినియోగ వ్యయం ద్వారా 3.4 లక్షలకోట్ల డాలర్లవరకూ జిడిపికి సమకూరుతుందని అంచనావేసారు. ప్రస్తుతం 2023 ఆర్థిక సంవత్సరాంతంనాటికి 2.1 లక్షలకోట్ల డాలర్లుగా ఉందని స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు తన వారాంతపు నివేదికలో వెల్లడించింది. గృహవినియోగ వ్యయం ద్వారా సమకూరే జిడిపివృద్ధి 10శాతం గా ఉంటుందని జిడిపిలోప్రస్తుతం గృహవినియోగం వాటా 57శాతంగా ఉందని బ్యాంకు వివరించింది. గతవారంలోనే ప్రధాని మోడీ మాట్లాడుతూ ఆర్థికవ్యవస్థ ఐదు లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని, ఎన్నికల్లో గెలిచి మళ్లీ పగ్గాలు చేపట్టిన వెంటనే ఆర్థికవ్యవస్థ రూపురేఖలు మారిపోతాయని వెల్లడించిన సంగతి తెలిసిందే. దీనితోభారత్ అమెరికా, చైనా తర్వాత అతిపెద్ద మూడో ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం జపాన్ మూడోస్థానంలోను, జర్మనీ నాలుగోస్థానంలోను ఉంది. దీన్నిబట్టి చూస్తే తొమ్మిదిదేశాలు ఎగువ మధ్యఆదాయ దేశం హోదాకు చేరుకుంటున్నాయి. అంటే 4 వేల డాలర్ల తలసరి ఆదాయంతో ఉండే స్థాయికి చేరుతున్నాయని బ్యాంకు సర్వేనివేదికలో పొందుపరిచింది. ప్రస్తుతం తెలంగాణ తలసరి ఆదాయంలో ఎక్కువ స్థానంలో ఉంది. 2,75,433 రూపాయలు లేదా డాలర్లలో చూస్తే 3360 డాలర్లుగా ఉంది. ఆ తర్వాత కర్ణాటక 2,65,623, తమిళనాడు 2,41,131, కేరళ,2,30,601, ఆంధ్రప్రదేశ్ 2,07,771 రూపాయల తలసరి ఆదాయంతో మొదటి ఐదుస్థానాల్లో నిలిచాయి. స్టాన్‌సి నివేదిక ప్రకారం చూస్తే గుజరాత్ 2030నాటికి అగ్రస్థానానికి చేరుతుందని, ఆ తర్వాత మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక, హర్యానా, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లు ఉంటాయని తేల్చింది. అయితే మరో మూడు రాష్ట్రాలపేర్లను మాత్రం స్టాన్‌సి సర్వే నివేదికలో ప్రసాతవించలేదు. వీటితో తెలంగాణ, ఢిల్లీ, కర్ణాటక, హర్యానా, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మొత్తంగా జాతీయ జిడిపిలో 20శాతం వాటాతో ఉన్నాయి. ఈ రాష్ట్రాలు 2030నాటికి ఆరువేల డాలర్ల తలసరి జిడిపితో ఉంటాయని కూడా అంచనా వేసింది. యుపి, బీహార్ రాష్ట్రాలు 25శాతం దేశ జనాభాలో వాటాగా ఉన్నాయి. వీటి తలసరి ఆదాయం రెండువేల డాలర్లలోపే ఉంది. 2030నాటికి కూడా ఆస్థాయిని మించి వెళ్లే అవకాశాలు తక్కువేనని వివరించింది. అలాగే 2020 నాటికి ఉద్యోగ జనాభా సగటు వయసు 64.2శాతంగా ఉంది. 2030 నాటికి 64.8శాతానికి చేరుతుంది. అయితే 2040నాటికి మాత్రం63.6శాతానికి చేరుతుందని, ఆ తర్వాత 2050 నాటికి 61.1శాతం మాత్రమే ఉంటుందని తేల్చింది.



## ఇక రష్యా భూభాగంలోనే యుద్ధం: జెలెన్‌స్కీ



**మాస్కో, జులై 31:** భవిష్యత్తులో యుద్ధ భూమి రష్యాలోకి మారుతుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. రష్యా రాజధాని మాస్కోలోని వినుకోవా అంతర్జాతీయ విమానాశ్రయమే లక్ష్యంగా డ్రోన్ దాడులు జరిగిన తర్వాత ఆయన స్పందించారు. రష్యా భూభాగంలో దాడులు ఇరు దేశాల మధ్య యుద్ధంలో సహజమైన అనివార్య న్యాయ ప్రక్రియగా అభివర్ణిం చారు. ఓ విడియో సందేశంలో జెలెన్‌స్కీ ప్రసంగించారు. ఉక్రెయిన్ రోజురోజుకు బలపడుతోందని పేర్కొన్నారు. 'రష్యా చెబుతున్న ప్రత్యేక సైనిక చర్యలో నేడు 522వ రోజు. వాస్తవానికి ఈ యుద్ధం మొదలుపెట్టిన సమయంలో రష్యా కేవలం వారాల్లోనే ముగించవచ్చని భ్రమించింది. కానీ క్రమంగా యుద్ధం రష్యా భూభాగంలోని ప్రధాన ప్రాంతాలకు పాకుతోంది' అని వ్యాఖ్యానించారు. కానీ ఆ దాడులకు ఉక్రెయిన్‌దే బాధ్యత అని ఎక్కడా అంగీకరించలేదు. రష్యాలో గందరగోళం సృషించడానికి ఉక్రెయిన్ గత కొన్ని నెలలుగా ఇదే విధానం అనుసరిస్తోంది. ఉక్రెయిన్ నుంచి దూసుకొచ్చిన డ్రోన్లు మాస్కో సిటీ బిజినెస్ డిస్ట్రిక్ట్‌లోని రెండు బహుళ అంతస్తుల వాణిజ్య భవనాలపై విరుచుకుపడ్డాయి. ఈ పేలుళ్లు, మాస్కో నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేశాయి. వినుకోవా విమానాశ్రయాన్ని ఓ గంటపాటు తాత్కాలికంగా మూసివేశారు. నెల రోజుల్లో మాస్కోపై ఇది నాలుగో డ్రోన్ దాడి. ఈ వారంలోనే మూడోది కావడం విశేషం. తాజాగా మరో డ్రోన్ రోస్టోవ్ ప్రాంతంలో దాడి చేసింది.'ఓ మానవ రహిత విమానం దరగవోవ్కా ప్రాంతంలో కూలిపోయింది' అని ఆ ప్రాంత గవర్నర్ వెల్లడించారు. ఇటీవల ఉక్రెయిన్ క్షిపణిదాడి చేసిన టాగన్రోగ్ ప్రాంతానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో తాజాగా ఈ డ్రోన్ పడింది. ఇది ఎక్కడి నుంచి వచ్చిందనే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు.

## నారా లోకేష్ పాదయాత్ర ఒక ప్రభంజనం

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, జూలై 31, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర దేశంలోనే ఒక ప్రభంజనమని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజక వర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. ఒంగోలు జిల్లా అద్దంకి నియోజకవర్గంలో నారా లోకేష్ బాబుని గంటా నూకరాజు తన సహచరులతో కలసి యువగళం పాదయాత్రకు సంఘీభావం తెలియజేసారు. 400 రోజులు 4,000 కిలోమీటర్లు సుదీర్ఘ పాదయాత్రకు శ్రీకారం చుట్టిన లోకేష్ యువగళం పాదయాత్రకు జనం ఒక ప్రభంజనంలా తరలివస్తున్నారని, ఇది రాష్ట్ర రాజకీయాల్లో మార్పుకు చిహ్నం అని గంటా నూకరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

## స్పందనలో 11 అర్జీలు

భీమునిపట్నం, జూలై 31, ప్రభాతవార్త

జోన్-1, జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 11 అర్జీలు వచ్చాయి. జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. పట్టణ ప్రణాళిక విభాగం-02, ఇంజనీరింగ్ విభాగానికి-06, యుసిడి విభాగానికి-01, రెవెన్యూ విభాగం-02 వచ్చినవి. తదితర చర్యలకు సంబంధిత శాఖాధిప తులకు పంపడం జరిగిందని కమీషనర్ తెలిపారు.

## రామాద్రికి కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఇటుకలు వితరణ

భీమునిపట్నం, జూలై 31, ప్రభాతవార్త



ఆనందపురం మండలం, వేములవలసలో నిర్మిస్తున్న రామాద్రి ఆలయ గోపురం నిర్మాణానికి భీమిలి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ చైర్మన్ కోరాడ నాగభూషణం రావు కుమారుడు వేములవలస ఉప సర్పంచ్ కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ ఇటుకులను అంద జేశారు. గ్రామంలో నిర్మిస్తున్న రామాద్రి శ్రీ సీతా రాముల ఆలయ నిర్మాణానికి అత్యవసరముగా అవసరమైన 4100 ఇటుకలను సుమారు రూ.30 వేల స్వీయ నిధుల వ్యయంతో కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ అందజేశారు. ఈ మేరకు ఆలయ నిర్మాణ కమిటీ నవీన్ జ్ఞానేశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్మి స్తున్నటువంటి ఆలయానికి దాతలు తమవంతు సహాయ సహకారాలు అందించి ఆలయం త్వరతగతిన పూర్తికావడానికి సహకరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఇకముందు కూడా ఆలయ నిర్మాణానికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ తెలిపారు.

## విద్యా వాలంటీర్ల గౌరవ వేతనాలు



భీమునిపట్నం, జూలై 31, ప్రభాతవార్త

భీమిలి మండలంలో చిప్పాడ అన్నవరం మూల కొద్దు తూడెం తదితర గ్రామ పరిధిలో గల పాఠ శాలలో విద్యాబోధనకు దివిస్ 18 మంది విద్యా వాలంటీర్లను నియమించింది వీరికి నెలకు 1,20,000 చొప్పున 10 నెలలకు 12 లక్షల రూపాయల వేతనాలను చెల్లిస్తుంది సోమవారం దివిస్ పరిపాలన విభాగం భవనంలో వీరికి చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.కోటేశ్వ రరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యా ప్రమా ణాలు పెంపొందించడానికి విద్యా వాలంటీర్ల చిత్తశుద్ధితో కృషి చేయనున్నారు. దివిస్ సంస్థ విద్యాభి వృద్ధికి ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఎస్ఆర్ అధికారి ఈ.నాగరాజు వివిధ పాఠశాల విద్యా వాలంటీర్లు పాల్గొన్నారు.

## 2న సర్పంచులు ఛలో ఢిల్లీ కార్యక్రమం

పాడేరు, జూలై 31, ప్రభాతవార్త

ఏపీ పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలు నాయకత్వంలో ఆగస్ట్ 2న ఛలో ఢిల్లీ నిర్వహించనునీ రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు బొర్రా నాగరాజు పేర్కొన్నారు. అఖిలపక్షంగా అనీ పార్టీల ప్రతినిధులు సర్పంచులు పంచాయితీరాజ్ ఛాంబర్ సర్పంచుల సంఘం నుండి 100 మంది ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రుల ని కలిసి సర్పంచులకు జరిగిన విధులు నిధులు బాధ్యతల గురించి విన్నవించుకోవడం సర్పంచులకు జరిగిన అన్యాయాలను వివరించడం జరుగుతుందని నాగరాజు తెలిపారు.

## ఆదివాసి సాంస్కృతిక ఉత్సవాలు జయప్రదం చేయండి : ఆదివాసి గిరిజన సంఘం

పాడేరు, జూలై 31, ప్రభాతవార్త



ప్రపంచ ఆదివాసి దినోత్సవం పురస్కరించుకొని ఆదివాసి సాంస్కృతిక ఉత్సవాలు (ఆటపాట మాట) కార్యక్రమం విజయవంతం కోసం ఉద్యోగ ఉపా ధ్యాయ కార్మిక ప్రజాసంఘాల సమావేశం పాడేరు లో జరిగింది. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలు కలలు కనుమరుగైపోతున్న ఈ తరుణంలో పరిరక్షణ కోసం భవిష్యత్తు ఆదివాసీ యువతకు సంస్కృతి సాంప్రదాయాలు వారసత్వంగా అందించడం కోసం ఆదివాసి సాంస్కృతి ఉత్సవాలు (ఆట మాట పాట) కార్యక్రమం ఆగస్టు 8,9,10 తేదీల్లో పాడేరు నిర్వహిస్తున్నామని ఆదివాసి సాంస్కృతిక ఉత్సవాల్లో ఆది వాసి వాయిద్యం, ఆదివాసి థింసా, మయూరి థింసా, కొమ్ముకోయ నృత్యం, కర్రల కోలాటం,ఆదివాసి బాలికల నృత్యం, టోయిల నాటకం, సంకిడి నాటకం, బుడియా నాటకం, బలి పండుగ నాటకం, సంకు పండుగ నాటకం, భారీజల నాటకం, నంది పండుగ నాటకం, సరి బోయే నాటకం, ఆదివాసి పెళ్లి నృత్యం, ఆదివాసి బ్యాండ్ బాజా, ఆదివాసి ఓలేక్ భజన, కర్ర నాట్యం ఆదివాసి కళలు ప్రదర్శన ఉంటా యని అందుకు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు ప్రజా సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం విజ్ఞప్తి చేస్తుంది. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ అధ్యక్షులు ధర్మన్న పడాల్ ఉపాధ్యక్షులు నరసయ్య సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్యపడాల్ జిల్లా నాయకురాలు దాసమ్మ సౌన్ దేవ అప్పలకొండ పడాల మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు జె.వి రమణ లక్ష్మణరావు యుటిఎఫ్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ పి టి నాగేశ్వరరావు ఆదివాసి సాంస్కృతిక కళామండలి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కృష్ణారావు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు చెన్నారావు నరేష్ మాణిక్యం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రాజశేఖర్ ఒకసారి చెప్పి నట్లు ఆదివాసి ఏదైనా సంఘం నాయకులు బత్తుల పార్వతమ్మ మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్‌లో రైతుల ఆసక్తి మేరకు సకాలంలో విత్తనాల పంపిణీ

### పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి




పాడేరు జూలై31, ప్రభాతవార్త

ఖరీఫ్‌లో గిరిజన రైతుల ఆసక్తి మేరకు సకాలం లో విత్తనాలు పంపిణీ చేయాలని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి సూచించారు. ఐటిడిఏ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మినుముల సరస్వతి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఎం.ఎల్.ఎ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఆరుగాలం కష్టపడిన గిరిజన రైతులకు గిట్టుబాటు ధరలు అందడం లేదన్నారు. మార్కెటింగ్ అధికారులు సకాలంలో పసుపును కొనుగోలు చేయాలని సూచించారు. చివరి దశలో నాణ్యమైన పసుపు కొనుగోలు చేస్తామంటున్నారని, అప్పటికే గిరిజన రైతులు దళారులకు పసుపు విక్రయిస్తున్నారని అన్నారు. పి.వి.టి.జి. రైతులకు పంపిణీ చేస్తున్నట్లుగా గిరిజన రైతులకు పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు, టార్పాలిన్లు, ఆయిల్ ఇంజన్లు పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారని అధికార వర్గాల దృష్టికి తీసుకువెళ్ళారు. రైతు బజార్లలో ప్రవేశ కార్డులను అందించాలని సూచించారు. రైతులకు సామలు, కొర్ర విత్తనాలు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ మాట్లాడుతూ సీజనల్ గా విరివిగా ఉద్యాన వన విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో రాయితీపై గిరిజన రైతులకు వ్యవసాయ శాఖ పంపిణీ చేసిన విత్తనాలపై ఆరా తీశారు. 17353 క్వింటాళ్ల వరి విత్తనాలు, 480 కిలోల రాగి విత్తనాలు రాయితీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. గిరిజన రైతులకు రైతు బజార్లలో గిరిజన ఉత్పత్తులు విక్రయాలకు రైతు బజారు కార్డులు జారీ చేస్తామన్నారు. విత్తనాల పై రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవగాహన పంపిణీ కల్పించాలని వ్యవసాయాధికారులకు సూచించారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్ మాట్లాడుతూ ఈ ఏడాది 4553 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలను 90 శాతం రాయితీపై పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశం లో జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు, ఐటిడిఏ ప్రాజెక్టు ఉద్యాన వన అధికారి ఎన్. అశోక్, ఏపిఎంఐపి డి.ఎం.కె. నాగేస్వర, 11 మండలాల వ్యవసాయ సహాయ సంచాలకులు, వ్యవసాయాధికారులు, పశు సంవర్ధక శాఖ, ఎస్.ఎం.ఆ. అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘటనపై సరైన తీర్పు రాకుంటే మణిపూర్ ముట్టడిస్తాం

### ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు కే.శుభ

చింతపల్లి, జూలై 31, ప్రభాతవార్త



మణిపూర్ ఘటనపై సరైన తీర్పు (జడ్జిమెంట్) రాకుంటే యావత్ భారతదేశం లోని గిరిజనులమంతా మణిపూర్‌ని ముట్టడిస్తామని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు కే.శుభ అన్నారు. సోమవారం ఆమె మాట్లా డుతూ మణిపూర్‌లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించడం సభ్య సమా జాన్ని తలదించుకునేలా చేసిందన్నారు. మహిళలను జన్మనిచ్చే తల్లులుగా, ఇల్లాలుగా, తోబుట్టువులుగా గౌరవించే భారతదేశంలో మణిపూర్‌లో జరిగిన సంఘటన మహిళల ఆత్మ గౌరవాన్ని కించ పరిచిందన్నారు. గిరిజన మహిళలకు జరిగిన అన్యాయం పట్ల సరైన జడ్జిమెంట్ (తీర్పు) రాకపోతే యావత్ భారత దేశంలో ఉన్న గిరిజన మహిళలమంతా ఏకమై మూకుమ్మడిగా మణిపూర్‌ను ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు.

## మణిపూర్ హింస, ఉమ్మడి పౌరస్మృతిపై 9న దేశవ్యాప్త శాంతియుత నిరసనలు

### ఏపి ఆదివాసి జేపీసీ ఎఎస్సార్ జిల్లా కన్వీనర్ రామారావు దొర



పాడేరు,జూలై 31,ప్రభాతవార్త

ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి), మణిపూర్ హింస, అటవీ సంరక్షణ చట్ట సవరణలు ఈ దేశ ఆదివాసుల ఉనికిని దెబ్బతిస్తుందని పై అంశలపై ప్రభుత్వం పునరాలోసించాల ని ఆగస్టు 9న జరగనున్న ప్రపంచ ఆదివాసి దినం నాడు దేశవ్యాప్త నిరసనలు తెలపనున్న ట్టు ఏపి ఆదివాసి జేఏసీ ఎఎస్సార్ జిల్లా కన్వీనర్ రామారావు దొర ఒక ప్రకటనలో మీడియా తెలిపారు. ఈ నెల 30న జరిగిన జాతీయ స్థాయి ఆన్‌లైన్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒడిషా రాష్ట్రాల(5) ప్రతినిధులు సుమారు 120 మంది పాల్గొనగా మణిపూర్ హింస, ఉమ్మడి పౌరస్మృతి (యు సిసి), అటవీ సంరక్షణ సవరణ చట్టం వంటి అంశాలపై మూడు గంటల పాటు సుదీర్ఘంగా చర్చ జరిగిం దన్నారు. మణిపూర్‌లో జరుగుతున్న హింసను నివారించి తక్షణం శాంతిని నెలకొల్పాలని ఆకాం క్షించిన రామారావు దొర ఈ దేశంలోనే అత్యంత వెనుకబడి ఉన్న ఆదిమతెగలు ఉమ్మడి పౌరస్మృతి పరిధిలోకి తెస్తే ఇతర జన సమూహాల ఒత్తిడికి తట్టుకో తమ ఉనికి కోల్పోయే ప్రమాదం ఉందని, అటవీ సంరక్షణ సవరణ చట్టం ద్వారా తరతరాలుగా తాము ఆదరపడ్డ అడవులను కోల్పోవలసి వచ్చిందని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటిస్తున్న ఆదివాసి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విశ్వ ఆదివాసి దివాస్ సందర్భంగా ఆగస్టు 9న నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని జాతీయ సమన్వయ కమిటీ ఏకగ్రీవంగా తీర్మనించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని దేశ ఆదివాసు లను రక్షించాలని అటవీ సంరక్షణ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని ఉమ్మడి పౌరస్మృతి (యుసిసి) పరిధి నుండి ఆదివాసీలను మినహాయించాలని బోయ వాల్మీకి ఎంత ఒరియా కులాలను ఎస్టీ జాబితాలో చేర్చరాదని జీవో నెం.3 స్థానంలో షెడ్యూల్ ప్రాంతాల ఉద్యోగ నియామక చట్టం చేయాలని 1/70 భూ బదలాయింపు నియంత్రణ చట్టం రద్దుకు సుప్రీంకోర్టులో నాన్ ట్రైబల్స్ వేసిన కేసుకు ఉభయ రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూపిటిషన్లు వేయాలని వ్యక్తిగతమైన బాధ్యతను స్వీకరించి ఆయా రాష్ట్రాలలో/ప్రాంతాలలో పైన నినాదాలతో కార్యక్రమాలు నిర్వహించుటకు జాతీయ సమన్వయ కమిటీ సూచించి నట్టు రామారావు దొర తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి కిల్లు గంగన్న పడాల్, రాష్ట్ర కార్యదర్శి సొనాయి గంగరాజు, జిల్లా కార్యదర్శి రేగం అప్పలరాజులు పాల్గొన్నారు.

## ధరలైన తగ్గించండి లేదా జీతాలు అయినా పెంచండి

### కలెక్టరేట్‌కు కదం తొక్కిన మధ్యాహ్న భోజన కార్మికులు



పాడేరు, జూలై31, ప్రభాతవార్త

ధరలైన తగ్గించండి లేదా జీతాలు అయినా పెంచండి అని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్న య్య పడాల్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మధ్యాహ్నం భోజన కార్మికులు ఐటీడీఏ నుంచి కలెక్టరేట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులు అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని మండిపడ్డారు. పెట్టుబడులు పెట్టి అప్పులు కట్టలేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఒకపక్క ధరలు ఆకాశాన్ని అంటుతున్న కార్మికులకు ఇచ్చే జీతం 2000తో నెల అంతా ఎలా బతకాలని ప్రశ్నించారు. పనికి తగ్గ జీతాలు ఇవ్వక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉద్యోగ భద్రత కనీస వేతనాలు రూ.26,000 ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని పిల్లవాడికి రోజు ఇచ్చే 6 రూపాయల 85 పైసల నుంచి 20 రూపా యలు పెంచాలని అన్నారు. సకాలంలో బియ్యం ఇవ్వక ఇంట్లో బియ్యం తీసుకొచ్చి పెడుతున్నారని అన్నా రు. మధ్యాహ్న భోజనం కార్మికులకు బడ్జెట్ పెంచాలని అన్నారు. ధర్నా అనంతరం జాయింట్ కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన జేసి కార్మికుల వద్దకు వచ్చి మీరు ఇచ్చిన వినతిపత్రం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని జిల్లా విద్యాశాఖ అధికారికి తెలియజేసి సమస్యలు పరిష్కారం చేస్తానని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోతురాజు తమరుభ అప్పలకొండ పడాల్, జిల్లా కమిటీ సభ్యులు ఎల్.సుందర్రావు మధ్యాహ్న భోజనం కార్మికుల జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. పసుపులేటి లక్ష్మి, సరే సోమ్ దేవి, కాంతమ్మ, శాంతి కుమారి, పద్మ, అల్లూరి జిల్లా అన్ని మండలాల నుంచి పాల్గొన్నారు.

## వీఆర్ఏల సమస్య పరిష్కారానికై ఆగస్టు 7,8 తేదీల్లో కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార దీక్ష

పాడేరు, జూలై 31, ప్రభాతవార్త



వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, నామి ని వీఆర్ఏలకు ఉద్యోగం ఇవ్వాలని అర్హు లైన వీఆర్ఏలకు వీఆర్వో ప్రమోషన్లు కల్పించా లని డిమాండ్ చేస్తూ ఆగస్టు 7,8 తేదీల్లో అల్లూరి జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన దీక్ష చేస్తున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలిపారు. సోమవారం వీఆర్ఏల జిల్లా కార్యవర్గ సమా వేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలు పరిష్కరిం చాలని చేస్తున్న ఉద్యమానికి సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీతాల పెరగడం వలన వీఆర్ఏలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వైసిపి అధికార రాకముందు వీఆర్ఏలకు అనేక హామీలు ఇచ్చారని నేటికీ అమలు చేయలేదని అందుకే ఉద్యమానికి సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయ కుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండబాబు, కార్యదర్శి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి విగ్రహానికి విద్యుత్ ఉద్యోగులు వినతి



పాడేరు,జూలై 31, ప్రభాతవార్త

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఎసి పిలుపు మేరకు సోమవారం పాడేరు ఉద్యోగుల జే ఎసిఐటిడిఎ కార్యాలయం వద్ద ఉన్న అల్లూరి విగ్రహానికి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాడేరు డివిజన్ విద్యుత్ ఉద్యోగులు, జేఎసి నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి సాగు, రవాణా, అసాంఘిక కార్యకలాపాల జోలికి పోవద్దు

### అన్నవరం ఇన్‌చార్జి ఎస్ఐ వెంకటరమణ

చింతపల్లి, జూలై 31, ప్రభాతవార్త



గిరిజన యువతి, యువకులు, గంజాయి సాగు, రవాణా, అసాంఘిక కార్యకలాపాల జోలికి పోవద్దని అన్నవరం ఇన్‌చార్జ్ ఎస్సై వెంకటరమణ అన్నారు. అన్నవరం వారపు సంతలో గిరిజన యువతతో సోమవారం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో యువత గంజాయి సాగు, అక్రమ రవాణా, అసాంఘిక కార్యక్రమాలు జోలికి పోవద్దని అవగాహన కల్పించారు. అల్లూరి జిల్లా పూర్వ ఎస్పి సతీష్ కుమార్ నేతృత్వంలో పరివర్తన ద్వారా గంజాయి సాగు, రవాణా, క్రయవిక్రయాలను దాదాపు నిర్మూలించడం జరిగిందన్నారు. పక్క రాష్ట్రాల నుంచి అక్రమార్కులు అల్లూరి ఏజెన్సీ మీదుగా ఇతర రాష్ట్రాలకు గంజాయి తరలిస్తున్నారని, ఈ క్రమంలో అల్లూరి ఏజెన్సీలో వివిధ శాఖల సమన్వయంతో గంజాయి సాగును పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. గంజాయి రవాణా చేస్తున్న ఇతర రాష్ట్రాలకు చెందిన వారిపై ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక పోలీస్ నిఘా ఉందన్నారు. గంజాయి అక్రమ రవాణా చేపడితే కొనుగోలు చేసిన వ్యక్తితో పాటు పంట సాగు చేసే వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. అల్లూరి ఏజెన్సీలో మావోయిస్టు కదలికలతో పాటు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై తమ శాఖ నిఘా పెట్టడం జరిగింద న్నారు. యువత కేసులలో చిక్కుకుని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఆయన హితువు పలికారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


## నేడు ఎన్‌జిఓ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జూలై 31, ప్రభాతవార్త

1న మంగళవారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు మధురవాడ సబ్‌స్టేషన్ నందు గల 11కెవి వుడా కాలనీ ఫీడర్‌పై మరమ్మత్తుల నిమిత్తం ఎన్‌జిఓ కాలనీ, చంద్రంపాలెం, సుద్ద గెడ్డ ఏరియా, వాంబే కాలనీ, పోర్ట్ కాలనీ, శ్రీనివాస్ నగర్ మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3 విశాఖపట్నం తెలిపారు.

## మానస మహాలక్ష్మి మహిళ మెక్స్ సొసైటీ వార్షికోత్సవం

మాడుగుల, జూలై 31, ప్రభాతవార్త



మాడుగుల కేంద్రంగా నిర్వహిస్తున్న మానస మహాలక్ష్మి మహిళ మెక్స్ సొసైటీ 23వ వార్షికోత్సవం సోమవారం సొసైటీ అధ్యక్షులు పడాల అమ్మాజి అధ్యక్షతన జరిగిం ది. సీఈవో వి.పరమేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఈ కార్యక్రమంలో చీడికాడ బుచ్చయ్య పేట, మాడుగుల మండలాల్లో మహిళలచే పొదుపు చేయించి తద్వారా తక్కువ వడ్డీకే ఋణాలు ఇవ్వడం జరుగుతుం దని తెలిపారు. అలాగే సొసైటీ సీఈవో మాట్లాడుతూ సొసైటీ ప్రారంభించి పొదుపు ఒక ఉద్యమంలా గ్రామాల్లో విస్తరస్తూ పొదుపు ఆవశ్యకతను మహిళలకు తెలియచేసి వారికీ ఇంటి అవసరాలు నిమిత్తం వ్యాపారం, విద్య, వైద్య, వివాహది, వ్యవసాయ పెట్టుబడులు నిమిత్తం తక్కువ వడ్డీకే రుణ సదుపాయం కల్పిస్తుంది. సంఘంలో సభ్యులు సాధారణ మరణంనకు కూడా రూ.10 వేలు బీమా సౌకర్యం కల్పి స్తుంది. ప్రతి మహిళ జీవితంలో పొదుపు తప్పనిసరిగా చేయాలి తద్వారా ఆర్థికంగా తన కుటుంబంను ఆదుకోవాలని పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటి నుండి సంఘం ఏ ఒక్క మహిళ మరణించిన ఆ కుటుంబానికి రూ.1000 దహన కార్యక్రమం ఖర్చులు క్రింద స్థానిక గ్రామ గ్రూప్ లీడర్ ద్వారా అందించుటకు నిర్ణయం తీసుకోవడం జరిగింది. సొసైటీ డైరెక్టర్‌లు అప్పల బత్తుల దేవి, బి.భవాని, డి.మాధవి, మహాలక్ష్మమ్మ లీడర్లు సభ్యులు సంస్థ సిబ్బంది దేవి, రూప, హేమ, పద్మ పాల్గొన్నారు.

## 3న జరిగే రాష్ట్ర మన్యం బంద్‌ను జయప్రదం చేయండి

### గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్



చింతపల్లి, జూలై 31, ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న గిరిజన వ్యతి రేక చర్యలకు వ్యతిరేకంగా ఈ నెల 3న, సం యుక్త ఆదివాసి, గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరు గుతున్న రాష్ట్ర మన్యం బందుకు రాష్ట్రంలోని అన్ని వర్గాలు సహకరించి బంద్‌ను జయప్రదం చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆ సంఘం మండల కార్యదర్శి సాగిన చిరంజీవి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండను తక్షణమే నిలిపివేయాలన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులతో కలిసి రాజకీయ కుట్రలు చేయడం మాని అక్కడ బీరన్ సింగ్ ప్రభుత్వాన్ని ఉన్నపళంగా రద్దు చేసి అక్కడ ప్రజలకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. క్రిస్టియన్, ముస్లింలపై దాడులు ఆపాలని, రాజ్యాంగంలో పేర్కొన్న మత సామరస్యాన్ని పాటించి మతోన్మాద చర్యలకు అడ్డుకట్ట వెయ్యాలన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న గిరిజనులు భూమి లేక ఉన్న భూములు కోల్పోయి అనేక ప్రాంతాల్లో నిలువ నీడలు కోల్పోతున్న పరిస్థితుల్లో నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చి గిరిజనులకు అడవికి ఉన్న అవినాభావ సంబంధాలు దెబ్బతీసి గెంటేయాలని చూస్తుందని, తక్షణమే నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామ సభల అధికారాలను తుంగలో తొక్కి ఏకపక్షంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటున్నాయని రాజ్యాంగాన్ని బేఖాతరు చేస్తున్నారని మండిపడ్డారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వకుండా నామమాత్రంగా ఇచ్చి అటవీ హక్కుల చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని తక్షణమే పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన ప్రాంతంలో జీవో నెం.3కు చట్టబద్ధత చేయాలని గిరిజనులంతా ముక్తకంఠంతో పోరాడుతున్నా ప్రభుత్వాలు దున్నపోతుపై వాన కురిసినట్లు వ్యవహరిస్తూ గిరిజనుల ఉపాధి, హక్కులకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలో ఖాళీ పోస్టులను ఆదివాసీలతో భర్తీ చేయకుండా మైదాన ప్రాంత ఉపాధ్యాయులతో భర్తీ చేసి చేతులు దులుపుకుంటున్నారని ఆయన విమర్శించారు. అందుకోసం షెడ్యూల్ ఏరియాలో ఉద్యోగ రిజర్వేషన్ చట్టం తక్షణమే చేయాల్సి ఉందని, జివో నెం.3కు చట్టబద్ధత కల్పించాలన్నారు. బోయ వాల్మీకిలను గిరిజన జాబితాలో చేర్చవద్దని మన్యం అట్టుడుకుతుంటే ప్రభుత్వం రాజకీయ కుట్రల పన్నాగం పన్నుతూ మరో మణిపూర్‌గా మార్చాలని చూస్తుందని, ఇది గిరిజనులు ఎవరు క్షమించరాని చర్యని ఆయన హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ తక్షణమే దేశవ్యాప్తంగా గిరిజనులపై జరుగుతున్న హింసను అడ్డుకట్టవేసి దోషులపై శిక్షలు అమలు చేయాలని, కులాలు, మతాల పేరుతో జరుగుతున్న మారణకాండను తక్షణమే ఆపాలని దేశవ్యాప్త గిరిజన హక్కులను తూచా తప్పకుండా అమలు చెయ్యాలని రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం గిరిజన హక్కులు, చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజన వ్యతిరేక చర్యలకు పూనుకుంటుందని ఇది తక్షణమే ఆపాలన్నారు.గిరిజన ప్రజాప్రతి నిధులు అధికార పక్షంలో ఉండి సంపాదించడానికి మాత్రమే ఉంటారో, గిరిజన హక్కుల సాధనకై ప్రజల తో పోరాటానికి వస్తారో తేల్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. ఈ నెల 3 న,జరిగే మన్యం బంద్‌లో గిరిజన ప్రజాసంఘాలు, మేధావులు, యువకులు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మారుమూల గిరిజనులు అంతా బంద్‌లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు కొర్ర కార్తీక్,విద్యార్థి సంఘం జిల్లా నాయకులు పాంగి జీవన్ కృష్ణ, క్రిస్టియన్ సంఘం పెద్ద ఎం.సతీష్, గిరిజన రైతు సంఘం నాయకులు సింహాచలం పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితుల కోసం ఎంపిపి అలుపెరగని పోరాటం

### ఎంపిపి లక్ష్మి చొరవను అభినందిస్తున్న బాధితులు

వి.ఆర్.పురం, జూలై 31, ప్రభాతవార్త



వి.ఆర్.పురం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు (ఎంపిపి) కారం లక్ష్మి, గత పది రోజులుగా ఉప్పొంగిన గోదావరి వరదలోనే తెప్పలు, దోనెలు, మర పడవలను ఆశ్రయించి, తన అనుచరులతో కలిసి ముంపు గ్రామాల్లో పర్యటిస్తు, వరద బాధి తుల కోసం అలుపెరగని పోరాటం సాగిస్తున్నారు. ఒక మహిళా ప్రజా ప్రతినిధి అయి ఉండి, ప్రజా సమస్యల పట్ల ఎంపిపి చూపిస్తున్న చొరవను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

**ఇటీవల వరకు 20రోజులు, 300 కిమీ పాదయాత్ర చేసి.....**

పోలవరం నిర్వాసితుల హక్కుల సాధన కోసం జూన్ 15 నుండి జూలై 4 వరకు ముంపు గ్రామాల మీదుగా సుమారు 20 రోజులపాటు, 300కిమీ మేర సాగిన పోలవరం ప్రాజక్ట్ నిర్వాసితుల పోరుకేక, మహా పాదయాత్రలోను ఎంపిపి లక్ష్మి తన చిన్న పిల్లలను బంధువుల ఇంట్లో అప్పగించి, పాదయాత్రలో పురుషులతో సమానంగా అగ్రభాగన 20రోజులు నడిచారు. పాదయాత్ర ముగిసిన 15 రోజుల్లోనే ఈ నెల 21 నుండి సంభవించి, నేటి వరకు గ్రామాలను ముంచెత్తిన గోదావరి వరదల్లోను ఎంపిపి అలసట లేకుండా గడిచిన పదిరోజులుగా ప్రజా సేవలోనే నిమగ్నమై, వరద బాదితుల సమశ్యలపై పోరాటం చేస్తూ ఇతర ప్రజా ప్రతినిధులకు లక్ష్మి ఆదర్శంగా నిలుస్తున్నారు.

**గోదావరి వరద నీటిలో కాలినడకన బాధితుల చెంతకు.....**

గత పది రోజులుగా వెంటాడిన గోదావరి వరద సోమవారం తగ్గుముఖం పట్టింది. దీంతో ఎంపిపి లక్ష్మి రామవరం పంచాయితీ పరిదిలోని గ్రామాల్లో వరద నీళ్ళలోనే కాలినడకన నడిచి వెళ్ళి, పునరావాస కేంద్రాల (గుడారాలు)లో ఉన్న వరద బాధితులను పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకొని, ప్రభుత్వం నుండి అందుతున్న సహాయ, సహకారాల గురించి ఆరా తీశారు. పర్యటనలో ఎంపిపి వెంట సర్పంచ్ కారం బుచ్చమ్మ, విఆర్ఒ గొర్రె హైమావతి, గ్రామ పంచాయితీ కార్యాదర్శి సబ్బాటి తతారావు, సిపిఎం నాయకులు వద్లాది రమేష్, కారం సుందరయ్య, ఆసు లక్ష్మయ్య, కుకునూరు నాగరాజు, పులి మురళి, కారం సందీప్, బొప్పిన రాజు, గొర్రె సుమన్, కారం మల్లేష్, జగన్, లక్ష్మణ్, కుంజా సుధీర్ తదితరులు, వరద బాధితులు పాల్గొన్నారు.

## నిండు గోదావరిలో మర పడవలపై పయనం

### బాధితులకు నేతల బాసట -నిర్వాసితుల తరలింపులో ప్రభుత్వ జాప్యం

### -నానాటికి చితికి పోతున్న త్యాగధనుల బ్రతుకులు



వి.ఆర్.పురం, జూలై 31, ప్రభాతవార్త

పోలవరం ప్రాజక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా, లోతట్టు ప్రాంతమైన, వి.ఆర్.పురం వద్ద గోదావరి నది నిండు కుండలా మారింది. వరదలు ఊర్లను ముంచెత్తాయి. వరద బాధిత గ్రామాల ప్రజలు ఇళ్ళు ఖాళీచేసి, కొండలు, గుట్టలు, మెరక ప్రదేశాలకు వెళ్ళి గుడారాలు వేసుకొని తల దాచుకుంటున్నారు. నిండు గోదావరిలో మర పడవల పైనే నేతలు ముంపు గ్రామాల్లో పర్యటిస్తున్నారు. పునరావాస కేంద్రాలు (గుడారాలు) వద్దకు వెళ్ళి బాధితులను పరామర్శిస్తున్నారు. సోమవారం సిపిఎం నాయకులు గోదావరి నది గుండా మర పడవ పై కల్తునూరు, రాయిగూడెం గ్రామాలకు చేరుకొని వరద బాదితులను పరామర్శించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, ఆ పార్టీ మండల కమిటి సభ్యులు పంకు సత్తిబాబు, కదల కొండారెడ్డి తదితరులున్నారు.


**ఆపన్న హస్తంకోసం బాధితుల ఎదురు చూపులు......**

గడిచిన పదిరోజులుగా గోదావరి వరదలతో, చేసేందుకు పనిలేక పునరావాస కేంద్రాల్లో తల దాచుకుం టున్న, వరద బాధితులు దాతల ఆపన్నహస్తం కోసం దీనంగా ఎదురు చూస్తున్నారు. రెక్కాడితేకాని డొక్కాడని వందలాది కుటుంభాలు ముంపు గ్రామాల్లో ఉన్నాయి. ఇలాంటి కుటుంభాలు నేడు గోదావరి వరద కారణంగా ఇళ్ళు వదిలి, కొండలు, గుట్టలు, మెరక ప్రదేశాల్లో గుడారాలు వేసుకొని బ్రతుకు వెళ్ళ దీస్తున్నాయి. ప్రభుత్వం ఇచ్చే ఉప్పు, పప్పు, బియ్యం, కూరగాయలతో వీరి బ్రతుకులు వెళ్ళే పరిస్థితి లేదు.

**వరద తగ్గి ఇల్లు చేరితే, మళ్ళి నరకం మొదలే........**

గోదావరి వరదలు తగ్గుముఖం పట్టాయి. రేపో, మాపో పునరావాస కేంద్రాల నుండి బాధితులు ఇళ్లకు వెళ్తారు. వరద బాధితులకు ఇళ్లకు చేరిన కాడినుండే అసలు కష్టాలు మొదలవుతాయి. పది రోజులుగా పోటెత్తిన వరదకు ఇల్లు కొట్టుకొని పోతే, తిరిగి ఇల్లు నిర్మించుకోవాలి. ఇల్లు బురద మ్యాటవేసి శిధిల మైతే, రోజుల తరబడి వల్లు గుల్లచేసుకొని ఇంటిని పునరుద్దరించుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌ని సస్యశ్యామలం చేసే పోలవరం ప్రాజక్ట్ కోసం సర్వం త్యాగం చేస్తున్న ముంపు ప్రాంతాల వాసులకు త్యాగఫలం దక్కటం లేదు. నిర్వాసితులకు కల్పించాల్సిన పునరావాసం, చెల్లించాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఏడాదికి, ఏడాదికి ఆలస్యమవుతుంది. ఫలితంగా ఏడాది, ఏడాదికి ముంచెత్తుతున్న గోదావరినది వరదలతో ముపు ప్రాంతాల నిర్వాసితులు ఇక్కడే చితికిపోతున్నారన్నది జగమెరిగిన సత్యం.

## మెడిసిన్ రప్పించి నా కొడుకుకు ప్రాణభిక్ష పెట్టండి



ఎస్.రాయవరం, జూలై31, ప్రభాతవార్త

ప్రాణాలతో పోరాడుతూ మంచాన ఉన్న తన కొడుకుకు మెడిసిన్ రప్పించి ప్రాణభిక్ష పెట్టమంటుందో కుటుంబం వివరాల్లోకి వెళితే అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం చినగుమ్మలూరు గ్రామానికి చెందిన కోసూరు శ్రీనువాసరావు అందించిన వివరాల ప్రకారం తనకు ఒక్కగానొక్క కుమా రుడు పవన్ కుమార్ 14సం.లు కలిగి ఉన్నాడన్నారు. తను చదివే పాఠశాలలో కరోనా వ్యాక్సిన్ వేసుకున్న మూడు రోజుల తరువాత జ్వరం వచ్చిందన్నారు. దగ్గర్లోని ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్ళగా, వారు టాబ్లెట్ ఇవ్వగా తగ్గింద న్నారు. మరల రెండురోజుల తరువాత ఒక్కసారిగా పరధ్యానంగా ఉండ డంతో భయపడి విశాఖ కేజిహెచ్‌కు తరలించామన్నారు. అక్కడ టెస్టులు అనంతరం మెదడుకు సంబం ధించిన వ్యాధితో బాధపడుచున్నందున హైదరాబాద్ తీసుకెళ్ళి మెరుగైన వైద్యం అందించమని తెలిపార న్నారు. హైదరాబాద్ ఆసుపత్రిలో వారు పరీక్షల అనంతరం ఇంటర్ఫెరాన్ ఆల్ఫా 2 బి అను ఇంజెక్షన్ రెండు డోసులు ఇచ్చారన్నారు. ఇంకో నాలుగు ఇంజెక్షన్లు చేస్తే మా అబ్బాయి కోలుకుంటాడని డాక్టర్లు తెలిపారన్నారు. అయితే ఆ ఇంజెక్షన్లు బ్యాన్ చేశారు మా వద్ద లభ్యం కావంటూ ఆసుపత్రి వర్గాలు తెల పడంతో పాటు డిశ్చార్జ్ చేశారన్నారు. మా అబ్బాయి బతికి బట్టకట్టాలంటే ఆ ఇంజెక్షన్ అత్యవసరమై నందున ఎవరైనా ఈ ఇంజెక్షన్ ఎక్కడ లభ్యమౌతుందో తనకు సమాచారమందించాలని భోరున విలపిస్తూ వేడుకుంటున్నారు. తన సెల్ నెంబరు 7095057052కు సమాచారమిస్తే ఎంతదూరమైన తాను వెళ్ళి తెచ్చి తన కొడుకును రక్షించుకుంటానన్నారు. ఈ విషయంలో ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి తన కొడుకు ప్రాణాలు రక్షించాలని కోరుతున్నారు.

# పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులో తాగునీటి విభాగం ఖర్చును భరిస్తాం

## - ఆర్థిక మంత్రిత్వ శాఖ వ్యయ విభాగం ఆమోదం : రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబందించి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి శుభవార్త తెలిపింది. ప్రాజెక్ట్‌లో కేవలం సాగు నీటి విభాగం పనులకు మాత్రమే నిధులు ఇస్తామని తాగునీటి విభాగం కోసం చేసే ఖర్చును భరించే ప్రసక్తే లేదంటూ ఇన్నాళ్ళు మొండికేసిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం పదేపదే చేసిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని తాగునీటి విభాగానికి ప్రతిపాదించిన వ్యయాన్ని కూడా తిరిగి చెల్లించడానికి సముఖత వ్యక్తం చేసింది రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనా వ్యయంకు సంబంధించిన 55,548 కోట్ల రూపాయల నిధుల గురించి అడిగిన ప్రశ్నకు జలశక్తి మంత్రి బిశ్వేశ్వర్‌తుడు జవాబిస్తూ పోలవరం ప్రాజెక్టులో ఇరిగేషన్ విభాగానికి సంబంధించి మిగిలిపోయిన పనులు పూర్తి చేయడానికి 10,911,15 కోట్లు వరదల కారణంగా దెబ్బతిన్న ప్రాజెక్టు నిర్మాణంలో మరమ్మత్తు పనుల నిమిత్తం అదనంగా మరో 2వేల కోట్ల రూపాయలు విడుదల చేయడానికి ఆర్థిక మంత్రిత్వ శాఖకు చెందిన వ్యయ విభాగం నిరభ్యంతరం తెలిపిందని పేర్కొన్నారు. అలాగే తాగునీటి విభాగానికి సంబంధించిన ప్రతిపాదిత రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి చెల్లించేందుకు ఆ విభాగం ఎలాంటి అభ్యంతరం లేదని తమకు సమాచారం మిగతా 11లో

# ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన సర్వం సిద్ధం

## నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన ఏర్పాట్ల పూర్తి అయ్యాయని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. జోన్ 5 ఆమె 45వ వార్డు పరిధిలోని కైలాసపురం రోడ్లో ఏర్పాటు చేయనున్నమిగతా 11లో

# రూ.వేయి కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

## ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అమర్నాథ్





11లో

# కాలుష్య నియంత్రణకు సహకరించండి

## నగర మేయర్, జివిఎంసీ కమిషనర్



11లో



# గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు ఉక్కు కార్మికుల యత్నం...పరిస్థితి ఉద్రిక్తం



11లో

# విశాఖలో ఘాతుకం

## - వృద్ధురాలిని హత్య చేసిన వాలంటీర్
## - ముఖంపై దిండు అదిమి ఊపిరాడకుండా హతమార్చినట్లు ఆధారాలు



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో మరో ఘాతుకం జరిగింది. బంగారం కోసం ఓ వృద్ధురాలిని వాలంటీర్ కిరాతకంగా హత్య చేశాడు. ఈ ఘటన పెందుర్తి నియోజకవర్గంలోని సుజాతనగర్‌లో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే సుజాతనగర్ 80 ఫీట్ల రోడ్‌లో వరలక్ష్మి అనే వృద్ధురాలు నివాసం ఉంటుంది. 95వ వార్డు పురుషోత్తపురంలో వాలంటీర్‌గా పనిచేస్తున్న రాయవరపు వెంకటేష్ నెలరోజుల క్రితం వృద్ధురాలు వరలక్ష్మి కుమారుడు వద్ద ఫుడ్‌కోర్టులో పార్ట్‌టైమ్ పనికి చేరాడు. వాలంటీర్ మిగతా 11లో

# ప్రజాపాలనలో నూతన అధ్యాయం - జగనన్న పాలన అంటున్న మాజీ మంత్రి అవంతి







11లో





# చౌడువాడ పిహెచ్‌సి రోగులకు కొత్తగా అదనపు భవనం నిర్మాణం

## 50 లక్షల రూపాయలతో మంజూరైన ఆ భావన శంకుస్థాపన - ఈర్ల అనురాధ

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు చొరవతో కె కోటపాడు మండలం చౌడువాడ పిహెచ్‌సిలో రోగులకు మరింత సౌకర్యంగా ఉండేందుకు రక్తపరీక్షలు, వెయిటింగ్ హాల్ కొరకు కొత్తగా అదనపు భవనం నిర్మాణం నిర్మించేందుకు 50 లక్షల రూపాయలతో మంజూరైనా ఆ భావనా శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం కె కోటపాడు జడ్‌పిటీసీ ఈర్ల అనురాధ పాల్గొని హస్పిటల్ వీజిట్ చేసి పేషెంట్లు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటికే 1.7 కోట్లతో కొత్త భవనం ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ప్రారంభించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జీకేవీధిలో మణిపూర్ ఘోర ఘటనకు నిరసనగా భారీ ర్యాలీ చేపట్టిన క్రైస్తవ సంఘాలు

## హేయమైన అమానవీయ ఘటనను ఖండిస్తున్నాం.. బాధ్యులను తక్షణమే ఉరితీయాలి - యావత్తు దేశం తలదించుకునే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి



11లో

# విశాఖలో ఘోర ప్రమాదాలు


## - నాతయ్యపాలెంలో రోడ్డు ప్రమాదం
## - భార్యాభర్తలను ఢీకొన్న లారీ
## - భార్య మృతి... భర్తకు గాయాలు
## - ఆటోనగర్‌లో ఫిట్స్‌కు గురై వ్యక్తి మృతి



11లో









# గోదావరి ఉధృతికి కొట్టుకొనిపోయిన ప్రధాన రహదారి



చింతూరు/కూనవరం, జూలై 31 ప్రభాతవార్త

గోదావరి నది ఉధృతికి ఎటపాక-కూనవరం మండలాల మధ్య మురుమూరు గ్రామం వద్ద కూనవరం-భద్రాచలం రహదారి కొట్టుకొని పోయింది. భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి తగ్గటంతో వరద తగ్గుముఖం పట్టింది. నీటమునిగిన రహదారులన్ని ఒక్కొక్కోటి మిగతా 11లో

## పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం లేదంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు

నక్కపల్లి, జూలై 31 ప్రభాతవార్త



పాయకరావుపేట మండం ఈదటం రెవెన్యూ పాల్‌మన్‌పేట పంచాయితీ చెందిన కోడకాశీరత్నం, కాకినాడజిల్లా దానవాయిపేటకు చెందిన చొక్కావెంకటలక్ష్మి అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు చేసారు. నక్కపల్లి మండలం గునుపూడి రెవెన్యూ బంగారమ్మపేట గ్రామంలోతనతండ్రి గోసల అప్పలరాజుకు గ్రామంలో ఖాతానెంబర్ 732 సర్వేనెంబర్190లో ఎ1.00సెంట్లు జిరాయితీ మెరకభూమి ఉందని తనతండ్రి మాపసుపుకుంకుమలక్రింద మాఇద్దరికీ చెరొక 50సెంట్లు 14-7-2022 వతేదీన గిప్టుదస్తావేజు రిత్యారిజిష్ట్రేషన్ చేసిఉన్నట్లు పిర్యాదులో తెలిపారు. ఈభూమి తమ సంపూర్ణ ఆధీనంలో ఉందని మాభూమితాలూకా పాసుపుస్తకాలు ఇవ్వవలసిందిగా అనేక పర్యాయాలుతహసిల్దార్‌కు, విఆర్‌ఓలకు విన్నవించుకోవడం జరిగిందన్నారు. వారు నిర్లక్ష్యవైఖరితోవ్యవహరిస్తూ పాసుపుస్తకాలు మంజూరు చేయమంటూ మండిపడేవారన్నారు. ఈ మధ్యకాలంలో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకుని మీసేవ ధరఖాస్తులను తీసుకుని ఆఫీసులో ఇచ్చామని తెలిపారు. దీంతో ఎందుకు ఆన్‌లైన్‌లో పెట్టారని మేము చేయం మీకు దిక్కున్నచోట చెప్పుకోండంటూ తమపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నట్లు పిర్యాదులో తెలిపారు. తమ భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరుచేయాలంటూకలెక్టర్‌కు ఇచ్చిన పిర్యాదు ద్వారా వీరు కోరారు.

## జగనన్న సురక్షాలో 7వేల 880 మందికి ధృవపత్రాల పంపిణీ

పాయకరావుపేట రూరల్, జూలై 31 ప్రభాతవార్త



జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగా పాయకరావుపేట మండలంలో ఆయా గ్రామాలలో 7వేల 880మంది అవసరార్దులకు సంభందించిన ధృవపత్రాలు అందచేసినట్లుఎంపిడీఓ సాంబశివరావు సోమవారం తెలియచేసారు. వీటిలో అరట్లకోటలో 193,ఈదటం 547, గోపాలపట్నం 255, గుంటపల్లి 233, కుమారపురం 193,మంగవరం 364, ఎంఎస్‌పేట 329, నామవరం 111, పిఎల్‌పురం 45 పెదరామభద్రపురం 265, పాల్‌మన్‌పేట 266, పాల్తేరు-1, 176, పాల్తేరు-2,633, పాయకరావుపేట-1, 296, పాయకరావుపేట-2, 239, పాయకరావుపేట-3,473, పాయకరావుపేట-4, 464, పాయకరావుపేట-5, 301, పెంటకోట 275,రాజవరం 332, ఎస్‌నర్సాపురం 498, సత్యవరం-1, 260, సత్యవరం-2,237, శ్రీరామపురం 678, వెంకటనగరం 217 పైన పేర్కొన్న ఆయాగ్రామాలకుసంభందించి దృవపత్రాలను అవసరార్దులకు జగనన్న సురక్షా కార్యక్రమంలో భాగంగాఅందచేసినట్లు ఎంపీడీఓ సాంభశివరావు తెలియజేశారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు శ్రీప్రకాష్ విద్యార్థులు ఎంపిక

పాయకరావుపేట, జూలై 31 ప్రభాతవార్త



విశాఖ యోగాస్పోర్ట్సు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీన సీతమ్మధారకృష్ణామందిర్ విశాఖపట్నంలో జరిగిన విశాఖపట్నం డ్రిస్ట్రిక్ యోగా ఛాంపియన్‌షిప్2023 పోటీలనందు శ్రీప్రకాష్ విద్యార్థులు 8మంది జిల్లాస్థాయి యోగాపోటీలలోఉత్తమప్రతిభ కనపరచి సెప్టెంబర్ 10వ తేదీన కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయియోగాపోటీలకు ఎంపికయ్యారని విద్యాసంస్థల సీనియర్ప్రిన్సిపాల్ మూర్తి తెలిపారు. ప్రతిభకనపరచిన విద్యార్థులను విద్యాసంస్థల యాజమాన్యం సిహెచ్‌వికె నరసింహారావు,సంయుక్తకార్యదర్శి విజయప్రకాష్, వైస్‌ప్రిన్సిపాల్ అపర్ణ, అకాడమిక్ ఇంచార్జులుకెల్కిష్మి, నీలాదేవి, సంధ్యారాణి, యోగాగురువు సురేష్ తదితరులు అభినందించారు.

## శ్రీఉమామహేశ్వరి అమ్మవారికి ప్రత్యేకపూజలు

పాయకరావుపేట రూరల్, జూలై 31 ప్రభాతవార్త



శ్రీతాండవాశివలింగేశ్వరస్వామిశ్రీఉమామహేశ్వర అమ్మవారి ఆలయంలో సోమవారం భక్తులు ప్రత్యేకపూజలు ఆచరించారు. ఆలయకమిటీ నిర్వాహకులు అప్పన్న కమిటీసభ్యుల పర్యవేక్షణలో నిర్వహించిన పూజాకార్యక్రమంలో పండితోత్తములు అర్చకులు వెంకటేశ్వరశర్మ భక్తులకు గోత్రనామార్చనలతో పూజలు చేసారు. శఠగోప ంతో వేదాశీస్సులు అందచేసారు. ముందుగా నందీశ్వరున్ని దర్శించి తదుపరిశివలింగంవద్ద భక్తులు పంచామృతాభిషేకం చేసారు. ఇక్కడ ఆలయంలో ఉన్న సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని భక్తులు దర్శించారు. అర్చకులు పవన్ విఘ్నేశ్వరస్వామి పూజలను భక్తులచే ఆచరింపచేసారు.

## అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం

### వరద బాధితుల బ్యాంకు ఖాతాలు స్వీకరించాలని ఆదేశం

చింతూరు జూలై 31 ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సోమవారం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నాలుగు మండలాల్లో ముంపునకు గురైన కుటుంబాల బ్యాంకు ఖాతా నెంబర్లు స్వీకరించాలని, ప్రతి బాధిత కుటుంబానికి 25 కేజిల బియ్యం,కందిపప్పు,లీటర్ వంటనూనె సరఫరా చేయటం జరుగుతుందని,ప్రతి వరద భాధిత కుటుంబానికి నిత్యవర సరుకుల సరఫరా,నిలువల వివరాలు సేకరించారు.చింతూరు ప్రధాన రహదారికి రెండు వైపుల పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ,త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని,తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశానికి చింతూరు తాశీల్దార్,యంపిడివో,వి.ఆర్.వోలు,పంచాయితీ కార్యదర్శులు హాజరైనారు.

## పాఠశాలల్లో విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ

కశింకోట, జూలై 31,ప్రభాతవార్త



మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 9.10వ తరగతి విద్యార్థులకు కశింకోటలోని జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా వైసిపి అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైసిపీ మండల అధ్యక్షుడు చేతుల మీదుగా విద్యార్థులకు మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కృషితో అరబిందో ఫార్మా పౌండేషన్ అధినేత కె.నిద్యానందరెడ్డి సమకూర్చిన సైకిళ్ళు సోమవారం పంపిణీ చేసారు.ఈ సంధర్బంగా మళ్ళ బుల్లిబాబు మాట్లాడుతూ బాలికా విద్యార్థులు పాఠశాలలకు నిర్ణీత సమయంలో రావడానికి అలాగే పాఠశాల సమయం అయిన వెంటనే తిరిగి ఇంటికి వెళ్ళేందుకు సైకిళ్ళ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాక్షించారు.అనంతరం విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు కె.చిట్టిబాబు,కెఎస్ఎన్ మూర్తి,కశింకోట సర్పంచ్ మంత్రి జయరజని,వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతిశ్రీనివాసరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ యల్లపు శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి, పిడి కమల పాల్గొన్నారు.

## త్వరలో 8వ తరగతి విద్యార్థులకు సైకిళ్ళు

### వైసీపీ అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు

కశింకోట, జూలై 31, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలోని స్థానిక డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థులకు కూడా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కృషితో సైకిళ్ళు ఏర్పాటు చేస్తానని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు తెలిపారు.ప్రతీ బాలిక పాఠశాలలకు వచ్చి చదువుకోవాలన్నదే తమ ఉద్దేశ్యమని తెలిపారు.

## కశింకోటలో డెంగ్యూ అవగాహన వారోత్సవాల ర్యాలీ

కశింకోట, జూలై 31. ప్రభాతవార్త



కశింకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్యులు ఎస్.తిరుపతిరావు, వై.యశోద ఆద్వర్యంలో సోమవారం కశింకోటలో డెంగ్యూ అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం డాక్టరు తిరుపతిరావు, యశోద మాట్లాడుతూ దోమలు మంచినీరు నిల్వ ఉన్నచోట గుడుల పెట్టి అభివృద్ధి చెందుతాయని తెలిపారు.అవి పెరగకుండా ఫ్రైడే డ్రైడే అందరూ పాటించాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు.ఇంట్లో దోమలు పోయేవరకు పొగ పెట్టాలని,జ్వరం వచ్చినచో రక్త పరీక్షలు చేసుకొని ఆసుపత్రికి వెళ్ళాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ సత్యవతి,ఎంపిహెచ్ఓ సత్యనారాయణ, సూపర్‌వైజరు ప్రకాష్,విజయలక్ష్మి,హెల్ అసిస్టెంట్ సుభానీ,గుప్తా,రామకృష్ణ తదతరులు పాల్గొన్నారు.

## ఆధునిక రివర్స్ కళ్ళ జోడు

ఆరిలోవ, జూలై 31, ప్రభాతవార్త


ఆధునిక ఇంజనీరింగ్ సామర్థంతో రూపొందించిన విప్లవాత్మక రివర్స్ సేకరణ కలెక్షన్ రే-బాన్ ఆవిష్కరణ చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు. నాలుగు యునిసెక్స్ సన్ గ్లాస్ స్టైల్స్ అసాధ్యమైన కొత్త లెన్సును కలిగి ఉన్నాయని, రే-బాన్ రివర్స్ కలెక్షన్ క్యాంపెయిన్ ఫిల్మ్ లో మోడల్, విట్టోరియా సెనెట్టి నటించారన్నారు. వినియోగదారుల కోసం కళ్ళద్దాలు ఏమి చేయగలవో ఎప్పటికప్పుడు సరికొత్తగా ఆవిష్కరించడం ద్వారా మేము ఎల్లప్పుడూ బార్ పెంచుతూనే ఉంటామన్నారు. అందరికీ అద్భుతంగా నచ్చే కళ్లజోడు బ్రాండ్ మేము క్లాసిక్ స్టైలు ఆవిష్కరణ సాంకేతికతను తీసుకువస్తూ, మా ఐకానిసిటీ యొక్క శక్తిని పరపతిని కొనసాగిస్తున్నామని తెలిపారు.

## మారని తలరాత..తప్పని డోలీమోత

### 'డోలీ'యే అత్యవసరవాహనం..రోడ్డులేక ఎంతకష్టం

### గర్భిణీల తరలింపుకు అవస్థలు-మార్గమధ్యలో ప్రసవం

కొయ్యూరు, జూలై31, ప్రభాతవార్త



సరైన రోడ్డు సదుపాయంలేని గిరిజన గ్రామాలకు డోలీయే అత్యవసరవాహనంగా మారింది. నిండుగర్భిణీలను, తీవ్రఅనారోగ్యంతో బాధపడుతున్న రోగులను ఆసుపత్రులకు తరలించడానికి మారుమూల గిరిజనులు ఇప్పటికే డోలీమోతలపైనే ఆధారపడాల్సి వస్తోంది. మారని తలరాతలతో మారుమూల గిరిజనులకు డోలీమోత తప్పడంలేదు. ఏజన్సీలోని ఎన్నో మారుమూల గ్రామాలకు ఇప్పటికీ రోడ్డుసదుపాయం లేక ఈ కష్టం తప్పడంలేదు. తమ గ్రామాలకు రోడ్డుసదుపాయం కల్పించాలని ఉన్నతాధికారులకు, ప్రజాప్రతినిధులకు ఈ మారుమూల గ్రామాల గిరిజనులు ఎన్నో వినతులు ఇస్తున్నప్పటికీ రోడ్లు మంజూరైన పరిస్తితి కనబడలేదు. సోమవారం మండలంలోని నల్లగొండ పంచాయితీ, బోయవుట్ల గ్రామానికి చెందిన ఇద్దరు నిండుగర్భిణీలు పాంగిచిన్నారి, వంతలసుశీలను దగ్గరలోని రాజేంద్రపాలెం పిహెచ్‌సికి తరలించడానికి వైద్యసిబ్బంది, కుటుంబీకులు పడ్డ అవస్థలు అన్నీఇన్నీకావు. గ్రామంనుండి పిడతమామిడి మీదుగా రోడ్డుసదుపాయంలేక పోవడంతో తప్పక డోలీమోతతో తరలిస్తుండగా, మార్గమధ్యలో అదృష్టం కొద్దీ ఇరువురికీ సుఖప్రసవం జరిగిపోయింది. లేకుంటే తల్లీబిడ్డలకు కూడా ప్రాణాపాయం సంభవించి ఉండేది. ఇప్పటికైనా మారుమూల గ్రామాలకు కనీసం వాహనం వెళ్లేరీతిలో రోడ్డునిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు.

## గంజాయి సాగువద్దు..ప్రత్యమ్నాయపంటలే ముద్దు

### 'ఆపరేషన్‌పరివర్తన'లో మారుమూల గిరిజనులకు మొక్కల పంపిణీ

కొయ్యూరు, జూలై31, ప్రభాతవార్త



గంజాయి ఆసగును పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో ఆపరేషన్‌పరివర్తనలో భాగంగా పోలీసులు గిరిజనులను ప్రత్యమ్నాయపంటలవైపు ప్రోత్స హిస్తున్నారు. ఇటీవలకాలంలో మండలంలోని బూదరాళ్లపంచాయితీలోని కునుకూరు, గరిమండ, పిట్టలపాడు, అన్నవరం, బొడ్డుమామిడి, కొర్రపాడు, గొర్రెలమెట్ట గ్రామాల్లో గంజాయిసాగును పూర్తిగా ధ్వంసంచేసిన పోలీసులు, వారిని ప్రత్యమ్నాయపంటలవైపు మళ్లించే ఉద్దేశ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు సోమవారం ఎన్ఆర్ఇజిఎస్ సహకారంతో కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు నేతృత్వంలో మంప ఎస్ఐ లోకేష్‌కుమార్, సిబ్బంది ఆయా గ్రామాల గిరిజనరైతులకు మామిడి,జీడిమామిడి,చితం, సిల్వర్ మొక్కలను అందించారు. ప్రత్యమ్నాయపంటలసాగువైపు దృష్టిసారించి నిషేధిత గంజాయిసాగుకు దూరంకావాలని మరొక్కసారి పిలుపునిచ్చారు.

## వన్ ఎర్త్..వన్ ఫ్యామిలీ..వన్ ఫ్యూచర్

### 'జన్ భాగిదారి'ర్యాలీతో ప్రజలకు అవగాహన

కొయ్యూరు, జూలై31, ప్రభాతవార్త



వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్' నినాదంతో సోమవారం మండలకేంద్రంలో జి.టి.డబ్ల్యు.ఎ ఆశ్రమపాఠశాల (బాలుర-1) విద్యార్థులు, ఉపాధ్యాయులు జన్ భాగిదారి' పేరుతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు 'ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా' పథకంపై అవగాహన కల్పించే ప్రయత్నంచేసారు. కేంద్రప్రభుత్వం ఈ విద్యాసంవత్సరంలో దేశవ్యాప్తంగా ప్రాథమిక,ఉన్నతపాఠశాలల్లో ఈ పథకం ప్రారంభించడం జరిగింది. ఇందులోభాగంగా ఉన్నతపాఠశాలల విభాగం నుండి మండలంలోని కొయ్యూరు జిటిడబ్ల్యుఎ పాఠశాల(బాలుర-1) ఎంపికైన విషయం తెలిసిందే. ప్రధానమంత్రి ఈ పథకం ప్రారంభించిన సంధర్భంగా ప్రజల్లో కూడా దీనిపై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో పాఠశాల హెచ్ఎం ఎస్‌బివిమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

## 3న మన్యం బంద్‌ను విజయవంతం చేయండి : గిరిజన సంఘ నాయకులు కె.సూరిబాబు - ఆదివాసీ గిరిజన సంఘాల సంయుక్త పిలుపు

రాజవొమ్మంగి, జూలై 31, ప్రభాతవార్త



అగష్టు 3తేదీన ఆదివాసీ సంఘాలు తలపెట్టిన మన్యం బంద్‌ను విజయవంతం చేయాలని ఆదివాసీ సంఘ నాయకులు కోండ్ల సూరిబాబు పిలుపు నిచ్చారు. సోమవారం చికిలింత గ్రామంలో గిరిజన సంఘ మండల నాయకులు పి.పాపారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ మణిపూర్‌లో మారణహోమం ఆపాలని, అటవీ హక్కుల చట్టం యదావిధిగా అమలు చేయాలని, గిరిజనులు సాగులో ఉన్న పోడు భూములకు హక్కుపత్రాలు ఇవ్వాలని, పోలవరం నిర్వాసితులు సమస్యల పరిష్కారం చేయాలని, జీవో నెంబరు 3 పటిష్ఠంగా అమలు చేయాలంటూ పలు డిమాండ్లపై తలపెట్టిన బంద్‌కు అందరూ సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో సూరిబాబు, పాపారావు, గిరిజన సంఘ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుండి పాఠశాలల్లో ఎఫ్.1 పరీక్షలు : ఎంఇఓ కె.తాతబ్బాయిదొర

రాజవొమ్మంగి, జూలై 31, ప్రభాతవార్త

అగష్టు ఒకటో తేదీ నుండి నాలుగోతేదీ వరకూ మండలంలో గల అన్ని పాఠశాలల్లో ఎఫ్.1 పరీక్షలు జరుగుతాయని రాజవొమ్మంగి మండల విద్యాధికారి కె.తాతబ్బాయిదొర తెలిపారు. ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకూ 5,400 మంది విద్యార్థినీ, విద్యార్థులు పరీక్షలను వ్రాస్తారన్నారు. ఓయంఆర్‌షీట్స్, పరీక్ష పత్రాలను అన్ని పాఠశాలలకు పంపామన్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు అడ్మిషన్లు ప్రారంభం

రాజవొమ్మంగి, జూలై 31, ప్రభాతవార్త

పదోతరగతి, ఇంర్మీడియట్ ఒకే ఏడాదిలో పరీక్షలు వ్రాసి ఉత్తీర్ణులయ్యేందుకు ఓపెన్‌స్కూల్‌లో అవకాశం ఉందని కోఆర్డినేటర్, ఉపాధ్యాయులు బొడారపు కృష్ణ, అడపా వీరబాబులు తెలియజేస్తున్నారు. అడ్మిషన్లు జరుగుతున్నాయని కృష్ణ పోన్ నెంబరు: 9441475145, 6304173647, వీరబాబు పోన్ నెంబరు 9490206837, 9398428597కు సంప్రదించాలన్నారు.

## అసైన్డ్ భూముల చట్టసవరణపై రాష్ట్ర స్థాయి చర్చా వేదిక

పాయకరావుపేట, జూలై 31 ప్రభాతవార్త



వ్యవసాయకార్మిక ప్రజాసంఘాలు సామాజికసంస్థలు ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎపివ్యవసాయ కూలిసంఘం రాష్ట్రప్రధానకార్యదర్శి బి వెంకటేశ్వర్లు, దళితబహుజనఫ్రంట్ వ్యవస్థాపర అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్ సంయుక్త నిర్వహణలో అసైన్డ్‌భూముల 9-77 చట్టంపై రాష్ట్రప్రభుత్వం ఇటీవల చేసిన సవరణల విషయంపైచర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించటకు రాష్ట్రస్థాయి చర్చావేదిక ఆగష్టు 1వతేదీ మంగళవారం ఉదయం 10గంటలనుండి విజయవాడలో మాకినేని బసవపున్నయ్య విజ్ఞానకేంద్రంలో జరగనున్నట్లు దళితబహుజనఫ్రంట్ జాతీయ కోఆర్డినేటర్ తోటి చెంగలరావు తెలిపారు. జరగనున్న చర్చావేదికలో బాదితులు సంఘాలుప్రజాసంఘాలు కార్మికసంఘాలు మేధావులు పాల్గొనవలసిందిగా తెలియచేసారు.

## వరద ముంపు గ్రామాల్లో ఎంఎల్ఏ-ఎంఎల్‌సి పర్యటన

### ముంపు గ్రామాలను 41.15 కాంటూరులో చేర్చాలని వినతి

చింతూరు జూలై31 ప్రభాతవార్త



చింతూరు మండలంలో వరద ముంపుకు గురైన కుమ్మూరు, ముకునూరు ,చుటూరు తదితర గ్రామాల్లో యంయల్‌సి అనంతబాబు,యంయల్ఎ ధనలక్ష్మి సోమవారం పర్యటించారు. ఆయా గ్రామాల్లో వరద ముంపు భాధితులను కల్సి వారి పరిస్దితిని గురించి అడిగితెల్సుకున్నారు.ప్రభుత్వం అందిస్తున్న బియ్యం, నిత్యవసరాలు తదితర వస్తువులు,టార్పాలిన్లను వారి చేతుల మీదుగా వరద భాధితులకు అందించారు.ముకునూరు ,కుమ్మూరు,చుటూరు గ్రామాల్లో ప్రజలు తమ గ్రామాలను 41.15కాంటూరులో చేర్చాలని,సర్వేలు పూర్తి చేయించాలని యంయల్‌సి అనంతబాబుకు,యంయల్ఎ ధనలక్ష్మికి వినతి పత్రాలు అందజేశారు.విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్ళి న్యాయం జరిగేలా చూస్తామని హామి ఇచ్చారు.వారి వెంట జెడ్‌పిటిసి చిచ్చడి మురళి,యంపిపి అమల తదితరులు ఉన్నారు.

## ప్రతి కుటుంబానికి నిత్యావసర సరుకులు అందేలా చర్యలు

### ముంపు గ్రామాలకు నాటుపడవలో పివో

చింతూరు జూలై 31 ప్రభాతవార్త



వరద ముంపుకు గురైన గ్రామాల్లో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరె నాటుపడవలో వెళ్ళి అక్కడ పరిస్దితులను సమీక్షించటంతో పాటు ముంపు గ్రామాల ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు. సోమవారం ఉదయం చింతూరులోని ముంపు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన వరద బాధితులతో మాట్లాడి వారికి నిత్యవసర సరుకులు అందినవి లేనివి అడిగి తెల్సుకున్నారు. చింతూరు నుండి నేరుగా వి.ఆర్.పురంతో పాటు పలు ముంపు గ్రామాలకు ఆయన నాటుపడవలో వెళ్ళి పరిస్దితిని సమీక్షించారు.ఎక్కడి అక్కడ ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవటంతో పాటు వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. గర్భిణి స్త్రీలను, వృద్దులను, బాలింతలను వరద ముంపు ప్రాంతాల నుంచి ఆసుపత్రికి, పునరావాస కేంద్రాలకు తరలించామని, పారిశుద్ధ్య పనులు చేపడుతామని, పంచాయితీల పరిధిలో అధికారులు సిబ్బంది తగిన చర్యలు తీసుకోని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీలకు ఉచిత వైద్యశిబిరం


గాజువాక, జులై31, ప్రభాతవార్త




జీవీఎంసీ 70వ వార్డు టీవీఎస్ కాలనీలో గాజువాక స్టీల్ సిటీ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గర్భస్థ, శిశు ఆరోగ్య సంభందిత సమస్యలపై వైద్యులు శ్రీమతి పావని, శ్రీమతి హేమలత, శ్రీమతి విజయలక్ష్మి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగ అప్పారావు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. వైద్య శిబిరంలో సుమారు 100మందికి పైగా పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గర్భిణీలకు బలవర్ధక పోషకాహార సంభందిత ప్రోటీన్ పౌడర్, చక్కీలు వంటివి అందజేశారు. శిశువులకు దోమల తెరలు ఇచ్చారు. అనంతరం వైద్యులను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చెల్లి రిషికేష్, బాసంగి తిరుపతిరావు, కె.వై.దాస్, తెంటు సత్యనారాయణ, కె.సత్యంబాబు, పి.చంద్రశేఖర్, గొర్లె రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పిండి సత్యనారాయణకు ఘన నివాళులు

గాజువాక, జులై31, ప్రభాతవార్త.



జీవీఎంసీ 60వ వార్డు కార్పొరేటర్ పీవీ సురేష్ తండ్రి పిండి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం స్థానిక వైష్ణవి ఫంక్షన్‌హాల్‌లో ఆయన సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు పార్టీలకతీతంగా వచ్చి సత్యనారాయణ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య, నాయకులు దాడి వీరభద్రరావు , కొణతాల రామకృష్ణ, తోట రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## దువ్వాడ రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహించిన రైల్వే డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్

జగదాంబ, జూలై 31, ప్రభాతవార్త




దువ్వాడ రైల్వేస్టేషన్‌లో రైల్వే డిఆర్ఎం సౌరబ్ ప్రసాద్ సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్‌లోని వెయింటింగ్ హాల్స్, రైల్వే కార్యాలయాలు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు,వాటర్ ఔట్‌లెట్‌లను పరిశీలించారు. స్టేషన్‌లో అభివృద్ధి కార్యక్రమాలను కూడా తనిఖీ చేసారు. అమృత్ భారత్ స్టేషన్ స్కీం అమలు జరుగుతున్న విధానాన్ని, అభివృద్ధిని సమీక్షించారు. డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ వెండార్లు, సిబ్బంది, ప్రయాణికులతో దువ్వాడ స్టేషన్‌లో సమీక్ష నిర్వహించారు. డిఆర్ఎంతోపాటు సీనియర్ డివిజనల్ ఇంజనీర్ (కో ఆర్డినేషన్) పి.కె.మహారాణా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఎ.కె.త్రిపాఠి, సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ సిహెచ్.రఘువీర్ డివిజన్‌లోని ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నేడు ఆశవర్కర్లతో సమావేశం : డా.సుజి

రాజవొమ్మంగి, జూలై 31, ప్రభాతవార్త

అగష్టు ఒకటో తేదీ మొదటి మంగళవారం సందర్భంగా జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో గల ఆశవర్కర్లుతో సమావేశం జరుగుతుందని పిహెచ్‌సి వైద్యాధికారులు డా.సుజి, డా.యామినిప్రియ తెలిపారు.ఆశవర్కర్లు చేస్తున్న సేవలు, ప్రగతి, సీజనల్ వ్యాధులుపట్ల గ్రామాల్లో అందించాల్సిన సేవలు, అవగాహన కార్యక్రమాలపై సమావేశం జరుగుతుందన్నారు.

## వరద ప్రాంతాల్లో వైద్యసేవలకు తరలివెళ్ళిన వైద్యబృందాలు : అడిషనల్ డియంఅండ్‌హెచ్ఓ డా.బాస్కర్

రాజవొమ్మంగి, జూలై 31, ప్రభాతవార్త

విలీన మండలాల్లో వరదలు తీవ్రత దృష్టా అక్కడ ప్రజలు వ్యాదులకు గురికాకుండా జిల్లాకలెక్టర్ సుమిత్‌కుమార్, జిల్లా వైద్యాధికారి జమాల్‌బాషా వారి ఆదేశాలు ప్రకారం వైద్యబృందాలు ఆప్రాంతాలకు వెళ్ళడం జరిగిందని రంపచోడవరం డివిజన్ అడిషినల్ డియం.అండ్.హెచ్.ఓ. బాస్కర్ తెలిపారు. 10 మంది వైద్యులు, 104 వాహనాలు వెళ్ళాయన్నారు. ప్రత్యేక వైద్యశిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కార్మికుల కోసం టిఎన్‌టియుసి మహా పాదయాత్ర

### అడుగడుగున పోలీసుల నిరీక్షణ ... అయినా ముందుకే ...

### కార్మికుల సమస్యలపై జెసికి వినతిని అందజేసిన జిల్లా టియన్‌టియుసి అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు

జ్ఞానాపురం, జూలై 31, ప్రభాతవార్త



సమస్యలపై పోరుబాట పట్టిన కార్మికనేతలకు పోలీసులు నిలువరిస్తూ ఉన్నా పాదయాత్ర ముందుకు సాగుతునే చివరకు కలెక్టర్ కార్యాలయానికి చేరింది. కార్మికుల సమస్యలపై ప్రభుత్వాలు నిలువెత్తు నిర్లక్ష్యం చూపిస్తుందని, కార్మికుల న్యాయమైన డిమాండ్లను అంగీకరించాలని కోరుతూ రెండు రోజుల టియన్‌టియుసి నిర్వహించిన పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది. హెచ్‌పిసిఎల్ గేటు వద్ద సోమవారం ఉదయం పాదయాత్రను పోలీసులు నిలువరించడంతో పెద్ద హైడ్రామా చోటుచేసుకుంది. టియన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్కా లక్ష్మణరావు హెచ్‌పిసిఎల్ ప్రధాన రహదారిపై బైటాయించడంతో సమస్య వేడెక్కింది. పోలీసులు కూడా ఏం చేయాలన్నదానిపై తర్జనభర్జనలు పడ్డారు. చివరకు పోలీసుల అనుమతితో కార్మికుల ర్యాలీ ముందుకు సాగింది. వివరాలిలా ఉన్నాయి. జిల్లా టియన్‌టియుసి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు సాగిన మహాపాదయాత్ర ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు స్టీల్‌ప్లాంట్ ప్రధాన ద్వారం నుంచి మొదలైంది. ఆదివారం రాత్రి శ్రీహరిపురం గాంధీ విగ్రహం వద్ద వందలాది మంది కార్మికుల పాదయాత్ర రాత్రి బసచేశారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున తిరిగి టియన్‌టియుసి పాదయాత్ర ప్రారంభమై హెచ్‌పిసిఎల్ ప్రధాన ద్వారం వద్దకు రాగానే పోలీసులు పాదయాత్రకు అనుమతులు లేవని నిలువరించారు. దీంతో పోలీసులకు, టియన్‌టియుసి నాయకులకు వాగ్వాదం చోటు చేసుకుంది. జిల్లా తెలుగుదేశం పార్టీ రెండు రోజులపాటు సాగే పాదయాత్రకు అనుమతులు తీసుకున్నట్టు చూపడంతో పోలీస్ ఉన్నతాదికారులు కూడా పరిశీలన చేసి చివరకు పాదయాత్రకు అనుమతులు ఇచ్చారు. ఇలా అక్కడ నుంచి పాదయాత్ర సింధియా, కాన్వెంట్ జంక్షన్, జగదాంబ జంక్షన్‌ల మీదుగా కలెక్టర్ కార్యాలయానికి చేరింది. అనంతరం కార్మిక నాయకులు డిప్యూటీ కలెక్టర్‌ను కలిసి కార్మికుల సమస్యలు తీర్చేలా కృషి చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర టియన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టిముక్కల రఘురామరాజు జెండా వూడి ప్రారంభించారు. ఈ సంధర్భంగా రఘురామరాజు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం లబించడం లేదన్నారు. 900 రోజులుగా స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఆందోలన చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తడం లేదన్నారు. రాష్ట్రానికి తలమానికంగా ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను విక్రయించాలని నిర్ణయించడం దుర్మార్గమైన చర్యగా పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ఈ ఎన్నికల్లో కార్మికులు సంఘిటతమై పాలకులకు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి మాట్లాడుతూ స్టీల్‌ప్లాంట్, గంగవర ం పోర్టు కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా రాష్ట్ర ప్రభుత్వం తాత్కారం చేయడాన్ని ఆయన ప్రశ్నించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్సన్ స్కీమును రద్దు చేసి పాత పెన్సన్ విదానాన్ని కొనసాగించాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. కర్మాగారాలలో పని చేస్తున్న అసంఘటిత కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్‌లను ప్రతి నెల కట్ చేయడం, వారికి వీటి సౌఖర్యం కల్పించడం ద్వారా కార్మికుల జీవనం సాగుతుందని గండి బాబ్జీ అన్నారు. ఈ కార్యక్రమంలో టియన్‌టియుసి రాష్ట్ర , జిల్లా నాయకులు లెనిన్, జిల్లా టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నాగార్జున, డేవిడ్, బండారు అప్పారావు, రాష్ట్ర టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి విళ్ళా రామ్మోహనరావు, దక్షిణ నియెజకవర్గం టియన్‌టియుసి అధ్యక్షులు రాజగోపాల్, కార్యదర్శి పెద్దాడ పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్టార్ ఆంధ్రప్రదేశ్ పోటీల్లో శైలజకు కిరీటం

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త



వివిధ రంగాల్లో ప్రతిభా కౌశల్యం ప్రదర్శించిన విశాఖపట్నంకు చెందిన సీనియర్ శైలజ అందాల కిరీటంగా ప్రథమ బహుమతిని గెలుచుకొని కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. ప్రముఖ హోటల్ నందు స్టార్ ఆంధ్రప్రదేశ్ పోటీలు అతిత ఆసక్తికరంగా వినోదాత్మకంగా జరిగాయి. విజ్ఞానం, వికాసం, కౌశల్యం మాట చాతుర్యం వినోద అందం, భాషపై పట్టు తదితర రంగాల్లో జడ్జిలు అడిగిన అన్ని ప్రశ్నలకు శైలజ సామాధానం చెప్పడంతో ఆమెను నిర్వాహకులు విజేతగా ప్రకటించారు. 20మంది వివాహితులు ఈ పోటీల్లో పాల్గొనగా శైలజ అందాల ప్రపంచ కిరీటాన్ని దక్కించుకుంది. బ్యూటీ కళాశాలలో డిగ్రీ పూర్తి చేసిన శైలజ2022లో జరిగిన శ్రీమతి వైజాగ్ పోటీల్లో హుమానిటేరియన్ అవార్డును దక్కించుకున్నారు. భర్త పి వి భాస్కర్ తల్లి వెంకటలక్ష్మి, కుమార్తె వైష్ణవి ఇతర కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో ఈ పోటీల్లో పాల్గొని తన మాట తీరుతో జడ్జిలను కట్టిపడేసారు. ముందుగా టాప్ సిక్స్ లో నిలిచి ఆ తర్వాత విజేతగా ఎంపికయ్యారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా మిస్ ఆఆండియా సంతోషిని, మిస్టర్ ఒలంపియ అరుణ్ పాల్, టీవీ ఫేమ్ అనీల్ రాథోడ్ హాజరయ్యారు. స్టార్ ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపకులు నందిని గొల్లల్లి, రోహిత్ సువ్వాలు ఈ పోటీలు నిర్వహించారు.

## వర్షపు నీటి నిల్వ నిర్వహణపై కార్యశాల



విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

డాక్టర్ వి.ఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం వర్షపు నీటి నిల్వల నిర్వహణపై కార్యశాల (వర్క్‌షాప్)ను ఉన్నత భారత్ అభియాన్ సమన్వయకర్త డాక్టర్ ఎస్‌వి రామారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు మాట్లాడుతూ వర్షపు నీటి నిల్వల సంరక్షణలో విద్యార్థులు అధ్యాపకులు సమాజంలో అవగాహన తీసుకురావడంలో చురుకైన పాత్ర పోషించి గ్రామీణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నత భారత్ అభియాన్ నోడల్ అధికారి ఆచార్య నాగరాజు మాట్లాడుతూ కళాశాలలు ఉన్నత విద్యాసంస్థలు గ్రామీణ అభివృద్ధిలో పాలు పంచుకోవాలనికే ఉన్నత భారత్ అభియాన్ ఒక చక్కని వేదికగా అభివర్ణించారు. ప్రాంతీయ సమన్వయకర్త డాక్టర్ పావని ఉన్నత భారత్ అభియాన్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాయం ఆచార్యులు డాక్టర్ సోనీ కార్యశాలకు రిసోర్స్ పర్సన్ గా వ్యవహారించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి జయ, ఐ క్యూ ఎ సి సమన్వయకర్త డాక్టర్ రవిబాబు డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త



విశాఖ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ విశాఖ వారు నాడు జిల్లా స్థాయి యోగా పోటీలను సీతమ్మధార నార్త్ ఎక్స్టెన్షన్ వద్ద గల కృష్ణ మందిరంలోని ఈ కార్యక్రమాన్ని కోరమండల్ సీనియర్ మేనేజర్ శ్రీకాంత్ వెంకటరమణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వలన ఆరోగ్యము మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అన్నారు. ఈ పోటీలకు 8 సంవత్సరాల నుండి 60 సంవత్సరముల వయస్సు గలవారు సుమారు 400 మంది యోగా పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు ప్రముఖ సంఘం సంస్థల అయిన సిహెచ్ సృజని బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో గెలిచిన వారికి సెప్టెంబర్ లో జరుగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు డాక్టర్ రవి శ్రీనివాస్, డాక్టర్ యు రామారావు డాక్టర్ ఆర్ శ్రీను, డాక్టర్ చక్రవర్తి, ఎన్ శ్రీనివాసరావు తెలియజేశారు.

## సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలు

### వృద్ధులకు పండ్లు పంపిణీ



విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

సువ్వారి గాంధీ యువసేన ఆధ్వర్యంలో సువ్వారి గాంధీ జన్మదిన వేడుకలు సోమవారం మధురవాడ శివశక్తినగర్‌లో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజకవర్గం పొందూరు మండలం వీఆర్ గూడెం వైయస్ఆర్‌సిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ నియోజకవర్గంలో సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి నాటి పరిష్కారానికి ముఖ్యమంత్రి స్థాయిలో ఆయన కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కన్వీనర్ గణేష్ నగర్ స్కూల్ ఛైర్మన్ కూన వెంకటరమణ శివశక్తి నగర్ స్కూల్ ఛైర్మన్ బూరాది జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ ఇంద్ర ధనుష్ విజయవంతం చేయండి

### -బాలల సంపూర్ణ ఆరోగ్యానికి టీకాలు తీసుకొని 0 నుంచి 5 సంవత్సరాల లోపు వారందరికీ టీకాలు : జిల్లా కలెక్టర్ రవి పట్టన్


అనకాపల్లి, జూలై 31, ప్రభాతవార్త

మూడు దశల్లో నిర్వహించనున్న మిషన్ ఇంద్ర ధనుష్ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన వైద్య విద్య, మహిళా శిశుసంక్షేమం మున్సిపల్ శాఖల అధికారులతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రొటీన్ ఇమ్యూనైజేషన్‌లో టీకాలు తీసుకొని ఇవ్వబడిన 05 సంవత్సరాలు పిల్లలను గుర్తించి టీకాలు వేయడమే మిషన్ ఇంద్ర ధనుష్ లక్ష్యం అని చెప్పారు. సర్వేలో గుర్తించిన పిల్లలందరికీ టీకాలు వేయాలన్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో స్లమ్ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. వీరందరికీ 3 విడతల్లో టీకాలు వేయాలని ఆగస్టు 7 నుంచి 12 సెప్టెంబర్ 11 నుంచి 16, అక్టోబర్ 9 నుంచి 14 వరకు ప్రక్రియ జరుగుతుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ఎంఈఓలు మున్సిపల్ అధికారులు సహకారంతో సచివాలయాలు గ్రామీణ పట్టణ ఆరోగ్య కేంద్రాల పరిధిలో టీకాలు ఇవ్వబడతాయని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. ఏ హేమంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటలక్ష్మమ్మ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ పిడి అనంతలక్ష్మి, డిసిహెచ్ ఎస్ డాక్టర్ అనంతలక్ష్మి, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రావణ్‌కుమార్ డబ్ల్యూ హెచ్వో యూనిసెఫ్ ప్రతినిధులు హర్షిత్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సిపితోనే ఉత్తరాంధ్ర అభివృద్ధి

### కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల రవీంద్రభరత్

జగదాంబ, జూలై 31, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా.సనపల రవీంద్ర భరత్ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్థిక రాజధాని కాబోతున్న విశాఖనగరంలో పెట్టుబడుల హవా మునిపన్నడూ లేనివిధంగా వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలోనేసాధ్యపడిందని అందుకు ముందుగా ముఖ్యమంత్రివర్యులు జగన్మోహనరెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగానే విశాఖనగరాన్ని అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకురావడంలో విశాఖనగరంలో భారీ తరహా పెట్టుబడులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నేడు మనం చూడగలుగుతున్నామని అన్నారు. ఉత్తరాంధ్ర మనిహారంగా భావించే అంతర్జాతీయ విమానాశ్రయం త్వరితగతిన పూర్తి అయ్యేందుకు చూపిస్తున్న చొరవ ముఖ్యమంత్రి దర్శినతకు నిదర్శనం అన్నారు. అదేవిధంగా సుమారు 136 కోట్లతో జివిఎంసిప్రాజెక్టులు, 865 కోట్లతోరహేజా గ్రూప్ ద్వారా ప్రారంభం కాబోతున్నఇనార్బిట్‌మాల్, 44 కోట్లతోబయోటెక్ ఫార్మా ఇనే బ్లషన్ టెసి ంగ్ ల్యాబ్ వంటి కార్యక్రమాలతోపాటు పర్యాటక రంగంలోను సుమారు 350 కోట్లతో ఒబరాయ్ వంటి దిగ్గజసంస్థల ద్వారా బీచ్ వద్ద స్టార్‌హోటల్స్ ఏర్పాటుచేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయన్నారు.

## జిమ్‌సర్ వైద్య కళాశాల పట్టభద్రుల దినోత్సవం

### విద్యార్ధులకు ఎమ్‌బిబిఎస్ డిగ్రీలు ప్రదానం

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీజెర్చి (జిమ్‌సర్) వైద్యకళాశాల 2017-18 బ్యాచ్ ఎమ్‌బిబిఎస్ విద్యార్ధుల పట్టభద్రుల దినోత్సవాన్ని సోమవారం వైద్య కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు వైద్య డిగ్రీలను అందుకున్నారు. పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు ప్రొఫెసర్ సంజయ్ జోడ్‌పే ముఖ్యఅతిధిగా హాజరై పట్టభద్రులను ఉద్దేశించి ప్రసంగించారు. దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజల ఆరోగ్య స్థితిగతులలో వ్యత్యాసాలు ఉన్నాయని ముఖ్యంగా కొన్ని రాష్ట్రాలలో శిశు మరణాలు ఎక్కువగా నమోదు అవుతుండగా మరికొన్ని రాష్ట్రాలలో మధుమేహ వ్యాధిగ్రస్తులు అధికమని తెలిపారు. ప్రజారోగ్యాన్ని వాతావరణ మార్పులు కాలుష్య తీవ్రతతో పాటు ప్రభుత్వ పన్నుల విధానం వంటివి సహితం ప్రభావితం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇవన్నీ దాటుకొని దేశంలోని 1.4 బిలియన్ల జనాభా ఆరోగ్య అవసరాలను తీర్చల్సి ఉందన్నారు. చైనాలో వైద్య ఆరోగ్యరంగంలో 10 మిలియన్ల మంది పనిచేస్తుండగా భారతదేశంలో అది 5 మిలియన్లకు పరిమితం అయిందన్నారు. యువ వైద్యులు నిరంతర పరిశోధకులుగా, సమాజ పరిస్థితులను అర్ధం చేసుకుంటు ప్రజారోగ్యంపపై దృష్టి సారించాలని సూచించారు. గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ దేశంలోని వైద్య కళాశాలలో వైద్య పరిశోధనల శాతం పెరగాల్సి ఉందని ముఖ్యంగా కోవిడ్-19 అనుభావాలతో భవిష్యత్తులో ఎదురయ్యే కరోనా తరహా మహమ్మరులను సమర్ధంగా ఎదుర్కొవాలన్నారు. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో వైద్య విద్యను అందించాలన్నది తమ లక్ష్యం అన్నారు. కృత్రిమ మేధ వంటివి వైద్య నిపుణులకు గట్టి పోటీ ఇస్తున్నాయని ఈ కారణంగా వృత్తిలో నైపుణ్యాలను పెంచుకోవడంతో పాటు మానవత విలువలతో ప్రజలకు చేరువ కావాలన్నారు. వైద్య రంగంతో ముడిపడిన హాస్పిటల్ మేనేజ్‌మెంట్ మెడికల్ టెక్నాలజీ పబ్లిక్ హెల్త్ మేనేజ్‌మెంట్ వంటి రంగాలపై యువత దృషి సారించాలని సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం వచ్చాక ఇతర దేశాల నుంచి మందులను దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత దేశం ఎదిగిందన్నారు. గీతంలో నూతన ఔషధాల అన్వేషణపై వివిధ విభాగాల కలయికతో జరుగుతున్న పరిశోధనల ప్రగతిని వివరించారు. గీతం మెడికల్ సైన్సెస్ ప్రొ-వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి గీతాంజలి, డీన్ డాక్టర్ ఎస్ పి రావు మాట్లాడుతూ వైద్య విద్యలో వస్తున్న మార్పులను వివరిస్తూ యువ వైద్యులు నిరంతర విద్య ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. జీమ్‌సర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ జ్యోతిపద్మజ, వార్షిక నివేధికను సమర్పించారు. కార్యక్రమంలో గీతం పాలక మండలి సభ్యుడు తపోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి డాక్టర్ సి లోకేష్‌కు గీతం ప్రిసిడెంట్ బంగారు పతకాన్ని అందుకున్నారు. అలాగే పలువురు విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు.

## సమస్యలపై స్పందిస్తూ చేయూత నందిస్తూ...

### మామిడిపాలెం గడప గడపలో ముందుకు సాగిన మంత్రి అమర్నాథ్



అనకాపల్లి, జూలై 31, ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమస్యలలో ఆపదలో ఉన్న వారికి అవసరమైన చేయూతని అందిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ముందుకు సాగారు అనకాపల్లి మండలం మామిడిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొని లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేశారు. జగనన్న నవరత్నాలు అర్హులైన వారికి ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అర్హత అందుతున్నాయో తెలుసుకుంటూనే ఇంకా ప్రభుత్వ పధకాలు అందని వారిని గుర్తించి శాచ్యరేషన్ లెవెల్లో ఆయా పథకాలను అందజేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. గడపగడపకు మంత్రి అమర్నాథ్ వెళుతున్న నేపథ్యంలో కె తారాలమ్మ అనే మహిళ అయన వద్దకు వచ్చి తనకు ఏడు సంవత్సరాల కిందట గుండె ఆపరేషన్ జరిగిందని అదే సమయంలో తనకు నరాల బలహీనత ప్రారంభమైందని చెప్పుకోచ్చింది ఆపరేషన్కు రెండు లక్షలుకు పైగా ఖర్చు అయిందని అప్పటినుంచి నిరంతరం వేలాది రూపాలయ మందులు వాడలసి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే స్పందించి ఆపరేషన్కు అయిన ఖర్చుల వివరాలు తనకు అందజేయాలని వీలైంతవరకు ప్రభుత్వం నుంచి ఆర్ధిక సహాయం అందేలా చూస్తారని చెప్పారు. అలాగే నిత్యం వాడే మందలు వీలైనంతవరకు అందిస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా ఈ గ్రామంలో ఒక గుడిసెలో నివాసం ఉంటున్న సుమారు 70ఏళ్ల వృద్ధురాలు భోగాది మహాలక్ష్మీ ఇంటికి మంత్రి అమర్నాథ్ వెళ్లారు. మహాలక్ష్మి భర్త అప్పలనాయుడు ఐదు సంవతసరాల కిందట మరణించాడు అప్పట్లో ఆయనకి ప్రభుత్వం నుంచి పింఛన్ అందేది అప్పలనాయుడు మరణించిన తర్వాత పింఛన్ ను నిలిపివేశారు. దీంతో మహాలక్ష్మి ఆర్ధికంగా ఇబ్బంది పడుతోంది. ఈ విషయం తెలుసుకున్న మంత్రి వెంటనే సంబందిత సిబ్బందిని పిలిపించి వచ్చే నెల నుంచి ఆమెకు పింఛన్ అందేలా చూడాలని ఆదేశించారు. ఈ గ్రామంలో కాలువలు, విద్యుత్ స్తంబాల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారికి అపన్న హస్తం అందించేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎల్లప్పుడూ సిద్ధం గా ఉంటారని అందుకే ఆయన జనహృదయాలను గెలుచుకున్నారని అన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నవరత్నాలు ప్రవేశపెట్టడమే కాకుండా ఆయా నియోజకవర్గల్లో ఆ పధకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకునేందుకే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రనవేశపెట్టారని చెప్పారు. జనానికి మేలు చేస్తున్నాం కాబట్టే ప్రజా ప్రతినిధులం ధైర్యంగా ప్రజల ముందుకు రాగలుగుతున్నామని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వంలోనైనా ప్రజా ప్రతినిధులు ఈ విధంగా వచ్చారా అని ఆయన ప్రశ్నించారు. సంక్షేమ కార్యక్రమాలు మరింత సమర్ధవంతంగా కొనసాగాలంటే తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేయలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు.

## నారా లోకేష్‌ను కలిసిన టిడిపి నాయకులు



అనకాపల్లి, జూలై 31, ప్రభాతవార్త

ఒంగోలు జిల్లా అద్దంకి నియోజకవర్గంలో జరుగుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కర్యాదర్శి నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపిన మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసీలోని మాజీ శాసనసభ్యులు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంచార్జిలు జివిఎంసీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన పరిష్కార సంతృప్తి స్థాయి పెరగాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి



అనకాపల్లి, జూలై 31, ప్రభాతవార్త

స్పందన (జగనన్నకు చెబుదాం) కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులు ఫిర్యాదులపై చేసే పరిష్కారంపై ప్రజలలో సంతృప్తి స్థాయి మరింత పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రవిపట్టాన్ శెట్టి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం జగనన్నకుక చెబుదాం అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధి సమీక్షలలో వచ్చిన అంశాలన్నింటి పైన సమీక్షలలో సమాధానాలు ఇచ్చి వీలైనంత వేగంగా పరిష్కరించాలన్నారు. ఈ రోజు స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ స్మరణ్‌రాజ్, డిఆర్ఓ పి వెంకటరమణ, డ్వామా పిడి ఇ సందీప్ దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మణిపూర్ ఘోర ఘటనకు నిరసనగా ఆరిలోవలో ర్యాలీ



ఆరిలోవ, జూలై 31. ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో హింసకు గురైన క్రైస్తవ కటుంబాలపై జరిగిన ఘోర ఘటనకు నిరసనగా సోమవారం ఆరిలోవలో క్రైస్తవ సంఘాలు ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. యావత్తు భారతదేశం సిగ్గుపడే విధంగా మణిపూర్ రాష్ట్రంలో మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేయడం అన్యాయమని, క్రైస్తవ బిడ్డలకు రక్షణ కల్పించాలని నినాదాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున క్రైస్తవ సంఘాలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న విశాఖ రెల్లి పిలుపు బహిరంగ సభ

జగదాంబ, జూలై 31, ప్రభాతవార్త

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌యువసేన ఆధ్వర్యంలో ఆత్మీయతాకలయిక, విశాఖరెల్లి పిలుపు బహిరంగ సభను ఆగస్టు 13 తేదీన ఆదివారం ఉదయం 8,30 గంటల నుండిమధ్యాహ్నం 1.30 గంటలవరకు జరగనుందని రెల్లికుల నాయకులు కస్తూరి వెంకటరావు తెలిపారు. ఈ సమావేశానికి విశాఖనగరంలోని నలుమూలల నుంచి రెల్లికులస్తుందరికీ ఇదే మా ఆహ్వానం. ఇందులో ఎటువంటి రాజకీయ నాయకులను ఆహ్వానించడం లేదని తెలిపారు. కేవలం మనరెల్లి సోదర, సోదరీమణులందరూ కలిసి మనం మన రాజకీయ ఎదుగుదల గురించి ఇతర అంశాలు అనగాఎబిసిడి వర్గీకరణ, విద్యా, ఉపాధిఇతర ఏదైనా విషయాలు చర్చింకుకోవడానికి రావాలిని ఆహ్వానం పలికారు. మనకు దగ్గరలో ఉన్న మాల, మాదిగ సోదరులతోసరితూగలేకపోతున్నాము కనుక వాళ్ళతో సమానంగా ఉండాలంటేమనం రాజకీయంగా ఎదగాలి. అలా ఎదగాలంటేమనం అందరం కలిసి సభను జయప్రదం చేయాలని కస్తూరి వెంకటరావు పిలుపునిచ్చారు. మనకున్న లెక్కల ప్రకారం 25 లక్షలమంది . రాష్ట్రం విడిపోయిన తర్వాత మన జనాభా సుమారు 23 లక్షల మంది ఉంటున్నామని మనకు తెలిసిన అంచనా ప్రకారం తెలియచేసామని కస్తూరి వెంకటరావు తెలిపారు. 5 రెల్లివీధులశ్రీగౌతం బాబా అంబేద్కర్ సేవా సంఘం, చినవాల్తేరు రెల్లికులస్తులు, అంథోని నగర్ రెల్లివీధి కులస్తులు, రామ్‌నగర్ గెంజిపేట రెల్లికులస్తులు, కొబ్బరితోట రెల్లివీధికులస్తులు, కైలాసపురం, సీతంపేట రెల్లివీధి కులస్తులు, దండుబజార్ రెల్లివీధి కెజిహెచ్ వార్డుబోయ్ లైన్ రెల్లివీధి కులస్తులు, ఆదర్శనగర్ రెల్లివీధి, భీమిలి రెల్లి వీధి కులస్తులంతా హాజరుకావాలని కోరారు. మన నగర పరిధిలో రెల్లి ఓట్లు65000 ఓట్లు ఉన్నాయని, దీనిలో దక్షిన విభాగం చూసుకుంటే 45000 ఓట్లు ఉన్నాయని వివరించారు. రెల్లికులస్తులంతా ఈ సమావేశానికి హాజరై కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని విజ్ఞప్తిచేసారు.

## దివ్యాంగుని, క్షతగాత్రుని ఫిర్యాదులను స్వయంగా రిసెప్షన్ వద్దకు వచ్చి స్వీకరణ

### - వెంటనే స్పందించాలని అధికారులకు ఆదేశాలు జారీ : జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ

అనకాపల్లి, జూలై 31, ప్రభాతవార్త



దివ్యాంగుని క్షతగాత్రుని ఫిర్యాదులను స్వయంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధింత అధికారులకు ఆదేశాలు జిల్లా ఎస్పీ కెవి మురళికృష్ణ జారీ చేశారు. సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి 43 ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికె స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకుని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు. ఫిర్యాదులు దారులు సమస్యలను ఎస్పీ ముందుస్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పందించి సబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్, ఎస్ బి ఎన్స్పెక్టర్ చంద్రశేఖర్ ఎస్పై చక్రధర్ పాల్గొన్నారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్** ... విశ్వాసానికి మరో పేరు ! (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

సర్కిల్ శాస్త్ర సెంటర్, విశాఖపట్నం, డి.నెం. 9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**స్వాధీనత ప్రకటన**

Annexure-13 (Revised SI-10 ) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్ (బ్రాంచ్ పేరు: ఎమ్‌విపి కాలనీ (052210))** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ నీలపు అప్పల రెడ్డి** వారు **తేది.31-03-2023** నాటికి (అసలు + వడ్డీ) చెల్లించవలసిన బకాయి మొత్తం **అకౌంట్ నెం.05226015002376కు రూ.7,29,744/-** (అక్షరాల ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.01-04-2023** నుండి తదుపరి వడ్డీ వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.04-04-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది **(తేది.31-03-2023న ఎన్.పి.ఏ అయినది).**

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.26-07-2023న** దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-03-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.7,29,744/-** (అక్షరాల ఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.01-04-2023** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

**స్థిరాస్తి వివరములు**

**శ్రీ నీలపు అప్పల రెడ్డి గారి పేరున గల ఆస్తి:** సమాన తనఖాలో గల గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, జీవిఎంసి, పిన్ - 530044, పెద గంట్యాడ (గ్రామం & మండలం), నెల్లిముక్కు ఆర్‌హెచ్ కాలనీ, సర్వే నెం.36, ప్లాట్ నెం.3229 లోని 107 చ॥గ॥లు లేదా 89.465 చ॥మీ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.19-22-69తో ఉన్న ఆర్‌సిసి భవనంతో గల నివాస ఆస్తి. **ఆస్తి హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం.3228, **దక్షిణం :** దారి, **పడమర :** ప్లాట్ నెం.3230, **ఉత్తరం:** ప్లాట్ నెం.3234.

తేది : 26-07-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్



**బ్యాంక్ ఆఫ్ బరోడా** बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

మహారాణిపేట బ్రాంచ్, విశాఖపట్నం-530 002

**స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

(APPENDIX IV సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: మెస్సర్స్ ప్రవీణ్ పైప్‌లైన్ కన్‌స్ట్రక్షన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నది శ్రీ మర్రి కేశవరావు (ప్రొప్రయిటర్),** 50-79-9, గణేష్ నగర్, సీతమ్మపేట, వార్డు నెం.16, విశాఖపట్నం - 530016 వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **తేది.10.04.2023 నాటికి ఓవర్ డ్రాఫ్ట్ నకు రూ.65,55,000/-** (అక్షరాల అరవై ఐదు లక్షల యాభై ఐదు వేల రూపాయలు మాత్రమే) మరియు **తేది.10.04.2023 నాటికి టెర్మ్‌లోన్ నకు రూ.8,06,666.76 పై** (అక్షరాల ఎనిమిది లక్షల ఆరు వేల ఆరు వందల అరవై ఆరు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) + ఇతర ఛార్జీలు మొ॥నవి, నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.13-04-2023న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్సు 2002 నందలి రూలు 9 ప్రకారము **తేది.27-07-2023న** దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి మొత్తం **తేది.10.04.2023 నాటికి రూ.73,61,666.76 పై** (అక్షరాల డెబ్బై మూడు లక్షల అరవై ఒక్క వేల ఆరు వందల అరవై ఆరు రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) మరియు **తేది.11.04.2023** నుండి వడ్డీ + ఛార్జీలు మొ॥నవి, **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జీకి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**ఆస్తి వివరములు**

పెద గంట్యాడ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, విశాఖపట్నం గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, పెద గంట్యాడ గ్రామం, సర్వే నెం.64/11బి లోని 198 చ॥గ॥లు లేదా 165.55 చ॥మీ॥ల విస్తీర్ణంలో 900 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, కరెంట్ మీటర్ నెం.596, అసెస్‌మెంట్ నెం.1088034923, డి.నెం.14-21-79తో గల ఆర్‌సిసి స్లాబ్‌డ్ ఇంటి యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** సంగర అచ్చియమ్మ గారికి చెందిన ఇల్లు, **దక్షిణం :** సమ్మి ఈశ్వరరావు గారికి చెందిన ఆస్తి, **పడమర:** మర్రి జనార్ధన రావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** రోడ్డు.

తేది: 27-07-2023
ప్రదేశం: విశాఖపట్నం

సం/- చీఫ్ మేనేజర్ /అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా



**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం ఆర్‌సి ఇన్‌చార్జి, బుచ్చియ్యపేట, రాంబిల్లి, దేవరాపల్లి, రావికమతం, చీడికాడ, కోటపాడు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

## గోదావరి వరద సహాయక చర్యలపై ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరె ఆరా

### -వరద సహాయక బోట్లు, నిత్యావసరాల పంపిణి పరిశీలన



వి.ఆర్.పురం, జూలై 31, ప్రభాతవార్త

గోదావరి వరద సహాయక చర్యలపై రంపచోడవరం ఐటిడిఎ పిఒ సూరజ్ గనోరే ఆరా తీశారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన పిఒ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం అయ్యారు. పునరావాస కేంద్రాల్లోని వరద బాధితులకు అందిస్తున్న సహాయ, సహకారాల గురించి ఆరా తీశారు. వరద బాధితులకు ఎక్కడ ఏ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని సంభందిత అధికారులకు ఆదేశించారు. అనంతరం గోదావరి వరద సహాయక చర్యల్లోని బోట్లను పరిశీలించారు. మర పడవపై ప్రయాణం చేసి వివిధ ప్రదేశాలని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిఒ వెంట స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జి.లక్ష్మీపతి, స్థానిక తహశీల్దార్ శ్రీధర్, ఎంపిడిఒ రత్నకుమారి, ఎస్ఐ దుర్గాప్రసాద్, ఆర్ఐ మడకం వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సమాఖ్య విశాఖపట్నం జిల్లా కమిటీ సమావేశం



పీఎం పాలెం, జూలై 31, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సమాఖ్య విశాఖపట్నం జిల్లా కమిటీ సమావేశం ఆదివారం సాయంత్రం మద్రిపాలెం నవ్యాంధ్ర పబ్లిక్ స్కూల్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీజీఫ్ జిల్లా అధ్యక్షులు జెఎం నాయుడు మాట్లాడుతూ ఆగష్టు 12 తేది అమరావతిలో జరిగే మహా సభ జయప్రదం చేయాలనీ కోరారు. ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్ మాట్లాడుతు మంచి వేతన సవరణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ప్రొఫెసర్ పుల్లారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖాదీరబాబా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లేపల్లి కరుణాకర్ నాయకులు వైష్ణమూర్తి ఉమా హెన్నా శ్రీనివాస్ మధు నరేంద్ర కన్నారావు మాట్లాడారు.

## 10న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



పీఎం పాలెం, జూలై 31, ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్, విశాఖపట్నం వారి అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి పర్యవేక్షణలో 10న జరగబోవు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భం గా జిల్లా అధికారుల సమన్వయ సమావేశం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 10న జరగబోవు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినంలో భాగంగా విశాఖపట్నం జిల్లాలో గల 1 నుండి 19సం. గల బాల బాలికలకు అనగా అంగన్వాడి, ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో చదివే విద్యార్దిని విద్యార్థులకు, పాఠశాలకు వెళ్లని వారు, కౌమార బాల బాలికలకు నులిపురుగుల నిర్మూలన నిమిత్తం ఆల్బెండజోల్ మాత్రాలను అన్నీ విద్య సంస్థలలోను, అంగన్వాడీ కేంద్రాలలో ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మాత్రను నీటిలో కరిగించి త్రాగించాలని 3 నుండి 19 చేసిన అరగంట తరవాత ఈ మాత్రలు 1 సంవత్సరం నుండి 2సం.లు వయసు గల పిల్లలకు సగం త్రాగించాలని 2 నుండి 3సం.లు వయసు గల పిల్లలకు పూర్తి మాత్రను నీటిలో కరిగించి సంవత్సరము వయసు గల వారికి పూర్తి మాత్రను చప్పరించేటట్లు చూడాలని మధ్యాహ్నం భోజనం మాత్రలను వేయాలన్నారు. రెండవ త్రైమానికంలో ఉన్న గర్భిణులను ఆల్బెండజోల్ 400ఎంజి ఇవ్వబడును. ఈ మేరకు జిల్లా యంత్రాంగం అన్నీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుష్ప్రరిణామాలు కలుగవని తెలిపారు. ఈనెల 10న తీసుకోని వారు తదుపరి 17న మాప్ అప్ రౌండ్ కార్యక్రమంలో ఈ మాత్రను తప్పక వేసుకోవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆదేశాల మేరకు విద్యాశాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖల సహకారంతో నిర్వహించనున్నారు. అర్హులైన వారు విధిగా ఈ అవకాశాన్ని వినియాగించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్, ఆరోగ్య శేఖ అధికారి, విశాఖపట్నం వారు కోరుతున్నామన్నారు.

## ఆంధ్రా పీమియర్ లీగ్ సీజన్-2 సందడి ఆరంభం




పీఎం పాలెం, జూలై 31, ప్రభాతవార్త

స్థానిక గ్రీన్ పార్క్ హెూటల్ నందు రేపు నిర్వహించు వేలం పాటతో అందరు ఎదురుచూస్తున్న ఆంధ్రా ప్రిమియర్ లీగ్ సీజన్-2 ప్రారంభిస్తున్నట్లు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఉత్సాహంగా ప్రకటించినది. ఆంధ్రా ప్రిమియర్ లీగ్ సీజన్-2 టోర్నమెంట్ ఆగస్టు 16వ తేదిన ఆరంభమై ఆగస్టు 27వ తేది ఫైనల్స్‌తో ముగుస్తుంది. ఆంధ్రా ప్రిమియర్ లీగ్ సీజన్-2 పోటీలు ఆత్యంత ఉత్సాహంగా సందడిగా సాగుతాయని, ఇక్కడి స్థానిక యువత తమ ప్రతిభను ప్రదర్శించుటకు అవకాశం కల్పిస్తుందని ఏపిఎల్ తెలిపింది. ఏపిఎల్ సీజన్-2లో పాల్గొను జట్ల వేలంను గౌరవనీయ అధీకృత వేలందారు దారుశర్మ నిర్వహిస్తారు. ఈ కార్యకమంలో ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరి గోపినాథ్ రెడ్డి, ట్రెజరర్ ఎవి చలం, సిఈఓ వెంకట శివా రెడ్డి, ఏపిఎల్ పాలక మండలి సభ్యులతోపాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రముఖుల సమక్షంలో నిర్వహిస్తారు. ఈ క్రెట్ మ్యాచ్ భారతదేశంలోని క్రికెట్ అభిమానుకు అందరు వీక్షించుటకు వీలుగా ఆగస్టు 16 నుంచి ఆగస్టు 27 వరకు జరిగే మొత్తం మ్యాచ్ స్టార్ స్పోర్ట్స్ నందు ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. ఈ మ్యాచ్‌లు మ12 గం.కు సాయంత్రం 5గం.కు ప్రారంభమవుతాయి. క్రికెట్ అభిమానులకు అత్యంత ఉత్సాహం కలిగిస్తాయి. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ సీజన్-1 ప్రపంచమైన విజయం సాధించిన తర్వాత సీజన్-2 వేలం కొరకు తాను మరల వేలం నిర్వాహకుడిగా పాల్గొంటున్నట్లు చారు శర్మ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఏపిఎల్ ఏర్పాటు చేస్తున్న ఆటలో క్రికెట్ వేదిక ద్వారా ఈ ప్రాంతంలోని యువ క్రికెటర్లు తమ ప్రతిభను ప్రదర్శించుటకు అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పత్రికా సదస్సులో మాట్లాడిన సెక్రటరి గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ ఏసిఏ ప్రెసిడెంట్ శరత్ చంద్రా రెడ్డి సారధ్యంలో క్రికెట్ అభ్యున్నతికి అసోసియేషన్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభ సీజన్ కంటే ఏపిఎల్ సీజన్-2 అద్భుతమైన విజయాలు సాధించుటకు సన్నద్ధమవుతున్నట్లు, ఇప్పుడు దేశం అంతటున్న క్రికెట్ జెట్టాపోటుకు చేరువైనట్లు పేర్కొన్నారు. ఏపిఎల్ సీజన్-2 నందు అత్యంత ప్రతిభ కలిగిన కోస్టల్ రైడర్స్, బెజవాడ టైగర్స్, వైజాగ్ వారియర్స్, రాయలసీమ కింగ్స్, మార్గెన్ గోదావరి టైటాన్స్, కెవెలర్ ఉత్తరాంధ్ర లయన్స్ మొత్తం ఆరు జట్లు తమ ప్రతిభను ప్రదర్శించుటకు తలపడుతున్నాయి. ప్రతి జట్టు ఒక ప్రత్యేకతను కలిగి ఉన్నాయి. ఏపిఎల్ సీజన్ 2 ప్రారంభం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఏపిఎల్ అభిమానులు, క్రీడాకారులకు మరపురాని మధురానుభూతిని, ఉత్తేజకరమైన క్రికెట్ అనుభవాన్ని అందిస్తామని ఏసిఏ ప్రకటించింది.

## జికెవీధిలో కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

### పెండింగ్‌లో ఉన్న జగనన్న సురక్షలో ధృవీకరణ పత్రాలను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు

గూడెంకొత్తవీధి, జూలై 31 ప్రభాతవార్త



మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా వివిధ ధృవీకరణ పత్రాలను వేగవంతంగా అర్జులకు అందించే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని అన్ని పంచాయితీల కార్యదర్శులతో ఎంపీడీవో ఉమామహేశ్వర రావు సమీక్ష సమావేశం నిర్వహించారు. జీకేవీధి మండలంలో ఇప్పటివరకు 16 పంచాయితీలలో జగనన్న సురక్ష కార్యక్రమం, పూర్తయిన విషయం తెలిసిందేనని, అయితే మిగిలిన బొక్కెల్లు మండల స్థాయి జరుగు జగనన్న సురక్ష కార్యక్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందని, పెండింగ్‌లో ధృవీకరణ పత్రాల పరిశీలన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని, ఆయన కోరారు. ఇ.ఓ.పి.ఆర్డీ పాపారావు, అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదుపై వ్యవసాయ శాఖ రెవెన్యూ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం



యలమంచిలి, జూలై 31, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం ఈ పంట నమోదుపై వ్యవసాయ శాఖ రెవెన్యూ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ రాణి అమ్మాజీ మండల వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రావు అవగాహన కల్పించారు. గ్రామంలో అందరూ రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయాలని సూచించారు. ప్రతి సిబ్బంది రైతు పొలం దగ్గరకు గ్రామ సర్వేయర్‌తో పాటు వ్యవసాయ సిబ్బంది వెళ్లి ఆ రైతు ఫోటో తీసి అప్లోడ్ చేయాలని తెలిపారు. వీఆర్వో సర్వేయర్లు అందరూ ఈ పంట నమోదు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉచిత లంపీ స్కిన్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం

మాడుగుల, జూలై 31, ప్రభాతవార్త



ఆగస్టు ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు ఉచిత లంపీ స్కిన్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు మాడుగుల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.వి.చిట్టి నాయుడు సోమవారం తెలిపారు. కావున పాడి రైతులందరు తమ గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో ఉండే పశు వైద్య సహాయకుని సంప్రదించి తమ దగ్గరున్న 4 నెలలు వయసు దాటిన ఆవు, మగ పశువులన్నిటికి టీకాలు వేయించుకోవాలని ఆయన తెలిపారు. మాడుగుల ఏరియా పశు వైద్య శాల పరిధిలోని చీడికాడ మండలానికి 6000 డోసులు, మాడుగుల మండలానికి 8700 డోసులు పంపిణీకి సిద్ధంగా వున్నట్లు తెలియజేశారు. పాడి రైతులు సంతలో కొత్తగా పశువులు కొని గ్రామంలోకి తీసుకురాకుండా జాగ్ర తలు తీసుకుంటే ఈ వ్యాధి ప్రబలకుండా చేయవచ్చని సూచించారు. వ్యాధి సోకిన పశువును కదురాదని, మిగిలిన పశువులనుండి వ్యాధి సోకిన పశువును వేరుగా ఉంచాలని తెలియజేశారు. ఎక్కడైనా పశువులకు దద్దుర్లు రావడం, జ్వరం లక్షణాలు కనిపిస్తే వెంటనే దగ్గరలోని పశు వైద్యాధికారులను సంప్రదిస్తే తక్షణం వైద్యం అందించి, చుట్టు ప్రక్కల పశువులకు వ్యాధి రాకుండా టీకాలు వేస్తారని తెలిపారు.

## కూచిపూడి నృత్య ప్రదర్శన



భీమునిపట్నం, జూలై 31, ప్రభాతవార్త

కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంవీపీ టిటిడి కళ్యాణ మండపంలో విజయవంతంగా జరిగింది. చిన్నారులను ఇంత అద్భుతంగా తీర్చి దిద్ది ఆ చిన్నారులతో ఇంత మంచి నృత్య ప్రదర్శన చేయిస్తూ 15సం. లోపుగా ఉన్నవరే అందరూ శ్రీవారి సన్నిధిలో భక్తులు ప్రజలందరూ చిన్నారుల నృత్య ప్రదర్శనకు ఆనందంగా తిలకించారు. చిన్నారులకు ఇంత బాగా తర్ఫీదిచ్చినందుకు కె.దివ్య వాణికి టీటీడీ వారు సన్మానం చేశారు. 20 మంది పిల్లలకు టీటీడీ బృందం తరపున సర్టిఫికెట్లు, నోటు బుక్కులు, ఫోటోలు బహుకరించారు.

## మున్సిపల్ సాధారణ సమావేశం



యలమంచిలి, జూలై 31, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ రామాకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కౌన్సిల్ సమావేశంలో చర్చించారు. ప్రధానంగా యలమంచిలి మున్సిపాలిటీలో యానాద్రి కాలవ నిర్మాణం కోసం సుమారు తొమ్మిది కోట్ల రూపాయలు మున్సిపాలిటీలో అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు 51 కోట్లతో ప్రభుత్వానికి నివేదిక పంపించామని అనుమతులు వచ్చిన వెంటనే పనులను ప్రారంభిస్తామని ఈ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు ఏ అభివృద్ధి పనులకు అయితే ప్రభుత్వానికి పంపించామని వాటి అన్నింటికీ అనుమతులు మంజూరయ్యేలా కృషి చేస్తానని అవన్నీ పూర్తయ్యేలా చర్యలు చేపడతామని అన్నారని చైర్పర్సన్ రమాకుమారి తెలిపారు. ప్రస్తుత సమావేశంలో యలమంచిలి మున్సిపాలిటీకి సంబంధించిన పనులకు తీర్మానం చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు తహశీల్దార్ రాణి అమ్మాజీ మున్సిపల్ కమిషనర్ వీరయ్య టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీలక్ష్మి ఆర్ఓ నీలిమ శానిటరీ ఇన్‌స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు కౌన్సిలర్లు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మణిపూర్ మారణకాండను ఖండించిండి





మాడుగుల, జూలై 31, ప్రభాతవార్త

మాడుగులలో సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మణిపూర్ మరణకాండను ఖండించండి... విద్వేష రాజకీయాలను ప్రతిఘటించండి అంటూ సంతలో కర పత్రాలు పంచుతూ ప్రచారం చేసి నిరసనలు తెలియ జేశారు. ఈసిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇ.నరసింహమూర్తి వ్యవసాయ కార్మిక సంఘం కె.భవాని మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో గత మూడు నెలలుగా సాగుతున్న నరమేధాన్ని దానికి మూల కారణమైన విద్వేష రాజకీయాలని ఖండిద్దాం దేశంలో ప్రజాస్వామ్యాన్ని సామరస్యాన్ని కాపాడానికి చేయి చేయి కలుపుదాం ఈశాన్య రాష్ట్రంలో మణిపూర్‌లో సాగుతున్న మరణకాండ 145 మందిని బలిదీసుకుంది వేలమంది గాయాలతో ఆస్పత్రుల పాలయ్యారనీ అన్నారు.

## రాజ్‌కుమార్ కుటుంబానికి ఆర్థికసాయం చేసిన మాడుగుల జనసేన

మాడుగుల, జూలై 31, ప్రభాతవార్త



ఇటీవలే మాడుగుల మండలం ఎం.కృష్ణాపురంకు చెందిన చిత్రాల రాజ్‌కుమార్ అనే జనసైనికుడు ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని ఆదుకునే విధంగా సోమవారం మాడుగుల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు అందరూ 23000 నగదును మాడుగుల నియోజకవర్గ జనసేన నాయకులు రాయపురెడ్డి కృష్ణ చేతులు మీదగా అజిత్ కుమార్ భూపతి అధ్వర్యంలో నగదును రాజ్‌కుమార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల జనసేన నాయకులు గట్ట రామారావు, కోన శ్రీను, రొబ్బ మహేష్, గుమ్మాల నానాజీ, దాసరి అచ్యుతరావు, రామకృష్ణ, హరి బాలకృష్ణ, కెమిశెట్టి గణేష్, ఒంద్రు కుమార్, గల్లా గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మారేపల్లి దేవదాయశాఖ భూములు అమ్మకాలు, కొనుగోలు చెల్లవు



మాడుగుల, జూలై 31, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలం మారేపల్లి గ్రామంలో నున్న దేవదాయ శాఖ భూములు అమ్మట, కొనుట నేరమని దేవాదాయశాఖ అధికారి ఎం.శ్రీధర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం అయన తెలిపారు. మారేపల్లి రెవెన్యూలో సర్వే నెంబర్లు 115లో 23,15 సేంట్లు 120లో 10,85 సేంట్లు 118/4లో 6,25 సేంట్లు 17/7లో 2,36 సేంట్లు 21/5లో 35 సేంట్లు 22/17లో 04 సేంట్లు 22/18 35 సెంట్లు మొత్తం 46 ఎకారాల 54సెంట్లు గ్రామంలో వేంచేసియున్న శ్రీరామాలయంనకు ఈ దిగువ తెలిపిన భూములు కలవని సదరు భూములకు సంబంధించి ఎవరైనా అమ్ముట, కొనుట చేసినచో అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడునని పేర్కొన్నారు. ఎవరైనా దేవస్థానం భూములు కొనుగోలు చేసినట్లయితే తీవ్రంగా నష్టపోతారని, వారికి ఎటువంటి హక్కులు ఉండవని, ఇటువంటి భూములు కొని నష్టపోవద్దని అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పైన తెలిపిన సర్వే నెంబర్లలోని భూములకు సంబంధించి ఎవ్వరూ కొనుగోలు, అమ్మకం చేయరాదని హెచ్చరించారు. సదరు భూములకు సంబంధించి ఎవరికైనా సందేహాలు ఉన్న ఎడల అనకాపల్లి జిల్లా దేవదాయశాఖ కార్యాలయంలో సంప్రదించవలెనని తెలియజేయడమైనదని ఆ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు.

## తగ్గుముఖం పట్టిన గోదావరి

### వరద ముంపు నుండి బయటపడుతున్న నివాస గృహాలు, ప్రధాన రహదారులు - పునరావాసంలోనే తలదాచుకుంటున్న బాధితులు -వరదలతో ఛిద్రమైన ప్రధాన రహదారులు -శబరి బ్రిడ్జిపై రాకపోకలు యధాతథం

కూనవరం, జూలై 31, ప్రభాతవార్త



గోదావరి వరద తగ్గుముఖం పట్టడంతో ముంపు బారిన పడిన నివాస గృహాలు, ప్రధాన రహదారులు బయట పడ్డాయి. వరద నీరు చేరిన ఇండ్లలోకి ఒండ్రు మట్టి చేరడంతో వాటిని తొలగించే పనిలో బాధితులు నిమగ్నమయ్యారు. ఇండ్లలో నివాసం ఉండలేని పరిస్థితుల్లో ఉన్నాయి. వరద నీరు తొలగడంతో ప్రధాన రహదారులు ఛిద్రమయ్యాయి. కూనవరం నుండి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి మురుమూరు వద్ద రోడ్డు గుంతలు ఏర్పడి చిద్రమైందికూనవరం మండలంలోని బాధితులు పునరావాస కేంద్రంలోనే తలదాచుకుంటున్నారు. అధికార యంత్రాంగం బాధితులకు సహాయక చర్యలు చేయడంలో నిమగ్నమయ్యారు. ఇప్పటివరకు బాధితులకు కూరగాయలు, పాలు పంపిణీ చేస్తు న్నట్లు తెలిపారు. కూనవరం– వీఆర్పురం మధ్యనున్న శబరి బ్రిడ్జిపై వరద నీరు తొలగడంతో వాహనాల రాకపోకలు యధాతధంగా కొనసాగుతున్నాయి. వరద నీరు తొలగిపోవడంతో రహదారులపై చెత్త వ్యర్థ పదార్థాలు నిలిచిపోయి ఉన్నాయి. భారీ వర్షాలతో, వరదలతో విలీన మండలాల ప్రజలు ప్రజలు తీవ్ర వేదనకు గురవుతున్నారు. పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ కారణంగా వేగంగా వరద తగ్గని పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ప్రతి ఏడాది వరదలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, తమకు పోలవరం ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పించాలని కోరుతున్నారు. వారం రోజులుగా వరదలతో పాఠశాలలు, రవాణా వ్యవస్థ కుంటుపడింది. గ్రామాల్లో పారిశుధ్యం, అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రోడ్డు విస్తరణలో రాజకీయ ప్రయోజనాల కన్నా

## ప్రజాసంక్షేమమే ముఖ్యమన్నా : ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్

నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణను ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. గత ప్రభుత్వాలు కూడా రోడ్డు విస్తరణ కోసం ప్రయత్నించినా ఆచరణలో విఫలమయ్యారు. మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచిన పెట్ల ఉమాశంకర్గా గణేష్ రోడ్డు విస్తరణ విషయంలో దూకుడుగా వెళుతున్నారు. రాజకీయ ప్రయోజనాల కన్నా ప్రజాసంక్షేమమే తనకు ముఖ్యమని చెబుతున్నారు. ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న నర్సీపట్నం రోడ్డు విస్తరణకు, భవన యాజమానులు సహకరించాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం స్వయంగా ఎమ్మెల్యే రంగం లోకి దిగారు. పెదబొడ్డేపల్లి పెద్దమదం నుంచి రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులను కలిసి రోడ్డు. విస్తరణకు సహకరించాలని నిరభ్యంతర పత్రాలపై సంతకాలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వంలో 120 అడుగులకు మార్కింగ్ ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత దీన్ని 100 అడుగులకు చేయాలని నిర్ణయం తీసుకొని నిధులు కూడా మంజూరు చేయించామని చెప్పారు. అయితే పట్టణంలో భవన యాజమానులు 80 అడుగులకు రోడ్డు కుదించాలని కోరారని, కానీ దీని వల్ల భవిష్యత్లో ప్రయోజనం ఉదని భావించామని చెప్పారు. భవన యాజమానులు కూడా తీవ్ర స్థాయిలో నష్టపోకూడదనే ఉద్దేశ్యంతో 90 అడుగులకు రోడ్డు విస్తరణ చేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి భవన యాజమానులు సానుకూలంగా స్పందించి నిరభ్యంతర పత్రాలు ఇస్తున్నారని ఎమ్మెల్యే గణేష్ తెలిపారు. ఇంకా కొందరు భవన యాజమానులు రోడ్డు విస్తరణ అడ్డుకోవాలని దురుద్దేశ్యంతో ప్రయత్ని స్తున్నారని, వీరు కూడా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని 90 అడుగుల రోడ్డు విస్తరణకు సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. సోమవారం విద్యుత్ శాఖ అధికారులను వెంట తీసుకొని రోడ్డు విస్తరణకు వీలుగా, విద్యుత్ స్తంభాల తొలగింపు ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్శన్ బోడపాటి సుబ్బలక్ష్మి, కమిషనర్ కనకారావు, టౌన్ సిఐ గణేష్, వైసిపి నాయకులు తమరాన శ్రీనివాసరావు, ఏకా శివ, మాకిరెడ్డి బుల్లిదొర, వీరమాచినేని జగదీశ్వరి. లగుడు స్వామి, దేవత అరుణ, షేక్ రోజా, భేతిరెడ్డి విజయ్ శేషు, దానిమిరెడ్డి ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో చెప్పుతో కొట్టుకున్న కౌన్సిలర్ రామరాజు

నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త



సోమవారం మున్సిపల్ చైర్‌పర్శన్ బోడపాటి సుబ్బలక్ష్మి అధ్యక్షతన సోమవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. సమావేశం జరుగుతున్న సమయంలో 20వ వార్డు టిడిపి కౌన్సిలర్ రామరాజు తమ గ్రామానికి ఎటువంటి అభివృద్ధి చేయలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేస్తూ సమావేశంలో చెప్పుతో కొట్టుకున్నారు. దీంతో టిడిపి, వైసిపి కౌన్సిలర్ల మధ్య తీవ్ర దుమారం రేపింది. వైస్ చైర్మన్ అప్పలనాయుడు జోక్యం చేసుకుంటూ టీడీపీ మంత్రులుగా ఉన్నప్పుడు అభివృద్ధిపై నిర్లక్ష్యం చేయడం వల్ల మీ పార్టీకి చెందిన కౌన్సిలర్ చెప్పుతో కొట్టుకోవాల్సి వచ్చిందని తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు. టిడిపి కౌన్సిలర్ ధనిమిమధు తీవ్రస్థాయిలో వైసిపి కౌన్సిలర్లపై విరుచుకుపడ్డారు. ఈ దశలో టీడీపీ, వైసిపి కౌన్సిలర్ల మధ్య మాటమాటా పెరిగి తీవ్ర వాగ్వివాదం జరిగింది. మొత్తానికి సమావేశం రసాభాసాగానే ముగిసింది.

## మున్సిపాలిటీ అభివృద్ధికి 2కోట్ల నిధులు మంజూరు : ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.2కోట్ల నిధులు మంజూరయ్యాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. సోమవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 27వ వార్డు శివపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ లంచాలు, పైరవీలు లేకుండా నేరుగా సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఖాతాల్లోకే జమా చేయడం జరుగుతుందన్నారు. రాజకీయాలకు ఎక్కడా అవకాశం లేకుండా సంక్షేమ పథకాలను అర్హులందరికి అందిస్తున్నామన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి 2 కోట్లు మంజూరయ్యాయన్నారు. దీని ద్వారా వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, టౌన్ వైసిపి అధ్యక్షులు ఏకా శివ, 27వ వార్డు ఇన్చార్జ్ కొణతాల వరలక్ష్మీ, ముస్లిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ చోట్, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, సిరసపల్లి నాని, కో–ఆప్షన్ కౌన్సిలర్ షేక్ రోజా, లగుడు స్వామి, వైసిపి మహిళ విభాగం టౌన్ అధ్యక్షురాలు గణమ్మ, సీనియర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వద్దు : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త




స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వద్దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించి అర్జీలు స్వీకరించారు. భూసంబంధిత సమస్యలు, పాసు పుస్తకాలు తదితర వాటిపై ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించకుండా తక్షణ పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌరుహక్కుల దినోత్సవం



కోటవురట్ల, జూలై 31, ప్రభాతవార్త

పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని కోటవురట్ల మండలం పి.కొత్తపల్లి గ్రామంలో మండల ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, తహశీల్దార్ జానకమ్మ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు మాట్లాడుతూ ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి పౌరులు కూడా తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్‌తో పట్టుబడిన వ్యక్తి అరెస్ట్



కోటవురట్ల, జూలై 31, ప్రభాతవార్త

కోటవురట్ల మండలం పాములువాక గ్రామంలో వీరబాబు అనే వ్యక్తి వద్ద నుండి 30 మద్యం బాటిళ్లును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించినట్లు స్థానిక ఎస్సై నారాయణరావు తెలిపారు. సోమవారం ఉదయం కోటవురట్ల మండలం పాములవాక గ్రామంలో రైడ్ నిర్వహిస్తుండగా 30 మందు బాటిల్‌తో వీరబాబు అనే వ్యక్తి దొరికినట్లు ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపించినట్లు ఎస్సై నారాయణరావు తెలిపారు.

## హిందూ స్మశాన వాటిక రక్షణకై ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ చర్యలు



### 50 లక్షల ఎమ్మెల్యే అభివృద్ధిని మంజూరు

అరకులోయ, జూలై 31, ప్రభాతవార్త

అరకులోయ హిందూ స్మశాన వాటిక రక్షణకై స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా హిందూ స్మశాన వాటిక రక్షణ, అభివృద్ధి కోసం రూ.50 లక్షల ఎమ్మెల్యే అభివృద్ధి నిధులను కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ సోమవారం తెలియజేశారు. దీంతో స్థానిక ప్రజల కళా ఎట్టకేలకు నెరవేరింది. కాగా స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే వర్తక, వ్యాపార సంఘాల నాయకులు ప్రతినిధులు, ప్రజలు, స్థానిక ఎమ్మార్వో వేణుగోపాల్, విఆర్ఓ కోటేశ్వరరావు, సర్వేర్లు, పెదలబుడు ఈవో, రాజ్ కుమార్‌లతో కలిసి అరకలోయ రైల్వే ట్రాక్ పక్కన ఉన్న స్మశాన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికార్లను స్మశాన వాటిక వైశాల్యాన్ని గణించమన్నారు. గతంలో మూడు ఎకరాల 94 సెంట్లు ఉండేదని, ప్రస్తుతం హైవే రోడ్డు వలన, ఇతర ఆక్రమణల వలన 74 సెంట్లు మాత్రమే మిగిలి ఉన్నదని అధికారులు ఎమ్మెల్యేకు తెలియజేశారు. కాగా సంబంధిత అధికారులు స్మశాన వాటిక స్థలాన్ని సందర్శించి, స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణం కోసం, ఇతర అభివృద్ధి పనుల కోసం తక్షణమే ప్రతిపాదనలు తయారు చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఇదిలా ఉండగా ప్రజలు, వర్తక వ్యాపార సంఘాల నాయకులు ప్రతినిధులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా పరిష్కారం కానీ సమస్యను స్థానిక ఎమ్మెల్యే పరిష్కరించడంతో ప్రతి ఒక్కరూ ఆనందిస్తున్నారన్నారు. స్వయంగా ఎమ్మెల్యే ప్రజల వద్దకు వచ్చి సమస్యను అడిగి తెలుసుకుని స్మశాన వాటిక రక్షణకై నిధులు మంజూరు చేయటం ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. ఈనెల 2వ తేదీ బుధవారం సాయంత్రం అరకులోయలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నానని, ఎవరైనా వచ్చి తమ సమస్యలు చెప్పుకొని పరిష్కారం పొందవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ ప్రజల కోసం వారి సేవల కోసం తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కాపుగంటి కృష్ణారావు, ముఖి సాంబయ్య, ప్రతినిధులు రాంబాబు, కలియా సాహూ, సుజ్జో నారాయణ పాత్రో, నాగరాజు, రంగా, కొల్లా ప్రసాద్, కాపుగంటి సర్వదేములు, సత్తిబాబు, కలగర్ల వెంకటరావు, పట్నాల వెంకటరావు, బండారు ప్రసాద్, కన్నారావు, గుప్త, చందు పాడి, ముప్పిడి రాము, శ్రీనివాస్ రాజు వర్మ, మండల వైస్ ఎంపీపీ కిలో రామన్న, ఎంపీటీసీ ఎల్ బి భీమరాజు, అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గెడ్డం నరసింగరావు, వైసిపి నాయకులు గాసి, శెట్టి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## గంగాధర్‌కు ఘన సన్మానం



నక్కపలి, జూలై 31, ప్రభాతవార్త

నక్కపల్లి సుబ్బరామిరెడ్డి కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారకుల సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల ధర్మ ప్రచారక్ ఆడారి గంగాధర్‌ను ఘనంగా సత్కరిం చారు. ఉపమాక దుర్గాభవాని పీఠం తరపున నన్నయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డా.ముద్రు ముత్యా ల నాయుడు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, గురు భవానీ దవర సింగి రాంబాబు, ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు కే.లలిత, కట్టా వీరబాబు, బిజెపి నాయకుడు పోలినాటి నానాజీ ఇతరులు ఆడారి గంగాధరకు అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా గురు భవాని రాంబాబు మాట్లాడుతూ 20సం.ల కిందట తాను తీవ్ర అనారోగ్యంతో ఉన్నప్పుడు గంగాధర్ తనకు యోగాలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారని చెప్పారు. అప్పటినుంచి తన యోగ సాధన చేస్తూ, పూర్తి ఆరోగ్యవంతుడిగా ఉండడమే కాకుండా, ఎంతోమందికి యోగాలో శిక్షణ ఇస్తున్నానని చెప్పారు. అందుకు కృతజ్ఞతగా నక్కపల్లిలో పెద్దల సమక్షంలో ఆయన సత్కరించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఇందులో ఎస్ఎస్ఎఫ్ ప్రతినిధులు కే.లలిత, కట్టా వీరబాబు, శానాపతి సూర్యారావు పాల్గొన్నారు.

## మహిళలపై హింస నిరోధానికి చట్టాలు పటిష్టం చేయాలి



ఎస్.రాయవరం, జూలై 31, ప్రభాతవార్త

దేశంలోను, రాష్ట్రంలోను మహిళలపై జరుగుతున్న హింస నిరోధానికి పటిష్టమైన చట్టాలు అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) డిమాండ్ చేసింది. సోమవారం సాయంత్రం మండలంలోని అడ్డురోడ్డు ఆంజనేయస్వామి ఆలయం వద్దహింసపై మహిళల పోరు యాత్ర కార్యక్రమంలో భాగంగా ఐద్వా సభ్యులు కళాజాత నిర్వహించారు. ఈ సంధర్భంగా ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి మాట్లాడుతూ జూలై 28 నుండి ఆగష్టు 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర కొనసాగుతుందన్నారు. ఆగష్టు 8న జింఖానా గ్రౌండ్స్‌లో జరిగే భారీ బహి రంగసభతో యాత్ర ముగుస్తుందన్నారు. యాత్ర ముఖ్యోద్దేశ్యం స్త్రీ పురుష సమానత్వం ప్రోత్సహించడం, మహిళలకు ఉపాధి భద్రత, రక్షణ కల్పించడం, చట్టసభలలో 33% రిజర్వేషన్లు అమలు చేయడం, జస్టిస్ వర్మ కమీషన్ సిఫారుసులు అమలు చేయడంతో పాటు మద్యం మత్తు పదార్థాలను నియంత్రించే చర్యలు చేపట్టాలని డిమాండ్లతో రాష్ట్ర జాతా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షు రాలు సిహెచ్ రమణి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు వై సత్యవతి, పి పూర్ణ ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.సత్యన్నారాయణ, కళాజాత సభ్యులు పాల్గొన్నారు.

# పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టులో తాగునీటి విభాగం ఖర్చును భరిస్తాం

7వ పేజీ తరువాయి

ఇచ్చిందని మంత్రి చెప్పారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇప్పటివరకు కాంపోనెంట్ వారీగా జరిగిన పనులకు కేంద్ర నిధులు చెల్లిస్తూ వస్తోంది. కాంపోనెంట్ వారీగా నిధులు చెల్లింపు వలన ప్రాజెక్ట్ నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం నెలకొంటోందని రాష్ట్ర ప్రభుత్వం అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వానికి విన్నవించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనల్లో ఇదే విషయాన్ని పలుమార్లు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జలశక్తి శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ దృష్టికి తీసుకువచ్చి కాంపోనెంట్ వారీ చెల్లింపులపై సీలింగ్‌ను ఎత్తివేయాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం ప్రాజెక్టులో కాంపోనెంట్ వారి సీలింగ్‌ను ఎత్తివేస్తున్నట్టుగా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయ విభాగం గత జూన్ 5న తమకు రాసిన లేఖలో స్పష్టం చేసినట్లు మంత్రి వెల్లడించారు.

### విశాఖలో 234 కోట్లతో అమృత్ మిషన్ ప్రాజెక్టులు

విశాఖలో కేంద్ర ప్రభుత్వం అమృత్ మిషన్ కింద 234 కోట్లతో మంజూరు చేసిన 8 ప్రాజెక్టులలో కొన్ని పూర్తికాగా మిగిలిన ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయని పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ సహాయ మంత్రి కౌశల్‌కిషోర్ పేర్కొన్నారు. రాజ్యసభలో సోమవారం వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రా రాతపూర్వకంగా జవాబిస్తూ ఈ విషయం తెలిపారు కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమృత్ మిషన్ కింద ఎంపిక చేసిన నగరాల్లో విశాఖ ఒకటని అన్నారు. అందులో భాగంగా గ్రౌండింగ్ అయిన మొత్తం ప్రాజెక్టులకు గాను రూ. 73.31 కోట్లతో చేపట్టిన 4 ప్రాజెక్టులు పూర్తియ్యాయి మిగిలిన ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే 217 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించిన మరికొన్ని పనులు భౌతికంగా పూర్తయినట్టు చెప్పారు. విశాఖ నగరంలో తాగునీటి సరఫరాకు సంబంధించి 70.44 కోట్లతో చేపట్టిన రెండు ప్రాజెక్టులు 2.87 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన రెండు పార్కుల నిర్మాణం పూర్తయినట్టు మంత్రి తెలిపారు. అమృత్‌మిషన్ ప్రాథమికంగా 2015-16 ఆర్థిక సంవత్సరం నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం వరకు ఐదేళ్ల కాలవ్యధితో పూర్తిచేయాలన్న లక్ష్యంతో ప్రాణాళికను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చేప్టిన కొన్ని ప్రాజెక్టులు భూ ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు చేపట్టిన కొన్ని ప్రాజెక్టులు భూ వివాదాలల్లో చిక్కుకున్నాయి. దీనికితోడు ప్రకృతి వైపరీత్యాలు ఇతర శాఖల నుంచి అనుమతులు పొందడంలో జరిగిన జాప్యం కోవిడ్ 19 లాక్‌డౌన్ వంటి పలు కారణాల వలన ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమైనట్టు మంత్రి తెలిపారు. 2024 మార్చి నాటికి అమృత్‌మిషన్ కింద విశాఖపట్నంలో చేపట్టిన అన్ని ప్రాజెక్టులు పూర్తవుతాయని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు

# ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన సర్వం సిద్ధం

7వ పేజీ తరువాయి

ఇనార్బిట్ మాల్ శంకుస్థాపన పనులను జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి ఇనార్బిట్ మాల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిచే మన విశాఖ నగరంలో నేడు శంకుస్థాపన కొరకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. శంకుస్థాపన ప్రాగణం పార్కింగ్ స్టేజి, రెస్ట్ రూమ్ తదితర పనులు పూర్తయ్యాయని మిగిలిన పనులు సోమవారం సాయంత్రానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరాన్ని పరిపాలన రాజధానితో పాటు పారిశ్రామిక నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని అందులో భాగంగా ఇనార్బిట్ మాల్ ప్రారంభించడం జరుగుతుందని దీనివలన నగరంలో ప్రత్యేక్ష పరోక్షంగా సుమారు 6వేల మందికి ఉపాధి లభిస్తుంది అన్నారు. సీఎం పర్యటన సందర్భంగా పారిశుద్ద్యంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డాక్టర్ వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు రవి కృష్ణంరాజు పట్టణ ప్రణాళిక అధికారి సునీత, ప్రజా ఆరోగ్యపు అధికారి నరేష్ కుమార్ పిడి (యు సి డి) పాపునాయుడు జోన్ల రకమిషనర్ శివప్రసాద్ ఆర్ వి జి కృష్ణ మల్లయ్యనాయుడు, సింహచలం, పర్యవేక్షక ఇంజనీర్లు ఇనార్బిట్ మాల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నియంత్రణకు సహకరించండి

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

విధులలో భాగంగా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరివెంకటకుమారి జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ కాలుష్య నియంత్రణలో భాగంగా ప్రతి సోమవారం తమ సొంత వాహనాలను వదిలి ప్రజారవాణా వ్యవస్థను ఉపయోగిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. సోమవారం మేయర్ ఆరిలోవలోని తమ క్యాంపు కార్యాలయం నుంచి బస్సులో ప్రయాణించగా, జివిఎంసీ కమిషనర్ సైకిల్ పై కార్యాలయంనకు చేరి జగనన్నకు చెబుదాం పాటు వారి వారి విధుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి ఇరువురూ మాట్లాడుతూ కాలుష్యం నియంత్రణ మన సామాజిక బాధ్యతని నగరంలో వాయి, శబ్ద కాలుష్యం పెరిగిపోయిందని వాటి నియంత్రణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని నగరంలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల యాజమాన్యాలు వారంలో ఒక్క రోజు ప్రజారావాణాను వారి సిబ్బంది ఉపయోగించేలా చూడాలన్నారు. తద్వారా విశాఖనగారాన్ని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దగలమన్నారు. కాలుష్య నియంత్రణలో భాగంగా సాధ్యమైనంతవరకు విద్యుత్ వాహనాలను ఉపయోగించాలన్నారు కాలుష్య నియంత్రణకు జివిఎంసీ విశేష కృషి చేస్తుందని మొక్కలు పెంపకం మొదలైనవి చేపట్టడం జరుగుతుందన్నారు.

## గోదావరి ఉధృతికి కొట్టుకొనిపోయిన ప్రధాన రహదారి

7వ పేజీ తరువాయి

బయటపడుతున్నాయి. తాజాగా సోమవారం కూనవరం-భద్రాచలం రహదారి వరద ముంపు నుంచి బయటపడగా తారురోడ్డు కొట్టుకొని పోయిన విషయం బయట పడింది.అధికారులు తక్షణం స్పందించి తాత్కలిక మరమత్తులు చేపట్టి రహదారి సౌకర్యానికి ఇబ్బంది లేకుండా చూడాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

# రూ.వేయి కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

విశాఖ నగరానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మరిన్ని చర్యలు చేపట్టారు. ఈమేరకు విశాఖ నగరంలో సుమారు వేయి కోట్ల రూపాయల విలువైన అనేక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సోమవారం పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సుమారు 600 కోట్ల రూపాయల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో కైలాసపురంలో నిర్మించనున్న ఇనార్బిట్ మాల్‌కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారని చెప్పారు. అదేవిధంగా జీవీఎంసీకి సంబంధించి సుమారు 138 కోట్ల రూపాయలు వేయడంతో చేపట్టనున్నట్టు మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ఇందులో 106 కోట్ల రూపాయలతో అమృత్ పథకం కింద అనకాపల్లి విశాఖపట్నం నగరంలోని వివిధ ప్రాంతాలకు తాగునీటిని అందించే పథకం 16 కోట్ల రూపాయలతో విశాఖ నగరంలో ప్రధాన కూడళ్లను విస్తరించే కార్యక్రమానికి అలాగే 11 కోట్ల రూపాయలు ఎంతో నగరంలోని బీటీ రోడ్ల నిర్మాణానికి జగన్మోహన్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని మం త్రి అమర్నాథ్ పేర్కొన్నారు. అదేవిధంగా సిరిపురం వద్ద నున్న ఫార్మ ఇంక్యుబేషన్ బయో మానిటరింగ్ హబ్తో పాటు మరో నాలుగు ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తారని మంత్రి చెప్పారు. గత మూడు సంవత్సరాలుగా ఆంధ్రవిశ్వ విద్యాలయంలో దాదాపు 18 నూతన అభివృద్ధి ప్రాజెక్టులను అభివృద్ధి చేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా టెక స్టార్టప్ ఇంక్యుబేషన్ ఎలిమెంట్ ఏయూ డిజిటల్ జోన్ అండ్ స్మార్ట్ క్లాస్రూం కాంప్లెక్స్ అల్గారిథమ్ ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూ సిబ్) ఏయూ అవంతి ఆక్వా కల్చర్ ఇన్నోవేషన్ స్కిల్ హబ్లను ప్రారంభిచనున్నారని అయన వివరించారు. ఆంధ్ర యూనివర్సిటీలోని కొత్తగా ఏర్పాటు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి.

**ఆ హబ్.....,**

ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్‌విద్యార్థులకు ఆవిష్కర్తలుగా, భవిష్యత్తు పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే వేదికగా ఆ హబ్ని తీర్చిదిద్దే వేదికగా ఆ హబ్ని తీర్చిదిద్దారు ఇంజనీరింగ్ కళాశాలలో 30వేల చదరపు అడుగుల విస్తీరణంలో రూ. 21 కోట్ల వ్యయంతో దీనిని నిర్మించారు దీనిలో ఇప్పటికే 121 స్టార్టప్పు పనిచేస్తూ వీటిలో 114 వరకు ఆర్థిక వనరులను సృష్టించే స్థాయికి చేరుకున్నాయి. ఫార్మ ఇంక్యుబేషన్ బయోలాజికల్ మానిటరింగ్ హబ్గా ఎలిమెంట్ను ఏర్పాటు చేశారు. దాదాపు 55వేల సదరపు అడుగుల విస్తీరణంలో ఫార్మ బయో జినోమిక్స్ ఇంక్యుబేషన్ టెస్టింగ్ ల్యాబ్గా దీనిని దాదాపు 44 కోట్ల రూపాయలతో దీనిని ఏర్పాటు చేశారు

**అల్గారిధం.....**

ఆంధ్రవిశ్వవిద్యాలయం డిజటల్ జోన్ స్మార్ట్ క్లాస్రూం కాంపెక్స్ని అల్గారిధంగా పేరు పెట్టారు. ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఎదురుగా 60వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో రూ. 35కోట్ల వ్యయంతో దీనిని నిర్మించడం జరిగింది ఈ భవనంలో 250మంది కూర్చునే సామర్థ్యం కలిగిన సెమినార్ హాళ్లు 2 స్మార్ట్ క్లాస్ రూమ్లు 15, ఆన్లైన్ పరీక్షల నిర్వహణకు ఉపయుక్తంగా 500కంప్యూటర్‌తో కూడిన ఒక పూర్తి అంతస్తును కలిగి ఉంది.

**ఏయూ సిబ్....**

ఆంధ్రయూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (ఏయూ సిబ్ ) ని ఏయూ అవుట్గేట్కి అనుకుని ఏర్పాటు చేశారు. 25వేల చదరపు అడుగుల విస్తీర్నంలో ఈ భవనం నిర్మాణానికి రూ. 15కోట్లు ఖర్చుచేశారు. ఐఐఎం విశాఖతో అవగాహన ఒప్పందం చేసుకుని ఏయూ సిబ్ నుంచి ఎంబిఏ కోర్సును నిర్వహిస్తున్నారు. ఇంటర్నేషనల్ బిజినెస్ అనలటిక్స్ రంగాలలో బ్యాచిలర పీజీ కోర్సులకు ఈ కేంద్రంలో నిర్వహిస్తారు.

**ఏయు అవంతి......**

బీచ్రోడ్డులో ఏయూ అవంతి అక్వాకల్చర్ ఇన్నోవేషన్ అండ్ స్కిల్ హబ్ ని 12వేల చదరపు అడుగుల విస్తీరణంలో ఏర్పాటు చేశారు. తొలి దశలో దాదాపు రూ. 11కోట్ల వ్యయంతో దీనిని ఏర్పాటు చేశారు. అవంతి ఫౌండేషన్లో చేసుకున్న అవగాహన ఒప్పందంలో భాగంగా మెరైన్ ఫార్మింగ్ రంగంలో నైపుణ్య శిక్షణ ఎంటర్ప్యూనర్షిప్ను ప్రోత్సహించే దిశగా ఈ కేంద్రం సేవలు అందిస్తుంది.

# విశాఖలో ఘాతుకం

7వ పేజీ తరువాయి

వెంకటేష్ వృద్ధురాలి బంగారంపై కన్నేశాడు. అదును చూసి ఆదివారం రాత్రి 10.30 గంటలకు ఆమెను హత్య చేశాడు. వృద్ధురాలి ఒంటిపై ఉన్న బంగారంతో పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. వృద్ధురాలిని ఊపిరాడకుండా చేసి హత్య చేసినట్టు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. క్లూస్ టీమ్‌ను పిలిపించి ఆధారాలు సేకరించారు. దిండుతో ముఖంపై అదిమినట్టు గుర్తించారు. వృద్ధురాలు నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్ సీసీ ఫుటేజీని పోలీసులు పరిశీలించారు. నిందితుడు వెంకటేష్ ఆదివారం రాత్రి అపార్ట్‌మెంట్ లోపలకు వచ్చినట్టు సీసీ ఫుటేజీలో రికార్డు అయింది. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడిని ఆచూకీ కనిపెట్టేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. వాలంటీర్ చోరీ చేసే యత్నంలో వృద్ధురాలిని హత్య చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

## వెంకటేష్‌ను వాలంటీర్ ఉద్యోగం నుంచి తొలగించాం : జోన్ 8 కమిషనర్

వాలంటీర్ రాయవరపు వెంకటేష్ అనేక ఆరోపణల నేపథ్యంలో అతన్ని వాలంటీర్ ఉద్యోగం నుంచి తొలగించినట్టు అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, జోన్ 8 కమిషనర్ సోమవారం వెల్లడించారు. వాలంటీర్ వెంకటేష్ తన విధులకు సక్రమంగా హాజరుకాకపోవడం, ఉన్నతాధికారుల ఆదేశాలను పట్టించుకోకపోవడం ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో పాలుపంచుకోవడం లేదని, కావున అతన్ని తొలగించాలని అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈమేరకు జోన్ 8, యూసీడీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాయవరపు వెంకటేష్‌ను వాలంటీర్‌గా తొలగించాలని సిఫార్సు చేశారు. దీంతో వెంకటేష్‌ను ఈనెల 24న వార్డు వాలంటీర్ విధుల నుంచి తొలగించారు.

# జీకేవీధిలో మణిపూర్ ఘోర ఘటనకు నిరసనగా భారీ ర్యాలీ చేపట్టిన క్రైస్తవ సంఘాలు

## హేయమైన అమానవీయ ఘటనను ఖండిస్తున్నాం.. బాధ్యులను తక్షణమే ఉరితీయాలి -యావత్తు దేశం తలదించుకునే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి

గూడెంకొత్తవీధి, జూలై 31 ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవ కుటుంబాలపై యావత్తు భారతదేశం సిగ్గుపడే విధంగా మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసిన హింసాత్మక ఘటనను నిరసిస్తూ జీకేవిధి కేంద్రంగా క్రైస్తవ సంఘాలు భారీ ఎత్తున శాంతి ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ పెద్దలు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో క్రైస్తవ కుటుంబాలకు ఆదివాసి మత బోధకులకు రక్షణ కల్పించాలని జరిగిన ఈ సంఘటనలో కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహించడం సమంజసం కాదని ఫ్రెఫర్ మణిపూర్ సేవ్ మణిపూర్ అంటూ వీధి వీధులలో తిరుగుతూ నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. 76సం.ల స్వాతంత్ర భారతదేశంలో మన దేశ ప్రజలే మహిళలపై ఇటువంటి అఘాయిత్యాలకు పాల్పడుతూ దేశ ఖ్యాతిని తుంగలో తొక్కడం అమానవీయమని కేంద్ర ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఇటువంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపడితే మహిళలకు వివిధ కులమతాల వర్గాల వారికి రక్షణ చేరువవుతుందని అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘోరమైన, నీచమైన ఘటనలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం చొరవతో బాధ్యులను బహిరంగంగా తక్షణమే ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లూరి జిల్లా పాస్టర్ల సంఘ అధ్యక్షులు తిమోతి, కార్యదర్శి అబ్రహం, కోశాధికారి జయరాజ్, నేతన్య సంఘ అధ్యక్షులు పద్మకర్ రావు, మన్యవాసి సంఘ అధ్యక్షులు డేవిడ్ రాజ్, శాంతి సాధన పాఠశాల ఫాదర్ హర్రీ ఫిలిప్స్, అల్లూరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, పాస్టర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో గిరిజన భవన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని ఎమ్మెల్యే గణేష్‌కు వినతి



నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త

నర్సీపట్నంలో గిరిజన నూతన భవన్ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించాలని అల్లూరి జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు గొడ్డేటి మహేష్, ఉద్యోగ సంఘ నాయకులు సోమవారం నర్సీపట్నం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందయడం జరిగింది. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వెంటనే తహశీల్దార్, ఆర్డీవోలకు ఫోన్‌లో సమాచారాన్ని అందించి త్వరితగతిన గిరిజన భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అల్లూరి యువ గిరిజన సేవ సంఘం అధ్యక్షులు టి.మల్లేష్, నర్సీపట్నం గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్. ధనార్జన్, ప్రధాన కార్యదర్శి ఎస్. ధర్మరాజు, ఉపాధ్యక్షులు శ్రావణ, కార్యవర్గ సభ్యులు ఎల్.సింహాచలం, ఏపీ ట్రైకార్ డైరెక్టర్లు సుర్ల లోవరాజు, సరస్వతి, వైసీపీ నాయకులు రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను నమ్మించి మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్



ఎస్.రాయవరం, జూలై31, ప్రభాతవార్త

రాష్ట్రంలోని మహిళలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నమ్మించి మోసం చేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఎద్దేవా చేశారు. సోమవారం మధ్యాహ్నం ఎస్.రాయవరం మండలం ధర్మవరం గ్రామంలో టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు పోలిట్ బ్యూరో సభ్యురాలు పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ వంగలపూడి అనిత ఆధ్వర్యంలో భవిష్యత్ గ్యారెంటీ పేరిట టిడిపి పార్టీ విడుదల చేసిన మహాశక్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ టిడిపి మ్యానిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంచుతూ జగన్ రెడ్డి మోసాలు వివరిస్తూ ప్రచారం చేపట్టారు. జగన్ రెడ్డి మహిళలను నమ్మించి నట్టేట ముంచారని మండిపడ్డారు. నిత్యావసర వస్తువుల ధరలు నిత్యం పెంచుతూ పేద బడుగు బలహీన వర్గాలను దోచుకుంటున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో తెదేపా వస్తే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు,తల్లి దీవెన కింద రూ.15వేలు,ఇంట్లోని మహిళలందరికి నెలకు రూ.1500 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో మహిళలు అందరూ టీడీపీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈమె వెంట మండల పార్టీ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోన అప్పలరాజు నక్కపల్లి మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ పాయకరావుపేట అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు నక్కపల్లి జెడ్పీటిసి సభ్యుడు కురందాసు నూకరాజు, నల్లపరాజు వెంకటరాజు, గుర్రం రామ కృష్ణ, పల్లెల బుజ్జి, పాయకరావుపేట తెలుగు మహిళా అధ్యక్షురాలు రమా కుమారి, పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం కలిగిన వ్యక్తి అరెస్టు



ఎస్.రాయవరం, జూలై 31, ప్రభాతవార్త

అక్రమంగా మద్యం కలిగివున్న వ్యక్తి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ పి.ప్రసాదరావు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వమ్మవరం గ్రామంలో అక్రమ మద్యం కలిగి ఉన్నారని తనకు వచ్చిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన పల్లేల తిరుపతయ్య అనే వ్యక్తిని తనిఖీ చేయగా, ఎనిమిది బాటిళ్ళ మద్యం లభ్యమయిందన్నారు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండుకు తరలించామని ఎస్ఐ తెలిపారు.

# ప్రజా పాలనలో నూతన అధ్యాయం.. జగనన్న పాలన అంటున్న మాజీ మంత్రి

భీమునిపట్నం, జూలై 31, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం తిమ్మాపురం సచివాలయం-63 రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గంలో పరిధిలో గల జీవిఎంసి 8వ వార్డు తిమ్మాపురం సచివాలయంలో రెండవ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనలో అవంతి శ్రీనివాసరావు పాల్గొన్నారు. పర్యటనకు విచ్చేసిన అవంతి శ్రీనివాసరావుకి స్థానికులు అడుగడుగునా సాదర స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా అవంతి తిమ్మాపురం సచివాలయం పరిధిలో రెండవ రోజు (4 క్లస్టర్ లు) 253ఇళ్ళు గడప గడపకు వెళ్ళి ప్రజలకు ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేశారు. జగన్ మోహన్ రెడ్డి పరిపాలన పై అవంతి ప్రజలు అభిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పారు. లబ్ధిదారులతో అవంతి మాట్లాడుతూ మొదటిగా ముందు ఉన్న ప్రభుత్వ పాలనకు ఇప్పటి వైసిపి ప్రభుత్వంలో జగనన్న పాలనకు ఉన్న తేడాను మీరు గమనించాలని, ఒకప్పుడు పార్టీలను చూసి పనులు చేసేవారు ఇప్పుడైతే కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా మీ వద్దకే పాలన అందించడంతో పాటు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా పథకాలు ఏ కారణం చేతనైనా అందలేదా తెలుసుకుని వాటిని పరిష్కరించాలని గడప గడపకు పంపిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, మీకు అన్నం పెట్టేది ఎవరో సున్నం పెట్టేవారు ఎవరో తెలుసుకోవాలని మళ్ళీ మీకు ఇలాంటి మంచి పాలన కావాలి అంటే మీరంతా జగనన్నకు వైసిపి ప్రభుత్వంకి మద్దతుగా నిలిచి రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎం.తిమ్మాపురం సచివాలయం పరిధిలో గల వికలాంగుల కోలనీ ఎన్టీఆర్ బిల్డింగ్స్ బ్లాక్ బాలాజీ పార్కులలో దీర్ఘకాలిక సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడుగగా అవంతి దృష్టిలో ఎన్టీఆర్ బిల్డింగ్స్ 1-10 బ్లాకలలో 1డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని పార్కుకి సామాజిక భవనం నిర్మాణంకి స్థలం ఉందని రెండు నిర్మాణాలు చేపట్టాలని (పార్కు నిర్మాణం అనంతరం పార్కులో ఓపెన్ జిమ్ నిర్మాణం చేపట్టాలని) త్రాగునీటి సౌకర్యార్థం ఇస్తున్న సమయం సరిపోవడం లేదు మరికాస్త సమయం పెంచాలని అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని వికలాంగుల కోలనీ, అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, రెండు రోడ్లు కలుపుతూ 100 అడుగులు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, డ్రైనేజీకి కల్వర్ట్ నిర్మాణం చేపట్టాలని, వాహనాలు చాలా వేగంగా వస్తున్నాయి ప్రమాదాలు భయం ఉందని స్పీడ్ బ్యాకర్ల నిర్మాణం చేపట్టాలని పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు జీవిఎంసి వైసిపి శ్రేణులు సచివాలయం కన్వీనర్ లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆంధ్ర మత్స్యకార జెఎసి జిల్లా ఉపాధ్యక్షుడిగా చొక్కా చిట్టిబాబు



నక్కపల్లి, జూలై 31, ప్రభాతవార్త

ఆంధ్ర మత్స్యకారు జేఏసీ అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎస్.రాయవరం మండలం బంగారుపాలెం గ్రామానికి చెందిన చొక్కా చిట్టిబాబును రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిక్కి కోదండరావు, రాష్ట్ర కార్యదర్శి అర్జీల శ్రీను, అనకాపల్లి జిల్లా కార్యదర్శి చింతకాయల శ్రీనులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. మత్స్యకారుల సమస్యలపై పనిచేస్తానని చిట్టిబాబు తెలిపారు. జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు కంబాలమ్మోరయ్య చిట్టిబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో నూకనాథం, మైలపల్లి సత్తిబాబు, భూలోకరావు తదితరులున్నారు.

# అదుపుతప్పిన బైకు.. యువకుడికి తీవ్ర గాయాలు



నక్కపల్లి, జూలై 31, ప్రభాతవార్త

మండలంలోని గుడిచెర్ల జాతీయ రహదారిపై తను పయనిస్తున్న బైక్ అదుపుతప్పడంతో తీవ్ర గాయాలైన ఒక యువకుడు పరిస్థితి వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా రాజాం పట్టణానికి చెందిన ఎన్. నాగభూషణం అనే యువకుడు తాపీమేస్త్రిగా రాజమండ్రిలో పని చేస్తున్నాడు 15 రోజుల్లో తన వివాహం ఉండడం వల్ల పని ముగించు కుని బైక్‌పై వస్తుండగా సోమవారం ఉదయం బైక్ అదుపుతప్పి జాతీయ రహదారి పక్కనే ఉన్న మైల్ రాయును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో తన కాలు విరిగిపోవడంతో సంఘటన విషయం తెలిసిన వెంటనే పాయకరావుపేట 108 సిబ్బంది శ్రీనివాస్, నాగార్జున, డ్రైవర్ రాము చేరుకొని రక్షించే ప్రయత్నం చేశారు. చికిత్స నిమిత్తం కాకినాడ జిల్లా తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నక్కపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విశాఖలో ఘోర ప్రమాదాలు


విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. బైకుపై వెళ్తున్న భార్యాభర్తలను లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో భార్య మృతి చెందగా భర్తకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే అనకాపల్లి జిల్లా గుండాల జంక్షన్‌కు చెందిన దాసరి సత్యం(33), దాసరి అపర్ణ(26) దంపతులు ఏపీ39 సీబీ5998 నెంబర్ గల స్కూటీపై సోమవారం అనకాపల్లి నుండి ఎయిర్పోర్ట్ వైపు ప్రయాణం చేస్తున్నారు. ఆ సమయంలో వెనుక నుండి ఓ లారీ అతివేంగా వచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో భార్య అపర్ణ అక్కడికక్కడే మృతి చెందింది. భర్త సత్యంకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకొన్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి గురైన దాసరి సత్యం అనకాపల్లి సీఎం ఆర్‌లో క్యాషియర్‌గా పనిచేస్తుండగా, మృతురాలు అపర్ణ హౌస్ వైఫ్‌గా ఉంది. వీరికి ఇద్దరు బాబులు ఉన్నారు.

**ఆటో నగర్‌లో ఫిట్స్‌కు గురై వ్యక్తి మృతి..**

ఫిట్స్‌కు గురై ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన గాజువాకలో సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే అల్లిపురం ప్రాంతానికి చెందిన ఎల్లంకి వినయ్ కుమార్(44) ద్విచక్ర వాహనంపై గాజువాక మీదుగా అల్లిపురం ప్రయాణం చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆటో నగర్‌కు చేరుకొనే సరికి ఉన్నట్టుండి ఫిట్స్ వస్తున్నట్టు గ్రహించి బైకును పక్కన ఆపాడు. ఆ తర్వాత విపరీతమైన మూర్ఛకు లోనై పక్కనే ఉన్న గట్టుపై మృతి చెందాడు. సమాచారం అందుకొన్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతికి గల కారణాలపై ఆరా తీశారు. ఫిట్స్ వలన మృతి చెందినట్టు నిర్ధారించుకొన్నారు. దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

# ఘనంగా కళాశాల వార్షికోత్సవం




అరకులోయ, జూలై 31, ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మహిళా డిగ్రీ కళాశాలల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్స్ డా.కె. భరత్‌కుమార్ నాయక్, డా.సిహెచ్‌రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులందరు నేటి విద్యా విధానాన్ని అనుసరిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్ కె.పద్మలత, పి.చలపతిరావు మాట్లాడుతూ డిగ్రీ పూర్తి చేసుకుని వెళ్తున్న విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.పి.కొండబాబు, ఎన్ఎస్ఎస్ పీఓలు పి.నాగబాబు, వై.విజయలక్ష్మి, అధ్యాపకులు డా.కె.పుష్పరాజు, పి.సుందరిరాణి, ఎల్.గణేష్, ఎన్.నాగేశ్వరరావు, బి.గుర్రయ్య, ఎం.అనితకుమారి, ఎస్.రాజు, జి.సంధ్య, కె.గోపాలకృష్ణ, ఎస్.అప్పారావు,వి. కామేశ్వరరావు, బోధనేతర సిబ్బంది, హాస్టల్ వార్డెన్స్, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# సమస్యలపై మహిళ పోలీసుల వినతి



పాడేరు, జూలై 31, ప్రభాతవార్త

జాబ్ చార్ట్ లైన్ డిపార్ట్‌మెంట్ లేనందున ఉద్యోగం, విధులు నిర్వహణ పరంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమను మాతృశాఖ హోంమంత్రిత్వ శాఖలో కొనసాగిస్తూ ఉద్యోగ భద్రతకు చర్యలు చేపట్టాలని మహిళా పోలీస్ అసోసియేషన్ కోరింది. సోమవారం పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ఆమె నివాసంలో కలిసి మహిళా పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహాలక్ష్మి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధులత ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా ప్రెసిడెంట్ సత్యవతి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. మహిళా పోలీసు చట్టం తీసుకురావాలని, తమ సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ జిల్లా ప్రెసిడెంట్ సత్యవతి, ట్రెజర్, నూకరత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆదర్శిని, ముంజు భార్గవి, భారతి, జయంతి పాల్గొన్నారు.

# మణిపూర్‌లో క్రైస్తవులపై దాడికి నిరసనగా నర్సీపట్నంలో సమైక్య ప్రార్ధన శాంతి ర్యాలీ

నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో హింసకు గురైన క్రైస్తవులకు జరిగిన అన్యాయాలపై నర్సీపట్నం ప్రాంతంలోని అన్ని క్రైస్తవ సంఘాల నాయకులు, సేవకులు, విశ్వాసుల ఆధ్వర్యంలో సోమవారం నర్సీపట్నంలో సమైక్య ప్రార్ధన శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ నర్సీపట్నం సిబిఎం కాంపౌండ్ నుంచి ప్రారంభమైన ర్యాలీ అబీద్‌సెంటర్, ఆర్డీవో కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, శ్రీకన్య జంక్షన్ మీదుగా సిఎంఆర్ వరకు సాగింది. వేలాదిగా ర్యాలీకి హాజరై మణిపూర్ ప్రజలకు రక్షణ కల్పించాలని దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. ఇప్పటికైనా మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని, బాధితులకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్రాన్సిస్, ఎల్ ఎల్లాజి. బిషప్ జీవనాయ్, రెవరెండ్ ఈఎస్.ప్రమోద కుమార్, రెవరెండ్ ఎం.కృపసెల్వన్, పీలా వెంకటలక్ష్మి, పాస్టర్లు ప్రేమకుమార్, బెంజిమెన్, అర్జునరావు, పాస్టర్లు, సంఘం నాయకులు, విశ్వాసలు వేలాది పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రధాన రోడ్డు 90 అడుగుల విస్తరణ పనులను నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల శంకర్ గణేష్ సోమవారం పరిశీలించారు. ఈ మేరకు ఆయన అధికారులతో కలిసి పెద్ద మదుం దగ్గర నుంచి 90 అడుగుల రోడ్డు విస్తరణ చేస్తే భవన నిర్మాణాలు ఎంత వరకు తొలగిస్తారనే అంశంపై క్షుణ్ణంగా పరిశీలించారు. చాలా మంది వ్యాపారస్తులు 90 అడుగులకు అభ్యంతరం లేదని చెప్పడంతో విస్తరణ పనులు వేగవంతం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, వైస్ చైర్మన్ తమరాన అప్పలనాయుడు, కోఆప్షన్ సభ్యులు లగుడు స్వామి, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సాంమిల్లులపై వేధింపులకు వ్యతిరేకంగా అటవీ శాఖ కార్యాలయం వద్ద నిరసన

నర్సీపట్నం, జూలై 31, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నర్సీపట్నం అటవీ శాఖ కార్యాలయం వద్ద ఈరోజు సాంమిల్లులపై వేధింపులకు వ్యతిరేకంగా జిల్లా అటవీశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలంటూ నిరసన తెలియజేస్తూ సాంమిల్లుల యజమానులు, కలప వ్యాపారస్తులు సాంమిల్లు వర్కర్స్ అందరూ కలిసి ఈరోజు జిల్లా అటవీ శాఖ అధికారిపై నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ శాఖ అధికారులు నిత్యం సామిల్లులపై దాడులు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని దానివల్ల మా మిల్లులు రన్ చేయాలో ఆఫ్ చేయాలో తెలియని పరిస్థితి ఏర్పడుతుందని లేని కేసులు మా మీద బనవిస్తూ మమ్మల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు ఇప్పటికైనా మాపై దాడులు చేయడం ఆఫ్ చేయాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా నర్సీపట్నం డీఎఫ్ఓ డౌన్ డౌన్ అంటూ యజమానులు కార్మికులు వ్యాపారస్తులు నినాదాలు చేశారు. సామిల్ యజమానులందరినీ ఒకే విధంగా చూడాలని ఒకరినొక లాగా ఒక నొకలాగా చూడడం కరెక్ట్ కాదని సందర్భంగా అన్నారు.

# ఓట్లు వెరిఫికేషన్‌లో పాల్గొన్న డా.ఈతలపాక సుజాత



జగదాంబ, జూలై 31, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం మాజీమంత్రి వర్యులు శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత మేరకు ఇన్‌చార్జి చిక్కాల విజయబాబు రాష్ట్ర అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత ఆదేశాల మేరకు బూత్‌నెంబర్ 47, 49, 55వ వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరబాబు బిఎల్ ఒ శేఖర్ మరియు చైతన్య ఓట్లు వెరిఫికేషన్ చేయించారు. ఈ సందర్భంగా బూత్ ఓటర్ జాబితాలు వెరిఫికేషన్ చేశారు.

# గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు ఉక్కు కార్మికుల యత్నం...పరిస్థితి ఉద్రిక్తం

విశాఖపట్నం, జూలై 31, ప్రభాతవార్త

గంగవరం పోర్టు గేట్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికులు ఒక్కసారిగా గంగవరం పోర్టులోకి చొచ్చుకెళ్లేందుకు ప్రయత్నించారు. బొగ్గు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ పోర్టు యాజమాన్యంపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తు ఆందోళనకు దిగారు. ఈ క్రమంలోనే గాజువాక బాలచెరువు వైపు ఉన్న స్టీల్‌ప్లాంట్ గేట్ నుంచి కార్మికులు గంగవరం పోర్టులోకి ప్రవేశించేందుకు యత్నించారు. కార్మికులను అడ్డుకునేందుకు పోలీసులు యత్నించారు అయినప్పటికీ పోలీసులను తోసుకుంటూ కార్మికులు పోర్టు గేట్ వద్దకు పరుగులు తీసారు. దీంతో పోర్టు గేట్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన పోలీసులు పోర్టు గేట్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. గేట్ వద్ద ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. పోలీసులతో పాటు గంగవరం పోర్టు ఫైర్ ఇతర రక్షణ సిబ్బంది పెద్దఎత్తున మోహరించారు. అయినప్పటికీ వెనక్కి వెళ్లేది లేదంటూ పోర్టు గేటుకు 50 అడుగుల దూరంలో 1500 మంది స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులు 1800 మంది కాంట్రాక్టు కార్మికులు బైఠాయించి ఆందోళన చేస్తున్నారు.

# అత్యాధునిక ఉత్పాదనలను ప్రవేశపెడుతున్న బటర్‌ఫ్లై

జగదాంబ, జూలై 31, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వంటగది ఉపకరణాల బ్రాండ్‌లలో ఒకటైన క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ బటర్‌ఫ్లై కిచెన్ అప్లయెన్సెస్ అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడానికి రూపొందించిన అత్యాధునిక వంటగది ఉత్పాదనలను మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నట్టు బటర్‌ఫ్లై కిచెన్ అప్లయెన్సెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రంగరాజన్‌శ్రీరామ్ తెలిపారు. బటర్‌ఫ్లై నాలుగు దశాబ్దాలుగా విన్నూత్నమైన, మన్నికైన వంట ఉపకరణాలు,చిమ్నీలు, గ్రైండర్లు, వంటసామగ్రిని ఆవిష్కరించడంలో అగ్రగామిగా ఉందన్నారు. 2022లో క్రాంప్టన్‌తో చేతులు కలిపామన్నారు. ఇది అధిక నాణ్యత, మన్నిక, ప్రపంచస్థాయి అర్ అండ్ డి వారసత్వానికి ప్రసిద్ది చెందిందన్నారు. ఆ కస్టమర్‌ల నిజ జీవిత అవసరాలకు అనుగుణంగా సామగ్రి అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఆధునిక గృహాలలో సౌలభ్యం అవసరాన్ని అర్థం చేసుకున్నారు. రాబోయే పండుగల సీజన్‌లో వినియోగదారులు తమ ప్రియమైన వారితో కలిసి వంటచేయడం, విందుచేయడం వంటి ఆనందాన్ని ఆత్రంగా స్వీకరిస్తారన్నారు. ఇది వంటకాల వేడుకలుకు ముఖ్యమైన సమయంగా మారిందన్నారు. వంట అనుభవాన్ని పెంపొందించే, సంప్రదాయకంగా ఇంట్లో తయారుచేసిన రుచికరమైన వంటకాలను తయారుచేసే డిమాండ్‌లను తీర్చగల అధిక నాణ్యత వంటగది ఉత్పత్తులు ఉన్నాయన్నారు.

# ప్రతి కార్యకర్త భరోసా నాది!

## నియోజకవర్గంలో పార్టీకి పూర్వవైభవం

## -టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి విజయచంద్ర

పార్వతీపురం, జూలై 31 ప్రభాతవార్త



పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రతి కార్యకర్త వెంట ఉండి పార్టీకు పూర్వవైభవాన్ని తీసుకొస్తానని టీడీపీ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బోనాల విజయచంద్ర అన్నారు. రాష్ట్ర నాయకత్వ ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు చేపట్టిన ఆయన మొట్టమొదటిసారి సోమవారం పట్టణానికి వచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో నరసిపురం గ్రామం నుంచి టీడీపీ శ్రేణులతో కలిసి పాతబస్టాండ్ వరకు బారీ బైకు ర్యాలీ నిర్వహించారు. బైకు ర్యాలీలో టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. జగదీష్‌తో కలిసి పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నియోజకవర్గ కార్యాలయం వద్ద కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ మన జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, కింజరాపు అచ్చెంనాయుడు ఆదేశాల మేరకు పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌చార్జిగా వచ్చిన విజయచంద్రను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు. ఈయన గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం టీడీపీ నియోజకవర్గం ఇన్‌చార్జి విజయచంద్ర మాట్లాడుతూ టీడీపీ హయాంలో పార్వతీపురం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని, నేడు వైసిపి పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. టీడీపీ అధినే చంద్రబాబునాయుడు విజన్ ఉనననాయకులని, ఆయన హయాంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో నడిచింది. కానీ నేడు సీఎం జగన్మోహన్‌రెడ్డి పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. నియోజకవర్గంలో నాయకులు కార్యకర్తలు అందరూ ఒకే తాటిపై నడిచి రాబోయే ఎన్నికల్లో విజయఢంకా మోగించడానికి సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో ఇక్కడ టీడీపీ గెలిపించి చంద్రబాబునాయుడును సీఎం చేసే బాధ్యత అందరూ తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు గోవిందరాజులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, పట్టణ అధ్యక్షుడు జి.రవి తదితరులు పాల్గొన్నారు.

# ఒకరోజు శిక్షణ కార్యక్రమం



గరుగుబిల్లి, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని తోటపల్లి ప్రకృతి అతిదిదేవోభవ ప్రాంగణంలో గుమ్మలక్ష్మీపురం మండలంలోని వల్లాడ, పెంగవ గ్రామ రైతులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి.పారినాయుడు అధ్యక్షతన సోమవార నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు నడిమింటి దనుంజయరావు పాల్గొనడం జరిగింది. డాక్టర్ పి.పారినాయుడు మాట్లాడుతూ మన జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి అడిషనల్ డీపీఎం ధనుంజయరావు సేవలు అమూల్యమైనవని ఎల్లప్పుడూ రైతులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండి తగు సూచనలు, సలహాలు ఇస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి తనవంతు పూర్తిస్థాయి సహాయ సహకారాఉల అందించారని ఇప్పుడు శ్రీకాకుళం జిల్లాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా రైతులు, కార్యకర్తలు సమక్షంలో ఘనంగా సత్కారం చేయడం జరిగింది. నడిమింటి ధనుంజయరావు మాట్లాడుతూ జిల్లాలోని కార్యకర్తలు, రైతులు మంచి స్వభావం,సాధించాలనే తపన, పట్టుదల, ఎంతటి కష్టతరమైన పని అయినా సులభంగా చేయగల సామర్థ్యం కలిగి ఉండటం అక్కడ పనిచేసే అవకాశం రావడం, ప్రకృతి వ్యవసాయానికి జట్టు సంస్థ సేవలు ఎప్పటికీ మరిచిపోలేని గుర్తుగా మిగలిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో జట్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఎస్.ప్రహరాజ్, మాతోటి సభ్యురాలు ఎం.మల కుమారి, కోఆర్డినేటర్లు జి.ప్రబోద్, జి.మురళీమోహన్, కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగింది.

# మణిపూర్ నిందితులకు కఠినంగా శిక్షించాలి

సాలూరు, జూలై 31 ప్రభాతవార్త



మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేసిన నిందితులకు ఉరిశిక్ష వేయాలని స్ఫూర్తి మహిళా మండలి డైరెక్టర్ బలగ రాధ డిమాండ్ చేశారు. సోమవారం సాలూరు పట్టణంలో 23వ వార్డుల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ మణిపూర్‌లో రెండు నెలలుగా రెండు వర్గాల మధ్య గొడవలు జరుగుతుండగా నియంత్రించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఒక వర్గానికి చెందిన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేసి హత్య చేయడం అత్యంత అమానుష పాశవిక చర్యగా అభివర్ణించారు. మహిళలపై ఇంతటి ఘోరాలు జరుగుండగా కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. మణిపూర్ ఘటనపై ప్రదాని మోడీ, హోమంత్రి అమిత్‌షా, రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము కలుగుజేసుకుని శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుని మహిళలపై అత్యాచారానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేదంటే నిందితులకు ఉరి శిక్ష పడేంతవరకు స్ఫూర్తి మహిళా మండలి తరపున పరాటం చెస్తామన్నారు. సభ్యులు కె.రూపమ్మ, ఎస్.సరోజని, కె.పద్మమ్మ, మంగమ్మ, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంచి పని తీరు కనబరిచిన వారికే ప్రశంసా పత్రాలు

## అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య వేడుకలు జరగాలి :కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశాలు

విజయనగరం, జూలై 31 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు, కార్యక్రమాల అమలులో మంచి ప్రతిభ, పనితీరు కనబరిచి నిర్దేశిత లక్ష్యాలు సాధించిన వారికి ప్రశంసా పత్రాలు కోసం సిఫార్సు చేయాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. గతంలో ప్రశంసా పత్రాలు అందుకున్న వారిని మళ్ళీ ఈ ఏడాది కూడా సిఫార్స్ చయవద్దని పేర్కొన్నారు. ఒక్కో ప్రభుత్వ శాఖ నుంచి ముగ్గురికి మించకుండా ప్రశంసా పత్రాల కోసం ఆగస్టు 5వతేదీలోగా అన్ని ప్రభుత్వ శాఖలు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య వేడుకలు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. స్వాతంత్ర్య వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శనలు 25 నిముషాలకు మించకుండా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. స్వాతంత్ర్య వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టర్ కార్యాలయ ఆడిటోరియంలో జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కేంద్రంలో పోలీస్ మైదానంలో ఉదయం 9 గంటలకు జిల్లాస్థాయి కార్యక్రమం జరుగుతుంది. ముఖ్య అతిథిగా జాతీయ పతాకం ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పదిహేను ప్రభుత్వశాఖలు తమ అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ శకటాలను ప్రదర్శించాని,పన్నెండు ప్రభుత్వ శాఖల తమ అభివృద్ధి పనులపై స్టాల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయశాఖ డిఆర్‌డిఎ వైద్య ఆరోగ్యం గ్రామీణ నీటి సరాఫరా పి.ఆర్.ఇంజనీరింగ్,విద్యాశాఖ, గృహ నిర్మాణం, మహిళా శిశు సంక్షేమ, అటవీ, డుమా, ఏపిఎంఎస్ఐడిసి, మౌళిక వసతులు, ఇపిడిసిఎల్ తదితర శాఖలతో పాటు అగ్నిమాపక, పోలీసు శకటాల ప్రదర్శన ఉంటుందన్నారు. వేడుకలు ముగిసిన అనంతరం నగరంలోని ముఖ్యమైన మార్గాల్లో ప్రభుత్వ శకటాల ప్రదర్శన జరిగేందుకు పురపాలక, పోలీస్‌శాఖలు బాధ్యత వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ట్రైనీ కలెక్టర్ బి.వెంకట్ సహాదిత్‌నాగ్, ఆర్డీఓ ఎం.వి.సూర్యకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ, పద్మలత, బి.సుదర్శనదొర తదితరులు పాల్గొన్నారు.

# మనస్థాపం చెందిన వ్యక్తి ఉరిపోసుకుని మృతి

రామభద్రపురం, జూలై 31 ప్రభాతవార్త



మండల పరిధిలో గల మామిడిపల్లి గ్రామానికి చెందిన కొండపల్లి సీతయ్య (30) కుటుంబ కలమాలు వల్ల ఊరిపోసుకుని చనిపోయినట్టు రామభద్రపురం పోలీసులు తెలిపారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు వివాహేతరర సంబంధం పెట్టుకుని ఇంట్లో నుంచి వెళ్ళి పోయింది. మృతుడు చాలామార్లు పిలిచిన తిరస్కరించింది. ఇందుకు మనస్థానం చెంది కొంచాకెంగువ మామిడిపల్లి మధ్యలో చెరువు వద్ద చెట్టుకు ఉరిపోసుకుని చనిపోయినట్లు తల్లి పోలమ్మ చెప్పారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టంకు తరలించినట్లు సబ్ ఇన్‌స్పెక్టర్ బి.సురేంద్ర నాయుడు తెలిపారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర

కొత్తవలస, జూలై 31 ప్రభాతవార్త



మండలంలోని జిల్లా విద్యారంగ అభివృద్ధికి సైకిల్‌యాత్ర ఉత్సాహంగా ప్రారంభమైంది. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా ఉద్యమాల గడ్డలో నిరంతరం విద్యారంగంలో సమస్యలకు నిలయంగా ఉందని, ఆ సమస్యలకు పరిష్కారం కోసం ఎస్.ఎఫ్.ఐ సైకిల్‌యాత్ర చేయడం రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి నాంది అన్నారు. ఒకపక్క స్కూల్స్ మూసివేస్తూ ప్రభుత్వ విద్యను దూరం చేస్తున్నారని, సంక్షేమ హాస్టల్స్‌లో పూర్తిగా విద్యార్థులకు మౌలిక సదుపాయాలు లేక, మెస్‌చార్జీలు పెరగక ఇబ్బందులు పడుతున్నారు. కెజిబివిల్లో ఇప్పటికే సరిగ్గా టీచర్లు లేరని, ప్రభుత్వ స్కూల్స్ జూనియర్, డిగ్రీ కళాశాలలకు టీచరు లేక విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని, తక్షణమే టీచర్ పోస్టులు భర్తీ చేయాలని నాలుగేళ్ళ అయినా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయలేదని, కాబట్టి విద్యార్థులు పోరాటాల ద్వారానే మన సమస్యలు పరిష్కారం చేసుకోవాలని, కాబట్టి సైకిల్ యాత్ర ద్వారా పాలకులకు కనువిప్పు కలగాలని సైకిల్ యాత్ర విజయవంతం కావానలి ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ విజయనగరం జిల్లా వెనుకబడిన జిల్లా నుంచి ఎన్నికైన బొత్స సత్యనారాయణ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం చేయడంలో విఫలమయ్యారని అన్నారు. జిల్లాలో స్కూల్, కళాశాలలకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించలేదని, అమ్మఒడి, వసతి దీవెన, విద్యాదీవెనలుకదూఆ సరిగ్గా అందించలేదని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సరైన బిల్డింగ్‌లు కట్టించడంలో లోపంలో ఉన్నారని, విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేస్తూ జీవో 77 తీసుకొచ్చి విద్యార్థులకు విద్యను దూరం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రామ్మోహన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సి.హెచ .వెంకటేష్ వహించారు. కేంద్ర కమటీ సభ్యురాలు సి.హెచ్.పావని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకత్వం, మండల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కుస్తీ పోటీలో శంకర్‌కు స్వర్ణ పతకం

గరివిడి, జూలై 31 ప్రభాతవార్త



స్థానిక పశుసంవర్ధక పాలిటెక్నికల్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పాతర్లపల్లి శంకర్ అనే విద్యార్థి రాష్ట్రస్థాయి కుస్తీపోటీలో బంగారు పతకాన్ని కైవశం చేసుకున్నాడు. 42 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సాదించిన శంకర్ జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. అనకాపల్లి జిల్లా కేంద్రం రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి బాలిబాలికల కుస్తీ చాంపియన్‌షిప్ పోటీల్లో వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థి శంకర్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, తన ప్రత్యుర్థులను మట్టి కరిపించి పతకాన్ని కైవశం చేసుకున్నాడు. విద్యార్థి బంగారు పతకం సాధించడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బసవరెడ్డి సహ విద్యార్థుల సమోంలో శంకర్‌ని జ్ఞాపికతో బహూకరించి అభినందించారు. జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. వ్యాయామ అధ్యాపకులు ఎల్.త్రినాద్‌కు ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు. సహవిద్యార్థులు మిఠాయిలు పంచిపెట్టుకుని ఆనందం వ్యక్తం చేసి శంకర్‌కి శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల బోదన,బోదనేతర సిబ్బంది స్వర్ణపతక విజేతకు అబినందనలు తెలిపారు.

# వెల్లివెత్తిన వినతులు సావదానంగా విన్న జిల్లా కలెక్టర్

విజయనగరం, జూలై 31 ప్రభాతవార్త



కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన జగనన్న చెబుదాం ప్రజావినతుల కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజల నుంచి వినతులు వచ్చాయి. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి గ్రీవెన్స్ విభాగానికి 407 వినతులు అందాయి. జిల్లా కలెక్టర నాగలక్ష్మి ఎస్, ట్రైనీ కలెక్టరేట్ వెంకట్ సహదిత్ నాగ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్డీఓ ఎం.వి.సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్లు పద్మలత, సుదర్శనదొర, సూర్యనారాయణ తదితరులు వినతులు స్వీకరించి ఆయా వినతులు పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 11 గంటల నుంచి 2.30 గంటల వరకు జిల్లా అధికారులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. రాష్ట్ర ఒబిసి కార్పొరేషన్‌చైర్మన్ పెంద్ర వీరన్న గ్రీవెన్స్‌సెల్‌లో జిల్లా కలెక్టర్‌ను కలిసి ఓబిసిల సమస్యలపై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోటారు సైకిల్ భారీ ర్యాలీతో వైసిపీలో జోష్

పాచిపెంట, జూలై 31 ప్రభాతవార్త



సాలూరు నియోజకవర్గ చరిత్రలో 400కు పైగా మోటారు సైకిళ్ళతో భారీ ర్యాలీ చేయడం మొదటిసారి. ఇంతవరకు అన్ని మోటారు సైకిళ్ళతో ఏ రాజకీయ పార్టీ కూడా ర్యాలీ నిర్వహించలేదని పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దీంతో ఆ పార్టీలో కొత్త జోష్ నింపుకుంది. గడపగడకు మన ప్రభుత్వం అనే కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సోమవారం పాచిపెంట విచ్చేస్తున్న డిప్యూటీ రాజన్నదొర, జడ్పీటీసీ మజ్జి శ్రీనివాసరావులకు ఘనంగా స్వాగతం పలికిన నాయకులు అక్కడి నుంచి సాలూరు శివారు బైపాస్ రోడ్డు నుంచి సాలూరు మెయిన్‌రోడ్డు మీదుగా బైకు ర్యాలీ నిర్వహించడంతో పాటు 400కు పైగా మోటారు సైకిళ్ళతో అభిమానులు, కార్యకర్తలు నాయకులు, హాజరు కావడంతో సాలూరు, పాచిపెంట మండలాల ప్రతిప క్షాల ఒక్కసారిగా ఉలిక్కి పడ్డాయి. గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమానికి అంతటి స్పందన రావడంతో వైసిపి నాయకులు కొత్త ఉత్సాహం నింపుకున్నారు. ర్యాలీ విజయవంతం చేయడానికి ముఖ్య కారకుడైన జిల్లా వైసిపి ప్రదాన కార్యదర్శి డోల బాబ్జిని పలువురు కొనియాడారు. ర్యాలీలో పాల్గొన్న పాదయాత్రలో పాల్గొన్న వేలాది మంది కార్యకర్తలకు, అభిమానులకు విందు ఏర్పాటు చేసి గౌరవ మర్యాదలు చేశారు. ఏ ఒక్కరూ ఇబ్బంది పడకుండా వారి వారి గ్రామాలు చేరుకున్నారు. కార్యక్రమానికి విజయవంతం చేయడానికి ముందుకొచ్చిన ప్రతి ఒక్కరికీ బాబ్జి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఎన్నోసార్లు ర్యాలీలు నిర్వహించినప్పటికీ ఇంతటి బారీ స్థాయిలో మోటారు సైకిల్ హాజరు కావడం మొదటిసారి కాబట్టి విజయవంతం చేసిన, కార్యక్రమం విజయవంతంకు కారకులైన డోల బాబ్జిని ప్రతీ ఒక్కరూ శభాష్ అంటున్నారు. సుమారు 20 కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు.

# అమ్మఒడి అందరికీ అందించాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్

లక్కవరపుకోట, జూలై 31 ప్రభాతవార్త



విజయనగరం జిల్లాలో విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం విద్యారంగ అభివృద్ధికై చేపట్టిన సైకిల్‌యాత్ర మధ్యాహ్నం ఎల్.కోట మండలానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ నాయకులు ఎల్.కోట ఏపి మోడల్ స్కూల్‌ని సందర్శించి, విద్యార్థులతో మాట్లాడటం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కారం చేయడంలో అధికారులు విఫలమయ్యారని అన్నారు. జిల్లాలో స్కూల్స్, కాలేజీలలకు విద్యార్థులకు, పాఠ్యపుస్తకాలు అందించలేదని, అమ్మఒడి, కూడా సరిగా అందించలేదని, ప్రభుత్వ జూనియర్ కళాశాల కూడా ఎల్‌కోటలో అందుబాటులో లేదని, స్కూల్స్ కేజ్‌సరైన బిల్డింగ్‌లు కట్టించలంఒల లోపం ఉన్నారని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేసి, ప్రభుత్వ విద్యా రంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష , రామ్మోహన్, జిల్లా నాయకత్వం, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# ఆడుదాం ఆంధ్రా పోటీలపై సమీక్ష

తెర్లాం, జూలై 31 ప్రభాతవార్త



మండల పరషత్ కార్యాలయంలో ఆడుదాం ఆంధ్ర పోటీలపై సోమవారం వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో విధివిదానాలు సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ శంబంగి రామకృష్ణ మాట్లాడుతూ అక్టోబర్ 2వతేదీన స్వర్గీయ గాంధీ జయంతిని పురస్కరించకుని ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ ఆటలకు 17 ఏళ్ళు నిండిన వారు ఎవరైనా సరే సచివాలయంలో పేరు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువత క్రీడలు ఆటలలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించి, ప్రతిభను గుర్తించడానికి మన ప్రభుత్వం ఈ సంవత్సరం నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం కింద వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, ఖోఖో, బాల్‌బాడ్మంటన్ తదితర క్రీడలను గ్రామ మండల స్థాయి, నియోజకవర్గస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వార్షిక క్రీడా ఉత్సవాలను నిర్వహించనుందని తెలిపారు. అన్ని మండలాల్లో క్రీడా మౌలిక సదుపాయాలు కల్పించి క్రీడాకారులకు కిట్‌లను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతీ పల్లెలోను అవగాహన కార్యక్రమం నిర్వహించానలి కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాకాధిఆకరి జె.త్రినాధరావు, పాపారావులతో పాటు మండలాధికారులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా స్పందన కార్యక్రమం

దత్తిరాజేరు, జూలై 31 ప్రభాతవార్త



మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం అనే స్పందన కార్యక్రమం మొక్కుబడిగా జరిగింది. ఈ స్పందన కార్యక్రమానికి కొతమంది అధికారులు డుమ్మా కొడుతున్నారు. స్పందనకి ఆర్జీలు రాకపోవడంతో అధికారులు నిస్పృహ చెందడంతో రావడం సంతకం పెట్టిసి వెళ్ళి పోవడం జరుగుతుంది. 11.30 గంటలకు గడసాం గ్రామానికి చెందిన ఇమంది పైడిరాజు స్పందనకు దరఖాస్తు ఇవ్వడానిఇక వస్తే విద్యుత్ శాఖాధికారులు టైపిస్ట్‌తప్ప ఎవరు లేరని ఫిర్యాదుదారుడు ఇ మంది పైడిరాజు స్థానిక విఏలకర్లకు తెలియజేశారు. వెంటనే టైపిస్టు ఎంపిడిఒకు ఫోన్ చేసి ఆ దరఖాస్తు ఎంపిడిఒకు అందజేశారు. మా అమ్మ స్వర్గస్తురాలైన ఇమంది పార్వతమ్మ చనిపోయి సంవత్సరం దాటుతున్న వైఎస్సార్ బీమా అర్హత ఉండి కూడా డబ్బులు రాలేదని పలుమార్లు గ్రామ సచివాలయంలో విజయనగరం కలెక్టర్ కార్యాలయం స్పందన కార్యక్రమానిక ఫిర్యాదు చేశాను మీ కార్యాలయానికి రెండుసార్లు దరఖాస్తు ఇచ్చాను కానీ నాకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎంపిడిఓ సంబందిత అధికారులకు పోన్ చేసి మాట్లాడారు మీ సమస్యకు పరిష్కారం చేస్తామని హామ ఇచ్చారు.ఈ స్పందన కార్యక్రమం పెట్టి 19 వారాలు కావస్తున్న నేటిక తొమ్మిది ఆర్జీలు మాత్రమే వచ్చాయని వాటికి సంబంధిత అధికారులకు పంపించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఎన్నో సమస్యలున్న మండలంలో స్పందన కార్యమ్రం ఉన్నట్లు చాలా మందికి తెలియదని ప్రజలు అంటున్నారు.

# చంద్రబాబునాయుడు పర్యటన విజయవంతం చేయండి

పార్వతీపురం, జూలై 31 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు ఆగస్టు 9న పార్వతీపురం నియోజకవర్గ రానున్న సందర్భంగా పార్టీలన్నీ కలిసికట్టుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంటు అధ్యక్షురాలు గుమ్మడి సంధ్యారాణి అన్నారు. సోమవారం స్థానిక టీడీపీ అరుకు పార్లమెంటరీ కార్యాయలంలో జిల్లా నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా ప్రాజెక్టుల సందర్శనకు చంద్రబాబునాయుడు వస్తున్నారని, తోటపల్లి బ్యారేజి సందర్శన రహదారులపై బహిరంగ సభలలో పాల్గొంటారని అన్నారు. పార్వతీపురంలో రాత్రి బస చేసి ఉదయాన్నే శ్రీకాకుళం వెళతారని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జిలు,పార్టీ శ్రేణులకు విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పర్యటన పార్టీ శ్రేణులంతా కలిసికట్టుగా విజయవతం చేయాలని రాబోయే రోజుల్లో టీడీపీ పార్టీ ప్రభుత్వం వస్తుందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం నాయకులపై కార్యకర్తలపై దాడులు దౌర్జన్యం చేస్తుందని దీనిపై అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ద్వారపూడి జగదీష్,పాలకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి జై కృష్ణ, పార్వతీపురం ఇన్‌చార్జి బోనాల విజయ్ చంద్ర, కురుపాం ఇన్‌చార్జి జగదీశ్వరి పట్టణ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం



బలిజిపేట, జూలై 31 ప్రభాతవార్త

గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమం నేటికీ 262 రోజుకు చేరుకోగా 75వ సచివాలయం ఆయన బలిజిపేట మండలం తన సొంత స్వగ్రామమైె చిలకలపల్లి గ్రామంలో నేడు వరుసుగా మూడవ రోజు గడపగడప కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం కోసం గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావుకు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దలు, మహిళలు, ప్రజలంతా కలిసి పూల మాలలు వేసి హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. ఎమ్మెల్యే గడపగడపకు కార్యక్రమం మెయిన్ వీధిలో గల రామాలయం వద్ద ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్ళి ప్రజలను కలుపుకుని వారి కష్టసుఖాలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకుని వారికి ఈ నాలుగేళ్ళ సకాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ,అభివృద్ధి ఫలాలు అందుతున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా పథకాలు అందకపోయినా, ఏమైనా సమస్య ఉన్నా వాటిని అడిగి తెలుసుకుని అక్కడికక్కడే అధికారుల సమక్షంలో పరిష్కరిస్తూ ప్రజలందరికీ తానున్నానని, మీకే అవసరం వచ్చిన మీ మనిషిగా, మీ కుటుంబ సభ్యుడిగా ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటానని భరోసా ఇవ్వడమే కాకుండా మన రాష్ట్ర ప్రియతమ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి మనందరికీ గొప్ప మానవతా హృదయంతో కులాలు, మతాలు, పార్టీలు, ప్రాంతాలు అనేబేదం లేకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న నాయకున్ని మళ్ళీ గెలుపించుకోవాలని ప్రజలందరినీ ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ సభ్యుడు అలజంగి రవికుమార్, ఎంపిపి గుడివాడ నాగమణి, వైస్ ఎంపిపిలు వెలిది సాయిరాం, బెవర హేమలత, గ్రామ సర్పంచ్ అలజంగి సుందరరావు, వైసిపి సీనియర్ నాయకులు తప్పిట ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, వైసిసి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంతాలపై విస్తృత ప్రచారం

గరివిడి, జూలై 31 ప్రభాతవార్త

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచార కార్యక్రమం మండల కేంద్రం గరివిడిలో సోమవారం జిల్లా కమిటీ నేతృత్వంలో జరిగింది. త్రైతసిద్ధాంతం ప్రబోద సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆచార్య ప్రబోదానంద యోగీశ్వరులు రచించిన ఆద్యాత్మిక త్రైతసిద్ధాంతాలకు ప్రచారం నిర్వహించారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అనే మూడు ఆత్మల వివరాలు తెలుసుకోవడం వల్ల మద్యాత్మ,ఆరాధనతో దర్మస్థాపన జరుగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శంకరరావు ప్రతినిధులు రాజప్పడు, సి.వి.ఎస్.నాయుడు, ప్రసాద్, భానుమూర్తి, పుణ్యవత్తి, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. త్రైతసిద్ధాంతం తదితర అంశాలు ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా ప్రజలకు వారు వివరించారు.

## గీత తాటితే వేటు తప్పదు



కురుపాం, జూలై 31 ప్రభాతవార్త

కురుపాం నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ బలహీనపరిచే చర్యలు చేపడితే సహించేది లేదని, అటువంటి వారిపై వేటు వేయక తప్పదని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి కురుపాం నియోజకవర్గ పరిశీలకులు ఆరేటి మహేష్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కురుపాం నియోజకవర్గ పార్టీ కార్యక్రమం ఇన్‌చార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. అంతే గాని వేరేవేరుగా కార్యక్రమాలు నిర్వహించి పార్టీని బలహీనపరిచే చర్యలు ఎవరు చేసినా క్షమించేది లేదని ఆయన పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన వారికే పార్టీ తగిన గౌరవం సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. నియోజకవర్గంలో అధికార వైసిపి తెలుగుదేశం పార్టీని బలహీన పరచాలని చూస్తే దానిని సహించేది లేదని తెలిపారు. ఈ నెల 9న ప్రాజెక్టు పోరు యాత్రలో భాగంగా జిల్లాకు చంద్రబాబు రానున్నారని కురుపాం నియోజకవర్గంలో తోటపల్లి ప్రాజెక్టును పరిశీలిస్తారని కాబట్టి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ పోస్టర్‌ను విడుదల చేసిన ఎంపిపి గేదెల



లక్కవరపుకోట, జూలై 31 ప్రభాతవార్త

గ్రామాల్లో మంచి శానిటేషన్ నిమిత్తం వార్డ్స్ పోటీలకు సంబంధించి స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 పోస్టర్‌ని సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023ని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం (డిడబ్ల్యుఎస్) జలవనరులు పారిశుద్ధ్యశాఖ ద్వారా 2016లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఇది స్వచ్ఛ భారత్ మిషన్లో భాగమే. దీని ముఖ్య ఉద్దేశం గ్రామాలలో పారిశుద్ధ్యం మెరుగుపరిచే గ్రామాలను పరిశుభ్రంగా నివాస యోగ్యంగా ఉంచుకునేలా ప్రజలలో అవగాహనపెంచి వారిని భాగస్వాములను చేయడమేనని ఈ 2023 సంవత్సరానికి సంబంధించి ఏ గ్రామ పరిశుభ్రంగా ఉండో సర్వే చేసి పోస్టర్‌లో తెలిపిన విధంగా పరిశుభ్రంగా నిబంధనలను సంతృప్తి పరిచిన గ్రామాన్ని ఎంపిక చేసి అవార్డ్ ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జాన్సీశ్వరరావు, ఎంఇఒ చనుమూరి కూర్మారావు, ఏపిఎం అప్పలనాయుడు, ఏఈ, పిఆర్‌జెఈ హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ జెఈ పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

## గురుదేవా చారిటబుల్‌ట్రస్టును సందర్శించిన క్యాన్సర్ వైద్య నిపుణులు



కొత్తవలస, జూలై 31 ప్రభాతవార్త

మండలం మంగళపాలెం గ్రామానికి చెందిన శ్రీ గురుదేవా చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ రవి మోహన్ (క్యాన్సర్‌వైద్యనిపుణులు) గుప్తా(గుప్తా గ్రూపాఫ్ కంపెనీస్‌కు చైర్మన్, అనకాపల్లి),స్వామి (యుఎస్‌ఎ) ట్రస్టును సందర్శించారు. ట్రస్టును శ్రీ గురుదేవా హాస్పటల్‌ను సందర్శించి ట్రస్టు ఆధ్వర్యంలో చేస్తున్న కృత్రిమ అవయాలు తయారీ కేంద్రాన్ని, ఉచిత వైద్యం చేస్తున్న ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం ట్రస్టు చైర్మన్ జగదీష్ బాబు అతిథులందరికీ దుశ్శాలువతో సత్కరించారు. ట్రస్టు చేస్తున్న సేవలను కొనియాడారు.

## స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్సీ



శృంగవరపుకోట, జూలై 31 ప్రభాతవార్త

స్వయం ఉపాధితో మహిళల ఆర్థికాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సోమవారం ఎస్.కోట మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నిర్వహించిన కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా భారత డైనమిక్స్ లిమిటెడ్ వారి సౌజన్యంతో నడుస్తున్న వస్త్రాల తయారీ ఉద్యోగ ఆధారిత నైపుణ్య శిక్షణ కేంద్రం ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి సోమేశ్వరరావు, సర్పంచ్ సుంకరి ఈశ్వరరావు, ఎంపిటిసి గోవింద పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా తయారీపై దృష్టి సారించాలి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ



గజపతినగరం, జూలై 31 ప్రభాతవార్త

ఓటర్ల జాబితా తయారీ, తనిఖీలో భాగంగా జరుగుతున్న ఇంటింటి సర్వేలో బిఎల్‌ఓతో పాటు టిడిపి బూత్ లెవెల్ అసిస్టెంట్‌లు పాల్గొనాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ సూచించారు. స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పరిశీలకు వెళ్లాలని అన్నారు. ఓటర్ల జాబితా తనిఖీలో అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. అర్హులైన వారిని కొత్తగా ఓటర్లుగా నమోదు చేయించాలని అన్నారు. మృతి చెందిన వారి ఓటర్లనుజాబితా నుంచి తొలగించాలని ఆయన సూచించారు. దొంగ ఓట్ల నమోదును అడ్డుకోవాలని శివరామకృష్ణ సూచించారుఈ సమావేశంలో పార్టీ నాయకులు జగ్గినేని సత్తిబాబు, లంక చిన్నంనాయుడు, లంక సత్యనారాయణ, సామంతుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై కౌన్సిలర్ల ధ్వజం

### నగర పంచాయితీ సాధారణ కౌన్సిల్ సమావేశం

నెల్లిమర్ల, జూలై 31 ప్రభాతవార్త



నగర పంచాయితీ పరిధిలోని అన్ని వార్డుల్లోనూ వీధి లైట్లు సమస్యలను పరిష్కరించాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్‌చేశారు. కొన్ని లైట్లు పాడయి నెలలు గడుస్తున్నా మరమ్మతు చేయించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. స్తానిక నగర పంచాయితీ కార్యాలయంలో సోమవారం సాధారణ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు తమ వార్డుల్లోని సమస్యలపై ధ్వజమెత్తారు. 1వ వార్డు కౌన్సిలర్ కింతాడ కళావతి మాట్లాడుతూ తాను కౌన్సిలర్‌గా ఎన్నికయిన గత రెండేళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధికి నిధులు కేటాయించలేదని అన్నారు. అభివృద్ధిపై తననుసంప్రదించడానికి కూడా అధికారులు ముందుకు రావడంలేదని అన్నారు. 17వ వార్డు కౌన్సిలర్ అవనాపు సత్యనారాయణ మాట్లాడుతూ వీధి లైట్ల సమస్య పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు. వీధిలైట్ల సమస్యపై వీరితో పాటు అధికార పక్షానికి చెందిన కౌన్సిలర్లు బూర సుజాత, నల్లి కృష్ణవేణి, జనా సంధ్యారాణి, పాండ్రంకి సత్యవతి తదితరులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొండపేటలో గతంలోచేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లులు చెల్లించాలని 7వ వార్డు కౌన్సిలర్ మైపాడ ప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు వైస్ చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు, కోఆప్షన్ మెంబరు చిక్కాల సాంబశివరావు, కమీషనర్ పి.బాలాజీ ప్రసాద్, మేనేజర్ టివిఎస్ విశ్వేశ్వరరావు, మెప్మా సిఎంఎం దన్నాన గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల పరిశీలన



కోటబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని కురుడు పంచాయతీ పాకివలస గ్రామ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి ఎస్.అప్పలరాజు సోమవారం పరిశీలించారు. విద్యార్థులకు విద్యాబోధన గురించి అక్కడ ఉపాధ్యాయులకు అడిగి తెలుసుకున్నారు. పలురికార్డులు పరిశీలించారు. విద్యార్థులకు సరైన విద్యాబోధన చేయాలని, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం గురించి నిర్వాహకులకు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు బోజనాలు అందించాలని నిర్వాహకులకు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ ఉపచైర్మన్ దండాసి సింహాచలం పలు సమస్యలు ఎంఇఓ దృష్టికి తీసుకు వచ్చారు. గేటు నిర్మాణం పాఠశాలకు తూర్పు వైపు ఉన్న ప్రహారీ నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రుల విద్యార్థుల కమిటీ చైర్మన్ లక్ష్మి తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ రమణరాజు సేవలు చిరస్మరణీయం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

### రమణరాజుకు ఘనంగా వీడ్కోలు సత్కారం



నెల్లిమర్ల, జూలై 31 ప్రభాతవార్త

నెల్లిమర్ల తహసీల్దార్‌గా పనిచేసి పదవీ విరమణ చేసిన కెవి రమణరాజు సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, విజయనగరం ఎంఎల్‌ఎ కోలగట్ల వీరభద్రస్వామి కొనియాడారు. తహసీల్దార్ రమణరాజు సోమవారం పదవీ విరమణ చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకుని జరజాపుపేటలోని వెంకటేశ్వర కళ్యాణమండపంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన పదవీ విరమణ వీడ్కోలు సత్కార కార్యక్రమానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా కోలగట్ల, బడ్డుకొండ, సురేష్‌బాబు తదితరులు రమణరాజుకు దుశ్శాలువతో ఘన సత్కారం చేశారు. జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్బంగా నగర పంచాయితీ వైస్‌చైర్మన్ సముద్రపు రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ రమణరాజు తనకు ఆత్మీయ మిత్రుడు అని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి మంచి సాన్నిహిత్యం కలిగి ఉన్నామని అన్నారు. 37 ఏళ్ల పాటు రెవెన్యూ శాఖలో విశేష సేవలు అందించి ఎలాంటి మచ్చ పడకుండా మన్ననలు పొందారని ఆయన కొనియాడారు. శేష జీవితం హాయిగా గడపాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. రాజకీయ రంగంలో ప్రవేశించి ప్రజలకు సేవలు అందించేందుకు సన్నద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబల్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిల వాసు, ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, నగర పంచాయితీ చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైసిపి కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, వైస్‌చైర్మన్‌లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకటకృష్ణారావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు తాడ్డి గోవిందరావు, డెంకాడ, భోగాపురం తహసీల్దార్‌లు ఆదిలక్ష్మి, బంగార్రాజు, నెల్లిమర్ల, డెంకాడ హెచ్‌డిటిలు దాడిశెట్టి శైలజ, సూర్యకాంతం. విఆర్‌ఓల సంఘం నాయకుడు తాడుతూరి శివప్రసాద్, జరజాపుపేట గ్రామ పెద్దలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎంఎల్‌సి సురేష్‌బాబు లాంఛనంగా ప్రారంభించారు. 18 మంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వధ్యేయం : ఎంఎల్‌ఏ బడ్డుకొండ



నెల్లిమర్ల, జూలై 31 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే వైసిపి ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. మండలంలోని రామతీర్థంలో వైసిపి ఆధ్వర్యంలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణరాజు (సురేష్‌బాబు) హాజరై గ్రామంలోని అన్ని వీధుల్లో పర్యటించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో తిరిగి ఆశీర్వదించి జగన్ ప్రభుత్వం ఏర్పాటయ్యేలా చేయాలని వారు అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంభల్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీలు పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠంనాయుడు, గ్రామ సర ్పంచ్ కంచరాపు సూర్యకళ, ఎంపీటీసీ తర్లాడ జయమ్మ, దన్నానపేట, కొత్తపేట ,బొప్పడాం, సతివాడ సర్పంచ్‌లు గేదెల రామచిరంజీవి, అట్టాడ శ్రీనివాసరావు, అంబళ్ల కిరణ్‌కుమార్, రేవళ్ల శ్రీనివాసరావు, రెడ్డి సత్యనారాయణ, పార్టీ నాయకులు తర్లాడ దుర్గారావు, కంచరాపు రాము, రాంబార్కి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ నడిపల్లి రామునాయుడు కలకాలం గుర్తుండిపోతాయి

### తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు



నెల్లిమర్ల, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని చిన బూరాడపేట గ్రామ మునసబుగా, సర ్పంచ్‌గా, ఎంపీటీసీగా, తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్‌గా నాలుగు దశాబ్దాల పాటుసేవలు అందించి గ్రామాభివృద్ధికి తోడ్పడిన స్వర్గీయ నడిపల్లి రామునాయుడు సేవలు కలకాలం గుర్తుండిపోతాయని తుమ్మలపేట పిఎసిఎస్ ప్రస్తుత చైర్మన్ కోట్ల పైడినాయుడు అన్నారు. స్వర్గీయ రామునాయుడు మూడో వర్ధంతి ని పురస్కరించుకుని గ్రామంలో ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని పైడినాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా తొలుత స్వర్గీయ రామునాయుడుచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా పైడినాయుడు మాట్లాడుతూ గ్రామానికి సేవలు అందించి కాలం చేసిన వ్యక్తులను నిత్యం స ్మరించుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సందర ్బంగా మిమ్స్ వైద్యుల సౌజన్యంతో నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి 72 మంది హాజరయ్యారు. వీరిలో 8 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బెల్లాన రామారవు, మక్కువ వెంకటరమణ, ఎంపీటీసీ సంగంరెడ్డి జగన్నాధం, కోట్ల సత్యారావు, కృష్ణ, వైస్ ప్రెసిడెంట్ లోగిశ సత్యనారాయణ, మక్కువ రమణ, ఎం.సన్యాసిరావు, కోట్ల సామాలప్పడు, పిల్లా పెంటయ్య తదితరులు పాల్గొన్నారు. మిమ్స్ కంటి విభాగం వైద్యలు డాక్టర్ ఆర్.అపురూప, నైజర్ అహ్మద్, ఇందుకూరి నవీన్‌వర్మ తదితరులు హాజరై రోగులను పరీక్షించారు.

## కండ్ల కలకలపై అవగాహన కలిగి ఉండాలి

### సెంచూరియన్ రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి



నెల్లిమర్ల, జూలై 31 ప్రభాతవార్త

కండ్ల కలకలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని సెంచూరియన్ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి సూచించారు. సోమవారం యూనివర్శిటీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కండ్ల కలకల వ్యాధి అంటువ్యాధి అనే విషయం తెలుసుకోవాలని అన్నారు. కళ్లను నలపడం గాని, వత్తిడి చేయడం గాని చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో బాగంగా పలు జాగ్రత్తలపై ప్లకార్డుల ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఐక్యూ ఎసి డీన్ ప్రొఫెసర్ ఎంఎల్‌ఎన్ ఆచార్యులు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దినేష్, శ్రావణి, ఈశ్వర్, ఆలన తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా తనిఖీల్లో అప్రమత్తంగా వ్యవహరించాలి



నెల్లిమర్ల, జూలై 31 ప్రభాతవార్త

బిఎల్‌ఓ ఆధ్వర ్యంలో జరుగుతున్న ఓటర్ల జాబితా తనిఖీతో పాటు కొత్త ఓటర్ల నమోదు కార్యక్రమంలో టిడిపి ప్రతినిధులు పాల్గొని అప్రమత్తంగా వ్యవహరించాలని టిడిపి నెల్లిమర్ల నగర పంచాయితీ కమిటి అధ్యక్షురాలు బయిరెడ్డి లీలావతి అన్నారు. నెల్లిమర్ల బయిరెడ్డి వీధిలో జరిగిన కార్యక్రమంలో సోమవారం లీలావతితో పాటు పార్టీ సీనియర్ నాయకుడు బయిరెడ్డి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్బంగా లీలావతి మాట్లాడుతూ ఓటర్ల జాబితా తనిఖీ సమయంలో టిడిపి ప్రతినిధులు జాగ్రత్తగా పరిశీలించి దొంగ ఓట్ల నమోదు జరగకుండా చూడాలని అన్నారు. అలాగే అరు ్హలైన కొత్త ఓటర్లను నమోదు చేయించాలని అన్నారు. బిఎల్‌ఓ వెంట వలంటీర్లు పాల్గొంటే ఆ సమాచారాన్ని అధికారులకు ఫిర్యాదు చేయాలని లీలావతి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరమ్మ, బిఎల్‌ఓ, టిడిపి మహిళా ప్రతినిధి రాయి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## జనసేనలో యాభై కుటుంబాలు చేరిక



రామభద్రపురం, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని అప్పలరాజుపేట గ్రామంలో వైకాపా పార్టీని వీడిని జనసేన పార్టీలో సోమవారం యాభై కుటుంబాలు చేరాయని జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు బంటుపల్లి దివ్య ఆధ్వర్యంలో ఈ కుటుంబాలు చేరాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల ఆల జనసేన పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి మహంతి ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపు నిస్తాయి

గంట్యాడ, జూలై 31 ప్రభాతవార్త



ఉద్యోగ క్రమంలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలోని కొండతామరపల్లి గ్రామంలో గల బాలాజీ పంక్షన్ హాల్‌లో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ ప్రసన్న రాఘవ స్వచ్ఛంద పదవీ వివరమణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలకు మంచి సేవలు అందించారు. నీతినిజాయితీకి మారుపేరుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్పందనలో 34 వినతులు స్వీకరణ

విజయనగరం రూరల్, జూలై 31 ప్రభాతవార్త



జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ ఎం.దీపిక చెప్పారు. సోమవారం జిల్లా ఎస్పీ ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడి, వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. స్పందనలో 34 ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆస్మా ఫర్హిన్, ఎస్ీ ్స, ఎస్.టి సెల్ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, డిసిఆర్‌బి సి.ఐ జె.మురళి, ఎస్బీ సిఐలు కె.కె.వి.విజయనాథ్, ఈ నర్సింహమూర్తి, డిసీఆర్‌బి ఎస్.ఐ వాసుదేవ్, పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

## నాడు- నేడు పనులపై విచారణ



దత్తిరాజేరు, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని రామచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ నాడు-నేడు పనులలో అవకతవకలు జరిగినట్లు ఫిర్యాదు రావడంతో డిప్యూటీ డీఈఓ బ్రహ్మాజీ సోమవారం హై స్కూల్‌కి వచ్చి నాడు-నేడు పనులపై ఆరా తీశారు. స్కూల్ హెచ్‌ఎం కమిటీ చైర్మన్ పనులను నాణ్యతపై అడిగి తెలుసుకున్నారు. నాడు-నేడు పనులలో ఎటువంటి అవకతవకలు జరగలేదని తెలియని వ్యక్తులు ఎవరో మీకు ఫోన్ చేశారని ప్రతి పనిపై బిల్లులు రాసి పెట్టామని అవసరమైతే నా సొంత డబ్బులు ఖర్చు పెట్టాను తప్ప నాకు ఎవరు డబ్బులు అక్కర్లేదని హెంఎం శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్ద కొండబాబు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీ పట్టివేత

కొత్తూరు, జూలై 31 ప్రభాతవార్త

మన్యంపార్వతీపురం తాలాడ నుంచి అక్రమంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను రెండు లారీలతో అక్రమంగా తరలిస్తుండగా స్థానిక ఎస్సై ఎం.గోవింద తన సిబ్బందితో పట్టుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది. కొత్తూరు పోలీసులు తెలిపిన సమాచారం మేరకు కోటబొమ్మాళి మండలం హరిశ్చంద్రపురం గ్రామానికి చెందిన మద్దు వీరబాబు, టెక్కలి మండలం పెద్దసానకు చెందిన ఇప్పిలి సత్యన్నారాయణలు లారీడ్రైవర్లుగా పని చేస్తూ లారీ ఓనర్‌లకు తెలియకుండా మన్యంపార్వతీపురం జిల్లా తాలాడ నుంచి అక్రమంగా తెల్లవారుజామున తీసుకు వస్తుండగా ఎస్సై గోవింద తన సిబ్బందితో బడిగం చెక్‌పోస్టు వద్ద కొత్తూరు వైపు వస్తున్న లారీలను ఆపి తనిఖీ చేసి డ్రైవర్‌లను వివరాలు అడగగా ఇసుక రవాణాకు ఎటువంటి అనుమతి పత్రాలు లేవని తెల్పడంతో డ్రైవర్లు ఇరువురిని అదుపులోకి తీసుకుని లారీలను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.గోవింద్ తెలిపారు.

## అయ్యా... చంద్రబాబునాయుడు గారూ...

### పెన్నా నుంచి వంశధార డ్రామా టూర్ ఆపండి : లోతుగెడ్డ



కొత్తూరు, జూలై 31 ప్రభాతవార్త

అయ్యా... మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారూ... మీ పెన్నా నుంచి వంశధార డ్రామాలు ఆపండి అంటూ కొత్తూరు వైస్ ఎంపీపీ పాతపట్నం వైకాపా నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఎద్దేవా చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మా నియోజకవర్గంలో అడుగు పెట్టే ముందు చంద్రబాబు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. చంద్రబాబు ఏ ముఖం పెట్టుకుని జిల్లాలో పర్యటిస్తారని ఆయన విమర్శలు గుప్పించారు. టీడీపీ హయాంలో శిలాఫలకాలకే అభివృద్ధి పరిమితమైందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాడ్డాకే రాష్ట్రంలో ప్రగతి పనులు జోరందుకున్న సంగతిని గుర్తు చేశారు. టీడీపీ అధికారంలో ఉండగా ఇచ్చిన హామీలపై చర్చకు సిద్ధమా అని సూటిగా ప్రశ్నించారు. బాబు డాబు పాలన తీరు ప్రజలకు తెలుసన్నారు. అప్పట్లో ఎన్నికల నోటిఫికేషన్ ముందు టీడీపీ డ్రామా మళ్లీ ఇప్పుడు హైడ్రామాగా లోతుగెడ్డ అభివర్ణించారు. ఈ నెల 10న వంశధార ప్రాజెక్ట్ సందర్శన, హిరమండలం, ఎల్‌ఎన్‌పేట పర్యటన, కొత్తూరు రోడ్‌షో ద్వారా చంద్రబాబు ప్రజలకు ఏమి చెప్తారని ప్రశ్నించారు. టీడీపీ హయాంలో ఎందుకు వంశధార ప్రాజెక్ట్ పూర్తి చేయలేకపోయారని తులసీ వరప్రసాదరావు ప్రశ్నించారు. నిర్వాసితులకు మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ చేసిన మోసం ప్రజలకు తెలుసునని అన్నారు. ఎన్నికల ముందు ఆర్భాటంగా టీడీపీ శంకుస్థాపనలు చేసి తర్వాత చేతులెత్తేశారని పాతపట్నం వైఎస్సార్‌సీపీ నేత తులసీ వరప్రసాద్ పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదని లోతుగెడ్డ ఎద్దేవా చేశారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాకే జిల్లా వ్యాప్తంగా అభివృద్ధి పనులు శరవేగంగా జరిగాయని ఆయన పేర్కొన్నారు. టీడీపీ హయాంలో శిలాఫలకాలు ఇప్పుడు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక రూ.700 కోట్లుతో హిరమండలం వద్ద వంశధార నది నుంచి రక్షిత మంచినీటిని ఉద్దానంలో కిడ్నీ బాధిత గ్రామాల ప్రజలకు అందివ్వాలని మంజూరు చేసి, ఆ పనుల్ని యుద్ధప్రాతిపదికన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పూర్తి చేసిందన్న విషయం టీడీపీ నేతలు గుర్తు చేసుకోవాలని ఆయన సూచించారు. లక్షలాదిగా జిల్లాలో ఇళ్లు వందలాది సచివాలయాల భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీ, వెల్‌నెస్ కేంద్రాలు, రోడ్లు ఆసుపత్రి భవనాలు అన్ని పంచాయతీలలో చంద్రబాబు హయాంలో ఎందుకు చేయలేదని లోతుగెడ్డ చంద్రబాబుని ఈ సందర్భంగా ప్రశ్నించారు. జిల్లాలో జలజీవన్ మిషన్, నాడునేడు స్కూల్ బిల్డింగ్స్, వాటర్ వర్క్స్, ఇతర ప్రాజెక్టులు చంద్రబాబుకు కనపడడంలేదా అని పాతపట్నం నియోజకవర్గ వైసీపీ సీనియర్ నేత లోతుగెడ్డ సూటిగా ప్రశ్నించారు.

## నేడు రాజాం-పాలకొండ రహదారిలో విద్యుత్ అంతరాయం

రాజాం, జూలై 31 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో పాలకొండ వెళ్లే రహదారిలో రహదారి విస్తరణలో భాగంగా విద్యుత్‌కు సంబంధించి పనులు చేయడం వల్ల ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని స్థానిక అసిస్టెంట్ ఇంజనీర్ అరుణ్‌కుమార్ తెలిపారు. నగరవాసులు ఈ విషయాన్ని గమనించాలని పత్రికా ప్రకటన విడుదల చేశారు.

1-8Pg 9cheli:Layout 1 1/1/02 6:16 AM Page 1



# చినుకుల్లో కురుల జాగ్రత్తలు



ఎన్నిసార్లు శుభ్రం చేసుకున్నా ముఖం జిడ్డుగా మారడం, ఎంత దువ్వుకున్నా జుట్టు పిచ్చుక గూడులా తయారవడం.. వర్షాకాలంలో అధిక హ్యూమిడిటీ (వాతావరణంలో తేమ స్థాయులు పెరగడం) వల్ల తలెత్తే సమస్యలివి! ఇలాంటి వాతావరణాన్ని ఎదుర్కొని అందాన్ని సంరక్షించుకోవడమంటే అంత ఈజీ కాదు. ముఖ్యంగా కుదుళ్లు జిడ్డుగా మారడం, జుట్టు రాలడం, గడ్డిలా తయారవడం. వంటి కేశ సంబంధిత సమస్యలు ఈ కాలంలో అమ్మాయిలకు సవాలు విసురుతుంటాయి. అయితే జుట్టు ఆరోగ్యాన్ని సంరక్షించుకునే క్రమంలో చిన్న చిట్కాలు పాటిస్తే హ్యూమిడిటీలోనూ కేశాలను పట్టులా మెరిపించచ్చని చెబుతున్నారు సౌందర్య నిపుణులు. మరి, ఆ చిట్కాలేంటో తెలుసుకుందాం రండి!

**వానలో తడిశారా?.....** వానలో తడవడమంటే అందరికీ ఇష్టమే.. ముఖ్యంగా అమ్మాయిలైతే వర్షాన్ని మరింతగా ఎంజాయ్ చేస్తారు. అయితే ఇలా తడిసిన తర్వాత జట్టును అలాగే ఆరబెట్టుకోవడం మనలో చాలామందికి అలవాటు. కానీ అలా చేయకుండా చల్లటి నీటితో ఓసారి తలస్నానం చేసి జుట్టు అరబెట్టుకోమంటున్నారు నిపుణులు. ఎందుకంటే సాధారణంగానే వర్షపు నీటిలో కొన్ని ఆమ్ల గుణాలుంటాయట! అసలే ఈ కాలంలో



హ్యూమినిటీ వల్ల కుదుళ్లు జిడ్డుగా మారి వివిధ రకాల ఇన్ఫెషన్లకు కారణమవుతాయి. వీటికి ఈ ఆమ్ల గుణాలు తోడవడం వల్ల సమస్య మరింత పెరుగుతుందని, అందుకే వర్షంలో తడిసిన తర్వాత శుభ్రంగా తలస్నానం చేసి జుట్టును పొడిగా ఆరబెట్టుకోవాలని సూచిస్తున్నారు. తద్వారా వర్షంలో తడిసినా జుట్టు ఆరోగ్యం దెబ్బతినకుండా జాగ్రత్తపడచ్చు.

**స్టైలింగా. వద్దే వద్దే ! ...** జుట్టుతో రోజుకో రకమైన కొప్పు వేసుకోవడం లేదంటే వివిధ హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం మనకు అలవాటే ! అయితే ఈ క్రమంలో వేడి ఉత్పత్తి చేసే హెయిర్ స్టైలింగ్ ట్యూల్స్ వాడక తప్పదు. అలాగని వాడితే జుట్టు ఆరోగ్యం దెబ్బతినడం ఖాయం. అసలే హ్యూమిడిటీ కారణంగా జుట్టు గడ్డిలా తయారవుతుంది. దానిపై నుంచి హెయిర్‌స్టైలింగ్ చేశామంటే అది పిచ్చుక గూడులా మారిపోతుంది. కాబట్టి స్టైల్ అంటూ జుట్టును అలాగే వదిలేయడం, వివిధ రకాల హెయిర్‌స్టైల్స్ ప్రయత్నించడం, హెయిర్‌స్టైలింగ్ టూల్స్ వాడడం కంటే.. చక్కగా పైకి ముడేసుకోవడం/బన్ వేసుకోవడం లేదంటే నీట్‌గా జడ వేసుకోవడం.. మంచిది.

**నూనె పెట్టుకోవద్దు ..** జుట్టు, కుదుళ్లు ఆరోగ్యంగా ఉండడానికి తరచూ నూనె పెట్టుకోమని సూచిస్తుంటారు నిపుణులు. అయితే వర్షాకాలంలో మాత్రం ఈ అలవాటును కాస్త తగ్గించుకోవడం మంచిదంటున్నారు. ఎందుకంటే నూనెకు వర్షాకాలంలో ఉండే హ్యుమిడిటీ కూడా తోడవడంతో జుట్టు మరింత జిడ్డుగా మారుతుంది. దీనివల్ల కుదుళ్లలో చుండ్రు, ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఎక్కువ. మరి, జుట్టుకు నూనె లేకపోతే ఎలా? అనుకోకండి. నూనెకు బదులు నీటి ఆధారిత సీరమ్స్ వాడచ్చంటున్నారు నిపుణులు. తద్వారా జుట్టు జిడ్డుగా మారకుండా జాగ్రత్తపడచ్చు. అయితే మరీ అంతగా నూనె పెట్టుకోవాలనుకునే వారు. రాత్రి పడుకునే ముందు కుదుళ్లు, జుట్టుకు నూనె పట్టించి ఉదయాన్నే గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేసేయాలి.

**ఇలాంటప్పుడు సీరమ్ మంచిదే.....** కొంతమంది జుట్టు ఎంత దువ్వినా కాసేపటికే చెదిరిపోతుంది. దీంతో పదే పదే దువ్వుకోవడం,



ఎక్కడికక్కడ హెయిర్ పిన్స్/క్లిప్స్ పెట్టేయడం.. వంటివి చేస్తుంటారు. నిజానికి దీనివల్ల జుట్టు చెదిరిపోకుండా ఉండడమేమో గానీ.. పిన్స్ తీసేశాక మరింత గడ్డిలాగా మారుతుంది. అందుకే అలాంటి వారు జడ/హెయిర్‌స్టైల్ వేసుకోవడానికి ముందు కాస్త హెయిర్ సీరమ్‌ని అప్లై చేసుకుంటే ఫలితం ఉంటుందట! అంతేకాదు.. ఈ కాలంలో జుట్టు, కుదుళ్లలో ఉన్న తేమ, జిడ్డును తొలగించి.. జుట్టు మృదువుగా మార్చడంలోనూ ఇది సహాయపడుతుంది.

**వారానికి మూడుసార్లు !.....** కదుళ్లు జిడ్డుగా అనిపించినప్పుడల్లా షాంపూతో తలస్నానం చేయడం మనకు అలవాటే అయితే హ్యూమినిటీ కారణంగా ఈ సమస్య పెరగడంతో తరచుగా తలస్నానం చేస్తుంటారు కొంతమంది. అయితే ఇలా పదే పదే షాంపూ చేసుకోవడం వల్ల జుట్టు సహజ తేమను కోల్పోతుంది. ఇది వెంట్రుకలు ఎక్కువగా రాలడానికి దారితీస్తుంది. కాబట్టి ఇలాంటి వాతావరణంలో వారానికి రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేయాలని.. అది కూడా షాంపూతో కాకుండా చల్లటి నీటితో జుట్టును శుభ్రం చేసుకుంటే సరిపోతుందంటున్నారు నిపుణులు. తద్వారా అటు జుట్టు శుభ్రపడుతుంది. ఇటు కుదుళ్లు, జుట్టు ఆరోగ్యం దెబ్బతినకుండా ఉంటుంది. వీటితో పాటు తలస్నానం చేశాక కాటన్ టీషర్ట్‌తో జుట్టును తడుచుకోవడం, జుట్టు ఆరోగ్యం కోసం నిపుణుల సలహా మేరకు నాణ్యమైన హెయిర్ స్ప్రే వాడడం, కండిషనర్ పెట్టుకున్నాక వేడి నీళ్ల కంటే చల్లటి నీళ్లతోనే జుట్టును శుభ్రం చేసుకోవడం.. వంటి చిన్న చిన్న చిట్కాలు పాటిస్తే హ్యూమిడిటీని ఎదుర్కొని జుట్టును ఆరోగ్యంగా మెరిపించుకోవచ్చు. ❑

# ఆమె వైద్య సేవలకు రాష్ట్రపతి అవార్డు..

గిరి ప్రజల కష్టం ఎలాంటిదో ఆమెకు తెలుసు.. అందుకే వాన, వరదలని లెక్క చేయకుండా 28 ఏళ్లుగా కొండలూ, గుట్టలూ, వాగులని దాటుకుంటూ వాళ్లకి వైద్య సేవలందించారు. చావు అంచుల వరకూ వెళ్లిన ఎంతోమందికి ప్రాణం పోసి ఆత్మీయురాలిగా మారారు. ఆ కృషికే ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డుని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు ఎఎన్ఎమ్ తేజావత్ సుశీల గూర్చి తెలుసుకుందాం.



ఎఎన్ఎమ్‌గా 28 ఏళ్ల ప్రయాణం నాది. ఎక్కడో ఎవరికో కష్టం అంటే తింటున ఏ కంచం దగ్గర నుంచి అర్ధరాత్రి.. అపరాత్రి అని చూడకుండా వెళ్లిన సందర్భాలు బోలెడు. సమయం చూసుకుంటే అవ్వదు కదా. మా వృత్తే అలాంటిది మరి. మాది ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని వి.వెంకటాయపాలెం గ్రామం నాన్న తేజావత్ సోమ్లా.. ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్‌లో చిరుద్యోగి. అమ్మ కాంతమ్మ ఇద్దరు తుమ్ముళ్లు. నేను ఇంటికి పెద్దదాన్ని. పదోతరగతి తర్వాత నర్సింగ్‌లో డిప్లొమా చేశా. మొదటి పోస్టింగ్ మణుగూరులో 1996 నుంచి 2008 వరకు అక్కడే పనిచేశా. సుజాతనగర్ పిహెచ్‌సిలో సంవత్సరంపాటు మల్టీపర్పస్ హెల్త్ వర్కర్‌గా విధులు నిర్వర్తించా. తర్వాత 2010లో అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట పిహెచ్‌సికి బదిలీపై వెళ్లా. 4 వేల జనాభా ఉన్న మద్దుకూరు ఆరోగ్య ఉప కంద్రం పరిధిలో సేవలందించేదాన్ని.

**గొత్తికోయల కోసం....** మద్దుకూరు అటవీ ప్రాంతంలోని మంగలబోడులో నివసిస్తున్న గొత్తికోయల కుటుంబాలను చేరుకోవాలంటే 4 కి.మీ దూరం కాలినడకన వెళ్లాలి. తక్కువ గడపలే ఉంటాయి. కానీ వాళ్లలో చాలామందికి ఆరోగ్యంపై అవగాహన ఉండేది కాదు. దాంతో అనారోగ్యాలు చుట్టుముట్టేవి. జ్వరం వచ్చినా చెప్పరు. వాళ్లని ఒప్పించి వైద్యం అందించేదాన్ని. వర్షాకాలంలో అయితే టీకా కిట్లు, మందులు భుజాన వేసుకుని మోసుకుంటూ వెళ్లేవాళ్లం. ముఖ్యంగా గర్భిణుల్లో రక్తహీనత బాగా ఉండేది. అందుకే ప్రసవం తర్వాత వాళ్లని ఓ కంట కనిపెట్టుకునే ఉండేదాన్ని. ఓసారి ఓ బాలింతని పరిశీలిస్తే హిమోగ్లోబిన్ 3 గ్రాములు ఉంది. అత్యవసర పరిస్థితుల్లో ఆమెని ఆసుపత్రికి తరలించి వైద్య సాయం మొదలయ్యాక నేను ఇంటికి చేరుకున్నా. ఆ రోజు ఆమెని ఆసుపత్రిలో చేర్పించకపోతే ఏమయ్యేదో కానీ.. 20 రోజుల తర్వాత కోలుకుంది. మరోసారి ఏడేళ్లపాప. రక్తహీనతతో బాధపడుతోంది. దాదాపుగా చావు అంచుల్లో ఉంది. అప్పటికప్పుడు ఆ పిల్లకి రక్తం సంపాదించి, పర్వాలేదు అనుకున్నాకే ఇంటికి చేరుకున్నా. ఇలాంటి అనుభవాలు లెక్కకు మించి. కొవిడ్ సమయంలో అయితే రోజుకి 200 కాల్స్ నా భోజనం పూర్తయ్యేలోపు 15 కాల్స్, ప్రతి కాల్ ముఖ్యమే. అంత జాగ్రత్తలు తీసుకున్నాం కనుకనే ప్రతి ఒక్కరినీ రక్షించుకున్నాం. 2020లో జిల్లాలో ఉత్తమ ఎఎన్ఎమ్ అవార్డు సాధించా. మావారు ప్రభాకర్‌రావు తెలుగు పండిట్, నాకిద్దరు పిల్లలు. బాబు యుఎస్‌లో ఎంఎస్ చేస్తున్నాడు. పాప విద్యా ప్రియాంక. ఈ అవార్డు కోసం దరఖాస్తు చేస్తున్నప్పుడు మా పాప అన్నమాటలు నాకు నాకింకా గుర్తున్నాయి. అమ్మా దేశమంతా వేలమంది దరఖాస్తు చేసుకుంటారు. కానీ నీకు ఈ అవార్డు కచ్చితంగా వస్తుంది అంది. తన మాట నిజమైంది కానీ తనే లేదు. అవును. ఈ ఏడాది ఏప్రిల్‌లో తను ఎంబిబియిస్ మొదటి సంవత్సరం చదువుతూ చనిపోయింది. అత్మహత్య అన్నారు. తను వైద్యం వైపు అడుగులు వేయడానికి నేనే స్ఫూర్తి. ఇప్పుడు తనుంటే ఎంతో సంతోషించేది. తన స్ఫూర్తితో ఎంతోమందికి వైద్యం అందించాలన్నదే నా కోరిక. ❑



## చెలి చిట్కా



స్పూను ఓట్స్‌కి తగినన్ని నీళ్ల కలిపి ముఖమంతా పట్టించాలి. పది నిమిషాలయ్యాక గోరు వెచ్చని నీటితో కడిగేసుకోవాలి. దీనివల్ల మృత చర్మం పూర్తిగా తొలగి పోతుంది. ❑

# స్వీట్‌కార్న్ పాలక్ పకోడి



**కావాలసినవి :** పాలకూర-కప్పు, స్వీట్‌కార్న్ గింజలు-కప్పు, శనగపిండి-రెండు కప్పులు, కారం-మూ టీస్పూన్లు, అల్లం తరుగు-రెండు టీస్పూన్లు, జీలకర్రపొడి-నాలుగు టీస్పూన్లు, ఉప్పు-రుచికి సరిపడా, నూనె-డీప్‌ఫ్రైకి తగినంత.

**తయారీ :**

- ముందుగా పాలకూరను శుభ్రంగా కడిగి సన్నగా తరిగి గిన్నెలో వేయాలి.
- .పాలకూర వేసి గిన్నెలో నూనె తప్పించి మిగతా పదార్థాలు, రుచికి సరిపడా ఉప్పు, కొద్దిగా నీళ్లపోసి పకోడి పిండిలా కలుపుకోవాలి.
- నూనె వేడెక్కిన తరువాత కలిపి పెట్టుకున్న పిండి మిశ్రమాన్ని పకోడీల్లా వేసుకుని గోల్డెన్ బ్రౌన్ కలర్‌లోకి మారేంత వరకు వేయించి తీసేయాలి.
- వేడివేడిగా సర్వ్ చేసుకుంటే ఈ పకోడీలు చాలా రుచిగా ఉంటాయి. ❑

# పిల్లలతో నమిలించండి చాలు..

ఒక్కోసారి పిల్లలు సరిగా పళ్లు తోమరు. ఇంకొన్నిసార్లు దంతాల సందుల్లో ఆహార పదార్థాలు ఇరుక్కుపోతుంటాయి. వీటివల్ల దుర్వాసన సమస్యలొస్తాయి. అలాంటప్పుడు మౌత్‌ఫ్రెషనర్లు వాడకుండా. ఈ పండ్లూ, పదార్థాలను నమిలించండి. సమస్య దూరమవుతుంది. పళ్లూ మిలమిలా మెరుస్తాయి.

**యాపిల్:** సాయంత్రం పూట ఆకలి వేసినప్పుడు బజ్జీలో, బిస్కెట్లో.. తినే బదులు ఒక యాపిల్‌ని తినమని చెప్పండి. దీంట్లోని మాలిక్ యాసిడ్ పళ్లని శుభ్రం చేస్తుంది. నోటిని తాజాగా ఉంచుతుంది.

**స్ట్రాబెర్రీ, పైనాపిల్:** ఈ పండ్లలో ఉండే బ్రొమిలీన్, విటమిన్ సిలు వాసనని దూరం చేస్తాయి.

**చీజ్, పనీర్:** వీటిల్లోని క్యాల్షియం, ఫాస్పరస్‌లు నోటిలో లాలాజలం ఉత్పత్తి కావడానికి సహ కరిస్తాయి. ఫలితంగా బ్యాక్టీరియా తొలగి పోతుంది. దుర్వాసనా ఉండదు.



**బాదం:** ఇందులోని ప్రత్యేకమైన ప్రొటీన్లూ, కొవ్వులు.. చిగుళ్లా దంతాల ఆరోగ్యాన్ని కాపాడతాయి.

**పెరుగు:** తాజా పెరుగులో బాదం పలుకులూ, కొన్ని స్ట్రాబెర్రీలు కలిపి తినిపించండి. ఇందులోని యాసిడ్లూ, పోషకాలూ పళ్లను శుభ్రం చేస్తాయి. తాజాదనాన్నీ అందిస్తాయి.

**నీళ్లు:** పిల్లలేం తిన్నా.. నీళ్ల తాగడం మరిచిపోనివ్వొద్దు. ఎందుకంటే నీరు నోటిలోని యాసిడ్ ఉత్పత్తులను నియంత్రణలో ఉంచుతుంది. ❑

# గులాబీ గుత్తులుగా ..

. వర్షాలు పడుతు న్నాయి. మొక్క లన్నీ పూలతో కళకళ లాడితే తోటంతా కొత్త అందాన్ని సంతరించు కొని చూడముచ్చటగా ఉంటుంది. పూలన్నింటిలో రాణిగా మెరిసే గులాబీ విరబూస్తే మనసులో ఒత్తిడీ మటుమాయ మవుతుంది. ఇందు కోసమే నిపుణులు కొన్ని చిట్కాలు చెబుతున్నారు.



గులాబీకి సీజన్ అంటూ ఉండదు. కానీ, వర్షాలు పడినప్పుడు అవి మరింత చిగురించి ఎక్కువ పూస్తాయి. కొమ్మకొమ్మకి మొగ్గలు తొడగాలంటే ముందు మొక్క ఆరోగ్యంగా ఉందో లేదో చూడాలి. ఇందుకోసం ముందుగా ఆ కుండీలో కలుపు లేకుండా తీసేయాలి. కూరగాయల వ్యర్థాలు నానబెట్టిన నీటిని మొక్కలకు ఎరువుగా పోస్తుంటాం. వాటిల్లోని పచ్చిమిర్చి, టొమాటో వంటి విత్తనాలు చిన్నచిన్న మొక్కలుగా వచ్చేస్తుంటాయి. వీటిని మరో కుండీ లోకి మార్చేయండి. ప్రూనింగ్ అవసరం. గులాబీ మొక్క కొత్తగా చిగురించాలంటే.. దాన్ని ఎప్పటికప్పుడు ప్రూనింగ్ చేయాలి. ముఖ్యంగా ఎండిన కొమ్మలు, ఆకులు, వడలిన పూలు వంటి వాటిని ఎప్పటికప్పుడు తీసేయాలి. అలాగని చేతితో విరిచేయకూడదు. కత్తెరతో వారానికోసారి కత్తిరించాలి. ఇయర్‌బడ్ చివర్లను పసుపులో ముంచి దాన్ని, గులాబీ మొక్కను కత్తిరించిన చోటల్లా అద్దాలి. దీంతో ఆ కొమ్మ వడలిపోదు. చిగురించడం మొదలవుతుంది.

**తేమ అందిం చండి..** ముదిరిన కొమ్మకు చుట్టుపక్కల చిగుర్లులా వచ్చేవాటిని, పెరిగిన చిన్నచిన్న కొమ్మలను కత్తిరించడం మంచిది. అప్పుడే ప్రధాన కొమ్మకు పోషకాలు అంది మొగ్గలెక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. రోజూ నీటిని అందించాలి. అలాగని తొట్టెలో మట్టి నానిపోయేలా కాకుండా స్ప్రే చేయాలి.

**క్రమ పద్ధతిలో ఎరువు..** ముందుగా మట్టిని వదులు చేయాలి. అలాగే మొక్క మొదళ్లలో కాకుండా కాస్తంత దూరంగా తొట్టె అంచుల్లో సీవీడ్ ఆర్గానిక్ ఫెర్టిలైజర్‌ను వేయాలి. చిన్న గింజల్లా ఉండే ఎరువుని నెలకొకసారి 10నుంచి 15 గింజలు చల్లితే సరిపోతుంది. ఎన్‌పికె 20-20-20 నిష్పత్తిలో ద్రవరూప ఎరువునీ వాడురోవచ్చు. అలానే వాడేసిన టీ పొడిని కడిగి ఆరబెట్టి ఎరువుగా ఉపయాఎగించుకుంటే ఎక్కువ మొగ్గలు వస్తాయి. అది మంచి ఎరువు అవుతుంది. ❑

# ఆఫీసు పని ఇంటికి వద్దు

వ్యక్తిగత, వృత్తి జీవితం విజయవంతంగా సాగిపోవాలంటే సమయపాలన చాలా అవసరం. ముఖ్యంగా ఉద్యోగం చేస్తున్న మహిళలకు మరీనూ. పని చేస్తున్న చోట ముందంజలో



ఉండటానికి చాలా ప్రయత్నాలు చేస్తుంటారు. వాటిలో భాగంగానే పనిని ఇంటికి తీసుకువచ్చి ఒత్తిడిని గురవుతుంటారు. అందుకే ఎక్కడిది అక్కడ ముగించాలంటున్నారు నిపుణులు.

- ఇంటి పని ఆఫీసులో అక్కడ పని ఇంట్లో చేయడం వల్ల వ్యక్తిగత, వృత్తి జీవితం దెబ్బతింటాయి. పర్యవసానంగా గొడవలు, గోలలు ఒత్తిడి, మానసిక ఇబ్బందులు ఎదురవుతుంటాయి. అందుకే ఎక్కడ పనిని అక్కడే చేయాలి. అందుకు నిర్దిష్టమైన ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి. కాలయాలపన లేకుండా ఎప్పటిదప్పుడు పూర్తి చేసుకోవాలి.
- చేయాల్సి పనులు ఎక్కువగా ఉండేటప్పుడు, మహిళలు ఏకకాలంలో వేర్వేరు పనులు ఒకేసారి చేస్తూంటారు. దీనివల్ల ఏదీ సరిగా కాదు. లోటుపాట్లతో మళ్లీ చేయాల్సి వస్తుంది. అందుకే ఒక సమయంలో ఒకేదాన్ని వేగంగా పూర్తిచేయడానికి ప్రయత్నించండి. వీలైనన్ని ఎక్కువ పనులు చక్కగా చేశారన్న సంతృప్తి ఉంటుంది.
- మీ దగ్గర సమయం తక్కువగా ఉండి, చేరుకోవాల్సిన లక్ష్యాలు ఎక్కువగా ఉన్నప్పుడు ఆదనపు వాటికి నో చెప్పడం నేర్చుకోండి. మోహమటానికి పోయి అనవసర సమస్యలను కొని తెచ్చుకోవద్దు.
- అంతా మీరే చేయాలి అని కాకుండా, అప్పుడప్పుడు పక్కవారి సహాయం కూడా తీసుకోండి. కనీసం మీరు చేసిన పనిని ఇంకోసారి తనిఖీ చేయించుకోండి. పనితీరు మెరుగ్గా ఉంటుంది. వారికి కావాల్సినప్పుడు మీరూ సహాయపడండి. ఇద్దరి మధ్యా సత్సంబంధాలు ఏర్పాడతాయి. ❑

# సేవతో తరించాలి..



కోటి జన్మల పుణ్యఫలం ఉంటేనే మానవ జన్మ ప్రాప్తిస్తుందని పురాణేతిహాసాలు చెబుతున్నారు. పుట్టింది మొదలు మట్టిలో కలిసే వరకు సమాజం మీద ఆధారపడి జీవిస్తున్నాం. దీన్నే సంఘ రుణమంటారు. అది తీర్చుకోవలసిన బాధ్యత ఉంది. అందుకుగానూ సేవాగుణం, సత్ప్రవర్తన అవసరం 'విత్తనంబు మర్రి వృక్షంబునకు నెంత అన్నట్టు భక్తితో చేసిన సేవ కొంచెమైనా కొదువ కాదు. మనం తీర్చుకోవాల్సిన రుణాల్లో ముఖ్యమైంది తల్లిదండ్రుల రుణం. వారికి వృద్ధాప్యంలో అన్నవస్త్రాలు ఇచ్చినంతలో సరిపోదు. మనోవాక్కాయకర్మలతో తల్లిదండ్రులపట్ల భక్తి ప్రపత్తులు చూపించాలి. మాంసం అమ్మి బతికే ధర్మ వ్యాధుడు, తన వృద్ధికి కారణమైన తల్లిదండ్రులకు వృదద్ధాప్యంలో చేసిన సేవ కౌశిక మహర్షికి కనువిప్పు కలిగించింది. సమాజంలో అనాథలు, అభాగ్యులు, రోగులు వంటి విధివంచితుల సేవ మన కర్తవ్యమని తుకారాంజీ జీవిత చరిత్ర బోధపరుస్తుంది. అందరూ అసహ్యించుకున్న కుష్ఠురోగి దయతో సేవ చేసిన గాంధీ మహాత్ముడు మనకు ఆదర్శప్రాయం. ఇదంతా భక్తితో చేయాల్సిన సేవ. దైవంగా భావించి తరించాలి. అందుకే మానవ సేవే మాధవసేవ అంటారు. పురాణే తిహాసాలు కూడా అదే నిజమని నిరూపి స్తున్నాయి. ❑

ఆధ్యాత్మికం

# బంధానికి అండగా ఉండాలి..

ఇంటినీ , కన్నవాళ్లనీ కాదనుకొని కట్టుకున్నవాడిని నమ్ముకొని గడప దాటుతుంది అమ్మాయి. తీరా అక్కడ ప్రేమకు బదులు నరకం ఎదురైతే? జీవితమే దుర్భరంగా తోస్తుంది. ఆ బంధానికి స్వస్తి పలికిస్తే సరిపోదు.. ఆ తర్వాతా అండగా ఉండాలంటున్నారు నిపుణులు. అదెలాగంటే..



**మానసికంగా..** ఆ బంధం నుంచి బయటపడినంత మాత్రాన భయం, ఆందోళన తొలగిపోవు. రోజులపాటు ఎదుర్కొన్న దెబ్బలు, అవమానాలు, బెదిరింపులు మనసులో బలమైన ముద్ర వేస్తాయి. ఇవేమీ లేకపోయినా అతి ముఖ్యమైన బంధం విచ్ఛిన్నమవ్వడం ఒక్కోసారి డిప్రెషన్‌కీ దారితీయొచ్చు. కాబట్టి, వాళ్లతో ఓపికగా ఉండాలి. మనసు పంచుకునేందుకు సిద్ధంగా ఉండాలి. తను ఏం చేసినా వెనుక మేమున్నామన్న భరోసా ఇవ్వాలి. అప్పుడే ఆ బాధ నుంచి బయటపడగలదు. .

**తర్వాతేంటి?..** ఇంత నరకాన్ని అనుభవించిందటే ఆర్థికస్వేచ్ఛా కోల్పోయి ఉండొచ్చు. ఒకరిపై ఆధారపడటం కూడా 'నేను తక్కువ'న్న భావనకు కారణమే. దాన్నీ తొలగించాలి. చదువు, ఉద్యోగం, ఏదైనా వ్యాపారం. తనకు నచ్చినదేంటో కనుక్కొని ఆ దిశగా ప్రోత్సహించండి. తిరిగి జీవితాన్ని నిర్మించుకునే ధైర్యం ఇచ్చినవారవుతారు.

**తొందరొద్దు..** భర్తను కాదనుకొని వచ్చింది. నలుగురూ ఏమనుకుంటారో ! కూతురి కన్నీటిని తట్టుకోలేక ధైర్యంగా తీసుకొచ్చినా.. అమ్మానాన్నల్లో ఇలాంటి భయాలెన్నో, నిజానికి చాలామంది కన్నీటిని దిగమింగుకొని బయటికి రానిదీ.. సమాజం గురించిన భయంతోనే దాంతో వెంటనే మరో తోడువెదికే పనిలో పడతారు. నయానో, భయానో ఒప్పించడానికీ ప్రయత్నిస్తారు. ఇదీ మంచిది కాదు. మానసికంగా బలహీనమై ఉంటుందా అమ్మాయి.వెంటనే పెళ్లంటే ఆ బంధంమీదే విరక్తి రావొచ్చు. వేరేవాళ్లని నమ్మడానికీ సిద్ధంగా ఉండకపోవచ్చు. కాబట్టి, జయటపడే సమయాన్నివ్వండి.

**కోపం తీసేయండి..** అవమాన భారం..తనకే ఇలాంటి పరిస్థితో ఉన్న కోపం బాధితుల్లో బలంగా నాటుకుపోయి ఉంటాయి. దాన్ని తొలగించండి. కోపం బాధ నుంచి బయటికి వచ్చి ఆనందాన్ని ఎంచుకునేలా చేయండి. నచ్చిన పని, బొమ్మలు గీయడం, పెయింటింగ్, డ్యాన్స్ ఇలా ఏదోక ఆర్ట్ నేర్చుకునేలా ప్రయత్నించండి. ఇదో థెరపీలా పనిచేసి, లోపల గూడు కట్టుకున్న బాధ పోవడమే కాదు..కొత్త ఆనందాలకూ దారితీస్తాయి.

**పరిచయం చేయండి..** లోలోపల తెలియని భారం, నలుగురిలో కలవాలంటే సంకోచం, అందుకే నాలుగు గోడల మధ్యే ఉండటానికి ఇష్టపడతారు. అలా కాకుండా కొత్త ప్రదేశానికి తీసుకెళ్లండి. మొక్కల మధ్య గడిపేలానో, స్నేహితులను కలిసేలానో చూడండి. మనసు తేలిక పడుతుంది. ❑

# మున్సిపాలిటీలో కోతులు, కుక్కలు బెడద నివారించండి



ఇచ్ఛాపురం, జూలై 31 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో కోతులు, కుక్కలు బెడద ఎక్కువగా ఉందని వీటి బారి నుంచి ప్రజలను కాపాడాలని వైస్ చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణిలు కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఆవులు రోడ్లపై సంచరించడంతో వాహన చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కోతులు, కుక్కలు వల్ల చిన్నపిల్లలు గాయాల పాలవుతున్నారని ప్రజలు కూడా కోతుల దాడులతో ఇబ్బందులు పడుతున్నారని వీటి నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి నివారించాలని అన్నారు. 11వ వార్డులో నాలుగు నెలలుగా పైపులైన్ ద్వారా నీరు సక్రమంగా అందడం లేదని కౌన్సిలర్ ఆశి లీలారాణి అన్నారు. వర్షాకాలం కూడా మంచినీటి సరఫరా చేయలేని దుస్థితిలో మున్సిపాలిటీ ఉందని ఎద్దేవా చేశారు. చిన్నపాటి వర్షానికే కాలువల్లో బురద చేరి రోడ్లు నిండా బురదమయంగా మారి ఇళ్లల్లోకి బురదనీరు చొచ్చుకుని వస్తుందని అన్నారు. కస్పా జాలారీవీధిలో కాలువలపై కవర్‌స్లాబ్‌లు వేయాలని కోరారు. ఎఐఐబి ప్రాజెక్ట్ పనులు పూర్తయితే ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా జరుగుతుందని చైర్‌పర్సన్ చెప్పారు. 2వ వార్డులో కవర్‌స్లాబ్‌లు వేయాలని, వీధిలైట్లుమరమ్మతులు చేయాలని కౌన్సిలర్ చాట్ల పుష్ప కోరారు. 8 వార్డు పరిధిలో నిరుపేదలకు కేటాయించిన స్థలాలు గుర్తించలేదని, పట్టాలుకూడా ఇవ్వలేదని కౌన్సిలర్‌మధుమూర్తి కోరారు. 16వ వార్డులో పబ్లిక్ కొళాయిలు వేయాలని వైస్‌చైర్‌పర్సన్ భారతిదివ్య కోరారు. దోమల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి కోరారు. కార్యక్రమంలో కమిషనర్ ఎన్.రమేష్ పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరణ

ఇచ్ఛాపురం, జూలై 31 ప్రభాతవార్త



ఇచ్ఛాపురం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించారు. న్యాయవాది ఆర్.ఆదిశేషు వితల్‌బాబును దారుణంగా హత్య చేసినందుకు నిరసనగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు రేవాడ దేవరాజురెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్కత కృష్ణమూర్తిరెడ్డి, ప్రేమలత దేవి, గిన్ని సీతయ్యరెడ్డి, ఎస్.ఎల్.నారాయణ, ఎం.రాంబాబు, రంగారావు, కామేష్, పాళ్ల ప్రహల్లాద్, సూర్యనారాయణ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం



ఇచ్ఛాపురం, జూలై 31 ప్రభాతవార్త

స్థానిక రోటరీక్లబ్ నూతన కార్యవర్గ పదవీ ప్రమాణ స్వీకారం వి.జె.గ్రాండ్ హోటల్‌లో జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ గవర్నర్ ఆర్.కె.జైన్ హాజరయ్యారు. నూతన అధ్యక్షులుగా సప్పటి రోహిత్, కార్యదర్శిగా మాచర్ల రాజ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. అసిస్టెంట్ గవర్నర్‌గా పైడిశెట్టి దినేష్ బాధ్యతలు స్వీకరించారు. పూర్వపుఅధ్యక్షులు మాటూరి నవీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రవిమండ, రమణ, నవీన్‌కుమార్, ఎల్‌సి రావు, మల్లిఖార్జున్, డి.వి.రమణ, దక్కత కృష్ణమూర్తి, రామారావు, గోపాలరావు, శ్యాం, షన్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ఖరీఫ్ పనులు



గార, జూలై 31 ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రైతులు ఖరీఫ్ దమ్ములు ముమ్మరంగా జరుగుతున్నాయి. అయితే అధిక వర్షాలతో ఎద పొలాలు కొంత వరకు దెబ్బతిన్న చెరువులు నిండడంతో దమ్ములు ముమ్మరంగా సాగుతున్నాయి. కాని కాలువ గట్లు బాగా నరికి వేయడంతో కాలువలు గండ్లు పడుతున్నాయి. దీనిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

# గౌతు లచ్చన్న విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన విద్యుత్ ఉద్యోగులు



పలాస, జూలై 31 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దశలవారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా నిరసన, ర్యాలీ, విగ్రహాలకు విజ్ఞాపన కార్యక్రమాలు జరిగాయి. డిఎ బకాయిలు వెంటనే చెల్లించాలని కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు దశలవారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా పలాసలో స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహానికి విద్యుత్ ఉద్యోగులు జెఎసి వినతిపత్రాన్ని అందించి ర్యాలీ నిర్వహించిన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస విద్యుత్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలాస ఈఈ జి.ప్రసాద్, డీఈఈ ఐ.ఎస్.కృష్ణమూర్తి, కమర్షియల్ డీఈఈ సిహెచ్.వెంకటరమణ, ఏఏ ఒకే భాస్కరరావు, గార రాజారావు, కె.గిరేశ్వరరావు, మెట్ట హిమగిరి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# హరిముకుంద పండా దాతృత్వం

## -వారం వారం దివ్యాంగులకు లక్షల్లో నగదు పంపిణీ

పలాస, జూలై 31 ప్రభాతవార్త




ఒక్క దేవాలయం నిర్మాణంతోనే తన ఔదార్యాన్ని పరిమితం చేయలేదు. తన వద్దకు వచ్చే ఎంతో మంది నిస్సహాయకులకు సహాయం చేస్తున్నారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దే కాకుండా రాష్ట్రంలో దేశంలో ఏ మూల నుంచి వచ్చినా వారానికి ఒక్కసారి కడుపు నిండా భోజనం పెట్టి దివ్యాంగత్వాన్ని బట్టి పింఛన్లు అందిస్తున్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో ప్రతి సోమవారం పండా తన 100 ఎకరాల తోటలో ఆరాధ్య దేవతగా కొలుస్తున్న దుర్గమ్మ చెంత నుంచి పలాస రైల్వే స్టేషన్లకు ఒక ప్రత్యేక ట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి దివ్యాంగుల రాకపోకలకు సౌకర్యం కల్పిస్తున్నారు. వారికి 500 మందికి భోజనంతో పాటు లక్షల్లో పింఛన్లు అందజేస్తున్నారని అన్నారు.సుదూర ప్రాంతాల నుంచి రాలేనివారికి ఏడాదికి 10వేలు రూపాయల చెక్కులను అందిస్తున్నారు. రెండు కాళ్లు, రెండు కళ్లు లేని నిస్సహాయకులకు 6వేల రూపాయల చెక్కులను అందిస్తూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. ఏనాడు ప్రచారాలకు పోకుండా రాజకీయాలకు దూరంగా ఉంటూ సేవ చేస్తున్నారు. ప్రతి సోమవారం నాడు సుమారు 500 మంది అభాగ్యులకు కడుపునిండా మంచి భోజనం పెట్టడంతో పాటు వారానికి తగ్గ రేషన్, నగదును అందజేస్తున్న హరి ముకుందా పండాను తమ పాలిట దేవునిగా అంతా భావిస్తున్నారు.

# రాష్ట్రంలో ప్రతి గడపకు త్రాగునీరు అందించడమే లక్ష్యం

## ఎస్సీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన

ఆమదాలవలస, జూలై 31 ప్రభాతవార్త



త్రాగునీరు అవసరాన్ని గుర్తించి జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి పథకాన్ని ప్రవే శపెట్టి రాష్ట్రంలో ప్రతి గ్రామంలో త్రాగునీరు అందిం చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ఆమదాలవలస మండలం కొర్లకోట గ్రామంలో సుమారు కోటి 37 లక్షల నిధు లతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి మరియు సుమారు 15లక్షల నిధులతో ఎస్సీ కాలనీలో ఎస్సీ కమ్యూనిటీ భవనానికి సోమవారం స్పీకర్ తమ్మినేని సీతారాం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవినాగ్, పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ మానుకొండ వెంకటరమణ, డిసిసిబి డైరెక్టర్ బొడ్డేపల్లి నారాయణరావు, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బొడ్డేపల్లి నిరంజన్ బాబు, స్థానిక నాయకులు టి.రామారావు, నేతాజీ తదితర వైఎస్సార్ పార్టీనాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఇ-ఇన్ వాయిసింగ్‌పై ఎంఎస్‌ఎంఈలకు టాలీ సొల్యూషన్స్ తోడ్పాటు

సరుబుజ్జిలి, జూలై 31 ప్రభాతవార్త

ఐదు కోట్లు అంతకంటే ఎక్కువ టర్నోవర్ కలిగిన జీఎస్టీ నమోదిత వ్యాపారాల కోసం ఇ-ఇన్‌వాయిస్ స్వీకరించడానికి గడువు సమీపిస్తున్నందున ఈ వ్యాపారాలు సజావుగా తమ కార్యకలాపాలు నిర్వహించడానికి ట్యాలీ ప్రైమ్ 3.0 ద్వారా ఇఇన్‌వాయిస్‌ని ప్రభావంతంగా నిర్వహించడానికి టాలీ సొల్యూషన్స్ సన్నద్ధమైంది. విశాఖపట్నం అంతటా వ్యాపారాలు రెగ్యులేటరీ అవసరాలకు అనుగుణంగా ఉండేలా అవసరమైన మార్పులు చేసుకోవడం గురించి అవగాహన కల్పించేందుకు కంపెనీ విస్తృతంగా తమ ప్రయత్నాలను చేస్తుంది.ఈ ప్రచారం విశాఖపట్నంలోని 43737 వ్యాపారాలకు ఇ ఇన్‌వాయిస్, ఇ-వే బిల్లు, ఆడిట్ ట్రయల్ వ్యాపార ఉత్పాదకత, లాభదాయకతను పెంపొందించేటప్పుడు పరివర్తనను సులభతరం చేయడంలో సాంకేతికత పాత్ర యొక్క చిక్కులను అర్థం చేసుకోవడంలో సహాయపడటం లక్ష్యంగా పెట్టుకుంది.

# పేదలతో ప్రయాణం...నిత్యం ప్రజాక్షేత్రం



ఆమదాలవలస, జూలై 31 ప్రభాతవార్త

ఆమదాలవలస నియోజకవర్గంలో పేదలతో కలిసి ప్రయాణం చేయడం నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండడమే తన లక్ష్యమని వైకాపా సీనియర్ నేత సువ్వారి గాంధీ అన్నారు. తన జన్మదినం సందర్భంగా వైకాపా కార్య కర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన కార్యక్రమా ల్లో పాల్గొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొర్లకోటలో శ్రీనివాస కళ్యాణమండం వద్ద నిర్వహించిన సభలో సోమవారం ఆయన కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో రాజకీయాల్లో వచ్చానని, వైఎస్ మరణించిన తర్వాత కూడా ఆయన తనయుడు జగన్మోహన్‌రెడ్డి అడుగుజాడల్లో పని చేస్తున్నారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న రోజుల నుంచి ప్రజలతో కలిసి పని చేయడం అలవాటు చేసుకున్నామని, ఇప్పటికీ అదే తరహాలో జనంతో మమేకమై పని చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు 490మంది పింఛన్లను అన్యాయంగా తొలగిస్తే బాధితుల పక్షాన పోరాడి హైకోర్టును ఆశ్రయించి న్యాయం చేయగలిగారన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహణ, కాన్‌కాస్ట్ పరిశ్రమ తెరిపించేం దుకు ఇప్పటికే సిఎం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు న్యాయ పోరాటం, కార్మికుల హక్కుల కోసం చేసిన కృషి, టీడీపీ హయాంలో అక్రమ ఇసుక ర్యాంప్‌లపై పోరాటం మరువరానిదన్నారు. తొలుత కింతలి, కనిమెట్ట, సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస తదితర ప్రాంతాల నుంచి వైఎస్సార్ విగ్రహం వద్దకు వైకాపా కార్యకర్తలు, అభిమానులు చేరుకోగా వైఎస్సార్ విగ్రహానికి గాంధీ పూలమాలలు వేశారు. అనంతరం నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రతిభావంతులుగా నిలిచిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు. అభిమానుల సమక్షంలో గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

### అభిమానుల రక్తదానం..

గాంధీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఆయన అభిమానులు నిర్వహించారు ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీ సువ్వారి దివ్య, గ్రంథాలయ చైర్‌పర్సన్ సువ్వారి సువర్ణ, కోట బ్రదర్స్, అనీల్, పొందూరు సర్పంచ్ లక్ష్మి, పొందూరు మాజీ ఎంపీటీసీ సాయి, పోతురాజు సూర్యారావు, పేరాడ ఆదినారాయణ, సూర్యకిరణ్, సువ్వారి రామకృష్ణ, బలగ సింహాచలం, పైడి నరసింహ అప్పారావు,సీపాన ఆదినారాయణ, ప్రదీప్, బాలరాజు, బండి చిరంజీవిరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ)గా సీపాన గోవిందరావు

ఆమదాలవలస, జూలై 31 ప్రభాతవార్త



ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీ)గా సీనియర్ న్యాయవాది సీపాన గోవిందరావు తిరిగి నియమించ బడ్డారు. 2020 ఫిబ్రవరిలో మొదటిసారి నియమించబడిన ఈయన పదవీ కాలం 2023 ఫిబ్రవరితో పూర్తి కాగా ఈయన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం మరో మూడు సంవత్సరాలు పదవీకాలానికి గాను తిరిగి నియమించింది. తనను ప్రభుత్వ న్యాయవాదిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించుటలో సహకరించిన రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారాంకు గోవిందరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈయన గతంలో ఆమదాలవస మున్సిపాలిటీకి 5 సంవత్సరాలు న్యాయ సలహాదారుగా పని చేశారు.

# వంశధార కాలువను పరిశీలించిన డీఈ



## గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు

నరసన్నపేట, జూలై 31 ప్రభాతవార్త

వంశధార పోలాకి ఛానల్‌ను పలు చోట్ల నరసన్నపేట వంశధార డీఈ సురేష్‌కుమార్, హిరమండలం వంశధార డిఈ ఎం.బి.రమణ పరిశీలించారు. కాలువ గుండా పూర్తిస్థాయిలో నీరు రావట్లేదని రైతులు చేసిన ఫిర్యాదులకు సంబంధించి కాలువను పూర్తిగా ఆక్రమించుకున్న గుర్రపు డెక్క ప్రధాన కారణంగా గుర్తించారు. అనంతరం బట్టవానిపేట కోమర్తి కాలువ, కూర్మనాథపురం ఛానెల్ వంటి పలు చోట్ల పరిశీలించి గుర్రపు డెక్క తొలగింపునకు చర్యలు చేపడతామన్నారు. తద్వారా రైతులకు వ్యవసాయానికి తగినంత నీరు సరఫరా అవుతుందని తెలిపారు.

# స్పందన కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి

పాతపట్నం, జూలై 31 ప్రభాతవార్త



స్పందన కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని మండల ప్రత్యేకాధికారి డాక్టర్ మంచు కరుణాకరరావు అధికారులను ఆదేశించారు. స్పందనలో వస్తున్న వినతులు ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని సూచించారు. ఆర్జీ చేసిన ప్రతి లబ్ధిదారుడు సంతృప్తి పడే విధంగా పరిష్కారం చూపించాలని కోరారు. ఏ ఒక్క విజ్ఞప్తి కూడా మళ్లీ తిరిగి రాకూడదని మరియు నిర్దేశించిన కాలంలోనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎంపీడీఓ జయంతి ప్రసాద్, ఈఓపిఆర్‌డి నరసింహ ప్రసాద్ పండా, ఎపిఎం మనోరత్నం మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బాలాజీనగర్‌లో జగనన్న కాలనీకి త్రోవ చూపించరూ...!

## కలెక్టర్ గ్రీవెన్స్‌సెల్‌లో విన్నవించిన లబ్ధిదారులు



పాతపట్నం, జూలై 31 ప్రభాతవార

పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా స్థానిక బాలాజీ నగర్ వీధి వద్ద పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. స్థలాలు కేటాయించారే కాని ఆ ప్రదేశంలో ఇండ్లు నిర్మించుకుందామని వెళ్లేందుకు తోవ లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన చెందారు. దీంతో చేసేదేమీ లేక శ్రీకాకుళంలో కలెక్టర్ గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు లబ్ధిదారులు వినతిపత్రం అందించారు. అలాగే పాతపట్నం తహాశీల్దార్ కార్యాలయంలో కూడా తహాశీల్దార్‌కు వితనతిపత్రం అందించారు. త్వరలో జగనన్న కాలనీకి వెళ్లేందుకు రూట్‌ను పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తహాశీల్దార్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ధనుంజయతోపాటు లబ్ధిదారులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే జగనన్న సంకల్పం : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

## -వరినాట్లు వేసిన ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, జూలై 31 ప్రభాతవార్త



మెళియాపుట్టి మండలం సిరియాఖండి గ్రామపంచాయతీలోని మాకన్నపల్లి గ్రామ ఆవరణలోని పంట పొలాల్లో స్థానిక మహిళలతో కలిసి ఎమ్మెల్యే రెడ్డి శాంతి వరి నాట్లు వేస్తూ కాసేపు వారితో ముచ్చటించారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతి మహిళలతో రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తద్వారా దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్మిన మహానేత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. రైతన్నల సంక్షేమం కోసం దివంగత రాజశేఖర్‌రెడ్డి ఒక అడుగు వేస్తే తన తండ్రి ఆశయ సాధన కోసం మన జగనన్న పది అడుగులు ముందుకు వేసి రైతన్నల శ్రేయస్సు కోరుతూ రైతు సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. విత్తు నాటే నుంచి ధాన్యం విక్రయించే దాకా రైతన్నలకు అన్ని విధాలా జగనన్న ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలు పండించే పంటలకు ఇన్సురెన్స్ సొమ్మును ప్రభుత్వమే భరిస్తూ ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు రైతులకు పంట నష్టపరిహారాన్ని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన జగనన్నదని తెలిపారు.

### మహిళలంటే మన జగనన్నకు ఎంతో అభిమానం..

తన సొంత అక్క చెల్లెలు ఏ విధంగానైతే అభివృద్ధి చెందుతున్నారో, అదే విధంగా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి నా అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆలోచించే మహోన్నత వ్యక్తి మన జగనన్న అని అన్నారు. తమ స్వయంశక్తితో ఆర్థికంగా ఎదగాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని మహిళల అకౌంట్లలోనే జమ చేస్తూ మహిళా సాధికారతకు ఎనలేని కృషి చేస్తున్నారన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆస్థాన మండపంలో ఆధ్యాత్మిక కార్యక్రమం

శ్రీకాకుళం, జూలై 31 ప్రభాతవార్త



తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ఆస్థాన మండపంలో సోమవారం ఆధ్యాత్మిక కార్యక్రమం ధార్మిక పరిషత్‌లో టెక్కలి శ్రీవెంకటేశ్వర భక్త మండలి వారిచే గీతాలాపన (పాటలకచేరి) 60 మంది సభ్యులతో చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కళింగ కోమటి బిసి కార్పోరేషన్ డైరెక్టర్ టంకాల పావనిరాణి మరియు వారి బృందం పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



# పరామర్శలో పాల్గొన్న సిరిపురం తేజేశ్వరరావు



పాతపట్నం, జూలై 31 ప్రభాతవార్త

పాతపట్నం మండలం బూరగాం గ్రామానికి చెందిన సర ్పంచ్ ప్రహ్లాద పొల్లై అనారోగ్యంతో బాధ పడుతున్న అతనిని పాతపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు నేడు పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, దారపు గోవిందరావు, లింగాల వెంకటకృష్ణ, పడాల తిరుపతిరావు, తదితర సిరిపురం మిత్రబృందం సభ్యులు ఉన్నారు.


# పలాస క్యాజూ సంఘం వితరణ



పలాస, జూలై 31 ప్రభాతవార్త

పలాస క్యాజూ అసోసియేషన్ వారు పలాస ప్రభుత్వ హాస్పిటల్‌కు సోమవారం స్టీల్ స్ట్రేచర్‌ను విరాళంగా అందజేశారు. పేషెంట్లకు స్ట్రేచర్ అవసరం ఎంతైనా ఉంటుందని,అందువలన తమ సంఘం వారు సుమారు 15వేల రూపాయలు విలువ గల స్టీల్ స్ట్రెచర్‌ను విరాళంగా అందజేశామని అధ్యక్షుడు మల్లా సురేష్ తెలిపారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి చైర్మన్ డబ్బీరు భవానీ శంకర్, కె.వి.గోపాల్, సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మవారు కాలనీలో భూతవైద్యులు పూజలు



## -భయాందోళనలో స్థానికులు

రాజాం, జూలై 31 ప్రభాతవార్త

రాజాం మున్సిపాలిటీ పరిధిలో అమ్మవారు కాలనీ రెండవ వీధిలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు గుడ్లు, ఎండు మిరపకాయలు, నిమ్మకాయలు, బొగ్గులు, తదితర వస్తువులతో భూత, పిశాచలకు సంబంధించిన వింత పూజలు నిర్వహించి ఆ వీధిలో పడి వేయడంతో ఒక్కసారిగా ఆ కాలనీవాసులు హడలెత్తిపోయారు. ఏమి జరుగుతుందో అనే భయంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు అక్కడకు చేరుకుని ఆరా తీయగా ఎవరో తెలియ రాలేదు. తక్షణమే మున్సిపాలిటీ సిబ్బంది సహాయంతో వాటిని తొలగించి వేశారు.

# మీ సురక్షే మా ప్రాధాన్యత

## భారత్‌గ్యాస్ మేనేజర్ అల్లాడ శ్రీనివాసరావు

వీరఘట్టం, జూలై 31 ప్రభాతవార్త

గ్యాస్ స్టవ్, రబ్బర్ ట్యూబ్‌లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి తప్పనిసరిగా మార్చుకోవాలని మీ సురుక్షే మా ప్రాధాన్యత అని భారత్ గ్యాస్ మేనేజర్ అల్లాడ శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. భారత్ గ్యాస్‌ను వాడుతున్న లబ్ధిదారులు తమ మెకానిక్‌చే మాత్రమే సర్వీసు చేయించుకోవాలని ఆయన సూచించారు. దీని వలన ఎంతో సురక్షతతో పాటు గ్యాస్ వాడటంలో జాగ్రత్తలు, మెలకవలను కూడా చెబుతారన్నారు. భారత్ గ్యాస్ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉంటుందని, ఎవరికీ ఎటువంటి అసౌకర్యం లేకుండా సేవలను అందిస్తుందని మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. ఎవరికైనా గ్యాస్ పరంగా సందేహాలు ఉంటే వీరఘట్టంలోని శ్రీవెంకటసాయి భారత్ గ్యాస్ ఏజెన్సీని సంప్రదించవచ్చుని ఆయన అన్నారు.

# ఏవి పురం హాస్టల్‌లో విద్యార్థులను పెట్టి తాళం

రేగిడి, జూలై 31 ప్రభాతవార్త



రేగిడి మండలం ప్రభుత్వ బాలుర బిసి వసతి గృహంలో విద్యార్థులను ఆదివారం లోపల పెట్టి తాళం వేసిన సంఘటన జరిగింది. దీంతో లోపల సుమారు వంద మంది వరకు విద్యార్థులు బిక్కుబిక్కు మంటూ భయంతో ఉన్న పరిస్థితి నెలకొంది. స్థానిక విలేకర్ల ముందు విద్యార్థులు కన్నీరు కారుస్తూ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తమ సిబ్బంది ప్రతి ఆదివారం ఇలాగే తాళాలు వేసి వెళ్లిపోతారని హాస్టల్‌లో తమతో పాటు సిబ్బంది ఎవరు ఉండరని అన్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఒక వేళ జరగరాని సంఘటన ఏదైనా జరిగితే దానికి ఎవరు బాధ్యులు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పై అధికారులు ఇలా చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సారవకోట మండలంలో విలీనం చేయవద్దు



కోటబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త

మండలంలోని దంత పంచాయతీని సారవకోట మండలంలో విలీనం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆ ప్రక్రియ నిలుపుదల చేయాలని కోరుతూ టెక్కలి నియోజకవర్గం శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుకు దంత గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్తలు మండవెల్లి మోహనరావు, చల్ల సింహాచలం (గుత్తేదారు) నక్క కృష్ణారావు, సిమ్మ వెంకటరావు, వెలమల రాము, స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయంలో సోమవారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. ఆగస్టు 3న గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ కూడా ఉందని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. మాకు ఊహ తెలిసిన దగ్గర నుంచే కాక పూర్వీకుల నుంచి ఈ మండలంలోనే నివశిస్తున్నామని గ్రామం నుంచి పాకివలస గ్రామం వరకు రెండు లైన్ల రహదారి సౌకర్యం, నిత్యావసర కొనుగోలు, వివిధ బ్యాంకులు, కార్యాలయాలు, తదితర సేవలు వినియోగించుకుంటున్నామని మా పంట భూములు కూడా టెక్కలి రెవెన్యూ డివిజన్‌లో ఉన్నాయని ఆ వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికి మీ సహాయ సహకారాలు అందజేసి కోటబొమ్మాళి మండలంలోనే మా పంచాయతీ ఉండేటట్లు చర్యలు చేపట్టాలని అచెన్నాయుడుకు వారు కోరారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారు.

# టీడీపీలో చేరిన వైసీపీ వార్డు సభ్యుడు

కోటబొమ్మాళి, జూలై 31 ప్రభాతవార్త

మండలం కురుడు పంచాయతీ వైసీపీ 7వ వార్డు సభ్యుడు కురమాన సింహాచలం, అలాగే విశ్రాంత ఉద్యోగి మెండ సీతయ్య స్థానిక ఎన్‌టిఆర్ భవన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆ పంచాయతీ టీడీపీ నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని) ఆధ్వర్యంలో టెక్కలి శాసనసభ్యుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుసమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైసీపీపార్టీపై విరక్తి చెంది తెదేపాలో చేరాలనుకున్న వైసీపీ నాయకులు చాలా మంది ఉన్నారని, పార్టీలో చేరబోతున్నారని ఆయన అన్నారు. వీరితో పాటు టీడీపీ నాయకులు టిఎన్‌టియుసి టెక్కలి నియోజకవర్గం అధ్యక్షుడు జి.నర్సింగరావు, బోర అప్పారావు, బగ్గ మల్లేసు, తదితరులు ఉన్నారు.





# మూడో వన్డేలోను విరాట్‌కు రెస్ట్!

**న్యూఢిల్లీ:** టీమిండియా సూపర్‌స్టార్ విరాట్‌కోహ్లీ మరో మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా లేదు. వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత జట్టు తడబడుతోంది.ప్రయోగాలుచేసి రెండో వన్డే చేతులుకాల్చుకున్న టీమిండియా మళ్లీ అదేదారిలో వెళుతోంది. సీనియర్లు విరాట్‌కోహ్లీ, రోహిత్‌శర్మలు ఇద్దరూ కూడా రెండో వన్డేలో ఆడలేదు. ఈమ్యాచ్ టాస్ సమయంలో తాత్కాలిక కెప్టెన్ హార్ధిక్ పాండ్యా మాట్లాడుతూ ఈస్టార్‌ప్లేయర్లు చివరి వన్డేలో ఆడతారని అన్నాడు. కానీ ప్రస్తుతం పరిస్థితులు చూస్తే కోహ్లీ ఆడేలాలేదు. బార్బడోస్‌నుంచి ట్రినిడాడ్‌చ్చిన టీమిండియా జట్టులో కోహ్లీ లేదు. సదినితో ఆతడు ఈమ్యాచ్ ఆడదేమో అని వార్తలు వచ్చాయి. రోహిత్ కోహ్లీ ఇద్దరూ కూడా ఆసియాకప్, వన్డే వరల్డ్‌కప్‌లజట్టులోజ్ల కచ్చితంగా ఆడాల్సిందే.

టీమిండియా బ్యాటింగ్‌కు వీళ్లిద్దరూ చాలా కీలకం. ఈక్రమంలో మిగిలిన స్థానాల్లో ప్లేయర్ల ఎంపికలో మేనేజ్‌మెంట్ అనేకప్రయోగాలుచేస్తోంది. రెండో వన్డేలో ఇద్దరినీ పక్కన పెట్టడంపై హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్ మాట్లాడుతూ కొత్తగా తమకు ఎలాంటి సమాధానాలు వీరు ఆడితే దొరకబోవని, వాటికంటే కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వడం మంచి దన్నాడు. మూడో వన్డేలోకూడా ఇదే చేస్తారన్న అంచనాలున్నాయి. రరెండో వన్డేలో బెంచ్‌కే పరిమితమయిన కోహ్లీ సహచర ఆటగాళ్ల బ్యాటింగ్‌చేస్తుంటే డ్రింక్స్‌కూడా అందించాడు. అయితే రెండోవన్డేలో పక్కనపెట్టిన రోహిత్‌ను మూడో వన్డేలో ఆడించాలనినిర్ణయించారు. కోహ్లీనిమాత్రంమూడో వన్డేకుకూడా రెస్ట్ ఇవ్వాలన్న నిర్ణయంతోనే ఉన్నట్లు తెలుస్తోంది కోహ్లీకి రెస్ట్ ఇచ్చి సూర్యకుమార్ యాదవ్‌కు మరో ఛాన్స్ ఇవ్వాలనిచూస్తున్నట్లు తెలుస్తోంది. కోహ్లీ, రోహిత్‌లు లేని రెండో వన్డే మిస్‌ఫైర్ అయిన సంగతి తెలిసిందే. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను విండీస్ సమంచేసుకుంది.

# ఇంగ్లండ్ పేసర్లకు వాడలెత్తుతున్న ఆసీస్




## 57 ఓవర్లలో 210/3

**లండన్:** యాషెస్ సిరీస్ 2023లో చివరి టెస్ట్ రసవత్తరంగా మారుతోంది. 384 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేక్రమంలో 135/0 ఓవర్‌నైట్ స్కోర్‌వద్ద చివరిరోజు ఆటనుప్రారంభించిన ఆస్ట్రేలియా తొలిసెషన్‌లోనే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లోపడింద.ఇ కొత్త బంతితో ఇంగ్లండ్ పేసర్లు రెచ్చిపోతున్నారు. ముఖ్యంగా క్రిస్‌వోక్స్ మార్క్‌వుడ్‌లు ఆసీస్ ఆటగాళ్లను వణికిస్తున్నారు. ఓపెనర్లు డేవిడ్ వార్నర్ 60 పరుగులవద్ద, ఉస్మాన్ క్వాజా 72 పరుగులవద్ద తమ ఓవర్‌నైట్‌స్కోర్లకు రెండుమూడుపరుగులచొప్పున జోడించి ఐట్‌కాగా లబుషేన్ 13 పరుగులుచేసి పెవిలియన్‌కు చేరాడు. ఐదోరోజు ఆట ప్రారంభించాక నాల్గవ ఓవర్‌రెండో బంతికి క్రిస్ వోక్స్ బౌలింగ్‌లో వికెట్‌కీపర్ జానీ బెయిర్‌స్టోకు క్యాచ్ ఇచ్చి డేవిడ్ వార్నర్ పెవిలియన్‌కు చేరగా ఆ వెంటనే ఆరో ఓవర్‌రెండోబంతికి అదే క్రిస్‌వోక్స్ బౌలింగ్‌లోఉస్మాన్‌క్వాజా ఎల్బీగా ఔట్‌అయ్యాడు. ఆసీస్ ఇన్నింగ్స్ 409వ ఓవర్ చివరి బంతికి మార్క్‌వుడ్ బౌలింగ్‌లో జాక్‌క్రాలేకు క్యాచ ఇచ్చి లబుషేన్ ఔట్ అయ్యాడు.

దీనితో ఆసీస్ 34 పరుగుల వ్యవదిలనే మూడు కీలక వికెట్లునష్టపోయి 169/3తో నిరాశపడింది. లబుషేన్ ఔట్ అయ్యాక దూకుడు పెంచిన ఆసీస్ వేగంగాపరుగులుచేస్తూనే వికెట్‌పడకుండా జాగ్రత్తలుతీసుకుంది.స్టీవ్ స్మిత్ 35 బంతుల్లో 21, నాలుగుఫోర్లు, ట్రావిస్ హెడ్ 25 బంతుల్లో 22పరుగులు చేసారు. క్రీజులో వారే ఇప్పటికీ కొనసాగుతున్నరు. 57 ఓవర్లతర్వాత ఆసీస్ స్కోరు 210/3గా ఉంది. ఆ జట్టు గెలవాలంటే ఇంకా 174 పరుగులుచేయాలి. అదే ఇంగ్లండ్ విజయం సాధించాలంటే మరో ఏడు వికెట్లు తీయాలి. తొలి సెషన్‌లో ఇప్పటివరకూ 19 ఓవర్లుజరిగాయి. ఈరోజు ఇంకా 71 ఓవర్ల ఆట సాధ్యపడే అవకాశం ఉంది. కాబట్టి ఈ మ్యాచ్‌లో ఫలితం తేలడం ఖాయంగా కనిపిస్తోంది.

# రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లోనూ బ్రిజ్‌భూషణ్ మద్దతుదార్లే



**న్యూఢిల్లీ:** దేశంలో అగ్రశ్రేణి రెజ్లర్ల ఆందోళనల నేపథ్యంలో జరుగు తున్న రెజ్లింగ్ సమాఖ్యఎన్నికలు ఇపుడు అత్యంతకీలకంగా మారాయి. ఇప్పటి వరకూ ఛైర్మన్‌గాఉన్న బ్రిజ్‌భూషణ్ ఆతడి కుటుంబం ఎన్నికలకు దూరం అయినా వారి పట్టు సమాఖ్యపై కొనసాగుతున్నట్లు స్పష్టం అవుతోంది. త్వరలో జరిగే సమాఖ్య ఎన్నికలకోసం ఆతడి మద్దతుదారులు 18 మంది సోమవారం నామినేషన్లు దాఖలుచేసారు. ఆ 18 మంది అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, జాయింట్ సెక్రటరీ, సెక్రటరీ జనరల్,కోశాధికారి పోస్టులకు నామినేషన్ వేసారని సమాచారం. తన కుటుంబానికి చెందిన ఏ ఒక్క సభ్యుడు కూడా సమాఖ్య ఎన్నికల్లో పోటీ పడటంలేదని బ్రిజ్‌భూషణ్ చెప్పారు. అయితే తన గ్రూపునకు మాత్రం 22 రాష్ట్ర సంఘాల మద్దతు ఉందని వెల్లడించారు. కేంద్ర పాలితప్రాంతాలయిన ఢిల్లీ, చండీగఢ్‌సహా భారత సమాఖ్య 25 గుర్తింపు ఉన్న సంఘాలున్నాయి. ప్రతి రాష్ట్ర సంఘం ఇద్దరుప్రతినిధులను పంపే వీలుంది. ఇద్దరికీ ఓటు హక్కు ఉంటుంది. ఆగస్టు 12న రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగనున్నాయి.

ఆ నిమిత్తం సోమవారం నామినేషన్లప్రక్రియ పూర్తిఅయింది. జాతీయ క్రీడా నిబంధనలప్రకారం సమాఖ్య అధ్యక్షుడుగా 12 ఏళ్లు పూర్తి అయినందున బ్రిజ్‌భూషణ్ పోటీకి అనర్హుడయ్యాడు. బ్రిజ్‌భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలుచేస్తూ కొద్ది నెలలపాటు దేశంలో అగ్రశ్రేణి రెజ్లర్లు ఢిల్లీ వీధుల్లో నిరసనలు తెలిపారు. వారిలో ఒలింపిక్ పతక విజేతలు బజరంగ్‌పూనియా, సాక్షిమాలిక్‌తోపాటు వినేశ్‌పొగట్, మరి కొందరు రెజ్లరున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఆయనపై కేసుకూడా నమోదయింది. ఈ కేసులో ఢిల్లీపోలీసులు ఛార్జిషీట్లు దాఖలుచేసారు. కేంద్ర క్రీడాశాఖ మంత్రి అనురాగ్‌ఠాకూర్ ఇచ్చిన హామీ ప్రకారం బ్రిజ్‌భూషణ్‌కుటుంబసభ్యులు ఈ ఎన్నికల్లో పాల్గొనడంలేదు.

### గాయాలున్నా ఐపిఎల్ ఆడతారు..
# టీమిండియాకైతే సాకులు చెపుతారు!
## ఆటగాళ్ల తీరుపై కపిల్‌దేవ్ విమర్శలదాడి

**ముంబయి:** సీనియర్‌క్రికెటర్లపై మాజీ దిగ్గజం కపిల్‌దేవ్ విమర్శలు దాడిచేసారు. భారత క్రికెటర్లు అన్నీ తమకే తెలుసనిభావిస్తారని, ఎవరి సలహాలు వారికి అవసరం లేదని ఘాటు వ్యాఖ్యలుచేసిన కపిల్ తాజాగా మరోసారిమండిపడ్డారు. కీలకమైన ఆటగాళ్లు గాయాల బారిన పడుతుండటంతోమెగా టోర్నీలో టీమిండియా ప్రదర్శనపై ప్రతికూల ప్రభావం పడుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆటగాళ్ల నిబద్ధతను కపిల్‌ప్రశ్నించారు. చిన్నపాటి గాయాలు అయినా లెక్కచేయకుండా ఐపిఎల్‌లో ఆడటానికి వారు అభ్యంతరం చెప్పరని, అయితే జాతీయ జట్టుకు వచ్చేసరికి చిన్న చిన్న సాకులతోనే విశ్రాంతికోసం ఇష్టపడుతుంటారని కపిల్ వెల్లడించాడు.



# మేజర్‌లీగ్ టోర్నీ ఛాంపియన్ ఎంఐ న్యూయార్క్!

**మోరిస్‌విల్లే(నార్త్‌కరోలినా):** ఐపిఎల్‌లో విజయవంతమైన జట్లలో ఒకటి అయిన ముంబయి ఇండియన్స్ ఫ్రాంచూజీమరోసారి చెలరేగింది. అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్‌టోర్నీని సొంతం చేసుకుంది. ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీ ఎంఐ న్యూయార్క్ పేరుతో మేజర్‌లీగ్‌క్రికెట్ 2023లో బరిలోకి దిగింది. ఫైనల్ మ్యాచ్‌లో ఎంఐ బ్యాటర్ నికోలస్ పూరన్ విధ్వంసం సృష్టించడంతో ఏడు వికెట్ల తేడాతో సియాటెల్ ఓర్కాస్‌ను ఓడించింది. ఫైనల్‌లోముందుగా బ్యాటింగ్‌చేసిన సియాటెల్ ఓర్కాస్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 183 పరుగులుచేసింది. ఓపెనర్ క్వింటన్ డికాక్ 52 బంతుల్లో 87 పరుగులుచేసాడు.ఎంఐ న్యూయార్క్‌బౌలర్లలో బౌల్ట్, రషీద్‌ఖాన్ మూడువికెట్లుతీసారు. రషీద్ బౌలింగ్‌లో సియాటెల్ బ్యాటర్లు పరుగులకు వణికిపోయారు.మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు వేసిన రషీద్ తొమ్మిది పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు తీసాడు. మిగిలిన బౌలర్లు 16 ఓవర్లలో 174 పరుగులు ఇవ్వడం గమనార్హం. విజయంపై ధీమాతో బౌలింగ్‌కు దిగినసియాటెల్‌ఓర్కాస్‌కు ఎంఐ న్యూయార్క్ బ్యాటర్లు చుక్కలుచూపించారు. ఆరంభంలో తడబడింది. మూడోబంతికే జట్టు ఓపెనర్ టేలర్ డకౌట్ అయ్యాడు. ఆతర్వాత వచ్చిన నికోలస్ పూరన్ ప్రత్యర్థి జట్టుకు చుక్కలు చూపించాడు. బంతివేయడంతోనే నేరుగాస ట్టాండ్స్‌లోకి పంపించాడు. అదే ఓవర్‌లో రెండు సిక్సులు కొట్టి తన లక్ష్యం చూపించాడు. 16 బంతుల్లోనే అర్ధసెంచరీ సాధించాడు.అప్పటినుంచి మొత్తం బ్యాచ్ పరుగులతో ఎడా పెడా చెలరేగిపోయాడు. కేవలం 40 బంతుల్లోనే సెంచరీచేసాడు. 55 బంతుల్లోనే 13 సిక్సర్లు, పది ఫోర్లతో 1376 పరుగులుచేసి ఎంఐ న్యూయార్క్‌కు టైటిల్ అందించాడు. టోర్నీ లీగ్‌దశలో సాధారణ జట్టుగా కనిపించిన ఎంఐ నాకౌట్ మ్యాచ్‌లో చెలరేగింది.ఐదు మ్యాచ్‌ల్లో రెండు విక్టరీలు సాధించి నాలుగోజట్టుగా ప్లేఆఫ్స్‌కు అర్హతసాధించింది.ఇక్కడినుంచే గేర్‌మార్చింది. ఎలిమినేటర్ మ్యాచ్‌లో వాషిం గ్టన్ ఫ్రీడమ్‌ను ఓడించింద.ఇ ఛాలెంజర్‌మ్యాచ్‌లో సిఎస్కేజట్టు టెక్సాస్‌సూపర్‌కింగ్స్‌ను ఆరువికెట్ల తేడాతో చిత్తుచేసింది. ఫైనల్‌లో సియాటెల్ ఓర్కాస్ నిర్దేశించిన 184 పరుగుల లక్ష్యాన్ని 16 ఓవర్లలోనే ఛేదించింది.

# ఫార్ములా వన్‌లో వెర్‌స్టాపెన్ టాప్‌గేర్!



**స్పాఫ్రాంకోర్‌చాంప్స్(బెల్జియం):** ఫార్ములా వన్ సీజన్‌లో రెడ్‌బుల్‌జట్టుడ్రైవర్ మాక్స్ వెర్‌స్టాపెన్ తనకు ఎదురేలేదన్నట్లు చెలరేగుతున్నాడు. బెల్జియం గ్రాండ్‌రపీలో వెర్‌స్టాపెన్ ఛాంపియన్‌గా నిలిచాడు. 44 ల్యాప్‌ల రేసును ఆరోస్థానంనుంచి ప్రారంభించిన వెర్‌స్టాపెన్ అందరికంటే వేగంగా గంటా 22 నిమిషాల 30.450 సెల్లలో ముగించి వరుసగా ఎనిమిదో విజయం రాబట్టాడు. ఈసీజన్‌లో 12 రేసులు జరిగితేవెర్‌స్టాపెన్ పదిరేసుల్లో నెగ్గాడు. మరో రెండురేసుల్లో రెడ్‌బుల్ జట్టుకే చెందిన సెర్జియో పెరేజ్ విజేతగా నిలిచాడు. క్వాలిఫయింగ్‌లో వెర్‌స్టాపెన్ పోల్‌పొజిషన్‌స ఆధించినా కొత్తగేర్‌బాక్స్ మార్చినందుకు ఆతడిపై ఐదుగ్రిడ్‌ల పెనాల్టీ వేసారు. దాంతో ప్రధానరేసును వెర్‌స్టాపెన్ ఆరోస్థానంనుంచి ప్రారంభించాడు.పెరేజ్ రెండో స్థానం, చార్లెస్ లెక్లఎర్క్ మూడోసాథనాలో నిలిచాడు. సీజన్‌లోని తదుపరి రేసు డచ్‌గ్రాండ్‌ప్రీ ఆగస్టు 278న జరుగుతుంది.

# ఫ్లిప్‌కార్ట్‌లో టైగర్ గ్లోబల్ వాటాలు వాల్‌మార్ట్ పరం!

**వాషింగ్టన్, జులై 31:** ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్‌లో కీలక వాటాలు అమెరికా సంస్థ చేతికి వెళ్లాయి. ఈ మేరకు హెడ్జ్ ఫండ్ సంస్థ టైగర్ గ్లోబల్స్ ఇన్వెస్ట్‌మెంట్-వాల్‌మార్ట్ మధ్య డీల్ జరిగిందని నివేదిక వెల్లడించింది. ఈ డీల్ విలువ 1.4 బిలియన్ డాలర్లుగా తెలుస్తోంది. టైగర్ గ్లోబల్స్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇన్వెస్టర్లకు రాసిన లేఖలో ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ డీల్‌లో ఫ్లిప్‌కార్ట్ విలువను 365 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టారు. 2021లో వాల్‌మార్ట్, ఇతర ఇన్వెస్టర్లు తమ వాటాలను సాఫ్ట్‌బ్యాంకుకు విక్రయించే సమయంలో ఫ్లిప్‌కార్ట్ విలువను 38 బిలియన్ డాలర్లుగా లెక్కించిన విషయ విదితమే. 2007లో సచిన్ బన్సల్, బిన్నీ బన్సల్ ఫ్లిప్‌కార్ట్‌ను ఆరంభించారు. 2009లో టైగర్ గ్లోబల్ తొలిసారి ఫ్లిప్‌కార్ట్‌లో పెట్టుబడులు పెట్టింది. ప్రస్తుతం ఫ్లిప్‌కార్ట్ సిఇఒ కల్యాణ్ కృష్ణమూర్తి గతంలో టైగర్ గ్లోబల్‌లో ఎండిగా పనిచేశారు. 2010-205 మధ్యలో టైగర్ 1.2 బిలియన్ డాలర్లను ఈ ఆన్‌లైన్ వ్యాపార దిగ్గజంలో పెట్టుబడి పెట్టింది. ఈ పెట్టుబడిపై 3.5 బిలియన్ల లాభం సాధించినట్లు ఇన్వెస్టర్లకు రాసిన లేఖలో వెల్లడించింది. 2018లో వాల్‌మార్ట్ 16 బిలియన్ డాలర్లు వెచ్చించి ఫ్లిప్‌కార్ట్‌లో 77శాతం వాటా దక్కించుకుంది.మరో నాలుగేళ్లలో కంపెనీని ఐపిఒకు తీసుకెళతానని పేర్కొంది. ఇటీవల వాల్‌మార్ట్ ఇన్వెస్టర్స్ సదస్సులో కంపెనీ సిఎఫ్‌లో జాన్ డేవిడ్ రెయినీ మాట్లాడుతూ ఫ్లిప్‌కార్ట్‌కు 100 బిలియన్ డాలర్లక్లబ్‌లో చేరే సత్తా ఉందని పేర్కొన్నారు.




# నేటి నుంచి అమల్లోకి కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, జులై 31:** ఇప్పటికే అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అందుకున్నాయి. ఈ క్రమంలో కమర్షియల్, డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేక పెరుగుతాయా అనే ఆందోళన అందరిలోనూ నెలకొంది. గత నెల జులై 4న చమురు సంస్థలు గ్యాస్ ధరలను సవరిస్తూ కమర్షియల్ సిలిండర్‌పై రూ.7 పెంపును ప్రకటించాయి. అయితే ఈసారి ఎలాంటి ప్రకటన వస్తుందోనని అందరూ ఎదురుచూస్తున్నారు. 2022-23 అసెస్‌మెంట్ సంవత్సరానికి పన్ను రిటర్న్లు ఫైల్ చేసేందుకు చివరి తేదీ జులై 31, 2023. అయితే ఈ తేదీ నాటికి రిటర్న్ ఫైలింగ్ పూర్తిచేయని వారు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. వార్షిక ఆదాయం రూ.5 లక్షల వరకు ఉన్న పన్ను చెల్లింపుదారులకు రూ.1000, రూ.5 లక్షల కంటే ఎక్కువ వార్షిక ఆదాయం ఉండే వారికి రూ.5వేలు ఆలస్య రుసుము విధించబడుతుందని గమనించాలి. అలాగే డిసెంబరు 31, 2023 తర్వాత ఐటిఆర్ ఫైల్ చేస్తే రూ.10వేల వరకు జరిమానా చెల్లించాల్సిఉంటుంది. అలాగే ప్రైవేట్ రంగంలోని యాక్సిస్ బ్యాంకు తన కస్టమర్లకు పెద్ద షాక్ ఇచ్చింది. ఆగస్టు 1, 2023 నుంచి బ్యాంకు క్రెడిట్ కార్డ్ క్యాష్‌బ్యాక్, ప్రోత్సాహక పాయింట్లను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. యాక్సిస్ ఫ్లిప్‌కార్ట్ క్రెడిట్ కార్డు వినియోగంపై 1.5 శాతం క్యాష్‌బ్యాక్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఇది ఆగస్టు 12 నుంచి అమల్లోకి వస్తుందని వివరించండి. ఆగస్టునెలలో ఇతర మార్పులను గమనిస్తే, ఎస్‌బిఐ అమృత్ కలాష్ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టడానికి చివరి తేదీ ఆగస్టు 15, 2023. ఎస్‌బిఐ వెబ్‌సైట్ సమాచారం ప్రకారం ఈ పథకంలో 400 రోజుల పాటు పెట్టుబడి పెట్టడానికి, కస్టమర్ లకు 7.1శాతం, సీనియర్ సిటిజన్‌లకు 7.6 శాతం వడ్డీ ఇవ్వబడుతుంది. ఎస్‌బిఐ అంది స్తున్న ప్రత్యేక ఎఫ్‌డి స్కీమ్ అకాల ఉపసంహారణ డిపాజిట్ ఎంపికపై రుణ సదుపాయాన్ని కూడా కలిగి ఉంటుంది. అలాగే ఐడిఎఫ్‌సి బ్యాంకు అమృత్‌మహోత్సవ్ ఎఫ్‌డి 15ఆగస్టు 2023 వరకు కస్టమర్‌లకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. 375 రోజుల పెట్టుబడితో కూడిన ఈ ప్రత్యేక ఎఫ్‌డిపై బ్యాంకు గరిష్టంగా 7.60శాతం వార్షిక వడ్డీని అందిస్తోంది.




# రూ.45వేల కోట్లు దాటిన విదేశీ పెట్టుబడులు!



**ముంబై, జులై 31:** విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) భారత ఈక్విటీ మార్కెట్లలో పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. మెరుగైన ఆర్థిక వృద్ధి, కంపెనీల త్రైమాసిక ఫలితాల మద్దతు నేపథ్యంలో జులైలో ఇప్పటి వరకు ఎఫ్‌పిఐలు రూ.45,365 కోట్ల విలువైన షేర్లను కొన్నారని డిపాజిటరీ గణాంకాలు వెల్లడించాయి. అయితే గత వారం చివరి రెండు సెషన్లలో అంతర్జాతీయ మార్కెట్ల పరిణామాల కోణంగా అమ్మకాలకు సిద్ధపడినప్పటికీ మొత్తంగా సానుకూలంగా ఎఫ్‌పిఐల ధోరణి ఉందని విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అమెరికా వడ్డీరేట్ల పెంపు ప్రభావం వల్ల గ్లోబల్ లిక్విడిటీపై ప్రభావం వల్ల ఎఫ్‌పిఐలు తమ పెట్టుబడి నిర్ణయాలపై సమీక్షించనున్నారని, అందు కే గత వారాంతంలో అమ్మకాలు నమోదయ్యాయని వెల్లడయింది. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, జులైలో 45,365 కోట్ల రూపాయల నిధులను మార్కెట్లలో పెట్టగా, ఇది వరుసగా మూడో నెలలో 40వేల కోట్ల రూపాయల మార్కు దాటింది. అంతకుముందు జూన్‌లో ఎఫ్‌పిఐలు రూ.47,148కోట్లు, మేలో రూ.43,838కోట్ల పెట్టుబడులుపెట్టారు. విదేశీపెట్టుబడులు ఎక్కువగా ఫైనాన్స్, ఆటో, కేపిటల్ గూడ్స్, రియల్ ఎస్టేట్, ఎఫ్‌ఎంసిజి రంగాల్లో నిధులు ఉంచారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 31:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాల్లో ప్రారంభమైనప్పటికీ, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు దేశీయ మార్కెట్లపై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ 66,156 పాయింట్ల వద్ద ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు చివరికి సెన్సెక్స్ 367.47 పాయింట్ల లాభంలో 66,527.67 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 107.75 పాయింట్ల లాభంతో 19,753.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.25గా ఉంది. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, టాటా స్టీల్, టిసిఎస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు,




హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అదానీ గ్రూప్‌నకు చెందిన అదానీ గ్రీన్ ఎనర్జీ జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో నికర లాభంలో 51 శాతం వృద్ధితో రూ.323 కోట్లు ఆర్జించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో 214 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మొత్తం ఆదాయం కూడా రూ.1,701 కోట్ల నుంచి రూ.2,404 కోట్లకు పెరిగినట్లు ఆ కంపెనీ బిఎస్‌ఇ ఫైలింగ్‌లో పేర్కొంది. 2023 నాటికి తమ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 45 గిగావాట్లకు పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

# భారత్‌లో నెస్లే ఇండియా పెట్టుబడులు


**న్యూఢిల్లీ, జులై 31:** ప్రముఖ ఎఫ్‌ఎంసిజి సంస్థ నెస్లే ఇండియా 2025 నాటికి భారత్‌లో రూ.4,200 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా ఒడిశా రాష్ట్రంలో దేశంలోనే 10వ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ ఛైర్మన్, ఎండి సురేష్ నారాయణన్ తెలిపారు. రానున్న రోజుల్లో భారత్ మార్కెట్లో తమ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 2023 మొదటి ఆరు నెలల్లో తాము రూ.2,100 కోట్లు ఇన్వెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మొత్తంలో ఒకటో వంతు ఆహారోత్పత్తుల కోసమే వెచ్చించినట్లు పేర్కొన్నారు. చాక్లెట్లు, కన్ఫెక్షనరీ తయారీ కోసం ఒక వంతు, మిగిలిన మొత్తాన్ని న్యూట్రిషన్, ఇతర ఉత్పత్తుల తయారీపై ఖర్చు చేసినట్లు మీడియా సమావేశంలో ప్రకటించారు. మ్యాగీనూడుల్స్, కిట్‌క్యాట్ చాక్లెట్లు, నెస్‌కేఫ్ తదితర పాపులర్ ఉత్పత్తులను ఈ సంస్థ విక్రయిస్తుండడం విదితమే. 2023 నుంచి 2025 మధ్య మరో రూ.4,200 కోట్లు ఖర్చు చేస్తామని చెబుతూ ఇందులో రూ.90 కోట్లతో ఒడిశాలో ప్లాంట్‌ను ఏర్పాటుచేసే ప్రతిపాదన కూడా ఉన్నట్లు తెలిపారు. అలాగే కాఫీ, బెవరేజెస్ కోసం నిధులు వెచ్చించను న్నట్లు చెప్పారు. నెస్లే ఇండియా ఏర్పాటైన నాటి నుంచి గత 60 యేళ్లలో భారత్‌లో 7వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు ప్రకటించారు.




# వాణిజ్యం

## మార్కెట్లోకి 5 కంపెనీల ఐపిఒలు

**ముంబై, జులై 31:** గత కొన్ని వారాలుగా భారత స్టాక్ మార్కెట్లలో ఐపిఒ కంపెనీలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. ఇటీవల ప్రాథమిక మార్కెట్లలోకి అడుగుపెట్టిన కంపెనీలు అధిక రెట్ల సబ్‌స్క్రైబ్‌తో పెట్టుబడిదారులను ఆకర్షించాయి. ఈ నేపథ్యంలో ఈక్విటీ మార్కెట్లలో పబ్లిక్ ఇష్యూకు క్యూ కడుతున్న కంపెనీల సంఖ్య పెరిగింది. రానున్న వారంలో పలు సంస్థలు ఐపిఒకు సిద్ధమవుతున్నాయి. అందులో ఎస్‌బిఎఫ్‌సి ఫైనాన్స్ సంస్థ ఆగస్టు 3-7వ తేదీల మధ్య ఐపిఒను నిర్వహించనుంది. రూ.600 కోట్ల విలువైన ఈక్విటీ షేరతో పాటు రూ.425 కోట్ల ఆఫర్ ఫర్ సేల్ ద్వారా నిధులు సేకరించనుంది. ఒక్కో షేర్ ధర




రూ.54-57గా నిర్ణయించారు. రూ.1,500-1,600 కోట్ల ఐపిఒతో వస్తున్న ఫార్మా కంపెనీ కాంకర్డ్ బయోటెక్ ఆగస్టు 4-8 మధ్య ఐపిఒకు రానుంది. సోలార్ ఎనర్జీ సొల్యూషన్స్ సంస్థ ఒరియానా పవర్ రూ.59,6 కోట్ల తాజా ఈక్విటీ షేర్ల జారీతో 1-3వ తేదీల మధ్య ఐపిఒను నిర్వహించనుంది. కంపెనీ షేర్ ధరను రూ.115-118 మధ్య నిర్ణయించారు. ఇక ఐటి సేవల సంస్థ విన్సిస్ ఐటి సర్వీసెస్ ఇండియా రూ.49.84 కోట్ల నిధుల సేకరణ కోసం 1-4వ తేదీల మధ్య ఐపిఒ చేపట్టనుంది. కంపెనీ ఒక్కో షేర్ ధరను రూ.121-128గా నిర్ణయించింది. బ్లాక్‌చెయిన్ డెవలప్‌మెంట్ కంపెనీ యుడిజ్ సొల్యూషన్స్ ఆగస్టు 4-8 తేదీల మధ్య రూ.41.8 కోట్ల నిధులను ఐపిఒ ద్వారా సేకరించనుంది. రూ.161 ప్రైస్‌బ్యాండ్‌తో కంపెనీ ఐపిఒను నిర్వహించనుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.